ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 16, 2017,

ఇరవై ఎనిమిదవ సమావేశం, సంపుటం-1, నంబరు-4,

దుర్ముఖినామ సం.ఫాల్గుణ బ.4

**THURSDAY, THE 16TH DAY OF MARCH, 2017,**

**TWENTY EIGHTH SESSION, VOLUME - 1, NO.4**

**15TH, PHALGUN 1938 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవిందరెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## గురువారం, మార్చి 16, 2017.

## అధికార నివేదిక

---

### విషయ సూచిక

---

**(1)** సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

**(2)** ప్రశ్నోత్తరాలు

**(3)** సభా కార్యక్రమం – ప్రత్యేక ప్రస్తావనలు

**(4)** సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

1.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,2015–16 సంవత్సరానికి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, 16వ వార్షిక నివేదిక ప్రతిని, 1956, కంపెనీల చట్టంలోని 617, 619(1),619–ఎ(1)(ఎ),619–ఎ(3) సెక్షన్ల క్రింద ఆవశ్యకమైన విధంగా సభా సమక్షంలో ఉంచుతారు.

2.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2012–13,2013–14, 01.04.2014–01.06.2014,02.06.2014–31.03.2015 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ వార్షిక నివేదిక ప్రతులను, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఉప నియమావళి నం.8 క్రింద ఆవశ్యకమైన విధంగా సభా సమక్షంలో ఉంచుతారు.

**(5)** గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు – గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం.

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## గురువారం, 16వ తేది, మార్చి, 2017

----

( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )

### 1 సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం :

MR. CHAIRMAN: Today I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Dr. M. Geyanand, Sri Yandapalli Srinivasulu Reddy and Sri Boddu Nageswara Rao to discuss about the reservations in the screening test of A.P.P.S.C. Group-II Exam has been disallowed.

డా. ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజక వర్గం– కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, ఏ.పి.పి.యస్.సి గ్రూపు–2 పరీక్షల్లో స్క్రీనింగ్ టెస్ట్ కూడా అయిపోయింది. కానీ, సమస్య ఏమిటంటే దాంట్లో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు స్క్రీనింగ్ టెస్టులో ఎప్పుడైతే రిజర్వేషన్‌లు లేవో ఆ వర్గాలకు ఉండే అవకాశాలన్నీ కుదించుకుపోతున్నాయి. వాళ్ళకు చాలా నష్టం జరుగుతోంది. రిజర్వేషన్స్ అనేది రాజ్యాంగపరమైన ఒక హక్కు కనుక ఏ.పి.పి.యస్.సి. గ్రూపు–2 స్క్రీనింగ్ టెస్టులో కూడా తక్షణం రిజర్వేషన్స్ అమలుచేయాల్సిన అవసరముంది. ఒక పది, పదిహేను రోజుల్లో ఫలితాలు రాబోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకుని ఏ.పి.పి.యస్.సి స్క్రీనింగ్ టెస్టులో కూడా రిజర్వేషన్స్ అమలయ్యేటట్లుగా తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాము. ఈ అంశంమీద చర్చ జరగాలి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం– ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): ప్రభుత్వం స్పందించి తగిన సూచనలు ఇవ్వాలి.

డాక్టర్ ఎం.గేయానంద్: సార్, ఇక్కడ మినిస్టర్స్ ఉన్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: సార్, మొదటిసారి స్క్రీనింగ్ టెస్టు పెట్టాము. పాలసీని ఇంప్లిమెంట్ చేయమని అడుగుతున్నాము.

డాక్టర్ ఎం.గేయానంద్: ప్రభుత్వాన్ని స్పందించమని చెప్పండి సార్.

MR. CHAIRMAN: I refer the matter to the concerned Minister for taking immediate action.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు): సార్, మంత్రిగారు ఇప్పుడు సభలో ఉన్నారు కనుక సమాధానం చెప్పమనండి.

MR. CHAIRMAN: Don’t create a new policy.

డాక్టర్ ఎం.గేయానంద్: సార్, రిజర్వేషన్స్ ఉన్నవాటిని వర్తింపచేయమని అడుగుతున్నాము. త్వరలో ఫలితాలు వస్తున్నాయి.

MR. CHAIRMAN: I have gone on record to say that the matter will be referred to the concerned Minister to examine and take appropriate measures.

Now, Question Hour.

## 2. ప్రశ్నోత్తరాలు:

### అదనపు తరగతి గదులు

ప్రశ్న నెం. 9473 (41)

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సర్వశిక్షా అభియాన్ క్రింద 2015-16 మరియు 2016-17 సంవత్సరాలకు గాను జిల్లావారీగా మంజూరైన అదనపు తరగతి గదుల సంఖ్య ఎంత?

ఆ) అందుకోసం పాటించిన విధివిధానాలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రివర్యులు (గంటా శ్రీనివాసరావు గారి తరఫున గౌరవనీయులైన సమాచార శాఖ మంత్రి వర్యులు డా. పల్లె రఘునాథరెడ్డి)

అ) కేంద్ర ప్రభుత్వం, 2015-16 మరియు 2016-17 సంవత్సరాలకు గాను సర్వశిక్షా అభియాన్ క్రింద 654 అదనపు తరగతి గదులు మంజూరు చేసింది. జిల్లా వారీగా మరియు సంవత్సరం వారీగా మంజూరైన అదనపు తరగతి గదుల వివరాలను వివరణలో జతపరచడమయింది.

ఆ) **ప్రాధమిక తరగతుల కోసం (ఒకటి నుండి ఐదవ తరగతి వరకు) :**

| | | |
|---|---|---|
| 60 మంది పిల్లల వరకు | - | 2 తరగతి గదులు |
| 61 నుండి 90 మంది పిల్లల వరకు | - | 3 తరగతి గదులు |
| 91 నుండి 120 మంది పిల్లల వరకు | - | 4 తరగతి గదులు |
| 121 నుండి 200 మంది పిల్లల వరకు | - | 5 తరగతి గదులు |

200 పైబడి, 40 మంది పిల్లలకు మరొక అదనపు తరగతి గది

**ఉన్నత ప్రాధమిక తరగతుల కోసం (ఆరు నుండి ఎనిమిదవ తరగతి వరకు) ః**

105 మంది పిల్లల వరకు

105 పైబడి, 35మంది పిల్లలకు మరొక అదనపు తరగతి గది.

**శాసనపరిషత్తు ప్రశ్న నెం. 9473 లోని (ఎ) ఖండానికి సంబంధించి ఎస్ఎస్ఏ క్రింద 2015-16 మరియు 2016-17 సంవత్సరాలలో జిల్లా వారీగానూ, సంవత్సరం వారీగానూ మంజూరు చేసిన అదనపు తరగతి గదుల వివరాలను చూపుతున్న వివరణ.**

| వరస సంఖ్య | జిల్లా పేరు | 2015–16లో మంజూరైన అదనపు తరగతి గదులు | 20167–17లో మంజూరైన అదనపు తరగతి గదులు | 2015 –16 మరియు 2016 –17లలో మంజూరైన మొత్తం అదనపు తరగతి గదులు |
|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 0 | 17 | 17 |
| 2 | విజయనగరం | 0 | 44 | 44 |
| 3 | విశాఖపట్నం | 3 | 67 | 70 |
| 4 | తూర్పు గోదావరి | 0 | 67 | 67 |
| 5 | పశ్చిమ గోదావరి | 0 | 28 | 28 |
| 6 | కృష్ణా | 0 | 12 | 12 |
| 7 | గుంటూరు | 0 | 52 | 52 |
| 8 | ప్రకాశం | 0 | 87 | 87 |
| 9 | నెల్లూరు | 3 | 34 | 37 |
| 10 | చిత్తూరు | 0 | 63 | 63 |
| 11 | కడప | 0 | 25 | 25 |
| 12 | అనంతపురము | 0 | 55 | 55 |
| 13 | కర్నూలు | 0 | 97 | 97 |
| | **మొత్తం** | **6** | **648** | **654** |

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు – తూర్పు గోదావరి): అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సంతృప్తికరంగా లేదు. ఎందుకంటే ఇవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే 2014–15 సంవత్సరానికి 1121 గదులు మంజూరు చేస్తూ వాటికి సంబంధించి రూ.73.78కోట్లు కేటాయించారు. కానీ ఆ గదుల్లో ఒక్కదానిని కూడా పూర్తిచేయలేదు. వాటిని పూర్తిచేయని కారణంగా 2015–16, 2016–17 విద్యా సంవత్సరాలకు వచ్చేప్పటికి స్పిల్ ఓవర్ పనులుగా తీసుకున్నారు. 2016 మార్చి నెల వరకు 630 గదులు పూర్తిచేయగా, 394 గదులు ఈనాటికి పూర్తయ్యాయి. ఇక మిగిలిన పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇదీ వాస్తవ పరిస్థితి. 2016–17లో రూ.20.56కోట్ల నిధుల కేటాయింపు జరిగినా, వాటిని అవి కేటాయించినట్లు కాగితాల మీదనే చూపిస్తున్నారు. కానీ, ఈ రోజుకి రూ.9.43 కోట్లు మాత్రమే ఈ జిల్లాలకు విడుదలయ్యాయి. 2016–17 విద్యా సంవత్సరానికి 1040 గదులు కావాలని, రూ.81 కోట్ల అంచనాలతో ఈ జిల్లా నుంచి రాష్ట్రానికి పంపిస్తే రూ.5.16 కోట్లతో 67 గదులు మంజూరు చేశారు.

మిస్టర్ ఛైర్మన్: మీ దగ్గర చాలా సమాచారం ఉంది.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం: ఇవన్నీ కాగితాలమీదనే ఉన్నాయి. వీటిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

మిస్టర్ ఛైర్మన్: మీరు సప్లిమెంటరీ వేస్తేనే కదా ఆయన సమాధానం చెప్పేది.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): దయచేసి తూర్పుగోదావరి జిల్లాలో పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు మంత్రిగారిని క్షేత్రస్థాయిలో పర్యటించమనండి.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్‌లో తరగతి గదులకు ప్రతీ సంవత్సరం వచ్చే నిధులలో ఎంత శాతం మేరకు కేటాయిస్తారు? వారి దగ్గర సమాచారముంది.

ఉ. 10.10

రెండవ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో చూస్తే, పర్సంటేజ్ వారికి తెలిసినట్లయితే ఇచ్చిన సమాధానంలో ఉన్న సంఖ్య హాస్యాస్పదం.

మిస్టర్ ఛైర్మన్ : రైట్ రైట్.

శ్రీ సోము వీర్రాజు : రైట్ రైట్ కాదు అధ్యక్షా, నన్ను కొంచెం అర్థం చేసుకోవాలి. మంత్రివర్యులు, అధికారులు సమాధానం రాసి ఇచ్చే సందర్భంలో దీనికి ఎంతవరకు రిలయబులిటీ ఉందనేది తెలుసుకోకుండా వారు చదివే పోకడ ఏదైతే ఉందో ఇది పూర్తిగా అసత్యం. సర్వశిక్షా అభియాన్‌లో తరగతి గదుల నిర్మాణానికి మాగ్జిమం నిధులు ఉన్నాయి. ఈ పథకం 2000వ సంవత్సరంలో ప్రారంభించిన సందర్భంలో దీని క్రింద ఉన్నటువంటి తరగతి గదులు ప్రతీ మండలానికి 10 నుండి 15 ఉంటే 60 మండలాలు ఉన్నచోట సుబ్రహ్మణ్యం గారు చెప్పిన సంఖ్య అవుతుంది. కానీ, ఈవేళ ఎందుకు 7 వచ్చినవి, ఎందుకు 28 వచ్చినవి అనేది పరిశీలించి మంత్రివర్యులు చెప్పాలి. తరగతి గదులు ఇంత తక్కువ ఎందుకు ఉన్నాయి? ఎందుకు ఈ సంవత్సరంలో మంజూరు కాబడినాయి? దీనికి నిష్పత్తి ప్రకారం ఎన్ని తరగతి గదులు ఉండాలి? ఎందుకు ఇంత తక్కువ ఉన్నాయి? ఈ విధమైనటువంటి సమాధానం ఇచ్చిన అధికారుల మీద ఏమైనా చర్యలు ఉంటాయా? మంత్రిగారు చెప్పాలి. అదే సుబ్రహ్మణ్యం గారి ఆవేదన. ఈ సమాచారం అంతా ఎందుకు చెప్పారంటే ఇన్ని గదులు ఉన్నాయి, ఇంత బడ్జెట్ ఉంది, ఈ బడ్జెట్‌ను ఇప్పటివరకు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయారు? ఏ పర్సంటేజ్ మీద ఈ బడ్జెట్‌ను ఖర్చు పెట్టకుండా తక్కువ తరగతి గదులను మంజూరు చేశారు. ఈ సంవత్సరం మంజూరయిన తరగతి గదుల నిధులు ఏం చేశారనేది సుబ్రహ్మణ్యం గారి ప్రశ్న. దానికి మంత్రివర్యులు సమాధానం చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్: వీర్రాజు గారు చిన్న సప్లిమెంట్ వేయడానికి ఇంత ఉపోద్ఘాతమా?

శ్రీ సోము వీర్రాజు : నేను చెప్పిన దానిలో మొత్తం 5 సప్లమెంటరీలు ఉన్నాయి, వాటికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, సుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ఏ స్కూల్‌కు వెళ్లినా అక్కడ ఉపాధ్యాయులు చాలా బాధపడుతున్నారు. మాకు శాంక్షన్ అయ్యింది కానీ అమలు పర్చడం లేదని అంటున్నారు. దయచేసి మరొకసారి శ్రద్ధ వహించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఏ.యస్. రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్ అనే కార్యక్రమం 2004వ సంవత్సరంలో ప్రారంభించారు. ఇది చాలా మంచి కార్యక్రమం. నేను అనేక పాఠశాలలు పర్యటించిన సందర్భంలో చాలా పాఠశాలల్లో సగం గదులు మాత్రమే పూర్తయ్యాయి. అంటే ఒక బిల్డింగు పూర్తి కాకుండా ఫ్లోరింగ్ పూర్తికాకుండానో, ప్లాస్టింగ్ పూర్తికాకుండానో ఉండే గదులు చాలా స్కూల్స్‌లో గమనించాను. వాటిని పూర్తి చేయడానికి సర్వశిక్షా అభియాన్‌లో ఉన్న నిధులు ఉన్నాయి.

అటువంటి తరగతి గదులు ఎన్ని ఉన్నాయి, ఎప్పుడు పూర్తి చేస్తారనే సమాచారాన్ని తెలపాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు : సార్, కృష్ణా జిల్లాలో గన్నవరం మండలంలో కేసరపల్లె శివారులో ఇప్పటికే సర్వశిక్షా అభియాన్ క్రింద మూడు అదనపు తరగతి గదులు నిర్మించారు. వాటికి సంబంధించిన నిధులు రాలేదు. అందులో యస్.యస్.ఏకి సంబంధించి ఆ నిధులనేవి విడుదల చేస్తున్నారా, లేదా? కాంట్రాక్టర్లు సగంలో కూడా పని వదిలి పెట్టే పరిస్థితి వస్తోంది. ఆ భవనాలన్నీ కూడా పూర్తి చేయాలి. నేను పేరుతో సహా చెప్పాను సార్, దానికి సమాధానం చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, సభ్యులందర్నీ అభినందిస్తున్నాను. చాలా ఉత్సాహంతో బాగా ప్రిపేర్ అయ్యి వస్తే మంత్రులకు కూడా పని ఉంటుంది. కాస్త ఎలాబరేట్‌గా చెప్పాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మన్: ఎలాబరేట్‌గా చెబితే మిగతా ప్రశ్నలకు సమయం సరిపోదు.

శ్రీ సోము వీర్రాజు : ఎలాబరేట్‌గా కాదు అధ్యక్షా, ఎంత పర్సంటేజ్ సర్వశిక్షా అభియాన్ క్రింద కేటాయిస్తున్నారనేది చెప్పాలి.

డా. పల్లె రఘునాథరెడ్డి: సభ్యులు తూర్పుగోదావరి జిల్లా గురించి అడిగారు. 2001-02వ సంవత్సరంలో 416 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశారు. మంజూరు అయిన మొత్తం రూ.3,74,25,000/-. 2002-03వ సంవత్సరంలో 450 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశారు. మంజూరు అయిన మొత్తం రూ.7,20,00,000/-. 2003-04వ సంవత్సరంలో 350 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశారు. మంజూరు అయిన మొత్తం రూ.4,90,00,000/-. 2004-05వ సంవత్సరంలో 204 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశారు. మంజూరు అయిన మొత్తం రూ.3,26,00,000/-. 2005-06వ సంవత్సరంలో ఏమీ శాంక్షన్ చేయలేదు. 2006-07వ సంవత్సరంలో 1100 క్లాస్ రూమ్స్ శాంక్షన్ చేశాము. మంజూరు అయిన మొత్తం రూ.27,50,00,000/-. 2007-08వ సంవత్సరంలో 493 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.15,28,00,000/-. అదేవిధంగా 2008-09వ సంవత్సరంలో 466 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.17,14,00,000/-. 2009-10వ సంవత్సరంలో 100 క్లాస్‌రూమ్స్ ఇచ్చాము, మంజూరు అయిన మొత్తం రూ.4కోట్లు. 2010-11వ సంవత్సరంలో 956 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ. 38,24,00,000/-. 2011-12వ సంవత్సరంలో 1014 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.55,29,00,000/-. 2012-13వ సంవత్సరంలో 1588 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.86,08,00,000/-. 2013-14వ సంవత్సరంలో 9 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.54,90,000/-. 2014-15వ సంవత్సరంలో 124 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.11,96,00,000/-. 2015-16వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లాలో ఏమీ శాంక్షన్ చేయలేదు. ఎందుకంటే, class rooms saturation point కు వచ్చాయి. మళ్లీ సర్వ్యే చేస్తే స్టూడెంట్స్ యొక్క స్ట్రెంగ్త్‌ను బట్టి 2016-17వ సంవత్సరంలో 65 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు అయిన మొత్తం రూ.5,35,00,000/-. అంటే తూర్పుగోదావరి జిల్లాకు మొత్తం 5,120 క్లాస్‌రూమ్స్ ఇచ్చాము, రూ.117,04,20,000/- మంజూరు చేయడం జరిగింది. క్లాసురూముల నిర్మాణానికి అనుమతులు, నిధులు ఏవిధంగా ఇస్తామంటే, విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్‌లో మొదటిసారిగా అన్ని స్కూళ్లను కంప్యూటరైజ్ చేసి ఆన్‌లైన్‌లో పెట్టాము. తూర్పు గోదావరి జిల్లాలో ఏ స్కూల్ చూడాలన్నా ఆన్‌లైన్‌లో చూడొచ్చు. కాంపౌండ్ వాల్ నుండి క్లాస్‌రూమ్స్ వరకు విద్యార్థులు ఎంతమంది ఉన్నదీ చూసుకోవచ్చు. స్ట్రెంగ్త్‌ని బట్టి అడిగినా అడగక పోయినా, విద్యార్థుల సంఖ్యను బట్టి క్లాస్‌రూమ్స్

మంజూరు చేస్తాము. 60 మంది పిల్లలుంటే రెండు తరగతి గదులు తప్పనిసరిగా ఇస్తాము. 61 నుండి 90 మంది పిల్లలు ఉంటే వాళ్లు వద్దన్నా సరే 3 తరగతి గదులు ఇస్తాము. 91 నుండి 120 మంది పిల్లలు ఉంటే 4 తరగతి గదులు ఇస్తాము. 121 నుండి 200 మంది పిల్లల వరకు 5 తరగతి గదులు ఇస్తాము. 200 పైబడి, 40 మంది పిల్లలకు మరొక అదనపు తరగతి గది ఇస్తాము. ఆ వివరాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి, కంప్యూటరైజ్ చేశాము. ప్రతీ స్కూల్‌లో స్టాఫ్ ఎంతమంది ఉన్నదీ, మరుగుదొడ్లు ఉన్నాయా, లేవా, త్రాగునీరు సౌకర్యం ఉన్నదీ లేనిదీ అన్ని వివరాలు చూసుకోవచ్చు.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మంత్రిగారు 2001వ సంవత్సరం నుండి ఉన్న సమాచారం చెప్పారు. కానీ, నేను అడిగింది కేవలం ఒక్కటే. నేను అడిగిందల్లా.....

డా. పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికే చెబుతున్నాను.

MR. CHAIRMAN: Subrahmanyam garu, please take your seat.

డా. పల్లె రఘునాథరెడ్డి : తూర్పుగోదావరి జిల్లాలో క్లాస్‌రూమ్స్‌లో ప్రస్తుతం 2016-17వ సంవత్సరంలో 65 క్లాస్‌రూమ్స్ శాంక్షన్ చేశాము, మంజూరు చేసిన మొత్తం రూ.5,16,00,000/-. ఎక్స్‌పెండిచర్ సున్నా. ఇంకా ఖర్చు పెట్టలేదు. నిధులు ఖర్చు పెట్టనందుకు పి.ఓ, ఎస్.ఎస్.ఏకు మెమో ఇస్తాము, ఆ నిధులు ఖర్చుపెట్టేలా చూస్తాము. మరొకటి ఉంది అధ్యక్షా. 654 క్లాస్‌రూమ్స్‌కు గాను, రూ.80,90,00,000/- రిలీజ్ చేశాము. వాళ్లు ఇప్పటి వరకు 154 క్లాస్‌రూమ్స్ మాత్రమే పూర్తిచేసి, రూ.12,55,00,000/- ఖర్చుపెట్టారు. మిగిలినవి కూడా పూర్తి చేసేందుకు అధికారులకు ఆదేశాలిస్తాము. అవసరమైన చోట, సభ్యులు మా దృష్టికి తీసుకునివస్తే ఈ నిబంధనల పరిధిలో ఉంటే తప్పకుండా శాంక్షన్ చేస్తాము. కేంద్రప్రభుత్వం నుండి కూడా కొన్ని బకాయిలు రావాల్సి ఉన్నాయి. అవికూడా వచ్చేలా చూసి అన్ని క్లాస్‌రూమ్స్ కంప్లీట్ చేసేలా చూస్తాము.

ఉ.10.20

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ( ఉపాధ్యాయ నియోజక వర్గం - శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ప్రతి సంవత్సరం జిల్లాల వారీగా విద్యార్థుల సంఖ్యను బట్టి తరగతిగదుల్ని కేటాయించడం వాస్తవం. కానీ, అది గ్రౌండ్ లెవల్లో అమలు అవ్వడం లేదు. వివిధ రకాల స్టేజ్‌లలో అవి నిలిచిపోతున్నాయి. దానికి కారణమేంటంటే, రాష్ట్రప్రభుత్వం వాటా, కేంద్రప్రభుత్వం వాటా, మ్యాచింగ్ గ్రాంటులకు సంబంధించి మంజూరు కాకపోవడం వల్ల కాంట్రాక్టర్లు కూడా మధ్యలోనే వదిలి వేయడం వల్ల అవి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. మా విజయనగరం జిల్లా తీసుకుంటే ఆర్‌ఎంఎస్‌ఏ క్రింద మొత్తం ముప్పై లక్షలతో ఒక భవనం సగంలో ఆగిపోయింది. అదే పాఠశాలలో ఎస్ఎస్ఏ క్రింద 20 లక్షలతో మరొక భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం జరిగింది. నేను చెప్పేదేమంటే, కో-ఆర్డినేషన్ చేసుకుని ఒక పాఠశాలలో భవన నిర్మాణం జరుగుతుంటే, అది సగంలోనే ఆగిపోతే అది పూర్తి చేసి మరో భవన నిర్మాణానికి వెళ్లినట్లయితే ఉపయోగం ఉంటుంది. కానీ, ఈ గ్రాంటు దీనికి, ఈ గ్రాంటు దానికి అని కేటాయించడం వల్ల రెండూ పూర్తి కాకుండా ఉంటున్నాయి. అప్పుడు ఏదీ పూర్తి కావడం లేదు. ఇప్పుడు ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పదోతరగతి పరీక్షలు చెట్టుకింద కూర్చొని రాయాల్సిన పరిస్థితి ఉంది. ఆ పర్పస్ సర్వ్ అవడం లేదు. డబ్బులు వృథా అవుతున్నాయి. దయచేసి కో-ఆర్డినేషన్ చేసుకుని ఏ పాఠశాలకు గ్రాంటు ఇచ్చామో అది పూర్తయ్యాక, మరోకదానికి గ్రాంటు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు విజయనగరం గురించి మాట్లాడారు. నేను విజయనగరం జిల్లాకు ఇన్‌ఛార్జి మినిస్టర్‌ని కూడా. సభ్యులు శ్రీనివాసులు నాయుడు గారు విజయనగరం గురించి మాట్లాడారు. అక్కడ 44 పాఠశాలలకు ఈ సంవత్సరం కూడా రూ.3,36,20,000 మంజూరు చేశాము. ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు. గౌరవ సభ్యులకు నేను చెప్పేదేమంటే, ప్లానింగ్ బోర్డు మీటింగ్సు ఉంటాయి. ఎస్ఎస్ఏకి సంబంధించి పీఓ అందుబాటులో ఉంటారు. వాళ్లతో పర్స్యూచేసి స్పీడప్‌చేయాలని మా సభ్యులను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇన్‌ఛార్జి మినిస్టర్ గారు ఉన్నప్పుడు అడుగండి. (సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుని ఉద్దేశించి). ఇక్కడే సభలోనే అడుగండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: (మంత్రిగారిని ఉద్దేశించి) జిల్లా పరిషత్‌కి సంబంధించినవి కూడా మీ దృష్టికి తీసుకువచ్చానండి.

## విద్యార్థుల ఆత్మహత్యలపై కమిటీ

ప్రశ్న నెం.9537(42)

సర్వశ్రీ మహ్మద్ జానీ, పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విద్యార్థుల ఆత్మహత్యల వెనుక గల కారణాలను అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన ద్విసభ్య కమిటీ ఏదైనా నివేదికను సమర్పించిందా?

ఆ) అయితే, ఆ నివేదిక యొక్క వివరాలు ఏమిటి ?

ఇ) ఇటువంటి సంఘటనలను నివారించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మానవవనరుల అభివృద్ధి శాఖమంత్రివర్యులు గారి తరఫున సమాచార మరియు పౌర సంబంధాలు, సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్లు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల సాధికారత మరియు సంబంధాలు తెలుగు భాష మరియు సంస్కృతి, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారత శాఖమంత్రి వర్యులు (డా.పల్లె రఘునాథరెడ్డి):

అ) లేదండీ. ఇంకా ఆ కమిటీ నివేదికను సమర్పించలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) నివేదిక అందిన వెంటనే, ప్రభుత్వం సిఫార్సులను పరిశీలించి, తదుపరి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ మహ్మద్ జానీ (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, విద్యాలయాల పద్ధతులు గడబిడ అయింది, కాస్తంత ఓవర్ అయింది. విద్యార్థుల విద్య అంతా గందరగోళం అయింది. దాని మీద ఏం కమిటీ వేశారు? ఎప్పుడు వేశారు? సభ్యులెవరు? ఏం విచారించారు? ఎప్పటి దాకా పడుతుంది? అది చెప్పండి. ఈ లోపల ప్రభుత్వం ఈ ఆత్మహత్యలను అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుందా అనేది తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ఎక్కువగా కార్పొరేట్ కళాశాలలో ఈ ఆత్మహత్యల పరంపర చాలా జోరుగా కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం తిరుపతిలోని నారాయణ విద్యాసంస్థల్లో సాయిచరణ్ నాయక్ అనే విద్యార్థిని ఆ యాజమాన్యం కొట్టి గాయపరచారో, చంపబడ్డారో, భవనం పై నుంచి దూకాడో కానీ దానిని ఆత్మహత్యగా నమోదు చేశారు. ఒక విద్యార్థి కొట్టుకుని చనిపోయాడు. ఈ రకంగా ఒక్క నారాయణ విద్యాసంస్థల్లోనే విద్యార్థుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంటే మీరు ఎప్పుడు నివేదికను సమర్పిస్తారు? విద్యార్థుల దగ్గర వేలాది రూపాయల ఫీజులు కట్టించుకొని కూడా ఎందుకు వాళ్లు ఇలా చంపబడుతున్నారు? ఇది చాలా సీరియస్ ఇష్యూ. మానవ వనరుల శాఖ మంత్రి గారు ఇక్కడ సభలో లేరు. వారి తరఫున మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి గారు సమాధానం చెబుతున్నారు. దయచేసి మీరైనా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చెప్పాలని లేదంటే ఇది బర్నింగ్ ఇష్యూగా మారుతుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డా.ఎం.వి.వి.ఎస్ మూర్తి (స్థానిక సంస్థలు– విశాఖపట్నం): అధ్యక్షా, ఇది నిజంగా బర్నింగ్ ఇష్యూనే. దీనికి వాస్తవ కారణాలు ఏమిటో తెలుసుకోవడానికి మనం కమిటీలు వేశాం. ఆ కమిటీని టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం తీసుకువచ్చి, ఆ చర్యల్ని అమలు చేయడానికి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు స్కూల్స్‌లోనే ఈ ఆత్మహత్యలు జరుగుతున్న మాట వాస్తవం. ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు జరగడం లేదు? అసలు కారణాలేమిటి? దీనికి, దానికి ఉన్న వ్యత్యాసం ఏంటి? దానిని ఎవరైనా అనలైజ్ చేశామా? ఆ కారణాలు కమిటీకి తెలుసుకునే అవకాశం ఉంది, తెలుసుకోవచ్చు. ప్రైవేటు పాఠశాలలకు మనం అనుమతులు ఇచ్చేటప్పుడు , ఒక గదిలో పెట్టి చదువు చెప్పడం, ఆ గదిలోనే పది మంది పట్టే దానిలో వంద మందిని ఉంచి పాఠశాలలు నడిపేస్తున్నారు. అసలు ప్రతి పాఠశాలకి కూడా ఒక ఆట స్థలం ఉండాలి. లేదా ఒక నియమావళి ఉండాలి. దానికి ప్రభుత్వానికి కమిటీ రిపోర్టు అవసరం లేదు. మంత్రిగారు అధికారులకు చెప్పి, చర్యలు తీసుకుంటే, ఇన్‌స్పెక్షన్ వేస్తే ఏ పాఠశాలలో ఏం జరుగుతుందనేది అందరికీ తెలుస్తుంది. ఆయా పాఠశాలల్లో ఉండే నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించవలసి ఉంది, అలా చేయని వాళ్లమీద చర్యలు తీసుకోండి. ఇద్దరుముగ్గురు మీద చర్యలు తీసుకుంటే తరువాత ఆటోమేటిక్‌గా మిగిలిన వాళ్లు చేయరు. ఎందుకు ఆత్మహత్యలు జరిగి ప్రాణాలు పోతున్నాయి? అందులోను పిల్లల ప్రాణాలు చాలా విలువైనవి. వారి ప్రాణాలు రక్షించడానికి కఠినమైన చర్యలు తీసుకోవడానికి పాఠశాలలను తనిఖీ చేయించండి. ప్రైవేటు పాఠశాలలో ఆట స్థలాలు లేవు, పరీక్షలు నిర్వహించడానికి వారికి అనుమతులు ఉండవు, వేరే పాఠశాలకు తీసుకువెళ్లి పరీక్షలు రాయిస్తారు, అసలు ఆట స్థలాలే ఉండవు, సెలవులు ఉండవు, వీటన్నింటికి కారణాలు తెలియాలి కదా? మంత్రిగారు అలా చూస్తూ ఊరుకుంటే ఎలా, విద్యాశాఖమంత్రిగారు ఎప్పుడూ ఈ సభకు రారు? వారి శాఖను మార్చి వీరికిస్తే బాగుంటుందేమో చూడండి.

డా. ఏ.ఎస్. రామకృష్ణ: అధ్యక్షా, ఈ ఆత్మహత్యల మీద గుంటూరులో గంటా శ్రీనివాసరావు గారు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యంతో ఒక ప్రత్యేక మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మీటింగులో నేను, శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు, శ్రీ గంటా శ్రీనివాసరావు గారు, డా. వేణుగోపాలరెడ్డి గారు కూడా పాల్గొనడం జరిగింది. చాలా కూలంకషంగా వీటిమీద డిస్కస్ చేశాము. కారణాలు మాట్లాడారు, కమిటీకూడా వేయడం జరిగింది. ఆ కమిటీ వేసిన తరువాత కూడా గుంటూరులో పి.జి విద్యార్థిని ఆత్మహత్యకు గురైంది. అంటే అది నారాయణ విద్యాసంస్థలు ఒక్కదానికే పరిమితం కాలేదు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పి.జి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. దానికి కారణం కూడా తేల్చడం జరిగింది. అది ఒక్కటే కాదు, చాలా సందర్భాలు ఉన్నాయి. దీనికి ఒక ప్రధాన కారణం ఈ సీసీఇ వల్ల కూడా అపకీర్తి వచ్చింది.

డా. ఎం. గేయానంద్: సార్, సార్ ఒక్కవిషయం సార్. ఈ రోజు కార్పొరేటు కాలేజీలన్నీ.....

Dr. A.S. RAMAKRISHNA: Sir, it is not confined to Narayana Educational Institutions.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, నేను ఒక్క నారాయణ కాలేజే అనడం లేదు.

MR.CHAIRMAN: Geyanand garu, please, take your seat. Let the Minister answer. I am not allowing anybody.

డా. ఎం. గేయానంద్: సార్, అన్ని కార్పొరేట్ కాలేజీల్లో కూడా ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. వాళ్లు విద్యార్థులపై ఒక నిరంకుశ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఈ సభ ద్వారా ఒక కమిటీ వేయండి సార్. అప్పుడు విద్యాలయాలన్నీ తిరుగుదాం, ఎందుకు ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నారనేది చూద్దాము. ఇది చాలా సీరియస్ విషయం సార్. దీనిమీద సభాహక్కుల కమిటీ వేయాలి సార్. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా.పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు మహ్మద్ జానీ గారు, యండపల్లి శ్రీనివాసులు రెడ్డిగారు, శ్రీ ఎం.వి.వి.ఎస్.మూర్తి గారు మాట్లాడారు, వారి ఆవేదన నాకు బాగా అర్థమైంది. కారణమేమంటే, నాకు కూడా చాలా విద్యాసంస్థలు ఉన్నాయి. ఆ సాధకబాధకాలు, ఆవేదన నేను అర్థం చేసుకోగలను. ఈ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థులు అంటే ఇంటర్ మొదటి మరియు రెండో సంవత్సరం చదివే మొత్తం విద్యార్థుల సంఖ్య దాదాపుగా పది లక్షల పైచిలుకు ఉంది. 2218 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలు వాళ్లు చెప్పినట్లు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలల్లో కానీ, కొన్ని యూనివర్సిటీలలో కానీ ఆత్మహత్యలు జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కారణాలేమైనప్పటికీ, ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసరు మరియు ఇతర అధికారుల్ని పంపించి దాని మీద ఎప్పటికప్పుడు తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఇంటర్మీడియట్ బోర్డు సీనియర్ ఆఫీసర్ ద్వారా కూడా ఈ కేసులు విచారణ జరుపుతున్నాము. సంబంధిత కళాశాల వైఫల్యం అని తెలిసినట్లయితే, నీనా అనే భేదం లేకుండా అన్ని కళాశాలల మీద చర్యలు తీసుకొంటున్నాము. కేసులు కూడా పెట్టడం జరుగుతోంది. 2014వ సంవత్సరంలో 9మంది విద్యార్థులు, 2015వ సంవత్సరంలో 11 మంది విద్యార్థులు, 2016వ సంవత్సరంలో ముగ్గురు విద్యార్థులు, 2017వ సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. దీనిలో విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలు అన్వేషించమని, లోతుగా అధ్యయనం చేయమని ద్విసభ్య కమిటీని వేశాము.

ఉ.10.30

అధ్యక్షా, వారిలో రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ శ్రీ చక్రపాణి గారు. ఈయన ఇంటర్మీడియట్ బోర్డులో కమీషనర్‌గా పనిచేశారు. అలాగే శ్రీమతి రత్నకుమారి గారు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో వి.సి.గా పనిచేశారు. కాబట్టి ఆవిడ, చక్రపాణిగార్ని ద్విసభ్య కమిటీలో సభ్యులుగా వేయడం జరిగింది. తేదీ 30-09-2015 నాడు ఈ ద్విసభ్య కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీకి ప్రభుత్వం సూచించింది ఏమిటంటే – ఈ విద్యార్థులు ఆత్మహత్యలకు ఎందుకు పాల్పడుతున్నారు? ఆ కారణాలను అన్వేషించమని, అధ్యయనం చేయమని, ఈ ఆత్మహత్యల నివారణకు కావలసిన సూచనలు, సలహాలు ఇమ్మని, ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను కూడా సూచించమని స్పష్టంగా వారికి ఆర్డర్సు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలో ఉండే గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి పట్టణాలలో పర్యటించారు.ఆయా ప్రాంతాలలోని విద్యార్థులతోను, మేనేజ్‌మెంట్‌వారితోను, విద్యార్థుల

తల్లిదండ్రులతోను, స్టాఫ్ మెంబర్స్‌తో కూడా మాట్లాడారు. అంతేగాకుండా, పోలీసు అధికారులను పిలిచి అన్ని కోణాలలో కూడా అధ్యయనం చేసి సమావేశాలను నిర్వహించారు. ఈ కమిటీ తుది నివేదిక ఏప్రిల్15, 2017 లోపల ఇవ్వమని చెప్పాము. ఈ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే తప్పకుండా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. Meanwhile, అన్ని కళాశాలలకు కూడా ఈ కమిటీ సభ్యులు శ్రీ బి.వి. పట్టాభిరామ్‌ని కానీ, శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ వంటి మానసికంగా బాగా ఎలివేట్ చేసే వారి ద్వారా personality development లో కౌన్సిలింగ్ ఇప్పించి, వారిలో ఒక ధైర్యాన్ని, స్థైర్యాన్ని ఇచ్చేందుకు కూడా వీరితో విద్యార్థులను కలుపుతూ సెమినార్లను కూడా ఏర్పాటు చేస్తున్నాము.

అధ్యక్షా, ప్రతి ఒక్కచోటా ఇందుకు సంబంధించిన కారణాలు కూడా చాలా విచిత్రంగా ఉన్నాయి. కొన్ని అంశాలు మా దృష్టికి వచ్చినటువంటివి – ఈ ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయనేది ప్రాథమికంగా చూస్తే, parents not to come home during the holidays. ఇది ఒక రీజన్. Parents pursue for more marks. ఎక్కువ మార్కులు రావాలని ఒత్తిడి తీసుకురావడం అనే అంశాలు కూడా దృష్టికి వచ్చాయి. కొంతమంది కుటుంబ పరమైన, వ్యక్తిగతమైన సమస్యలతోను, మరి కొంత మంది హోం సిక్‌నెస్ వలన చనిపోతున్నారు.

డా. ఎం. గేయానంద్ : (మైకు లేకుండా) సార్, ఇది చాలా అన్యాయం.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : (మైకు లేకుండా) సార్, తల్లిదండ్రులు ఎవరూ పిల్లల్ని చంపుకోరు.

డా. ఎం. గేయానంద్ : మంత్రిగారు ఇచ్చిన సమాధానాలు తప్పు సార్....

MR.CHAIRMAN : Dr. Geyanand, please, take your seat.

(ఈ దశలో గౌరవ సభ్యులు సర్వశ్రీ డా. ఎం. గేయానంద్, ఎం.వి.ఎస్. శర్మ, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావులు పోడియం వద్దకు వచ్చి మాట్లాడసాగారు.)

(గౌరవ సభ్యులు సర్వశ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, గాదె శ్రీనివాసులు నాయుడు, రెడ్డి సుబ్రహ్మణ్యం, మహ్మద్ జానీ, గుండుమల తిప్పేస్వామి తదితరులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు.)

డా. ఎం. గేయానంద్ : మంత్రిగారు ఇచ్చిన సమాధానం తప్పు సార్. తల్లిదండ్రుల మీద నింద వేస్తారేమిటి సార్?

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ (పట్టభద్రుల నియోజక వర్గం– శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): తల్లిదండ్రులు పిల్లల్ని చంపుకుంటారా సార్?

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : కార్పొరేట్ విద్యాసంస్థల వైపు ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తోందా ఏమిటి సార్? పిల్లల ఆత్మహత్యలకు కారణం తల్లిదండ్రులని చెప్పడం సిగ్గు చేటు సార్... ఇది చాలా సిగ్గు చేటు సార్...

డా. ఎం. గేయానంద్ : కుటుంబ సమస్యల వలన పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనడం సిగ్గు చేటు సార్. ప్రైవేటు కళాశాలల్లో పిల్లలు కుటుంబ కారణాల వలన చనిపోతున్నారా సార్?

MR. CHAIRMAN : Dr. Geyanand, please take your seat.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ఏం మాట్లాడుతున్నారు సార్, ఇది చాలా అన్యాయం. తల్లిదండ్రులు పిల్లల ఆత్మహత్యలకు కారణమని చెప్పడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటు సార్.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ఇది ఎక్కడి న్యాయం సార్... మేనేజ్‌మెంట్ ఒత్తిడి, ఒకటా రెండా... కుటుంబ సభ్యుల ఒత్తిడి వలన చనిపోతున్నారనడం అన్యాయం సార్.

డా. ఎం. గేయానంద్ : సార్, దీనిమీద ఒక సభా హక్కుల కమిటీ వేయాలి సార్.

(అంతరాయం)

MR. CHAIRMAN : Dr. Geyanand, please take your seat. No, No, please, take your seat.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : తల్లిదండ్రులు తమ పిల్లల్ని చంపుకోవడానికి అక్కడకు పంపిస్తారా సార్?

డా.ఎం. గేయానంద్ : సార్ దీనిపైన ఒక సభా కమిటీని వేయమనండి. ప్రైవేటు కళాశాలల

MR. CHAIRMAN: Nothing will go on record. Please, take your seats.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం : మంత్రిగారు చెప్పే సమాధానాలను వినమనండి సార్.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు– గుంటూరు) : ఒక సభా కమిటీని వేయమనండి సార్.

MR. CHAIRMAN : No, No, please, take your seats. Otherwise, I will adjourn the House. Nothing will go on records.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : తల్లిదండ్రులు తమ పిల్లల్ని చంపుకోవడానికి అక్కడకి పంపిస్తారా సార్? ఇది చాలా అన్యాయం.

Mr. CHAIRMAN : Sarma garu, Srinivasulu Reddy garu please, take your seats. Mr. Srinivasula Reddy please, go to your seat. Discipline లేదు మీకు. What do you want? మీరు సీట్లలోకి వెళ్ళండి. మంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ఒక సభా కమిటీని వేయమనండి సార్.

డా. ఎం. గేయానంద్ : సార్, దీనిపైన ఒక కమిటీని వేయమనండి సార్. మంత్రిగారు చెపుతున్న సమాధానం తప్పు సార్. తల్లిదండ్రులు తమ పిల్లల్ని చంపుకోరు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ముందు ఆయన చెప్పేది మీరు వినండి సార్, ప్లీజ్ గో టు యువర్ సీట్స్. మీరు మీ స్థానాలలోకి వెళ్ళకపోతే ఈ హౌస్‌ను అడ్జర్న్ చేస్తాను. That's all right.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : సార్, తల్లిదండ్రుల మీద నిందలు వేస్తున్నారు...

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : మంత్రిగారు చెప్పే సమాధానాలు తప్పు సార్. తల్లిదండ్రులు ఏ విధంగా పిల్లల్ని చంపుకుంటారు? సార్, అందరితో కలిపి ఒక సభా కమిటీని వేయండి.

మిస్టర్ ఛైర్మన్ : శర్మగారూ, ప్లీజ్ మీ స్థానాలలోకి వెళ్ళండి. శర్మగారూ ఏం లాభం ఇంత సీనియారిటీ ఉంది. మీరు అనుకున్నట్లే చెపుతారా? ఆయన దగ్గర ఉన్నదే చెపుతారు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : సార్, ఒక సభా కమిటీని వేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ : రైట్ సార్. మీరు కూర్చోండి. మీ, మీ స్థానాలలోకి వెళ్ళి కూర్చోండి...

డా. ఎం. గేయానంద్ : మంత్రిగారు చెప్పే సమాధానాలు తప్పు సార్. ఒక కమిటీని వేయమనండి..

మిస్టర్ ఛైర్మన్ : గేయానంద్ గారు మీరు మీ సీట్లోకి వెళ్ళి కూర్చోండి. రఘునాథరెడ్డి గారు, please hear me, get the report from the Trisabhya Committee and study the report in detail. Later, convene a meeting and get a solution to it. అంతకన్నా వేరే మార్గం లేదు.

(గౌరవ సభ్యులు తమ, తమ స్థానాలలోకి వెళ్ళి కూర్చున్నారు.)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : తల్లిదండ్రుల మీద నిందలు వేస్తున్నారు సార్.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి సార్.

డా. పల్లె రఘునాథ రెడ్డి : దయచేసి గౌరవ సభ్యులను కోరేదేమిటంటే దీనిపైన ద్విసభ్య కమిటీ వేశాము. కమిటీ నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ మహ్మద్ జానీ : (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది నేను వేసిన ప్రశ్న. మంత్రిగారు రిప్లై ఇవ్వాలి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభా నియోజక వర్గం) : (మైకు లేకుండా) అధ్యక్షా, మంత్రిగారు పిల్లల జీవితాలతోను, తల్లిదండ్రుల...

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అందరూ కూర్చోండి. కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత, ద్విసభ్య కమిటీ నివేదిక వచ్చిన తరువాత చెప్పండి. కమిటీ వేశారు కదా. ఆ నివేదిక వచ్చిన తరువాత చెప్పండి.

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ : (మైకు లేకుండా తమ స్థానంలో నిలబడి) సభా కమిటీ వేస్తారో వేయరో చెప్పండి సార్?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : (మైకు లేకుండా) సార్, కమిటీ నివేదిక వచ్చిన తరువాత...

డా. పల్లె రఘునాథ రెడ్డి : సార్, దయచేసి నేను చెప్పేది వినండి.. గౌరవ సభ్యులు సంయమనం పాటించండి. ఇది పెద్దల సభ. ఇక్కడ పెద్ద మనుషులు ఉన్నారు. పోలీసులు కూడా ఐడెంటిఫై చేస్తున్నారని చెప్పాను. దయచేసి మీ మనసులను ఇబ్బంది పెడితే క్షమించండి. మీ మనోభావాలు హర్ట్ అయ్యి ఉంటే క్షమించండి. నేను కూడా ఉపాధ్యాయుడిగా పనిచేశాను. నాకూ బాధ్యత ఉంది. మీ మనోభావాలు దెబ్బతింటే క్షమించండి. కాకపోతే నేను చెప్పేదేమిటంటే – ద్విసభ్య కమిటీ రిపోర్టు ఇస్తుంది. అందులో సీనియర్ అధికారులను సభ్యులుగా వేశాము. ఒక రిటైర్డ్ వైస్‌ఛాన్సలర్‌ని కూడా వేశాము. వారి యొక్క నివేదిక వచ్చిన వెంటనే సభలో దానిని నివేదించి దానిమీద తగిన చర్యలు తీసుకుంటాము. అలాగే, నాయక్ గారు చనిపోయారని చెప్పారు. అలాగే, వైస్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డిగారి పైన కూడా కేసు బుక్ చేశాము. దానిపైన కూడా ఎంక్వైరీ జరుగుతోంది. ఎలాగైనా అధ్యక్షా, ఈ ఆత్మహత్యలను ఆపాలి. ఆ పిల్లలు పడే ఒత్తిడిని కూడా తగ్గించాలి. ఏదైనా మేనేజ్‌మెంట్ పరంగా తప్పులు ఉంటే వాటిపైన కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ఏది ఏమైనప్పటికీ ఇది బాధాకరమైన సమస్య. ఎందుకంటే, ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న పిల్లలు ఈ విధమైన ఒత్తిళ్ళకు గురై చనిపోవడాన్ని ఎవరూ హర్షించరు. తప్పకుండా వీటికి సంబంధించి ప్రభుత్వం చిత్తశుద్ధితో, అంకితభావంతో ఉంది. శీఘ్రంగా ఎంక్వైరీ చేస్తాము. అన్ని చర్యలూ తప్పకుండా తీసుకుంటాము. గౌరవ సభ్యులు ఆందోళన పడవలసిన అవసరం లేదు. అంత ఆవేశపడవలసిన అవసరం కూడా లేదు. ఎందుకంటే, ప్రభుత్వం కూడా ఈ సమస్యలను గుర్తించి, వెంటనే

కమిటీని కూడా వేసింది. 2017, ఏప్రియల్ 15వ తారీఖు కల్లా నివేదిక రావాలి. అది వచ్చిన తరువాత సభకు నివేదించి తగిన చర్యలు తీసుకుంటాము అధ్యక్షా.

## అల్పసంఖ్యాకుల కోసం నిధులు

ప్రశ్న నెం.9601 (43)

సర్వశ్రీ దేవసాని చిన్న గోవింద రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) 2014-15, 2015-16 మరియు 2016-17లో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు కేటాయించిన మొత్తం మరియు విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

(ఆ) దానిలో ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవనీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రివర్యులు (డా. పల్లె రఘునాథ రెడ్డి):

(అ) 2014-15, 2015-16 & 2016-17 సంవత్సరంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖకు సంబంధించిన నిధుల కేటాయింపులు, విడుదల మరియు ఖర్చుల వివరాలను దిగువ చూపడమయింది.

(I) 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.54759.93 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.38972.72 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.34624.23 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(II) 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.46882.27 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.44182.67 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.33572.96 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(III) 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.71869.70 లక్షల మొత్తాన్ని కేటాయించడం జరిగింది. రూ.70255.82 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. రూ.63101.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

అధ్యక్షా, ఈ మూడు సంవత్సరాలలో ఎంత బడ్జెట్ కేటాయించామో, ఎంత విడుదల చేశామో, ఎంత ఖర్చు చేశామో సవివరంగా చెప్పడం జరిగింది.

ఉ.10.40

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన ఫిగర్స్‌కి, రిప్లై ఇచ్చిన ఫిగర్స్‌కి నాకేమి పొంతన కనిపించడం లేదు. ఒకసారి స్టేట్‌మెంట్ చూసుకుంటే ఏది వాస్తవమో చెబితే దానిని బట్టి తెలుసుకోవచ్చు. 2014-15వ సంవత్సరంలో అల్పసంఖ్యాక వర్గాల వారి స్టేట్‌మెంట్ ఒకసారి పరిశీలిస్తే బడ్జెట్ కేటాయింపులో రూ.54759.93 లక్షలు. దీనిలో విడుదల చేసింది పోను ఖర్చు చేసింది రూ.34,624 లక్షలు. అంటే ఒక్కచోట మాత్రమే రూ.20.130 లక్షలు బడ్జెటు కేటయింపుకి, ఖర్చుకి తేడా ఉంది. 2015-16వ సంవత్సరంలో చూస్తే రూ.46,832.27 లక్షలు బడ్జెట్ కేటాయింపు అయితే, ఈ స్టేట్‌మెంట్ ప్రకారం వారు ఖర్చు పెట్టింది రూ.33572.96 లక్షలు. దీనిలో రూ.13,259 లక్షలు కుదించారు. మూడవ సంవత్సరంలో

ఆనవాయితీ మాత్రం తప్పటం లేదు. కుదింపు మాత్రం రెగ్యులర్‌గా చేస్తున్నారు. 2016-17వ సంవత్సరంలో రూ.71,859.70 లక్షల కేటాయిస్తే విడుదల చేసింది ఎంతైనా గాని, ఖర్చు చేసింది మాత్రం రూ.63,101 లక్షలు. దీనిలో మిగిలినది రూ.8,758.70 లక్షలు. మీరు అక్కడ ఒకటి కుదించారు. కుదించకుండా ఉన్నది ఎక్కడ? మంత్రి గారికి చెబితే బడ్జెట్ ఎక్కడ ఎంత కేటాయించామో అంత ఖర్చు పెట్టామని అన్నారే మీరు ఇచ్చిన ఫిగర్సే సార్ ఇది. అంటే వారికి అవసరాలు లేవనా? మీరు ఇచ్చిన ఫిగర్స్‌లో, మీరు బడ్జెట్ కేటాయించింది, విడుదల చేసింది, ఖర్చు పెట్టింది ఎంత? మూడు సంవత్సరాలు అయినా బడ్జెట్ కేటాయింపుకి, ఖర్చు పెట్టిన దానికి మధ్య గణనీయమైన వ్యత్యాసం కనిపిస్తోంది. మీరు మాత్రం బడ్జెట్ కేటాయింపు మొత్తం ఖర్చు పెట్టామని అంటున్నారు. వారికి ఏమైనా అవసరాలు లేవనా? అల్పసంఖ్యాక వర్గాల వారు అంటే ముస్లీం మైనారిటీస్, క్రిస్టియన్ మైనారిటీస్ ప్రస్తుత స్టేట్‌మెంట్‌లో రెండింటిని కలిపి, ఉర్దూ అకాడమీ వీటన్నింటిలో మొత్తం కలిపి ఇచ్చారు. వీటికి వివరణ ఇవ్వండి సార్. ఎందుకు కుదిస్తున్నారు, అల్పసంఖ్యాక వర్గాల వారికి ఏమైనా అవసరాలు లేవనా, డిమాండ్ లేదనా, లేదా ఖర్చు పెట్టడం లేదా? ఎందుకు జరుగుతుంది. దయచేసి, సరైన సమాధానం ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఎక్స్‌పెండిచర్ వివరాలన్నీ ఎలక్షన్‌లో ఇచ్చినారు. కమీషనరేట్, స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ ఉర్దూ అకాడమీలు ఉన్నాయి. బడ్జెట్‌ను తయారుచేసేటప్పుడు, కేటాయింపులు ఇచ్చేటపుడు బడ్జెట్ కంటే ముందే వర్కౌట్ చేసి ఏ,ఏ పద్దు కింద ఏ,ఏ ఆర్గనైజేషన్లకి ఎంత డిమాండ్ ఉన్నది, ఆ డిమాండ్‌కి తగినట్లుగా మనం ఎంత కేటాయించాలనే బడ్జెట్ ప్రాసెస్ ఏదైతే ఉందో అది జరిగిన తరువాతనే బడ్జెట్‌లో ప్రొవిజన్స్ వచ్చాయి. కానీ, బడ్జెట్ ప్రొవిజన్స్ వచ్చిన తరువాత బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్‌కి, బడ్జెట్ ప్రొవిజన్స్‌కి మధ్యలో ఉన్న గ్యాప్, అలాగే బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్‌కి, ఎక్స్‌పెండిచర్‌లో రియల్‌గా ఉన్నటువంటి అమౌంట్‌కి గత మూడు సంవత్సరాల లోపు దాదాపుగా రూ.37,000 లక్షలు అంటే రూ.370 కోట్లు మైనారిటీస్‌కి సంబంధించిన బడ్జెట్ నిధులు ఖర్చు పెట్టకుండా మిగిలిపోయాయి. వీటిలో క్యారీఫార్వార్డ్ అయ్యే ప్రొవిజన్ లేదు. మార్చి 31 లోపల అవి ఖర్చు పెట్టకపోయినట్లయితే బడ్జెట్‌లో వచ్చినా వెనక్కిపోయే ప్రమాదం ఉంది. మైనారిటీస్‌కి సంబంధించినటువంటి కేటాయింపులు, బడ్జెట్ రిలీజ్ ఆర్డర్, యాక్చువల్ ఎక్స్‌పెండిచర్ అత్యంత నిర్లక్ష్య పూరితంగా జరుగుతూ ఉన్నది. దీనికి సంబంధించి తీసుకున్న చర్యలు ఏమిటి? ఏ విధంగా దీనిని కొనసాగిస్తారు? ఒకవేళ ఈ బడ్జెట్‌ను ఏ కారణం చేతనైనా ఖర్చు పెట్టకపోతే, వాటిని మైనారిటీస్‌కి, అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన వారిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని క్యారీఫార్వార్డ్ చేసే విధంగా చట్టం తీసుకువచ్చేదానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? దయచేసి తెలియపరచవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, అసెంబ్లీ బడ్జెట్‌కి కొంత sanctity ఉంది సార్. వారు హౌస్‌లో ప్రజెంట్ చేసి అనుమతి తీసుకుంటే They have been authorized to incur that expenditure for that year. ఇక్కడ జరిగిన దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది మైనారిటీ వెల్ఫేర్ కాదు All welfare. సోషల్ వెల్ఫేర్‌లో 2015-16వ సంవత్సరంలో 16వేల కోట్లు కేటాయించారు. It is revised by reducing Rs.803 crore. యాక్చువల్ ఎక్స్‌పెండిచర్ లేదు, రాలేదు. గవర్నమెంట్ ఫర్నిష్ చేయలేదు. ఫర్నిష్ చేస్తే సహజంగా రియల్ ఎక్స్‌పెండిచర్ వచ్చి it should have been goned out for that రూ.1646 కోట్ల అలొకేషన్స్‌కి మీరు రూ.803 కోట్లు లాస్ట్ రివైజ్డ్ బడ్జెట్‌లో తగ్గించేశారు. సోషల్ వెల్ఫేర్ రూ.530 వేల కోట్లు.....

మిస్టర్ ఛైర్మన్: రామచంద్రయ్యగారూ, మీరు చెప్పిన అంశాలను మనం బడ్జెట్‌లో డిస్కస్ చేశాం కదా. ఇప్పుడు అల్పసంఖ్యాక వర్గాల వారి బడ్జెట్ ఇది.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది ఎలా ఉందంటే అప్పుడు కాకపోతే ఇప్పుడు, ఇప్పుడు కాకపోతే అప్పుడు నీ టైం అయిపోయింది కూర్చోండి అంటారు.

MR.CHAIRMAN: It's not like that.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, జనరల్‌గా such an important ministry. సంక్షేమ శాఖా మంత్రి గారు ఉన్నారు కాబట్టి, you can take any sector40 నుండి 50 శాతం రివైజ్డ్ బడ్జెట్‌లో తగ్గించేశారు. ఫర్దర్‌గా real expenditure ఇంకా తగి ఉంటుంది. Is it not a mockery of planning? ఈ విధంగా బడ్జెట్‌కి అప్రూవల్ తీసుకుని తరువాత తగ్గించడం ఏమిటి? Let us be realistic. మాకు ఫండ్స్ Mobilized resorces లో ఈ పరిస్థితుల్లో ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఇంత కేటాయించాం. అంటే nothing wrong in it. మీరు చూపించడమేమో బ్రహ్మాండంగా చూపించి మేము అంత కేటాయించాం, ఇంత కేటాయించాం అని చెప్పడం వల్లనే దెబ్బ తినేది. ఎక్కువ ఫాల్స్ హోప్స్ క్రియేట్ చేసి మీరు ఇంప్లిమెంట్ చేయనపుడు చాలాసార్లు పొగిడాము. దయచేసి దృష్టిలో పెట్టుకోండి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి కూడా తీసుకొచ్చాను. ఎక్కువ కేటాయింపులు చేయకండి. మీకు ఖర్చు పెట్టే శక్తి ఉంటే కేటాయించండి.

శ్రీ మహ్మద్ జాని : అధ్యక్షా, గత సంవత్సరం మిగిలిపోయిన బడ్జెట్‌ను ఈ సంవత్సరం పొడిగిస్తారా?

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, 2014-15వ సంవత్సరం రూ.54759.93 లక్షలు కేటాయించి రూ.34,624 లక్షలు మాత్రం మీరు ఖర్చు చేశారు. కేటాయించిన దానికన్నా ఎందుకు తక్కువ ఖర్చు చేశారని గౌరవ సభ్యులు ప్రశ్నిస్తున్నార్లు అందులో చాలా సీనియర్ మోస్ట్ శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశర్లు గారు కూడా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఫిగర్ వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఒకసారి మీ దృష్టికి తీసుకొస్తాను. 2008-09వ సంవత్సరంలో వేరే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ. 177 కోట్లు కేటాయిస్తే, రూ. 142 కోట్లే ఖర్చు పెట్టారు. 2009-10వ సంవత్సరంలో రూ.223 కోట్లు కేటాయిస్తే, రూ.148 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2010-11వ సంవత్సరంలో రూ.394 కోట్లు కేటాయిస్తే, రూ.354 కోట్లు ఖర్చు చేశారు. 2011-12వ సంవత్సరంలో రూ.295 కోట్లు కేటాయిస్తే రూ.199 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దాదాపుగా రూ.100 కోట్లు తగ్గించారు. 2012-13వ సంవత్సరంలో రూ.422 కోట్లు కేటాయిస్తే రూ.325 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఒకసారి రూ.1027 కోట్లు కేటాయిస్తే రూ. 693 కోట్లు అంటే 60శాతం మాత్రమే ఖర్చు పెట్టారు.

ఉ.10.50

మామూలుగా కేటాయింపులకు, ఖర్చులకు సాధ్యమైనంత వరకూ నాకు తెలిసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తేడాలు వస్తున్నట్లు గమనించాలని కోరుకుంటున్నాను. అదే సమయంలో ఏదో వేస్ట్ అయిపోతుంది మార్చి 31 వస్తే అనుకుంటే, మైనారిటీ డిపార్టుమెంటు పవర్‌ఫుల్ డిపార్టుమెంటు కాబట్టి, ఒక్కపైసా కూడా వేస్ట్ చేయలేదు. పి.డి. అకౌంట్‌ని కంట్రోల్ చేస్తున్నాము. ఎందుకు 2014-15వ సంవత్సరంలో కేటాయించింది ఖర్చు చేయలేకపోయామంటే, ఆ సంవత్సరం రూ.30 కోట్లు కేటాయించాము. ఎమ్.టి.ఎఫ్, స్కాలర్‌షిప్స్ క్రింద ఆర్థిక శాఖ రూ.118 కోట్లు విడుదల చేసింది.

కేటాయింపులలో ఎక్కువ మంది విద్యార్థులు వస్తారు. మైనారిటీ విద్యార్థులలో పేద విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం కల్పించాలనుకున్నాము. అయితే ఆ సంవత్సరం ఎమ్.టి.ఎఫ్. క్రింద రూ.30 కోట్లు మాత్రమే ఖర్చయింది. మిగతా రూ.88.30 కోట్లు మిగిలిపోయి తరువాతి సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ అయ్యింది. అదేవిధంగా, direct beneficiary transfer system క్రింద Central Government direct గా scholarships ఇస్తుంది. ఆ సంవత్సరం రూ.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే, పిల్లలకు direct beneficiary transfer system క్రింద స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం వలన రూ.5 కోట్లు సేవ్ అయ్యింది. ఆ సంవత్సరంలో రూ.1.52 కోట్లు రెసిడెన్సియల్ స్కూల్స్, హాస్టల్స్‌కు ఇవ్వమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఆ మిగిలిన నిధులు తరువాతి సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ అయ్యింది.

అదేవిధంగా National Minorities Development Finance corporationకు అప్పులు తీర్చడానికి రూ.3.25 లక్షలు ఇచ్చాము. అప్పుడు ఎస్సీ, ఎస్టీలకు రుణాలు ఇవ్వలేదు. ఎన్.ఎమ్.డి.ఎఫ్.సి.లో వివిధ కారణాల వల్ల లోన్స్ ఇవ్వలేదు. 2014-15వ సంవత్సరంలో రూ.83.30 లక్షలు ఒకసారి, రూ.5 కోట్లు ఒకసారి, రూ.1.5కోట్లు ఒకసారి, రూ.3.5కోట్లు ఒకసారి మిగిలింది. ఇదంతా కలిసి తరువాతి సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ అయ్యింది. 2015-16వ సంవత్సరంలో యమ్.ఎస్.డి.పి క్రింద రూ.60కోట్లు మంజూరు కాగా, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.33.76 వాటా వచ్చింది. దానిలో రూ.26.24కోట్లు మిగిలింది. యమ్.టి.ఎఫ్. క్రింద రూ.60 కోట్లు కేటాయిస్తే రూ.30కోట్లు ఖర్చు వచ్చి, రూ.30 కోట్లు సేవ్ అయ్యింది. యమ్.టి.ఎఫ్ అంటే పిల్లలకు డైరెక్టుగా ఇండ్లకు వెళుతుంది. ఆర్.టి.ఎఫ్ అంటే కాలేజీలకు, స్కూల్స్‌కి వెళ్తుంది. ఇది కరెక్టుగా పోతుంది కాబట్టి అక్కడ రూ.30కోట్లు మిగిలింది. సెంట్రల్ స్కీమ్స్‌కు రూ.40 కోట్లు కేటాయించాం. ఎక్కడైనా పొరపాటున కేంద్రప్రభుత్వం కొద్దిగా ఆలస్యం చేసినా పిల్లలు ఇబ్బంది పడకూడదు, ఆందోళన పడకూడదని రూ.40 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టు బెనిఫిషరీ సిస్టమ్ క్రింద కేటాయిస్తే, కేంద్ర ప్రభుత్వం వారు కూడా రూ.40 కోట్లు రిలీజ్ చేశారు. దాని వలన ఈ రూ.40 కోట్లు మిగిలి తదుపరి సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ అయ్యింది. హాస్టల్ బిల్డింగ్స్‌కు సైట్ దొరకక పోతే దానిని అట్లాగే పి.డి అకౌంట్‌లో వేసుకుని, తరువాత సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ చేస్తున్నాము.

SRI C.RAMACHANDRAIAH: We have been given an authority to spend the allotted funds, not to carry forward or saving.

డా.పల్లె.రఘునాథ రెడ్డి: మీరు ఎంత మంది అడిగితే అంత మందికి స్పష్టంగా చక్కగా అర్థం అయ్యేటట్లు మరలా చెబుతాను. మీరు వర్రీ కావాల్సిన అవసరం లేదు. అధ్యక్షా, 2016-17వ సంవత్సరానికి భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ కూడా మైనారిటీస్‌కు ఇంత బడ్జెట్ కేటాయించలేదు. ప్రక్కన ఉన్న తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణాల కంటే జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో రూ.710 కోట్ల బడ్జెట్ కేటాయించాం. 2004వ సంవత్సరం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.38 కోట్లు కేటాయిస్తే, ఎక్కడ రూ.38 కోట్లు, ఎక్కడ రూ.710 కోట్లు! అంతేకాకుండా రూ.8 కోట్లు అదనంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజాన్లకు గౌరవ వేతనంగా రూ.5,000, రూ.3,000 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

(సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈసారి రూ.718 కోట్లు కేటాయించి దాని ప్రకారమే ఖర్చు పెడుతున్నాము. యమ్.యస్.డి.పి క్రింద భవనాల కొరకు రూ.105 కోట్లు విడుదల చేశాం. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దుల్హన్ పథకం క్రింద భారతదేశంలో ఎవరైనా ముస్లిం మైనారీలు వివాహాలు చేసుకుంటే మేనమామలు కూడా పెట్టని విధంగా వారికి గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారు రూ.50,000 చొప్పున ఇస్తున్నారు.

(సభ్యుల హర్షధ్వానాలు )

అవి కూడా ట్రెజరీలో ప్రాసెస్‌లో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ముస్లిం మైనారిటీల మీద ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో రూ.8కోట్లు అదనంగా ఇస్తే, రూ.718కోట్లలో ఒక్క పైసా మిగలకుండా ఖర్చు చేసి, ఇంకా అదనంగా కూడా కేటాయిస్తామని చెప్పి ఈ సభ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Sri P.Chandrasekhara Rao, please put your question.

శ్రీ సి.రామచంద్రయ్య: మంత్రి గారూ, మేము అడిగిన దానికి జవాబు చెప్పండి?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: సార్, మేము సంతృప్తి చెందడం అలా వుంచండి. ఆ జవాబుతో మీరు సంతృప్తి చెందితే ఆ ఆన్సర్‌తో మేము కూర్చుంటాము. గత మూడు సంవత్సరాలలో కేటాయింపులు ఎలా వున్నాయి, ఖర్చులు ఎలా ఉన్నాయని మేము అడిగాము. దానికి స్టేట్‌మెంట్ ఇచ్చారు.

డా.పల్లె రఘునాథ రెడ్డి: బడ్జెట్ కేటాయిపుల మీద ఎంత ఖర్చు పెట్టాము, ఎంత ఖర్చు పెడతామనేదానిని ఒకసారి మీరు వ్రాసుకుంటే ఇంకొకసారి నేను చెబుతాను. ఒక్క పైసా కూడా తేడా లేకుండా ఖర్చుపెడుతున్నాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: సార్, వారు చెప్పిన జవాబు మీద మా అభిప్రాయం చెప్పనీయండి. ఎందుకు మమ్మల్ని అడ్డుకుంటారు.

డా. పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. వారు పెద్దలని గౌరవించాను. బడ్జెట్ ఎంత కేటాయించాము, ఎంత రిలీజ్ చేశాము, ఎంత ఖర్చుపెట్టాము, ఎందుకు ఖర్చుపెట్టలేదో కావాలంటే ఇంకోసారి చెబుతాను.

(అంతరాయం)

MR. CHAIRMAN: Venkateswarlu garu, we have given maximum time for this question. క్వశ్చన్ అవర్‌లో కాదు. మళ్లా బడ్జెట్‌పైన చర్చ ఉంది. అప్పుడు డిస్కస్ చేద్దాం.

DR.PALLE RAGHUNADHA REDDY: Sir, can I repeat. ఆయనకు అర్థమౌతుంది.

MR.CHAIRMAN: Chandrasekhar Rao garu, please put your question.

డా. పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, రూ.718 కోట్లు మైనార్టీల కోసం కేటాయించి, ప్రతి ఒక్కటీ ఖర్చుపెట్టి, ఇన్ని స్కీములు చేపట్టి మైనారీలకు ఇంత సేవ చేస్తున్నా మీ మనస్సు ఒప్పుకోలేకపోవడమేంటి, మీరు మమ్మల్ని అభినందించాలి. ఒక హిందువు మైనారిటీ శాఖా మంత్రిగా ఉండి, మైనారిటీ శాఖకు ఈ విధంగా బడ్జెట్ కేటాయించి, ఖర్చుపెట్టించి, రాత్రింబగళ్లు ఆలోచించి మైనారిటీలను ఈ లెవల్‌కు తీసుకువచ్చామంటే మీరు అభినందించాలి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: వారు చెప్పిన సమాధానంకు బల్లలు కొడతానే ఉన్నారు. చివరకు మంత్రులు కూడా బల్లలు కొడుతున్నారు. వారు ఏం చెప్పినా అభినందిస్తున్నారు. మేము గతంలో దానిని గురించి అడగలేదు. ఈ మూడు సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపులకు, ఖర్చుకు ఇంత తేడా వస్తుంది ఏమిటని మేము అడుగుతుంటే, మేము కాదు, ఇంతకుముందు వాళ్లు కూడా ఖర్చు పెట్టలేదు అంటే ఇది మినిస్టర్ గారిచ్చే సమాధానమా?

MR. CHAIRMAN: Chandrasekhar Rao garu has already put his question. Minister for Minorities welfare where are you? You are not following. ఇది క్వశ్చన్ అవర్. 20 నిమిషాలు ఇచ్చారు. ఒక గంటే ఉంది కదా? బడ్జెట్ ఉంది కదా?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: సార్, గతంలో వాళ్లు ఖర్చు పెట్టలేదు కాబట్టి, మేం కూడా ఖర్చుపెట్టలేదనేది సమాధానమా? ఇది చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్: చెప్పారండీ.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: ఆయన్నిచెప్పమనండి. ఆన్సర్ వచ్చిందాకా చెప్పమనండి. ఇంత తగ్గుతూ ఉంది. దానికి చెప్పమనండి చాలు.

మిస్టర్ ఛైర్మన్: చెప్పారండి. You cannot expect more on this. ఇది క్వశ్చన్ అవర్ అండీ. క్వశ్చన్ అవర్‌లో 20 నిమిషాలిచ్చాను. Now, we are only in the 3rd question. ఒక్కో ప్రశ్నకు గంటసేపా?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: ఛైర్ అయినా డైరెక్ట్ చేయొచ్చు కదా. ఇర్రెలవెంట్‌గా ఆన్సర్స్ చెప్పొద్దు, కావాల్సిన వరకు బ్రీఫ్‌గా చెప్పమని చెప్పొచ్చు కదా.

MR. CHAIRMAN: I can't help. I have got certain powers. I am satisfied with the answer given by the Hon'ble Minister:

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: ఛైర్ సంతృప్తి చెందితే ఇంక మాకెందుకు సార్ ఇది. If the chair has satisfied, మాకెందుకు సార్?

MR. CHAIRMAN: I am satisfied with the answer given by the Hon'ble Minister: ఎంత టైమిస్తారండీ?

SRI C.RAMACHANDRAIAH: Sir, will you satisfy with the answer? Is it an appropriate answer? By comparing the performance of the past Governments you can justify your mistakes and the Hon'ble Chair will satisfy with the answer. I am sorry sir.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గవర్నమెంట్ ఇచ్చే మెసేజ్ అసంపూర్ణంగా పోకూడదు. సార్, నేనేం చెప్పానంటే – గత ప్రభుత్వంలో కూడా ఈ విధంగా జరిగింది. అయినా వారు జవాబు చెప్పలేకపోయారు. ఇప్పుడు మా ప్రభుత్వంలో ఇంత బడ్జెట్ కేటాయించాము. ఇంత విడుదల చేశాము. దానిలో ఇంత ఖర్చు పెట్టాము. ఆ excess ఉన్న difference కూడ next year కు carry forward అయ్యింది, పి.డి.అక్కౌంట్లోకి పోయింది, ఖర్చుపెడుతున్నాము, కావాలంటే లాబీల్లో కూర్చుని మరొక్కసారి ఇద్దరూ కూడా సంతృప్తి చెందేలా ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి నాకు అభ్యంతరంలేదు. ఎందుకంటే 2014–15వ సంవత్సరంలో రాష్ట్రం విడిపోవడం వలన కొన్ని సమస్యలు వచ్చాయి. 2015–16వ సంవత్సరంలో చాలా వరకూ ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరంలో దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కడా కేటాయించనంతగా రూ.710 కోట్లు కేటాయించాం. ఇంకా రూ.8 కోట్లు అదనంగా ఇచ్చాము. అది కూడా ఖర్చు పెడుతున్నాము. బిల్లులు ట్రెజరీలో ఉన్నాయి. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన బడ్జెట్‌ను ఎక్కడా వృథా చెయ్యకుండా ఖర్చుపెడతామని చెప్పి, వారిని ఆందోళన పడవద్దని ఈ సభ ద్వారా మీ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: మంత్రిగారు, 2015–16 allocation has been fully spent అనే ఒక అస్యూరెన్స్ సభలో ఇవ్వండి. Let it go on record.

ఉ.11.00

డా.పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, 2016-2017 బడ్జెట్ కంప్లీట్ చేస్తున్నాము. 2015-2016 క్యారీఫార్వర్డ్ చేశాము. ఇంతకుముందు కూడా చెప్పాను. ఎంఎస్‌డిపి క్రింద రూ.60 కోట్లు మంజూరయ్యింది. కానీ, రూ.36 కోట్లు మాత్రమే ఖర్చయ్యింది. మిగతాది క్యారీఫార్వర్డ్ అయ్యింది. ఎంటిఎఫ్ క్రింద రూ.60 కోట్లు ఎలాట్ చేశాము, రూ.30 కోట్లు మాత్రమే ఖర్చయ్యింది, రూ.30 కోట్లు క్యారీఫార్వర్డ్ అయ్యిందని చెప్పాను. చట్టసభల్లో చెబుతున్నాను. అన్నీ రికార్డెడ్‌గా ఉన్నాయి. ఎక్కడా పైసా కూడా తక్కువగా మేము ఖర్చుపెట్టలేదు. గతంలో ప్రభుత్వంలో ఉన్న వాళ్లకు అవగాహన లేక, పరిపాలనా సామర్థ్యం లేక  వాళ్లు పొరపాటుపడి ఉండొచ్చుగానీ, మేం మాత్రం ఇచ్చిన ప్రతిఒక్క పైసాను కూడా ఖర్చు పెడతాము.

శ్రీ సి.రామచంద్రయ్య: ఆ మాట అనకండీ. అవగాహన లేక కాదు. నేను చాలెంజ్ చేస్తున్నాను. You prove it.  నేను తప్పు పట్టడం లేదు. ఏదంటే అది మాట్లాడితే ఎట్లా? అవగాహన లేదా? నిన్న గాక మొన్న మీరు సభకు వచ్చారు. మాకు అవగాహన లేదంటే ఎట్లా?

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఐడిఇఏ క్రింద లేదన్నారు గానీ, మైనారిటీలకు, వక్ఫ్ భూములకు సంబంధించిన భూముల్ని లీజుకివ్వడమనేది ఈ ప్రభుత్వం గానీ, గతంలో ఉన్న ప్రభుత్వం గానీ విశాఖపట్నం, గుంటూరు, అమరావతి ప్రాంతాలతోబాటు, అన్ని జిల్లాల్లో ఉన్న వేలాది ఎకరాల వక్ఫ్ ఆస్థులకు సంబంధించి అధికారులతో, ప్రభుత్వంలో ఉండే పెద్దలతో, అక్కడ ఉండేటటువంటి కొంతమంది మోసగాళ్లతో ఒక రింగుగా ఏర్పడిపోయి వక్ఫ్ ఆస్థులన్నీ కూడా పరాన్నభుక్కుల చేతుల్లోకి వెళ్లిపోయాయి.

MR.CHAIRMAN: Chandrasekhar Rao garu, please put your question.

## వక్ఫ్ భూములను కౌలుకివ్వడం

ప్రశ్న నెం. 9569 (44)

శ్రీ పి. జె. చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యత చట్టం (ఎపిఐడిఇఎ) ద్వారా వక్ఫ్ ఆస్తులను లీజుకిచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవ సమాచార, పౌర సంబంధాలు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం మరియు సాధికారత శాఖామాత్యులు (డా.పల్లె రఘునాథరెడ్డి)

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, సూటిగా నా ప్రశ్నేమిటంటే – ఇతర ఆర్గనైజేషన్ల ద్వారానైనాసరే వక్ఫ్ ఆస్థుల్ని మీరు లీజుకిచ్చినట్లయితే ఎవరికిచ్చారు, ఎట్లా ఇచ్చారో ఆ వివరాలు మాకివ్వండి. అలాగే, దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని భూముల్ని కేవలం హిందువులకు మాత్రమే లీజుకివ్వాలని ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. దీనికి వ్యతిరేకంగా సెక్యులర్‌గా ఉండే ప్రభుత్వం రైతులుగా ఉండే

వారు ఏ మతం వారైనా, ఏ కులం వారైనా వాళ్లకి లీజుకివ్వాల్సిందేనని మేము చెబితే తిరస్కరించడం జరిగింది. అయితే, వక్ఫ్ ఆస్థులను లీజుకిచ్చేటప్పుడు ఆ సూత్రం పాటించకుండా పెద్ద సెక్యులర్‌గా ఉన్నట్లు ఫోజు కొడుతున్నారు. Either that has to be changed or this has to be changed. ఎవరికి అనుకూలమైన పద్ధతుల్లో వారు పాలసీలను మార్చుకోవడమనేది రాజ్యాంగ విరుద్ధం. సెక్యులర్ వ్యవస్థకి విరుద్ధం. ప్రజల్ని మతం ప్రాతిపదిక మీద విభజించి మతానికి, ప్రార్థనా మందిరాలకి సంబంధించిన ఆస్తుల మీద వచ్చేటటువంటి ఆదాయం, లీజుకి సంబంధించిన దాని మీద వివక్షత చూపించడమన్నది రాజ్యాంగ విరుద్ధం. ప్రజల మధ్యలో గోడలు కట్టడమన్నది సెక్యులర్ వ్యవస్థకు విఘాతం కల్పించడమే అవుతుంది. కాబట్టి, వక్ఫ్ ఆస్థులకు సంబంధించి ఇచ్చే లీజులు ముస్లింలకు మాత్రమే వర్తించే విధంగానన్నా చేయండి, లేదంటే దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని భూముల్ని అందరికీ (అన్ని మతాలు, కులాలకు) సమానంగా లీజుకిచ్చే విధంగానన్నా మార్చండి.

డా.పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యత చట్టం ద్వారా వక్ఫ్ ఆస్థుల్ని లీజుకిచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? అని సభ్యులు ప్రశ్న వేశారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయం, లక్ష్యం ఒక్కటే. ఈ రాష్ట్రంలో ఉండే మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్ ప్రాపర్టీలను పరిరక్షించాలన్నదే ముఖ్యమైన ఉద్దేశం. అందుకోసమే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నడూ లేని విధంగా జి.ఓ.నెం.8ని విడుదల చేశాము. ఈ జీ.ఓ. మేరకు కలెక్టర్‌ని కమిటీకి అధ్యక్షునిగా, ఎస్పీని మెంబర్‌గా, డిఎండబ్ల్యుఓని (డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్) కన్వీనర్‌గా పెట్టి ఈ వక్ఫ్ ప్రాపర్టీని అధ్యయనం చేయమని, ఎక్కడా కూడా ఆస్తులు అన్యాక్రాంతం కాకూడదని కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటూ ముందుకుపోతున్నాము. ఎందుకంటే, వేలాది ఎకరాల మైనారిటీ వక్ఫ్ ప్రాపర్టీలు ఉంటే అందులో కొన్ని అన్యాక్రాంతమవ్వడం వల్ల కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. దాని మీద వెరిఫై చేస్తున్నాము. ఎన్నికేసులు పెట్టాము, ఎంత రికవరీ చేశాము, మాకున్న కష్టాలేంటి, బాధలేంటనేది తప్పకుండా చెబుతాము.

ఇక లీజులకిచ్చే విషయానికి వస్తే ఈ వక్ఫ్ చట్టం ప్రత్యేకమైంది. అటానమస్ బాడీ ఇది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. 1956-వక్ఫ్ చట్టం ప్రకారం వక్ఫ్ ఆస్తుల్ని ఏవిధంగా లీజులకు/రెంటుకు ఇవ్వాలనేది పొందుపరచాలి. ఈ 50వ సెక్షన్ ప్రకారం ఒక సంవత్సరం కాలపరిమితి అంటే ఒక సంవత్సరం పాటు ఎవరికైనా లీజుకివ్వాలంటే ముతావలికి అధికారం ఉంటుంది. అంటే స్థలం అందుబాటులో ఉంటే ముతావలి సంవత్సరం పాటు లీజుకిచ్చే అధికారం ఉంది. ఒకవేళ 3 సంవత్సరాలకుపైగా లీజుకివ్వాలంటే రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ద్వారా అనుమతి పొందాలి. ఏదన్నా ఒక స్థలాన్ని గానీ, షాపుని గానీ బాడుగకు ఇవ్వాలంటే వక్ఫ్‌బోర్డు అనుమతించాలి.

మిస్టర్ ఛైర్మన్ః మీరు గైడ్‌లైన్స్ చెబుతున్నారు.

డా.పల్లె రఘునాథరెడ్డి ః తప్పకుండా అధ్యక్షా. ప్రశ్న వేసిన సభ్యులకు సమాధానం కావాలి. ఎందుకంటే వారు లీజుల గురించి అడిగారు. చంద్రశేఖర్ రావు గారూ, మీకు ఏదైనా సందేహాలుంటే నేను చెప్పడం అయ్యాక మీరు మాట్లాడండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, నన్నేమో నేరుగా ప్రశ్న అడగమంటారు. మంత్రి గారేమో విశాలంగా సమాధానం చెబుతారు.

డా.పల్లె రఘునాథరెడ్డిః చెబుతానండీ. ఒక్క లీజు లేదు. లీజివ్వకపోతే లీజు లేదనకుండా ఇంకేమంటారు. మేము కాదనాలి కదా? మీరు వేసిన ప్రశ్నకు సంపూర్ణంగా సమాధానం ఇవ్వాలని చెబుతున్నాను. 30 సంవత్సరాలు లీజివ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వమే అనుమతివ్వాలి. కాబట్టి, పారదర్శకంగా

ఉండాలని మేము టెండర్లు పిలుస్తున్నాము. టెండర్లు లేకుండా హఠాత్తుగా ఇచ్చేది లేదు. టెండర్ల ప్రక్రియ ద్వారానే ఇస్తున్నాము. అంతేగాకుండా వక్ఫ్‌బోర్డుకు పోర్టల్ పెట్టాము. ఎక్కడా లేని విధంగా ఇ-టెండర్లు పెట్టాము. ఎందుకంటే టెక్నాలజీని ఉపయోగించుకునే ప్రభుత్వం కాబట్టి, ఇ-టెండర్ల విధానంలో ముందుకుపోతున్నాము. సభ్యులు చెప్పినట్లు Industrial Infrastructure Enabling Act లో కూడా పిపిపిమోడ్‌లో గానీ, ఈ చట్ట పరిధిలోకి స్విస్ ఛాలెంజ్ పద్ధతి వచ్చినా కూడా మేము ఒప్పుకునే పరిస్థితిలో ఉన్నాం. మా ఆశయం ఒక్కటే. ఎవరైతే ఎక్కువ డబ్బులు లీజు ద్వారా ఇస్తారో వారికి లీజుకిస్తాము. ఎందుకంటే, ఇది ముస్లిం మైనారిటీ ప్రాపర్టి, వ్యక్తిగత ప్రాపర్టీ కాదు. అల్లా ప్రాపర్టీ. వ్యవస్థ యొక్క ప్రాపర్టీ కాబట్టి దాన్ని కాపాడవలసిన బాధ్యత ఉంది. ఇంక లీజుల విషయానికి వస్తే, ఎక్కడెక్కడ లీజులకిచ్చారనేది సభ్యులు అడుగుతున్నారు కాబట్టి in detailed గా చెప్పమంటే చెబుతాను. పైపైన చెప్పమంటే అలా చెబుతాను.

అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో అగ్రికల్చర్‌కు 4 ఎకరాలు లీజుకిచ్చాము. 15 కాంప్లెక్స్‌లు బాడుగకు ఇచ్చాము. తద్వారా రూ.75,40,000/- ప్రతి ఏటా వస్తోంది. అనంతపురం జిల్లాలో 17 ఎకరాలు, 5 షాపింగ్ కాంప్లెక్స్‌లు ఇచ్చాము. ప్రతి సంవత్సరం రూ.90,94,000/- మాకు లీజు డబ్బులు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 115 ఎకరాలు, 6 కాంప్లెక్స్‌లు ఇచ్చాము. రూ.1,64,45,000/- వస్తోంది. కడప జిల్లాలో 21 ఎకరాల 22 సెంట్ల వ్యవసాయ భూమిని, 2 షాపింగ్ కాంప్లెక్స్‌లు లీజుకిచ్చాము. రూ.15,65,000/- వచ్చింది. నెల్లూరు జిల్లాలో రూ.25,15,000/- వస్తోంది. ప్రకాశం జిల్లాలో రూ.26,05,000/- వస్తోంది. వెరసి మాకు దర్గాల ద్వారా రూ.12,32,30,000/- వస్తోంది. ఇంకా భూములున్నాయి. ఇ-టెండర్లు పెట్టమన్నా మాకు అభ్యంతరం లేదు. స్విస్‌ఛాలెంజ్ పద్ధతి పెట్టమన్నా పెడతాము. లేదంటే ఏ టెండర్ సిస్టం పెట్టమంటే ఆ టెండర్ సిస్టం పెడతాము. మాకు కావాల్సింది ఆదాయం. వక్ఫ్ ప్రాపర్టీలు కావాలి, వాటిని సంరక్షించాలి. ముస్లిం మైనారిటీలకు ప్రాపర్టీ ఉండాలి. అధ్యక్షా, ఆయన మరో ప్రశ్న కూడా అడిగారు. హిందువుల ప్రాపర్టీలు హిందువులకే లీజుకిస్తున్నారు. ముస్లింలకు ఇవ్వడం లేదు అన్నారు. ముస్లింలవి హిందువులకిస్తున్నారంటే మా గొప్పతనం అదే అధ్యక్షా. మాది సెక్యులర్ గవర్నమెంట్. ముస్లింలు వేరు కాదు, హిందువులు వేరు కాదు. ముస్లింలకు, హిందువులకు కూడా రెంట్‌కిస్తాము. It is a speciality in the minority welfare department.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావుః అధ్యక్షా, దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన భూములు ఉన్నాయి. మంత్రివర్యులు మాణిక్యాలరావు గారు కూడా ఇక్కడే ఉన్నారు.

MR.CHAIRMAN: Next question by the Minister for Civil Supplies.

## చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు

ప్రశ్ననెం. 9393 (45)

శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చక్కెర, కిరసనాయిలు వంటి నిత్యావసర సరుకులను ఇ- పోస్ విధానం ద్వారా క్రమం తప్పకుండా పంపిణీ చేయడమవుతున్నదా?

ఆ) అయితే, పంపిణీ సక్రమ అమలు కోసం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు (శ్రీమతి పరిటాల సునీత)

అ) అవునండీ.

ఆ) ఇ – పోస్ పంపిణీ సక్రమ అమలు కోసం తీసుకున్న చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) వాహన ట్రాకింగ్ వ్యవస్థ ఆధారిత జిపిఆర్ఎస్‌తో సరఫరా నిర్వహణ వ్యవస్థ ద్వారా చౌకధరల దుకాణం ముంగిటకు నిత్యావసర వస్తువులను తరలించడం.

2) రేషన్ కార్డులలోని అన్ని యూనిట్లను ఆధార్‌తో అనుసంధానించడమయింది.

3) కార్డుదారులు వారి సౌలభ్యం మేరకు ఏ చౌకధరల దుకాణం నుండైనా అనుసంచిత సరకులను తీసుకోవడానికి వీలుకల్పించడమయింది.

4) ఇ–పోస్ సాధనం-కం-ఎలక్ట్రానిక్ తూనిక యంత్రం ద్వారా బయో-మెట్రిక్ ప్రామాణీకరణతో లబ్ధిదారులకు చక్కెర, కిరసనాయిలుతో సహా పిడిఎస్ సరకులను పంపిణీ చేయడమవుతున్నది.

5) ఐరిస్ రీడర్స్ మరియు ఫ్యూజన్ ఫింగర్ సిస్టమ్‌ను వినియోగించడం ద్వారా ప్రామాణీకరణ వైఫల్యాల కేసులను తగ్గించడమయింది.

6) ఇది కూడా విఫలమైనట్లయితే, అనారోగ్యంతో ఉన్న, మంచం పట్టిన మరియు కుష్టు రోగులైన లబ్ధిదారులకు ప్రతి నెల విఆర్ఓ / విఆర్ఏ ప్రామాణీకరణతో పిడిఎస్ సరకులను సరఫరా చేయడమవుతున్నది.

ఉ. 11.10

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, దేశంలోనే ఇ–పోస్ ద్వారా రేషన్‌ను అందచేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉన్నది అంటే అది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని గర్వంగా చెప్పుకోవచ్చును. ప్రస్తుతం కేంద్రప్రభుత్వ సూచనలతో మనదేశంలోని ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రంలోని ఇ–పోస్ విధానాన్ని కాపీ చేస్తున్నాయి. అలాగే, మన రాష్ట్రం గర్వపడే విధంగా ఇప్పటివరకూ ఇ–పోస్ విధానానికి 9 అవార్డులు వచ్చాయి.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, మంత్రిగారు చాలా చక్కగా చెప్పడం జరిగింది గానీ, బియ్యంతోపాటు పంచదార, కిరోసిన్‌ను ఒకేసారి ఇవ్వడం లేదు. ఇ–పోస్ విధానం బియ్యం పంపిణీ వరకూ బాగానే జరుగుతోంది గానీ, చౌక ధరల దుకాణాలలో ప్రతి నెలా మధ్యలో పంచదార వస్తుంది, చివర్లో కిరోసిన్ ఇస్తారు. కిరోసిన్ వరకూ అయితే లీటరు, అర లీటరు ఇస్తున్నారు గానీ పూర్తిగా ఇవ్వడం లేదు అధ్యక్షా. నేను అనేదేమంటే, బియ్యం గోడౌన్లలోనే తప్పు జరుగుతోంది. ఒక క్వింటాలు బియ్యానికి 20 కిలోలు తక్కువ ఇవ్వడం వల్ల, ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు పంచదార, కిరోసిన్‌ను సక్రమంగా ఇవ్వడం లేదు. ఇ–పోస్ విధానమని అంటున్నారు గానీ, అది బియ్యం వరకే పరిమితమవుతున్నది. నేను మంత్రిగారిని కోరేదేమంటే ఇప్పటివరకూ ఎన్ని స్టోర్సు కోర్టు ఇచ్చిన స్టే మీద పనిచేస్తున్నాయి? అందుకు గల కారణాలు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటున్నానంటే, 12 సంవత్సరాల నుండి కోర్టుల స్టేల మీద స్టోర్సు పనిచేస్తున్నాయి. అధికారులు నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయని షాపుల మీద చర్యలు తీసుకుంటున్నారు, షాపుల వాళ్లు వెళ్లి వెంటనే స్టే తెచ్చుకుంటున్నారు. అర కేజీ చక్కెర, రెండు కిలోలు బియ్యం, అర లీటరు కిరోసిన్ అని ఎంక్వైరీకి వెళ్లినప్పుడు రాస్తున్నారు దానివల్ల అక్కడ కోర్టులలో స్టే ఇస్తున్నారు. స్టే మీద కూడా స్టోర్సు

నడుస్తున్నాయి. దానిపైన ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, 1వ తేదీ నుండి 15 వ తేదీ వరకూ బియ్యంతోపాటు చక్కెర, కిరోసిన్ అన్నీ కూడా ఇ–పోస్ విధానం ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నది. ఎక్కడైనా ఆ విధంగా జరగలేదని సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. అనంతపురం జిల్లాలో 183 చౌక ధరల దుకాణాలు ఖాళీగా ఉన్నాయని గౌరవ సభ్యులు అన్నారు, అయితే అవన్నీ కోర్టు పరిధిలో ఉన్నందువల్ల, వాటిని పరిష్కరించిన తరువాత వాటికి తగిన ఏర్పాట్లు చేస్తామని మనవిచేస్తున్నాను.

## ఆరోగ్య కార్డులు

ప్రశ్న నెం.9416 (46)

సర్వశ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అనేక ఆసుపత్రులు ఉద్యోగుల హెల్త్ కార్డులను ఆమోదించడం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు (డా. కామినేని శ్రీనివాస్) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, చూడడానికి ఇది చాలా సింపుల్ ప్రశ్న అయినప్పటికీ, ఉద్యోగులకు సంబంధించిన హెల్త్ కార్డుల అంశం త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు ఉన్నది. మెడికల్ రీయింబర్సుమెంట్ ఆలస్యమవుతున్నది. అనేక ఆసుపత్రులలో ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. ఇప్పటికి కూడా చాలామంది ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వలేదు. రెండవది, విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖపట్టణాలలో ఏ,ఏ ఆసుపత్రులలో ఈ హెల్త్ కార్డులు పనిచేస్తున్నాయో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అనేకమంది ఉద్యోగుల కుటుంబాలు హైదరాబాదు నుండి తరలి రాలేదు. అక్కడే ఉన్నారు. వారికోసం హైదరాబాదులో ఏ,ఏ ఆసుపత్రులు ఉన్నాయి? కార్పొరేట్ ఆసుపత్రులకు సరిపడే వైద్యాన్ని హెల్త్ కార్డుల ద్వారా ఇవ్వడం లేదు. అందుకు తగిన సూచనలు చేసి ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ ఏడాది 1,67,686 మంది పెన్షనర్లు మరియు ఉద్యోగుల నిమిత్తం సుమారు రూ.158 కోట్లు ఖర్చుచేయడమైనది. 18 హాస్పిటల్స్ మీద 26 complaints on denial of admission for treatment వచ్చాయి. వాటిల్లో 15 రిజాల్వ్ చేశాము. రెండింటిని సస్పెండ్ చేశాము. 8 ప్రాసెస్‌లో ఉన్నాయి. రిట్లు రివైజ్ చేసిన తరువాత ఎక్కడా రిజెక్షన్స్ ఉండడం లేదు. 26మంది పేషెంట్స్ 26 పేర్లు కావాలంటే గౌరవ సభ్యులకు అందచేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : ఉద్యోగులందరికీ కార్డులు అందలేదని సభ్యులు అడిగారు.

డా. కామినేని శ్రీనివాస్ : అది వాస్తవం కాదు సార్. ఎందుకంటే మేము ఎంప్లాయిస్ యూనియన్ వారు చెప్పినదానిని ఆధారంగా చేసుకుని ఇచ్చాము. సభ్యుల మరో ప్రశ్నకు సమాధానమేమంటే, రాష్ట్ర

విభజన తరువాత పెన్షనర్లు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, కొన్ని హెచ్ఓడీలకు చెందిన ఉద్యోగులు హైదరాబాదులో ఉంటున్నారు కాబట్టి వారికి ఎలౌ చేస్తున్నాము. మన రాష్ట్రంలో లేని పీడియాట్రిక్, కార్డియాలజీ, క్యాన్సర్ వ్యాధులకు మెరుగైన చికిత్సకు సంబంధించి హైదరాబాదులో ఎలౌ చేస్తున్నాము. మిగిలిన చికిత్సలకు హైదరాబాదు ఆసుపత్రులకు మాత్రం ఎంప్యానల్మెంట్ తీసేశాము. మిగతా వైద్య సేవలను మన రాష్ట్రంలోనే అందిస్తున్నాము.

## క్రిమి సంహారక మందుల డీలర్లకు అర్హత

ప్రశ్న నెం. 9441 (47)

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి. ,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో క్రిమి సంహారక మందులను అమ్మడానికి అగ్రికల్చర్ లేదా బయో కెమిస్ట్రీలో డిగ్రీ ఉండాలని తప్పనిసరి చేయడమయిందా?

ఆ) అయితే, ఈ అర్హతలతో ఉన్న మరియు లేకుండా ఉన్నట్టి క్రిమి సంహారక మందుల డీలర్ల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ( శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.

ఒక గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి అగ్రికల్చరల్ సైన్సెస్ (లేదా) బయో కెమిస్ట్రీ (లేదా) బయో టెక్నాలజీ (లేదా) సైన్స్‌లో కెమిస్ట్రీ (లేదా)బోటనీ (లేదా)జువాలజీలో ఒక డిగ్రీని

(లేదా)

సస్య రక్షణ మరియు క్రిమిసంహారక మందుల నిర్వహణా విషయాంశంతో ఏదేని ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం (లేదా) సంబంధిత విషయాంశాలలో ఒక సంవత్సర డిప్లొమాను కలిగివున్న వ్యక్తి (లేదా) ఉద్యోగస్తుడైన వ్యక్తి క్రిమిసంహారక మందులను అమ్మడానికి 01-02-2017 తేదీ నుండి తప్పనిసరి చేయడమైనది.

అయితే, నిర్ణీత అర్హత లేకుండా ఒక చెల్లుబాటయ్యే లైసెన్సును కలిగి ఉన్న, రిటైలర్లు/డీలర్లందరూ సదరు అర్హతలను పాటించడానికి 01-02-2017 నుండి రెండు సంవత్సరాలపాటు వారిని అనుమతించడం జరుగుతుంది.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

### ప్రశ్న నెం.9441 లోని (బి) ఖండానికి సమాధానం

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొత్తం క్రిమి సంహారక మందుల డీలర్ల సంఖ్య - 11151
2. నిర్ణీత అర్హతలతో ఉన్నట్టి క్రిమిసంహారక మందుల డీలర్ల సంఖ్య - 531
3. నిర్ణీత అర్హతలతో వ్యక్తులను నియమించుకున్న డీలర్ల సంఖ్య - 1701
4. అర్హత పొందవలసినట్టి లేదా అర్హత గల వ్యక్తులను నియమించుకొనవలసిన డీలర్ల సంఖ్య - 8919

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : ఛైర్మన్ సార్, మంత్రిగారు చెప్పినవన్నీ కాగితం మీద బాగానే ఉన్నాయి, కానీ, ఆచరణలో ఉండవు. డిగ్రీ ఉన్నవాళ్లు వారి వారి షాపులలో పేర్లు కూడా పెట్టుకోవడం లేదు. కనీసం ఆ పేరు ఉన్న వాళ్లు ఉంటే వారిని వెళ్లి అడుగుతాము. షాపులలో అర్హత ఉన్న వారి పేరు, వివరాలు, మొబైల్ నెంబరు ప్రస్ఫుటంగా కనబడేలా చేస్తే కొంతవరకైనా వారికి రెస్పాన్సిబిలిటీ ఉన్నట్లు అవుతుంది. అదే విధంగా, దాదాపు 11,000 వరకూ రిటైల్ షాప్స్ ఉన్నాయి.

ఉ.11.20

ఇంతవరకూ డీలర్‌షిప్ కోసం అర్హత ఉండి షాపులు పెట్టుకున్న వారు కేవలం పది శాతం మంది మాత్రమే ఉన్నారు. అంటే, ఇంకా 90 శాతం మంది పెట్టుకోవలసి ఉంది. వారికి సమయం ఇచ్చారు. బాగానే ఉంది కానీ, అది డైల్యూట్ అయిపోతోంది. మనం దేనికోసం అయితే ఇది పెడుతున్నామో అది డైల్యూట్ అవకుండా స్ట్రిక్ట్‌గా అమలుచేస్తే, ఇది రైతులకు ఉపయోగపడుతుంది. ఈ క్రిమి సంహారక మందులు ఎందుకు పనిచేస్తున్నాయంటే, పురుగులను చంపడానికి కాకుండా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. అందుచేత, దీనికోసం గట్టి చర్యలు తీసుకుని వారి పేర్లు ప్రస్ఫుటంగా అన్ని షాపులలోను పెట్టాలి, దీనిని కంపల్సరీ చేయాలి. అప్పుడు కొంతవరకు నియంత్రణ జరుగుతుంది. దీనిపై మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి గారు చెప్పినట్లు రాష్ట్రంలో ఇప్పటివరకూ 11,151 రీటైల్ షాపులున్నాయి. వాటి గురించి గౌరవసభ్యులు మూర్తి గారు చెప్పింది వాస్తవం. అర్హత కలిగిన డీలర్లు 531 మంది ఉన్నారు. అర్హతతో పాటు ఎంప్లాయిగా నియమించుకున్న వారు 1,701 మంది ఉన్నారు. 8,919 మంది అర్హత లేకుండా షాపులు పెట్టినటువంటి వారున్నారు. కేంద్రప్రభుత్వం 2015వ సంవత్సరం నుంచి రూల్ పెట్టింది. 2017వ సంవత్సరంలో మరలా తిరిగి ఒక సంవత్సరం డిప్లమా అయినా తప్పకుండా ఉండాలని షరతు పెట్టి రెండు సంవత్సరాల సమయంలో ఆ డిప్లమాను కంపల్సరీగా పొందాలని షరతు విధించడం జరిగింది. రెండు సంవత్సరాల తర్వాత అర్హత లేని వారి లైసెన్సులన్నీ రద్దుచేయడం కూడా జరుగుతుందని తమరిద్వారా నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ శాంపిళ్లు తీసినవన్నీ నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2014-15 సంవత్సరంలో 5,196 శాంపిళ్లను సేకరించగా, వాటిలో 65 నాణ్యతా ప్రమాణాలు లేనటువంటి నమూనాలు ఉన్నాయి. 2015-16 సంవత్సరంలో 5,194 శాంపిళ్లను సేకరించగా, వాటిలో 47 నాణ్యతా ప్రమాణాలు లేనటువంటి నమూనాలు ఉన్నాయి. 2016-17 సంవత్సరంలో 4,984 శాంపిళ్లను సేకరించగా, వాటిలో 42 నాణ్యతా ప్రమాణాలు లేనటువంటి నమూనాలు ఉన్నాయి. వీటిలో మరలా రీఎగ్జామిన్ చేయడం కోసం కూడా వారు అడగడం, వాటిద్వారా డీకోడింగ్ చేసి మళ్లీ ల్యాబ్‌లకు పంపించడం జరుగుతోంది. 2014-15 సంవత్సరంలో 5 లైసెన్సులు నిలిపివేయబడ్డాయి, 3 లైసెన్సులు రద్దుచేయబడ్డాయి. 2015-16 సంవత్సరంలో 3 లైసెన్సులు నిలిపివేయబడ్డాయి, 7 లైసెన్సులు రద్దుచేయబడ్డాయి. 2016-17 సంవత్సరంలో 4 లైసెన్సులు నిలిపివేయబడ్డాయి, 3 లైసెన్సులు రద్దుచేయబడ్డాయి. 2014-15 సంవత్సరంలో 3 కేసులను, 2015-16 సంవత్సరంలో 8 కేసులను, 2016-17 సంవత్సరంలో 4 కేసులను నమోదుచేయడం వాటిపై తీర్పు రావడం కూడా జరిగింది. 2016-17 సంవత్సరంలో ఒక కేసులో కన్‌విక్షన్ కూడా జరిగింది. కాబట్టి, ప్రభుత్వం తరఫున మనం ఎంత కఠినంగా ఉన్నా న్యాయస్థానం జోక్యం వల్ల, ల్యాబ్‌లో రీఎగ్జామిన్ అడగడం

వల్ల కూడా కొంత జాప్యం జరుగుతోంది. ఆ జాప్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2015 సంవత్సరం నుంచే విద్యార్హతలు లేకుండా రావడం జరిగింది. 2017 సంవత్సరంలో ఈ మార్పులను కేంద్రప్రభుత్వం తీసుకురావడం జరిగింది. కాబట్టి, గౌరవసభ్యులు చెప్పినట్లు రైతుశ్రేయస్సు కోసం, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. 2015-16 సంవత్సరంలో 3 బ్యాచ్‌లుగా 120 మందికి కె.వి.కె. ద్వారా బనవాసి, రెడ్డిపల్లి మరియు నెల్లూరులో కూడా శిక్షణను ఇవ్వడం జరుగుతోంది. ఇటువంటి కేసులు ఎక్కడైనా వచ్చినపుడు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Next two Questions (Q.No.9452 and Q.No.9434) are postponed at the request of the Members. Now, last question (Q.No.9606).

## తిరుమలలో సాధారణ భక్తులకు సమకూరుస్తున్న సౌకర్యములు

ప్రశ్న నెం. 9606 (50)

సర్వశ్రీ మహ్మద్ జానీ, పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత 3 సంవత్సరాలలో తిరుమలలోని శ్రీవారి దేవాలయ హుండీ ద్వారా టిటిడికి వచ్చిన ఆదాయ వివరాలు ఏమిటి?

ఆ) పర్వదినాల్లో విఐపిలకు ప్రోటోకాల్‌ను, శ్రీవారి ఆర్జిత సేవలను రద్దు చేస్తూ సామాన్య భక్తులకు ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రివర్యులు (శ్రీ పైడికొండల మాణిక్యాలరావు)

అ) గత మూడు సంవత్సరాలలో తిరుమలలోని శ్రీవారి దేవాలయ హుండీ ద్వారా అందిన ఆదాయాన్ని సవివరంగా ఈ దిగువ చూపడమయింది.

| సంవత్సరం | మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|
| 2013-14 | 771.80 |
| 2014-15 | 887.45 |
| 2015-16 | 936.58 |
| 2016-17(ఫిబ్రవరి వరకూ) | 932.71 |

ఆ) అవునండీ. సాధారణ భక్తులకు ప్రిఫరెన్స్ ఇస్తూ, విఐపి బ్రేక్స్‌లను రద్దుచేస్తున్నాము. ముఖ్యమైన విశేషమైన రోజుల్లో గానీ, భక్తుల తాకిడి ఉన్న రోజుల్లోగానీ, శెలవులు ఎక్కువగా వచ్చినపుడు భక్తులు ఎక్కువగా పెరిగినపుడు కూడా రెండు రోజులు ముందుగానే గమనించి విఐపి బ్రేక్‌లను అనుమతించకుండా సాధారణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ మహ్మద్ జానీ: అధ్యక్షా, గతంలో శ్రీవారి దేవాలయ హుండీ ఆదాయం నుంచి గ్రామాల్లో ఉన్న దేవాలయాల అభివృద్ధికోసం నిధులను ఖర్చుచేసే పథకం ఉండేది. ప్రస్తుతం ఆ పథకం ఉన్నదా, లేదా? రెండవది, పర్వదినాల్లో ఎంత రద్దీగా ఉన్నా సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, ఇది అధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిన అంశం. తిరుమల కొండపై భక్తుల సౌకర్యాలకోసం జనరల్‌గా కొన్ని ఫిర్యాదులు ఉన్నాయి. Have a joint meeting with Executive Officer and others and the Members for taking their suggestions.

శ్రీ సోము వీర్రాజు: (మైకు లేకుండా) అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం సొమ్ము హిందూ ధర్మానికి రూ.100 కోట్లు ఖర్చుచేస్తున్నట్లుగా తెలుస్తోంది. వాటిలో ఎస్వీ భక్తి ఛానెల్ కోసం రూ.25 కోట్లు ఖర్చుచేస్తున్నారు. హిందూ ధర్మం కోసం నిధులు ఏవిధంగానూ ఖర్చుచేయడం లేదు. దీనిపై వెంటనే స్పందించి అత్యధికమైన నిధులు హిందూ ధర్మం కోసం ఖర్చు చేయవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారూ, సామాన్య భక్తులకు సౌకర్యాలను కల్పించడం విషయంలో కొంత వెలితి కనపడుతోంది. విఐపిలు వెళ్లిన సమయంలో గానీ, రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో గానీ సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, విఐపిలు మరియు సామాన్యభక్తులెవరికీ ఇబ్బంది లేకుండా ప్రొసీజర్‌ను ఫాలో అవ్వాలి.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారు ఇచ్చిన సలహాను తప్పనిసరిగా తీసుకుంటాము. అదేవిధంగా, గౌరవసభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు ఇచ్చిన సలహాను కూడా తప్పనిసరిగా తీసుకుని చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాము. తమరు చెప్పిన సూచనలు, సలహాలను కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటాము.

MR. CHAIRMAN: Reply to the Motion of Thanks on Governor's Address by Government at 2 pm. We will have a running lunch. Now, the House adjourned for tea-break for 15 minutes.

(Then, the House was adjourned at 11.28 am)

మ.12.10

(తేనేటి విరామానంతరం సభ మధ్యాహ్నం గం.12.17 ని.లకు పునః ప్రారంభమయింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR CHAIRMAN: Now, Special Mentions.

## 3.సభా కార్యక్రమం – ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో సవర భాష మాట్లాడే గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. తెలుగుభాషను నేర్చుకోవడానికి వీలుగా మూడవ తరగతి వరకు లింక్ లాంగ్వేజ్ టీచర్లుగా సవరభాష బోధించే వాలంటీర్లను నియమిస్తూ వచ్చారు. గత రెండు సంవత్సరాలుగా వారి నియామకాలను నిలిపివేశారు. దాంతో తెలుగు భాషను నేర్చుకోవడానికి సవర భాష మాట్లాడే గిరిజన పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ లింక్ లాంగ్వేజ్‌గా సవర భాషను బోధించే విద్యా వాలంటీర్లను కొనసాగించాలని కోరుతున్నాము. గత సంవత్సరం మొత్తం 12 నెలల్లో 11 నెలల జీతాలు వారికి ఇవ్వలేదు. ఆ జీతాల బకాయిలు కూడా వాళ్ళకు చెల్లించాలి. అది గిరిజన సబ్‌ప్లాన్ నిధులనుంచి కానీ, ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించికానీ, సవరభాష లింక్ లాంగ్వేజ్‌గా దానిని కొనసాగించాలి. అప్పుడే మనం అక్షరాస్యతలో మెరుగైన ఫలితాలు సాధించగలమని తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్: అధ్యక్షా, ఈ రోజు 6,000 మంది ప్రభుత్వ వైద్యులున్నారు. వాళ్ళందరూ కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రుల్లో పనిచేస్తున్నారు. వీరు గత 17, 20రోజులుగా నల్లబ్యాడ్జీలు పెట్టుకుని నిరసనలు చేస్తున్నారు. ఒక గంటసేపు ఆసుపత్రుల వద్ద నిరసనచేసి తరువాత వారి ఉద్యోగాలు వారు చేసుకుంటున్నారు. ప్రభుత్వ వైద్యుల ఆసోసియేషన్ అయిన సెంట్రల్ వర్కింగ్ కమిటీని ప్రభుత్వం చర్చలకు పిలిచి మాట్లాడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆ వైద్యులకు సంబంధించిన సమస్యలను ఒక మూడు, నాలుగు మాత్రం నేను ప్రస్తావన చేస్తాను సార్. ఒక ప్రభుత్వ వైద్యుడు సర్వీసులో చేరితే అతని సర్వీసు 20 సంవత్సరాలైనా కూడా ఏ పదోన్నతి లేకుండా సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గానే ఉంటున్నారు. సూపర్ స్పెషలిస్టు వైద్యుడైనా సరే ఎటువంటి పదోన్నతులు లేకుండా ఉన్నారు. ప్రభుత్వ సర్వీసులో ఇన్సెంటివ్స్ లేకుండా ఉంటే ప్రభుత్వ సర్వీసులు ఎలా మెరుగుపడతాయి సార్. కాబట్టి వాళ్ళు టైమ్‌బౌండ్ పదోన్నతులు అడుగుతున్నారు. అలాగేవాళ్ళకు రెగ్యులర్ పేస్కేల్స్ చేయాలని కోరుతున్నారు. వైద్య కళాశాలలో ఉంటున్న వైద్యులకు యు.జి.సి పేస్కేల్స్ ఇవ్వాలి. కానీ దాంట్లో ఉన్న కొన్ని ఎనామలీస్‌ను ప్రభుత్వం సవరించడంలేదు.

అదేవిధంగా, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేయాలని ప్రభుత్వ వైద్యులు కోరుతున్నారు. వైద్యులు 24 గంటలూ పనిచేస్తుంటారు కనుక బయోమెట్రిక్ విషయంలో కూడా సరైన నిర్ణయం తీసుకోమని కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నటువంటి వైద్యులకు వాహన సౌకర్యం కల్పించడంతోపాటు సీనియర్ వైద్యులందరికీ కూడా పదోన్నతులివ్వాలి. మీరు ఏ ఆసుపత్రులలోనైనా చూడండి సూపరెంటెండెంట్‌లు అంటే ఫుల్ అడిషనల్ ఛార్జ్ (FAC)లు ఉంటారు. వైద్య ఆరోగ్యశాఖలో ఎఫ్.ఏ.సిలద్వారా పరిపాలనచేయడమనేది సాధ్యంకాదు. కాబట్టి వాళ్ళకు పదోన్నతులు ఇవ్వాలి. చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అనంతపురంలోనే దాదాపు 510 పోస్టులు ఖాళీలున్నాయి. తరువాత పారామెడికల్ పోస్టులు, నాలుగవ తరగతి ఉద్యోగుల నియామకాలు తక్షణమే పూర్తిచేయాలి. ఈ అన్ని అంశాలమీద ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ ఈరోజు నిరసన దీక్షలు చేస్తున్నది. వాళ్ళ నాయకులను చర్చలకు పిలిచి ప్రభుత్వం సరైన పరిష్కారం చూపాలని మీద్వారా కోరుతున్నాను.

మ.12.20

MR. CHAIRMAN: Now, I will take-up Item No.II of the Agenda. All the papers are deemed to have been laid on the Table of the House.

**4.PAPERS LAID ON THE TABLE:**

1. A copy of the 16$^{TH}$ Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited, for the Year, 2015-2016, as required under sections 617, 619(1), 619 A(1) (a), 619 A (3) of the Companies Act, 1956.

2. A copy of the Annual Reports of the Andhra Pradesh Food Processing Society, for the Years, 2012-13, 2013-14, 01-04-2014 to 01-06-2014 and 02-06-2014 to 31-03-2015, as required under Bylaw No.8 of the Andhra Pradesh Food Processing Society.

Now, I will take-up Item No.III of the Agenda, Discussion on Motion of Thanks on Governor's Address. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు.

## 5.గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ కొనసాగింపు – గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: నిన్న మీరు కన్‌క్లూడ్ చేయమన్నారు. నేను కూడా కన్‌క్లూడెడ్ అన్నాను సార్. తరువాత వాళ్లని మాట్లాడమనండి.

మిస్టర్ ఛైర్మన్: అలా ఏం లేదు, మాట్లాడండి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: ఫరవాలేదు సార్, నేనే చెబుతున్నానుగా, తరువాత వాళ్లను మాట్లాడమనండి.

మిస్టర్ ఛైర్మన్: చంద్రశేఖరరావు గారు.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, గౌరవ గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు. నేను విషయంలోకి పోయేముందు గవర్నరు గారు మన శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగం కాపీ, ఆ తరువాత ఇదే గవర్నరు గారు ప్రక్కరాష్ట్రం ఉభయ సభల బడ్జెట్ సమావేశాలలో చేసిన ప్రసంగం కాపీలు రెండూ మనం పరిశీలన చేసినట్లయితే ఏ ఉద్దేశంతో అయితే గవర్నర్ వ్యవస్థను భారత రాజ్యాంగం పరిధిలో పెట్టడం జరిగిందో, దాని స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఉదాహరణకు నేను చాలా అంశాలు చెప్పగలను. బాధాకరమైనటువంటి పరిస్థితులలో రాష్ట్ర విభజన జరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఈ బాధాకరమైన పరిస్థితులలో కూడా బ్రహ్మాండంగా ఆ పరిస్థితుల్ని తలక్రిందులు చేస్తుందని చెప్పి ఆయన ప్రభుత్వంను గురించి ఆయన వర్ణించుకోవడం జరిగింది. అదే నోటితో, అదే గవర్నర్ హోదాలో ప్రక్క రాష్ట్రంలోకి వెళ్లి రాష్ట్రవిభజన అనేది చాలా మంచిది, జరగవలసిందే, చరిత్రాత్మకమైనది, విభజన వలన చాలా మేలు జరిగిందని అక్కడ ప్రసంగించడం జరిగింది. అక్కడ మంత్రివర్గం, ఇక్కడ మంత్రివర్గం తయారు చేసి ఇచ్చిన టెక్స్ట్‌ని వారు చదివారు అనే విషయం ఒకటైనప్పటికీ, ఎవరు ఏది రాసిస్తే వారు తు, చ తప్పకుండా చదవడమే గవర్నరు యొక్క బాధ్యత. ఇక్కడ 2x2=4 అని చెబితే అది చదువుతారు, ఇంకొకరు 2x2=4 కాదని చెబితే అదికూడా చదువుతారు అంటే గవర్నరుకు రాజ్యాంగంలో ఉన్న ప్రాధాన్యత, ఈ మొత్తం రాజ్యాధికారానికి నేను, my Government అనే హోదా ఇచ్చుకోవడం వ్యవస్థకు సరైనది కాదు, దీనిని పరిశీలించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నరు వ్యవస్థ అనేది భారత రాజ్యాంగంలో కెనడా దేశపు రాజ్యాంగ స్ఫూర్తి నుండి డా. అంబేద్కర్‌గారు తీసుకోవడం జరిగింది. వీటన్నింటినీ పరిశీలన చేసి చూసినప్పుడు నా గవర్నమెంట్ అనడం ఏమిటి? ఆయన మహారాజా? Is he represented? The Constitution of India starts with ""We the people of India" రాజ్యాంగం ప్రజలకు సంబంధించినది అని చెబుతుంది. It is not the Parliamentary property and it is not the property of the Government of India. రాష్ట్రపతిగారు గాని, ఇంకెవరు గాని అనడానికి వీలులేదు. గవర్నరుగారు సంప్రదాయమైన పద్ధతులలో, ఫ్యూడల్ మనస్తత్వాలు, ఫ్యూడల్ భావాలను వెలిబుచ్చడానికి we are not in England. అక్కడ రాణిగారు ఉన్నారు. జపాన్ కాదు అక్కడ రాజుగారు ఉన్నారు, థాయిలాండ్ కాదు అక్కడ రాజుగారు ఉన్నారు. We may claim that this is my government. Who is the Governor and how can he claim it? He may be the First Citizen of the State.

MR. CHAIRMAN: Chandrashaker garu....

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : సార్ మీలాంటి సీనియర్లు రాజ్యాంగాన్ని, చట్టసభలను అనేక చోట్ల చూసిన దగ్గర ఇటువంటి సందేహాలు భవిష్యత్తులో వచ్చేదానివల్ల, ప్రస్తుతం ఉన్నదానివల్ల గాని ఈ పద్ధతి

ఏంటీ? This is something where we are missing the main essence of the Constitution of the India అనే ఫీలింగ్ కలిగింది. అందుకే నా భావాలు మీతో షేర్ చేసుకోవడం అత్యవసరం అని భావించి చెబుతున్నాను. ఇందులో ఏమైనా misunderstanding గాని wrong గా commit చేసినట్లయితే I am subject to correct myself.

మిస్టర్ ఛైర్మన్: గవర్నరు గారి గురించి......

SRI P.J. CHANDRASEKHAR RAO: Sir, I am having every respect towards the Governor. సార్, నేను చెబుతున్నాను ఎన్టీ రామారావు గారు......

MR. CHAIRMAN: The first Prime Minister of India Pandit Jawaharlal Nehru said that I am the first servent of the people of India and all are aware about it.

శ్రీ సి. రామచంద్రయ్య: నెహ్రూగారి స్పిరిట్‌తోనే మాట్లాడుతున్నారు.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : సార్, నెహ్రూ గారు చెప్పిన స్పిరిట్‌తోనే మాట్లాడుతున్నాను.

MR. CHAIRMAN: In a Parliamentary Democracy, under Article-74 H.E. the President is guided by the advice of the Union Cabinet. Similarly, even in the States too H.E. the Governor is guided by the cabinet decision of the state Government. రామారావు గారు మొన్న ఆయన వ్యూ ఆయన చెప్పారు, మీ వ్యూ మీరు చెప్పారు.

SRI P.J. CHANDRASHEKAR RAO: If any reason makes the Ministries to say something wrong and if he doesn't apply his mind and discuss with the Ministry......

MR. CHAIRMAN: I am telling the same thing. You can't find fault with the head of the Institution. We can't denigrate the importance of the Office of H.E the Governor. That is my advise. I am not going more than that.

మ.12.30

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మీరు ఈ మాటంటే నాకు ఒకటి గుర్తుకువచ్చింది. చిన్నయ్య సూరి గారు బాల వ్యాకరణం రాస్తున్న క్రమంలో ఆయన టీమ్‌లో ఉన్న వాళ్లు, మీరు రాసిన వ్యాకరణ సూత్రాల ప్రకారం నన్నయ్య గారు రాసిన రచనలలో కొన్ని తప్పులు ఉన్నాయి, ఆ తప్పులు మీరు ఎత్తి చూపిస్తే బావుంటుందని అన్నారు. అప్పుడు చిన్నయ సూరి గారు పెద్దలు చేసిన తప్పులు ఒప్పులు గానే పరిగణించి దానిని అలా వదిలేయాలి, అంతేగాని దానిని ఎత్తిచూపి దానిలో తప్పులు ఉన్నాయని చెప్పకూడదని అన్నారు. ఇప్పుడు మీరు మన చరిత్రలో చాలా రాజ్యాంగ వ్యతిరేకమైనటువంటి, భిన్నమైనటువంటివి, సంప్రదాయబద్ధంగా కొనసాగేటువంటి వాటిని, రాజ్యాంగానికి అనుకూలంగా ఉన్నా, లేకపోయినా చూసీ చూడనట్లు పోవాలని చెబుతుంటే నాకు వారు చెప్పింది గుర్తుకు వచ్చింది.

MR.CHAIRMAN: Ramachandraiah Garu, we can't comment on the Office of the Governor.

శ్రీ సి.రామచంద్రయ్య: నేను కామెంట్ చేయడం లేదు సార్, ఇది ఇప్పుడు వచ్చిన అభిప్రాయం కాదు. ఆ పెద్దాయన (స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు) తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసినప్పుడే వచ్చింది. ఆయన ఓపెన్‌గా చెప్పాడు. They are nothing but diligence of the British Colonialism. They are under the State Governments. This institution should be abolished. ఈ అభిప్రాయం ఇప్పుడు వచ్చింది కాదు, ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా భావాలున్న ప్రతి ఒక్క వ్యక్తీ వ్యక్తీకరించే అభిప్రాయమే.

MR.CHAIRMAN: We can't debate on this.

SRI C. RAMACHANDRAIAH: We are not deliberating the institution. As long as the institution is there we will definitely respect it. Why should be the such type of institution?

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా నేను చెప్పే పాయింట్ ఏమంటే, గవర్నరు గారు తెలంగాణ శాసనసభా సమావేశాల్లో ప్రసంగం చేసేటప్పుడు రాష్ట్ర విభజన బాగా జరిగింది, జరుగవలసిందే జరిగింది, జరుగపోతే చాలా నష్టం జరిగేదని అక్కడ చెప్పి, ఇక్కడ మన సమావేశాలకు వచ్చినప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగింది, అక్రమం జరిగింది, కట్టుబట్టలతో తోలేశారు అని చెప్పడం చాలా వైరుధ్యంగా ఉందని నేను మీ దృష్టికి తీసుకురాదలచాను. Same person, same point. రెండేళ్లు గడిచిన తరువాత కూడా కాదు. ఒకటి ముందురోజు, ఒకటి తరువాత రోజు. గవర్నరు గారి వ్యవస్థకి, గవర్నరు గారి పదవికి వుండే గౌరవానికి సంబంధించిన అంశం కాబట్టి, నేను అనుకుంటున్న ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. If anything wrong in that, I am ready to correct myself. సార్, ఇది రిపీటెడ్‌గా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్రం విడిపోయినప్పుడు, ఎవరో విడగొట్టారు, వాళ్లకి అన్యాయం జరిగింది, మేము గోచీలు పెట్టుకుని వచ్చామని చరిత్రలో చెప్పే పని దయచేసి చేయవద్దు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అందరూ కూడా ఏదో ఒక పద్ధతిలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాష్ట్ర విభజనకు కారణమైన వాళ్లే. కొద్ది మంది ఎక్కువగా ఉండవచ్చు, కొద్దిమంది తక్కువగా ఉండవచ్చు. మా మిత్రులు భారతీయ జనతాపార్టీ వారు, మా భారత కమ్యూనిస్టు పార్టీ వాళ్లందరం కాంగ్రెస్ పార్టీ వాళ్లు నిరాకరిస్తున్న పరిస్థితుల్లో కూడా మాకు రాష్ట్ర విభజన జరగాల్సిందేనని చెప్పి నిలబడ్డాము. If it is guilty, then we are ready to accept it and try to correct ourselves. అలాగే తెలుగుదేశం కూడా అందరి కంటే ముందు మూడు సార్లు ఉత్తరాలు ఇచ్చి రాష్ట్ర విభజన జరిగినా మాకు ఏమీ అభ్యంతరం లేదని అప్పుడు చెప్పి, ఇప్పుడేమో మేము బట్టలన్నీ విప్పుకున్నాం, గోచీలు పెట్టుకున్నాం అని డైలాగులు వాడుతున్నారు. ఒక అఫీషియల్ డాక్యుమెంట్ వచ్చినపుడు దానిని మూవ్ చేయండి. మంచి జరిగిందో, చెడు జరిగిందో జరిగేది జరిగింది. జరుగవలసిన దానిని గురించి మాట్లాడుకుందాము. జరిగిన దానిని చరిత్ర అని చెప్పుకుంటే బావుంటుంది. That is being repeatedly continuing answer even in the third year also.

10.99% గ్రోతు రేటు సంపాదించామని చెబుతున్నారు. అలాంటప్పుడు విడిపోయినందుకు మనం బాధ పడాల్సిందేముంది? ఎందుచేతంటే, విషయాలన్నీ వాస్తవాలని పాషనేట్‌గా, గౌరవప్రదంగా ప్రస్తావించుకోవడం ఒక సంప్రదాయం. అది కాకుండా మంచిని, చెడుని కప్పిపుచ్చుకునే ధోరణిలో ఉన్నప్పుడు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఉండాల్సిన విశ్వసనీయత, నాణ్యత తగ్గుతుందని నేను మనవి చేస్తున్నాను. Gross value added, sustainable development course, సమాజవికాసం, కుటుంబ వికాసం, key performance indicators అని గవర్నరు గారి ప్రసంగంలో గత మూడు సంవత్సరాల నుంచి ఈ పేరా కామన్‌గా ఉంటుంది. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఈ 7 ఈవెంట్స్‌కి సంబంధించి గానీ, పై రిస్క్‌లకు సంబంధించి గానీ, పై కాంపైన్ వర్క్స్‌కి సంబంధించి కానీ, డెవలప్‌మెంట్ గురించి గానీ, ఏం చేశారు, ఎంత పెట్టుబడి వచ్చింది, ఎంత అడ్వాన్స్ అయ్యాము, 20%, 30% అన్నా ముందుకు వెళ్లామా అన్న విషయాల్లోకి పోలేకపోతే ఏమవుతుంది, ఏం చేద్దామనే ప్రస్తావన దీనిలో లేదు. దానిని ప్రపోజ్ చేసిన పెద్దలు గానీ, సపోర్ట్ చేసిన పెద్దలు కానీ, దీని మీద వివరణ ఇస్తారని భావించాను. కానీ, అటువంటిదేమీ రాలేదు.

అధ్యక్షా, మనం ఒకవైపు బడ్జెటులో ద్రవ్యలోటు ఉందని చెబుతూ, drought proof measures, real time governance, conduct of Krishna Pushkaram, construction of interim Secretariat and Legislature Buildings in a record time, effective government and encouraging results at the partnership summit and many more. అధ్యక్షా, సుమారు 5,000 కోట్ల

రూపాయలు అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేయడం జరిగింది. కృష్ణాపుష్కరాలు జరపడం మొదటి సారి కాదు, ఆఖరి సారి కాదు. ప్రతి పన్నెండు సంవత్సరాల కొకసారి మనం కృష్ణాపుష్కరాలు జరుపాల్సిందే, ఆ సంప్రదాయాన్ని కొనసాగించాల్సిందే. నీటి ఎడల, నీటి వినియోగం ఎడల, కృష్ణానది పరివాహక ప్రాంతం ఎడల, కృష్ణానదిని వినియోగించుకోవడం ఎడల, దానిని పొల్యూట్ చేయకుండా ఉండడానికి సంబంధించి, దానికున్న చారిత్రక నేపథ్యం ఎడల, కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల గురించి, ఆ నీటి వినియోగం గురించి, నీటిని మరింత వాడుకోవడం వల్ల వచ్చే నష్టాన్ని గురించి శాస్త్రీయంగా అనలైజ్ చేసి, వివరించడం గురించి కృష్ణాపుష్కరాలు జరిపి, ప్రజల యొక్క విశ్వాసాలను గౌరవిస్తూ కృష్ణా పుష్కరాలకు వచ్చి ఇక్కడ పూజలు చేసుకునే వారికి తగిన సౌకర్యాలు కల్పించడం చేయాలి. By any estimate, ఎన్నో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. అలాగే రాష్ట్రం లోటు బడ్జెటులో ఉన్నప్పుడు గోదావరి పుష్కరాలకు, కృష్ణాపుష్కరాలకు, పండుగలకు డబ్బులు విపరీతంగా ఖర్చు చేయడం ప్రభుత్వం చేయాల్సిన పని కాదు. ఇది సెక్యులర్ గవర్నమెంటు. అన్ని మతాలను గౌరవిస్తూ, మత ప్రమేయం లేని ప్రభుత్వంగా వ్యవహరించాలి. పండగొస్తే చాలు దానిలో దూరిపోయి పూజార్ల మాదిరిగా, మంత్రాలు చదివే వారి మాదిరిగా, గంటలు కొట్టే వాళ్ల మాదిరిగా చేస్తున్నారు మన పాలకులు, అధికారులు. పుష్కరాలకు రండి, తరించండి, పూజించండి అని ఆర్.టి.సి వాళ్లు రాయడం. ప్రజలు మీరు చెబితే వస్తారా? లేకపోతే రాకుండా ఉంటారా? సమస్య ఇది కాదు సార్. ప్రభుత్వం యొక్క ఇన్వాల్వ్‌మెంటు, ప్రభుత్వం యొక్క ఎక్స్‌పెండిచర్. మొత్తం ట్యాక్సు కలెక్షన్స్ ద్వారా వచ్చేదే సార్. అది నా జేబులోదో, మంత్రివర్గం వాళ్ల జేబులోదో కాదు. ప్రజల యొక్క కష్టం నుంచి, ప్రజలు కట్టిన ట్యాక్సు నుంచి వచ్చిన కష్టాన్ని జ్యుడీషియల్‌గా, సెక్యులర్‌గా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రొడక్టివ్‌గా యూజ్ చేయాల్సిన డబ్బుని, అన్ ప్రొడక్టివ్‌గా యూజ్ చేస్తున్నప్పుడు, నాన్ సెక్యులర్‌గా యూజ్ అవుతున్నప్పుడు ప్రశ్నించాల్సిన డెమోక్రటిక్ రైటు, డెమోక్రటిక్ రెస్పాన్సిబులిటీ అందరి మీద ఉన్నది. దానిలో భాగంగానే నేను ప్రశ్నిస్తున్నాను కానీ, నేను దేవుడికి వ్యతిరేకం కాదు, పూజలకి వ్యతిరేకం కాదు, పూజారులకు వ్యతిరేకం కాదు. I respect them anybody else. నా పాయింటేంటంటే అధ్యక్షా, ఈ ప్రభుత్వం వెళ్లి మతపరమైన వ్యవహారాల్లో దూరొద్దు. మతపరమైన వ్యవహారాలు చూసుకునే వాళ్లు, పూజలు చేసేవాళ్లు అక్కడ ఉన్నారు, వాళ్లని గౌరవించాలి. వాళ్ల పని వాళ్లని చేసుకోనిద్దాం. వాళ్ల దారిలో వాళ్లు పోతున్నారు, మీరు వాళ్లని తీసుకుపోవాల్సిన అవసరం లేదు. ఈ రాజ్యాంగం చెబుతున్నది గౌరవించాలి కానీ, దానిలో దూరి వాళ్లని ఇబ్బంది పెట్టవద్దని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ బుద్ధా వెంకన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు....

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: వెంకన్న గారూ, నన్ను కూర్చోమంటే కూర్చుంటా, మనం ఇద్దరం విజయవాడ వాళ్లమే. నేను మాట్లాడిన తరువాత మాట్లాడన్నా.... ఎందుకంటే నాకు కంటిన్యుటీ ఫెయిల్ అయిపోతే నేను మాట్లాడలేను. నేను బలహీనుణ్ణి. అంత ఎఫిషియంట్ కాదు.

మ.12.40

శ్రీ బుద్ధా వెంకన్న: అధ్యక్షా, కృష్ణా పుష్కరాలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. కానీ, ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం కూడా కృష్ణా పుష్కరాలు అంత బాగా చేసిన దాఖలాలు లేవు. కోట్లాది మంది భక్తులు విజయవాడ నగరంలో స్నానాలు చేశారు. వారికి కనీస వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అదే పని చేసింది ఈ ప్రభుత్వం. దానిని కూడా తప్పుపడితే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ : రైట్ సార్, చంద్రశేఖర రావు గారు కంటిన్యూ చేయండి. త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఇందులో కొన్ని బేసిక్ పాయింట్లు ఉన్నాయి. నాకు తెలుసు అధ్యక్షా. నేను చెప్పదలచుకున్నటువంటి అన్ని విషయాలకు సరిపడ సమయం లేదని తెలుసు. అందుగురించే, I will confine myself to certain important and salient features of the....

మిస్టర్ ఛైర్మన్ : వాళ్ళు చెప్పేదేమిటంటే don't hurt the feelings of any class or group.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: వాటి జోలికి నేను పోవడం లేదు సార్. I respect the feelings of people following different religions. గవర్నమెంటుని దానిలోకి దూరవద్దని అంటున్నాను. My simple point is only that. ఎవరియొక్క ప్రార్థనా మందిరాలు కానీ, ఎవరియొక్క పూజా విధానాలు, ఎవరియొక్క పండగలు, వారు స్వతంత్రంగా, స్వయంగా వాళ్ళకు ఇష్టం వచ్చినటువంటి పద్ధతులలో జరుపుకోవలసిందే. ఆ జరుపుకునేటటువంటి క్రమంలో వారికి కావలసినటువంటి రక్షణ, ఏర్పాట్లు ప్రభుత్వం చేయవలసిందే. అది నేను ఒప్పుకుంటున్నాను. దానిని ఎవరు కాదంటారు సార్? కానీ, రూపాయి ఖర్చు పెట్టవలసిన చోట 10 రూపాయలు ఖర్చు పెట్టడం వలన అసలైన పనికి డబ్బులుండవు. తద్వారా ద్రవ్యలోటు ఏర్పడుతుంది. It is an extravaganza. If that is the case... గోదావరి పుష్కరాలలో దాదాపు 29 మంది చనిపోయారు. దానికి సంబంధించి ఎవరు ఏం చర్యలు తీసుకున్నారు సార్? ఆ mismanagementకు ఎవరు బాధ్యులు? దానిపైన ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు ఎప్పుడు వచ్చింది? ఎవరిమీదనైనా చర్యలు తీసుకున్నారా? పుష్కరాలలో ఇక్కడికే వచ్చి, ఫలానా దగ్గర మునిగితేనే 7 తరాల వారికి మోక్షం అని చెప్పారు. I am a Hindu. My mother and father also gone to somewhere and they have also participated. కానీ, 29 మంది ప్రజలు చనిపోతే ఈ సభలో మనకేమీ బాధ్యత లేదా? వారికి సంబంధించి చర్చించవలసిన అవసరం లేదా? కాబట్టి, నేను తమ ద్వారా మనవి చేసేదేమిటంటే ....

మిస్టర్ ఛైర్మన్ : ఇంతకు ముందు దాని గురించి చర్చించాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : కానీ, ఏం జరగలేదు సార్. Nothing. We have not learnt any single lesson out of it. The Government is again and again tinkering with the values of the religious practices. That is where I am coming. నేను తమ ద్వారా మనవి చేయదలచుకున్నది ఏమిటంటే I am not here to... ఎవరినో తక్కువ చేయడమో, లేక ఎక్కువ చేయడమో లేదు సార్. ఇది ప్రజలకు సంబంధించినటువంటి అంశం. ప్రజల యొక్క డబ్బు. దాని వినియోగం, ప్రజల యొక్క విశ్వాసాలు, దానిని గౌరవించడమనే అంశంలో సెక్యులరిజం అనే దానిని ప్రక్కన పెట్టేసి, ఎవరంతట వాళ్ళు దూరిపోయి, ఆ సెక్యులరిజానికి, లేక ఆ మతానికి కూడా నష్టం చేస్తున్నారు. ఆ ప్రాక్టీసెస్‌కి కూడా నష్టం చేస్తున్నారు.

అధ్యక్షా మరొక అంశాన్ని పరిశీలిస్తే, 2013వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు పెద్దపెద్ద ఆందోళనలు జరిగాయి. అందులో మేము కూడా పార్టిసిపేట్ చేశాము. లెఫ్ట్ పార్టీలు ప్రత్యేకించి దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, మేధావులు, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తీసుకువచ్చిన నేపథ్యంలో ఒక చట్టం వచ్చింది. ఆ చట్టాన్ని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తున్నాము? ఆ చట్టానికి సంబంధించి జనాభా ప్రాతిపదికన కేటాయించడమనే అంశంలో ఈ కేటాయింపులు, బడ్జెట్ రిలీజ్ ఆర్డర్లు, తరువాత freezes చేయడాలు, గ్రౌండ్ అయ్యేటటువంటి డబ్బులను కనుక చూసుకుంటే, చట్టం ప్రకారంగా వీటికి సంబంధించి గత మూడు సంవత్సరాలలో ఖర్చుపెట్టని సొమ్ము ఏదైతే ఉన్నదో, అలాగే, carry forward కావలసినటువంటి అమౌంట్ ఏదైతే ఉన్నదో, చట్టంలో ఆ రోజున జరిగిన అంశాలు మీరు

ఒకసారి గత రికార్డులను కూడా పరిశీలించండి అధ్యక్షా. దీనికి చట్టంలో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించినప్పుడు, ప్రభుత్వం తరఫున చెప్పింది ఏమిటంటే – గతంలో పెట్టినందువల్ల కొన్ని లీగల్ ప్రాబ్లమ్స్ వచ్చేటటువంటి సమస్య ఉన్నదని అన్నారు. But, we will somehow see to it that it will be carried forward. అడ్మినిస్ట్రేటివ్‌గా మేము చేస్తాము కానీ, చట్టంలో దానిని యాడ్ చేయలేమని చెప్పి ఆరోజున ప్రభుత్వం ప్రకటించింది. కానీ, గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడా క్యారీఫార్వర్డ్ జరగలేదు. ఈ క్యారీఫార్వర్డ్ చేస్తారనే కమిట్‌మెంట్ కూడా గవర్నరుగారి ప్రసంగంలో లేదు.

ఇంక ప్రతి డిపార్టుమెంటులోను సబ్‌ప్లాన్‌కు సంబంధించి ప్రత్యేక యూనిట్లు పెట్టాలి, పెట్టారా? రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీలు ఉండాలి. ఏ దళిత సంఘానికి, దళితుల్లో ఎస్సీలకు, ఎస్టీలకు, ఇతరం ఉపకరణాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి, ఇచ్చారా? ఇవ్వలేదు. అన్నీ పొలిటికల్ అపాయింట్‌మెంట్లు చేసి, అసలు ఏమీ డిబేట్ జరగకుండా మండలాల వారీగా గ్రామాలను యూనిట్లుగా తీసుకుని, ఎస్సీ, ఎస్టీలకు కావలసినటువంటి డబ్బుల కేటాయింపులు జరగడం లేదు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు ఉండేటటువంటి స్పిరిట్‌ని కానీ, దానికుండేటటువంటి ప్రత్యేకత కానీ, ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రిఫరెన్సులు, సబ్‌ప్లాన్లు, రావలసినటువంటి లబ్ధి గురించి ప్రభుత్వం ఆలోచించేటటువంటి మార్గాలు కానీ, గతంలో మీరు ఇచ్చిన వాగ్దానాలు కానీ, ఇందులో ఏ మాత్రం మెన్షన్ చేయకపోవడమనేటటువంటిది గవర్నరు గారి ప్రసంగానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవం ఇచ్చే అంశం కాదని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: త్వరగా కన్‌క్లూడ్ చేయండి సార్.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, నేను ఇంకా రెండవ పేజీలోనే ఉన్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీరు పేజీలు లెక్కపెట్టుకుంటున్నారా...

శ్రీ సి. రామచంద్రయ్య: (మైకు లేదు) ప్రభుత్వానికి చక్కగా అడ్వైజెస్ ఇస్తున్నారు, చెప్పనివ్వండి సార్..

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, నేను తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నది ఏమిటంటే, 10.99 గ్రోత్ పెర్‌ఫార్మెన్స్ ఉన్నది. చాలా సంతోషం. We should all feel happy about it. ఈ పరిస్థితులలో కూడా మన గ్రోత్ రేట్‌ని దాదాపు 11 శాతానికి, ఆల్ ఇండియా గ్రోత్ రేట్ కంటే 4 శాతానికి అదనంగా తీసుకుపోవడానికి కలిసివచ్చినటువంటి అంశాలు ఏమిటి? ఇంకా కలిసి రావలసిన అంశాలు ఏమిటి? ఎలా కలిసి వచ్చింది, ఎలా కలిసి రాలేదు? ఈ మూడు సంవత్సరాలలో వరుసగా కరువులే వచ్చాయి అధ్యక్షా. ఈ మూడు సంవత్సరాలలోనే రెండు తుఫానులు వచ్చాయి. అనంతపురం, ప్రకాశం, చిత్తూరు, విశాఖపట్టణం, ఉత్తరాంధ్ర జిల్లాలు అన్నీ కూడా ఎప్పటికప్పుడు తీవ్రమైనటువంటి ప్రకృతి విఘాతానికి బలవుతున్నాయి. ఇంత బలవుతున్న పరిస్థితులలో 10.99 శాతం, 11 శాతం చొప్పున గ్రోత్ రేట్ రావడానికి ఉన్నటువంటి, దానికి కంట్రిబ్యూట్ చేస్తున్నటువంటి ఫ్యాక్ట్స్ ఏమిటి? సర్వీస్ సెక్టారా? ఐటి మన దగ్గర లేదు. మిగతా సర్వీస్ సెక్టార్ కూడా ఇబ్బందిపడిపోయే పరిస్థితి ఉంది. గ్రోత్‌రేటులో ఎక్కువ ప్లే చేసేది ఈ సర్వీస్ సెక్టార్లే. ఈ సర్వీస్ సెక్టార్‌లో మనం ఇంకా వెనుకబడి ఉన్నాము. చాలా బలహీనంగా ఉన్నాము. ఐటి సెక్టార్‌లో అయితే మరీ బలహీనంగా ఉన్నాము. Because of historical reasons. I am not saying it is because of the Government. చారిత్రాత్మకంగా హైదరాబాదును అభివృద్ధి చేశారు. వాళ్ళకి వదిలిపెట్టి వచ్చేశారు. పేరుకి విశాఖపట్టణంలో రెండు, మూడు టవర్ల చొప్పున పెట్టారు.

విజయవాడలో కూడా ఒక టవర్ కట్టారు. కానీ, అక్కడకు ఒక్కళ్ళూ వచ్చిన వాళ్ళు లేరు. అది వేరే విషయం. కానీ, వాస్తవాలను అంగీకరించాలి కదా!

ఇక వ్యవసాయానికి సంబంధించి చూస్తే, మన మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. మినుము పంట వేసిన రైతులు మొత్తుకుంటున్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మిర్చి పంటను వేసిన రైతులు ఎంత పంట వేసినా కారం పెట్టకుండానే కళ్ళమ్మట నీళ్ళు వస్తున్నాయి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: రేటు ఎక్కువగా ఉంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: సార్, మీరు చెపితే ఎలా, నా దగ్గర లెక్క ఉంది. మా గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలో ఎకరా మిర్చి పొలానికి కౌలు దాదాపు రూ.20,000ల నుంచి రూ.30,000ల వరకు ఉంది. ఇక్కడ సార్ ఉన్నారు కాబట్టి ఇవి చెపుతున్నాను. ఒక ఎకరంలో మిర్చి పంటను వేస్తే, పురుగు మందులకు, నీటికి, కలుపుని ఎంతో ఖర్చు అవుతుంది. అక్కడ నీళ్ళు పడలేదు సార్. ఆ ప్రాంతాలలో వర్షాలు లేవు. లేకపోతే, ఒక ఎకరానికి నీళ్ళు పోయడానికి దూరప్రాంతాల నుంచి పైపులు పెట్టి, మోటార్లు వేసి నీటిని తీసుకువచ్చి పోయడానికి రైతుకు అయినటువంటి ఖర్చు కనీసంలో కనీసం లెక్క వేసుకుంటే – ఒక ఎకరానికి దాదాపు రూ.1,50,000ల నుంచి రూ.1,60,000ల వరకు ఖర్చు అవుతోంది.

అధ్యక్షా, దేనికి ఎంత ఖర్చు అవుతుంది అనేదానికి నేను మొత్తం లెక్కలు కూడా చెప్పగలను. అయితే, ఇప్పుడు ఆ పంటకు ఎంత రేటు వస్తుంది. గత ఏడాది రూ.12,000లు క్వింటాలుకు పోతే, పొగాకు పంటలోనైనా కలిసివస్తుందిలే అనుకుంటే అప్పుడు ఆ పంటను వద్దని, చేసుకోవద్దని అన్నారు. దానికి మార్కెట్ లేదని చెప్పేసి, రైతులు మిర్చి పంటను ఎక్కువగా వేశారు. దానికి ఎంత ఖర్చు అవుతుంది? అసలు దానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఏది సార్? నేను చెపుతున్నాను ఒక ఎకరానికి 20 క్వింటాళ్ళు పండితే, మార్కెట్ దగ్గరకు వెళితే, రూ.80,000లు, రూ.70,000లు వస్తే, ఇంక మిగిలినటువంటి ఖర్చులు ఎక్కడైనా కానీ ఎవరు ఇస్తారు? ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయంటే, ఇక కొనసాగక ఏం చేస్తాయి అధ్యక్షా? నా మనవి ఏమిటంటే....

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: శ్రీ పి.జె. చంద్రశేఖరరావుగారు నేను అనేదేమిటంటే . . . .

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: సార్, మంత్రిగారు ఒక్కమాట, దయచేసి నేను చెప్పేది వినండి. నేను మీ మాట వింటాను సార్. అధ్యక్షుల వారేమో బెల్లు కొడుతున్నారు. మీరేమో నన్ను మాట్లాడవద్దని అంటున్నారు.

మ.12.50

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, మిరప ధర పది సంవత్సరాల నుండి చూస్తే సగటు ధర ఎంత ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఇంకా తక్కువ ధర కూడా ఉంది. గత సంవత్సరం ధర పడిపోయింది. అది ఎవరూ కాదనడం లేదు. కానీ, ప్రభుత్వాన్ని బ్లేమ్ చేసేటువంటి పరిస్థితి లేదు.

శ్రీ పి.జె చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మార్కెట్ ధర గురించి చెప్పమనండి సార్.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, అది కూడా చెబుతున్నాను. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అనే విషయానికి వస్తే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలోనే మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయడం జరిగింది. ఇంతవరకు పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పాలనలో ఏ రోజూ మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయలేదు. శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పాలనలో గతంలో కొన్నారు. అది శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారికి కూడా తెలుసు. ఆయన మా పార్టీలో ఉన్నప్పుడు కూడా కొనుగోలు

చేయడం జరిగింది. శ్రీ పి.జె చంద్రశేఖర్ రావు గారు మిమ్మల్ని విమర్శించడం లేదు. ఎందుకంటే మీరు మిర్చిలో ఏదో అయిపోతుందని చెప్పారు. సగటు ధర చూసుకుంటే రూ.8,000/- ఉంది. ఈరోజు ఉదయం కూడా మార్కెట్‌ను పరిశీలించాను. చివరిగా మిగిలిన మిర్చిని మాత్రం రూ. 1,000/- లేదా 2,000/- తక్కువ ధరకి కొంటున్నారు. మన పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు కూడా యార్డుకి వెళ్లి వచ్చారు. మంచి క్వాలిటీ ఉన్న మిరపకాయలను రూ.8,000/- కి కొంటున్నారు. కాబట్టి మీరు అనుకున్నట్టు ధర ఏమీ పడిపోలేదు. రైతులను నిరుత్సాహపరిచే విధంగా మాత్రం చేయకూడదు. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ధర తగ్గితే కొనుగోలు చేస్తాము. మార్క్‌ఫెడ్ ఇంటర్‌వీన్ చేస్తాము. శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలోనే మార్కెట్ ఇంటర్‌వీన్ అయ్యి, గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేశాము. ఇప్పుడు కూడా ధర తగ్గితే మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, 3,4 రోజుల క్రితం మార్కెట్ యార్డ్‌కి వెళ్లి వచ్చాను. మార్కెట్ యార్డ్‌లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితి ఏమిటంటే యార్డుకు వచ్చిన మొత్తం సరుకు దాదాపుగా 1,20,000, 1,30,000 బ్యాగ్స్ ఉంటే అందులో 30, 32 శాతం బ్యాగులకు మాత్రమే రూ.8,000/- ధర పలుకుతోంది. మిగతా 70 శాతం బ్యాగులకు మాత్రం రూ.4,000/- ధర పలుకుతోంది. ఈ సంవత్సరం ఉన్నటువంటి పరిస్థితుల్లో మంచి నాణ్యత గల మిర్చి పంట వచ్చింది కానీ, ధర తక్కువ వచ్చింది. మార్కెట్‌కు వచ్చిన 30, 32 శాతం మిర్చికి మాత్రమే రూ.8,000/- ధర పలుకుతోంది. మిగతా మిర్చికి దాదాపుగా రూ.5,000/- లేదా 6,000/-లు నుండి ధర పలుకుతోంది. అందుకనే సగటున రైతుకి గిట్టుబాటు ధర కూడా రావడం లేదు. ఈ సంవత్సరం ఖర్చులు చూస్తే ఎకరాకు 7 శాతం నుంచి 13 శాతం ఇన్వెస్ట్‌మెంట్ పెరిగింది. ఇన్వెస్ట్‌మెంట్ పెరిగిన నేపథ్యంలో సగటు ధర గిట్టుబాటు కావడం లేదనేది వాస్తవం. ఎంతసేపటికి మార్కెట్ ధర రూ.8,000/- ఉందని చెప్పుకోవడం కాదు. ఈ సంవత్సరం నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఆ విషయం మంత్రి గారికి కూడా తెలుసు. ఇన్ని సమస్యలు ఉన్నాయి. కాబట్టి, వాస్తవాలు తెలుసుకోవాలి. రైతులు ఇబ్బందులు పడకుండా ఏ విధంగా బయటకి తీసుకురావాలని సమిష్టిగా అందరం ఆలోచించాలే తప్ప, మిమ్మల్ని విమర్శిస్తున్నామనో మరొకటో కాదు. ఇది వాస్తవమని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, మంత్రిగారు.......

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా నేను పి.జె. చంద్రశేఖర రావు గారికి అడ్డుపడటం లేదు. ఎందుకంటే ఇది నాకు సంబంధించినటువంటి సబ్జెక్ట్, కాబట్టి రైతాంగానికి తెలియజేయవలసిన బాధ్యత నా మీద ఉంది. గత పది సంవత్సరాలలో ప్రభుత్వమే మిర్చి కొనుగోలు చేసినటువంటి దాఖలాలు ఉన్నాయా చూపించమనండి. 2004వ సంవత్సరానికన్నా ముందు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో మిర్చి కొన్నాము. తిరిగి ఇప్పుడు కొనడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను, మార్కెట్‌లో మిర్చి ధర రూ.3,000/- పడిపోయినప్పుడు కూడా కొన్నాము. పది సంవత్సరాలు మార్క్‌ఫెడ్ ద్వారా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వమే కొన్నది. అదేవిధంగా శ్రీ సభ్యులు ఉమ్మరెడ్డి వెంకటేశ్వర్లు గారు విత్తనాల గురించి చెప్పారు. నకిలీ విత్తన ఏజెన్సీలపై పి.డి. యాక్ట్ విధించి సీరియస్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకొంది. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు నకిలీ విత్తనాలు వచ్చాయి. ఆ నకిలీ విత్తనాల కంపెనీకి లైసెన్స్ ఇచ్చింది కూడా పదేళ్ల పాలనలో ఉన్న పాలకులే. ఆ రెండు కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, పి.డి. యాక్ట్ పెట్టి 2,3 సంవత్సరాలు జైల్లో పెట్టాము. ఆ కంపెనీలకు 2007-08లో లైసెన్స్ ఇచ్చింది కూడా ఆ పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఉన్న పాలకులే అధ్యక్షా. అటువంటి కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత అటువంటి కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, పి.డి యాక్ట్ ప్రయోగించాము.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం యొక్క నిజాయితీ ఈ విధంగా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె చంద్రశేఖర రావు: సార్ నా సమయం అంతా వేరే వాళ్లకు ఇస్తున్నారు. మంత్రిగారు మాట్లాడుతుంటే నాకు ఇప్పుడు అవకాశం ఇచ్చారు. డైరెక్ట్‌గా పాయింట్‌కు వస్తాను సార్. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంశం మీద నేను ప్రస్తావించడం జరిగింది. అలాగే, బీసీలకు సంబంధించిన అంశాలకు సంబంధించి గవర్నరు గారి ప్రసంగంలో ప్రభుత్వం యొక్క మార్గదర్శకత్వం, ప్రభుత్వం ప్రయాణం చేసే డైరెక్షన్‌ను చూపిస్తారనుకున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వారి మ్యానిఫెస్టోలో గానీ, వస్తున్నా మీ కోసం అంటూ రాష్ట్రం మొత్తం తిరిగిన నేపథ్యంలో గానీ, బీసీలకు సంబంధించిన కొన్ని కులాలను ఎస్సీలలో చేరుస్తా, కొన్ని కులాలకు కార్పొరేషన్ పెట్టిస్తా, కొన్ని కులాలను బీసీలో చేరుస్తా అని ప్రణాళికలో పెట్టి, ఓట్లు వేయించుకున్నారు, అధికారంలోకి కూడా వచ్చారు. కానీ, రెండున్నర సంవత్సరాలు దాటిపోయి, మూడవ సంవత్సరంలోకి వస్తున్న తరుణంలో గవర్నర్ గారి ప్రసంగం ద్వారా ప్రభుత్వ మార్గదర్శక విధాన పత్రంలో మాత్రం వీటికి స్థానం లేకపోవడం వల్ల ప్రజలకు తీవ్రమైన నిరాశ కలుగుతున్నది. ఎన్నికల హామీకి, ఎన్నికల వాగ్దానాలకు ఏ మాత్రం విలువ లేని పరిస్థితి వస్తే ఈ ప్రభుత్వాల మీద, ప్రజాస్వామ్యం మీద, రాజకీయ వ్యవస్థల మీద కూడా వారికి విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉన్నదని మనవి చేస్తున్నాను. బీసీ సబ్‌ప్లాన్‌ను చట్టం చేస్తామన్నారు. ఎందుకు దీని గురించి మీరు మాట్లాడడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను. 50 సంవత్సరాలు దాటిన స్త్రీ, పురుషులు అందరికీ బీమా కల్పిస్తామని చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టారు. కానీ, చంద్రన్న బీమా పథకానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. గత బడ్జెటులో కూడా లేవు. ఇప్పటి బడ్జెట్ సంగతి మనం రేపు మాట్లాడుకుందాము. కానీ, కన్‌స్ట్రక్షన్ వర్కర్ల సెస్ నుండి ఫండ్స్ తీసుకోవడం అనేది ఒక రకంగా అన్యాయం చేసినట్లవుతుంది. కాబట్టి మనం దీని గురించి ఆలోచించాలి.

అధ్యక్షా, ఆదరణ పథకాన్ని ప్రవేశపెట్టి గుత్తేదారులందరికీ కూడా వస్తువులు, యంత్రాలు ఇస్తామన్నారు, అవేమీ ఇవ్వలేదు, తరువాత దాని గురించిన ప్రకటన రాకపోవడం అత్యంత విచారకరమైన అంశం. బీసీల జనగణన చేసి, దాని ప్రకారం 25 శాతం నిధులు కేటాయిస్తామన్నారు. దీని గురించిన ప్రస్తావన ఇందులో లేదు. ఎస్సీలకు, ఎస్టీలకు సంబంధించిన ప్రణాళికా బడ్జెట్, ప్రణాళికేతర బడ్జెట్ అనేది ప్రక్కన పెట్టి రెండింటిని ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం చెప్పిందని చెప్పి ప్రణాళికా, ప్రణాళికేతర బడ్జెట్‌ను రద్దు చేసి వేరే పద్ధతులు అవలంబించి అయోమయంగా చేసి వాటా పెరగాల్సిన పరిస్థితులలో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే కాదు. బీసీలకు కూడా బడ్జెట్ లేకుండా చేశారు. ఈ మార్గదర్శక పత్రంలో 25శాతం బీసీలకు డబ్బులు కేటాయించేందుకు నా ప్రభుత్వం ప్రయత్నిస్తుందనే మాట ఎందుకు రాయలేకపోయారని బీసీలు అడిగే పరిస్థితి ఉంది. దేశంలో ముస్లింలు 14.12 శాతం ఉన్నారు.

మ. 1.00

అధ్యక్షా, మన రాష్ట్రంలో 7.34 శాతం మంది ముస్లింలు వున్నారు. జనాభాలో జిల్లాల వారీగా నాదగ్గర స్త్రీ, పురుష విద్యార్థుల యొక్క లెక్క వున్నది. వీరి అంశాలకు సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమిటీ వంటి విభిన్న కమిటీల నివేదికలు చూసి, దానికి తగినటువంటి పరిష్కారం చూపేందుకు ఆనాటి ప్రధానమంత్రి Fifteen Point Programmeను ప్రకటించారు. వాటిని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అడాప్ట్ చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దానిని ఏ సంవత్సరంలో అడాప్ట్ చేశామనేది కాకుండా పూర్తిగా వక్ఫ్ ఆస్తులను దిగమింగే దానికి, వక్ఫ్ ఆస్తులను ఆక్రమించే దానికి

వాటిని ఆక్రమించినా కూడా ఆక్రమించలేదు అనేట్లుగా బిల్డప్ ఇచ్చేదానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ పద్ధతిలో ప్రజలకు, బీదలకు సంబంధించినటువంటి అంశాలు ఈ విధంగా వున్నాయి.

అధ్యక్షా, ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఈ రాష్ట్రంలో ఆయుష్ డిపార్టుమెంటులో పనిచేస్తున్నటువంటి వర్కర్స్‌కు, కార్మికులకు, డాక్టర్లకు కూడా పదమూడు నెలల నుండి జీతాలు లేవు. ఎందుకు ఆలస్యం అవుతుందో నాకు తెలియదు కానీ, ఒక నెల కాదు, రెండు నెలలు కాదు పదమూడు నెలల నుండి మొత్తానికి ఆయుష్ డిపార్టుమెంటులో జీతాలు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా, గ్రామ ప్రాంతాలలో రూరల్ వాటర్ వర్క్ డిపార్టుమెంటులో పనిచేసేటువంటి కాంటిజెంట్ ఉద్యోగులు ఐదువేల మంది ఉన్నారు. గ్రామ ప్రాంతాలలో త్రాగునీటికి సంబంధించిన వారికి ఐదు నెలల నుండి జీతాలు లేవు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో భోజనాలు పెట్టేటువంటి అక్కలు, వంటచేసే వారు, వారి చేతుల్లోంచి పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారు. గవర్నమెంట్ దగ్గర డబ్బులు బాగానే వున్నాయి. సర్వశిక్ష అభియాన్ నుంచో లేదా ఎక్కడ నుండి అయినా డబ్బులు తీసుకువచ్చి ఇచ్చే దానికి మధ్యలో మూడు నుంచి ఐదు నెలల దాకా ఆలస్యం చేస్తున్నారు. గుడ్లు, బియ్యము అన్నీ మన ఇంట్లోనే ఉండాలి, పిల్లలు మాత్రం పుష్టిగా ఉండాలంటే ఎలా ఉంటారు? బియ్యము గోదాములలో ఉంటున్నాయి. డబ్బులు బ్యాంకుల్లో ఉంటున్నాయి. పిల్లలు ఆకలితో ఆలమటిస్తున్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వారు ఏ విధంగా మేనేజ్ చేయగలుగుతారు? Even today, I am asking the Government of Andhra Pradesh; are you sure that every month they will get the money. మూడు గుడ్లు పెడతాం, ఐదు గుడ్లు పెడతామన్నారు. ఏది గాడిదగుడ్లు పెట్టినట్లుగా ఉంది వ్యవహారం. ఏమిటిది ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైంది. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. The Hon'ble Supreme Court of India has given a direction to all the States in India. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. Whether he is a contract worker or a casual worker or an outsourcing worker or a regular worker. If he is doing the same job, they should get the same amount in the means of wages. What is the position? What is the stand of the Andhra Pradesh Government? సార్, నేను మనవి చేస్తున్నాను. ఈ డెమొక్రటిక్ వాల్యూస్, న్యాయ వ్యవస్థలాంటివన్నీ ఉన్నాయి. మరి కాంట్రాక్టు వారిని పర్మినెంట్ చేయమని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి నేను చెబుతున్నాను. ఇది అధోగతికి సంబంధించినటువంటి, దోపిడీకి గురౌవుతున్నటివంటి, నోరు లేనటువంటి అత్యంత క్రింద ఉన్నటువంటి వారి వాయిస్. సుప్రీంకోర్టువారు మాకు ఉమాదేవి వెర్సస్ కర్ణాటక ప్రభుత్వం తీర్పు ఉన్నది అందుకని కాంట్రాక్టు వారిని మేము పర్మినెంటు చేయలేకపోతున్నామని చెప్పి మొసలి కన్నీరు కార్చారు. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, ఇప్పుడున్నటువంటి ఈ ప్రభుత్వం గానీ చేయలేదు. ఇప్పుడు వారిని పర్మినెంటు చేయమని అడుగుతున్నాము. The Hon'ble Supreme Court has given a direction throughout the Country. ఎవరినీ స్పేర్ చేయలేదు. కనీస వేతనం ఎంత ఉంది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ కొత్తగా ఏదైతే పెన్షన్ స్కీమ్ పెట్టారో దానికి వ్యతిరేకంగా సమ్మెలో ఉన్నారు. On this day we are discussing on the Governor's Address. గవర్నర్ గారి ప్రసంగంలో మాట్లాడుతున్నాము. వారు చేస్తున్నటువంటి పోరాటాలు ఏమిటి వారు అడుగుతున్నటువంటిది ఏమిటి? కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ స్కీమ్‌నే కంటిన్యూ చేస్తామని చెబుతున్నారు. మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు చెయ్యదు? If they are really looking at the interest of the people who are working, who are serving... మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎన్.జి.వోస్, మిగతా ఉద్యోగస్థులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. సమ్మెలు కూడా చేస్తున్నారు. ఇంకా సమ్మెలోకి పోతామంటున్నారు. అంత ముఖ్యమైనటువంటి కీలకమైన విషయాన్ని ఏ మాత్రము పరిష్కరించకుండా ఏ మాత్రం ప్రస్తావించకుండా దానిని ఎలా, ఏ పద్ధతిలో చెబుతారో democratic అని ఏవిధంగా ఆహ్వానించుకుంటారో, ఏవిధంగా బలపరచుకుంటారో చెప్పాలి. అగ్రిగోల్డ్ విషయానికి వస్తే, టెంట్ వేసుకుంటే పోలీసులతో టెంట్ పీకేయిస్తారా, వారికి న్యాయం చేస్తారా,

చెయ్యరా? లేదా అగ్రిగోల్డ్ యాజమాన్యానికి మీకు ఉన్నటువంటి సంబంధాలు, పరిస్థితులు, వైరాలు, స్నేహాలు ఏమున్నాయో మాకు తెలియదు. కానీ, అర్థరాత్రిపూట హంగర్ స్ట్రైక్ చేసే వారి టెంట్ పీకేసి, వారిని రోడ్డు పాలు చేసి ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తారు, బీద వారిని అణచి వేస్తారు. ఇచ్చిన హామీలను అమలు చెయ్యరు. ఈ ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సందర్భంగా open your eyes. కళ్లు తెరచి చూడండి. ప్రజల యొక్క మనోభావాల్ని, ప్రజలకు మీరు కల్పించినటువంటి ఆశల్ని నెరవేర్చడానికి మీరు వెనకబడినట్లయితే కాంగ్రెస్ పార్టీకి పట్టినటువంటి పరిస్థితిని మీరు కూడా ఆహ్వానించిన వారవుతారని చెప్పి, అట్లా ఆహ్వానించవద్దని చెబుతున్నాను. మీరు చెప్పేటువంటి ఈ యొక్క గ్రోత్ రేటు 2029 దాకా వుంటుందని చెబుతున్నారు. 2029 వరకూ అవసరం లేదు. 2019 వరకూ ప్లాన్ చెయ్యండి. 2019 తరువాత గెలవాలంటే ఈ షార్ట్‌కమింగ్స్ అన్నీ తక్కువ చేయాలని, నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, ప్రతీ సందర్భంలో విడివడినటువంటి రాష్ట్రం గురించి మనం ప్రస్తావన చేస్తున్నాము. దేశంలో గుజరాత్, చత్తీస్‌ఘడ్ వంటి అనేక రాష్ట్రాలు విడిపోయినవి. అన్ని రాష్ట్రాలలో కూడా గ్రోత్ ఏవిధంగా ముందుకు వెళ్తుందో అదేవిధంగా మన ఆంధ్రరాష్ట్రంలో కూడా గ్రోత్ ముందుకు వెళ్తుంది. ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అత్యద్భుతమైనటువంటి రాష్ట్రం. మానవ వనరులు, సముద్రతీర ప్రాంతం, మత్య సంపద మరియు నాలుగు రోడ్ల వ్యవస్థలాంటి అద్భుతమైనటువంటి వనరుల వున్నటువంటి రాష్ట్రం మూలంగానే అనేక రకాలైనటువంటి అవసరాలు తీర్చేటువంటి సందర్భంలో కేంద్రాన్ని ఎప్పటికప్పుడు మేల్కొల్పుతూ అక్కడ నుండి నిధులు రాబట్టే విషయంలో మేనేజ్‌మెంట్ స్కిల్స్ వున్నటువంటి మన గౌరవ ముఖ్యమంత్రి గారు అత్యధికంగా ఈ రాష్ట్రానికి నిధులు తీసుకురాబట్టే ఇది 11.4% అభివృద్ధిని సంతరించుకుందనేటువంటి విషయాన్ని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రం ఈ విధంగా అభివృద్ధి చెందినందుకు మీరు ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచదేశాల్ని మనం గమనించినట్లయితే మన తెలుగువారు పది మందిలో నలుగురు నాసాలో గాని, ఇతర ప్రాంతాలలో గాని ఉన్నారు. ఎక్కడైనా ఈ రాష్ట్రాన్ని పేద రాష్ట్రంగా, ఏడుస్తున్నటువంటి పిల్లవాడిగా అభివర్ణించడం హాస్యాస్పదంగా నేను భావిస్తున్నాను. ఏ సందర్భలోనైనా ఆ విధమైనటువంటి పరిస్థితిని మనం మర్చిపోవాల్సిన అవసరం వుంది. ఎంతో కాలంగా మనం విడిపోవాలన్నది, విడిపోకుండా వుండాలన్నది మన ప్రజలలో భావన వుండడం వాస్తవం. కానీ, తెలంగాణలో పరిశీలన చేస్తే ఒక సందర్భంలో సుమారు ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం నేను ఒక ప్రాంతంలో ఒక ఎస్టీ అబ్బాయి పెళ్లికి వెళితే అక్కడ మీరు ఎవరని అడిగి, భారతీయ జనతా పార్టీ నాయకులని భావించి, మీకు విడిపోవడానికి ఏవిధమైన ఇబ్బంది లేదన్న పార్టీ అని అభినందిస్తూనే మీది ఏ ఊరు అని అడిగారు. దానికి మాది రాజమండ్రి అని అనగానే వారు మా గోదావరి నీళ్లన్నీ మీరు తీసేసుకుంటున్నారన్నారు. ఒక గూడెంలో ఎస్టీ అబ్బాయి అవిధంగా తెలంగాణాలో అడిగేటువంటి సెంటిమెంటు ఏర్పడిన సందర్భంలో, వాళ్ల దగ్గర మనమెంత కాలం వుండాలన్న పరిస్థితిని మనం గమనించి మనం విడిపోయాం. విడిపోయినటువంటి పరిస్థితులలో చత్తీస్‌ఘడ్ లాంటి 30 శాతం ఎస్టీలు, 10 శాతం ఎస్సీలు ఉన్నటువంటి రాష్ట్రంలో డెవలప్‌మెంట్ బోర్డును చూసినట్లయితే, వారు హౌసింగ్ బోర్డుతో నయా రాయపూర్ అనే ఒక రాజధాని కట్టుకున్నారు. అంత చిన్న రాష్ట్రమయినా, నక్సలైట్ల ప్రాబల్యం ఉన్నటువంటి రాష్ట్రమైనా ఈ రోజు వ్యవసాయం మరియు ఆహార సరఫరాలో అభివృద్ధి చెందేటువంటి పరిస్థితి వుంది.

మ.1.10

మన రాష్ట్రంలో ఉన్నటువంటి మినరల్స్ గానీ, వనరులు గానీ చూస్తే ఇన్ని సంపదలున్న రాష్ట్రం, మానవ వనరులున్న రాష్ట్రం దేశంలో లేదు. కానీ, రోజు రోజుకి కూడా ఈ విధంగా మాట్లాడే భాష ఏదైతే

ఉందో, దాన్ని వెంటనే తగ్గించుకుని ఈ తెలుగుజాతిలో చైతన్యాన్ని తీసుకువచ్చే ప్రవృత్తిని మనమందరం అలవరుచుకోవాలి. ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో రాజధాని నిర్మాణానికి కేంద్రాన్ని డబ్బులు అడిగారు. గతంలో చైనాతో యుద్ధానికి తలపడ్డ సమయంలో లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రజల నుండి బంగారాన్ని అడిగారు. ఇవాళ నరేంద్రమోడీ గారు గ్యాస్ సబ్సిడీని వదులుకోమని చెబుతున్నారు. అలాంటి ఆలోచనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రజల కంట్రిబ్యూషన్ ఎక్స్‌పెక్ట్ చేయాల్సిన పరిస్థితిలో ఆ విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలి.

అలాగే, పెద్దలు ఇవాళ గవర్నర్ గారి గురించి ప్రస్తావించారు. రాజ్యాంగం గురించి ప్రస్తావించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వ్యవస్థలో రాణి గారి గురించి మాట్లాడారు. మనకు రాణి గారు లేరు. ఇవాల్టికి కూడా అక్కడున్నటువంటి (ఇంగ్లాండ్‌లో) ప్రెసిడెంట్‌తో రాణి ప్రమాణ స్వీకారం చేయిస్తుంటే, మన ప్రజాస్వామ్య దేశంలో ఎంపీలతో రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేయించే వ్యవస్థ భారతదేశంలో ఉంది. ఒక దళితుడు వ్రాసిన రాజ్యాంగ వ్యవస్థ.. ఏ బ్రిటన్‌ని అనుసరిస్తూ రాజ్యాంగాన్ని రాశారో, దానికి అతీతంగా రాసేటటువంటి, జ్ఞానం కలిగినటువంటి, జ్ఞాన సంపద కలిగినటువంటి భారతీయతత్వం మన భారతదేశంలో ఉంది కాబట్టి పూర్తిగా దాన్ని అడాప్ట్ చేసుకోలేకపోయాం. దాన్లోనే గవర్నర్ వ్యవస్థ వచ్చింది. పెద్దలందరూ చాలాకాలంగా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఎంపీలుగా ఉన్నారు, శాసన మండలి సభ్యులుగా ఉన్నారు. ఇవాళ గవర్నర్ గారి గురించి మళ్లీ మనం ప్రశ్నించే పరిస్థితి ఉంది. ఇది (బడ్జెట్ ప్రసంగం) రాష్ట్ర ప్రభుత్వాలు రాసిచ్చేది. రాష్ట్రంలో ఉన్నటువంటి వాస్తవమైనటువంటి అంశాల్ని ప్రస్తావించే పరిస్థితిని మనం చూస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్: వీర్రాజు గారూ, మదర్ పార్లమెంట్ అంటే ఏది? బ్రిటీష్ పార్లమెంటే. You are calling mother Parliament. చెప్పండి.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, ఈ రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చెందింది? అనేక సందర్భాల్లో ఈ రాష్ట్రానికి కేంద్రం ద్వారా ఏం సాధించారనే ప్రశ్న ఉత్పన్నం చేస్తున్నారు. ప్రతి సందర్భంలోనూ ప్రత్యేక హోదా గురించి ప్రస్తావిస్తున్నారు. ప్రతి సందర్భంలో కొన్ని అంశాలు సెంటిమెంట్‌గా తయారుచేయాలి. ఆ సెంటిమెంట్‌ని టెస్ట్‌ట్యూబ్ బేబిలాగా సేకరించి వాళ్లకి పాలివ్వాలని చూస్తున్నారు. సెంటిమెంట్స్‌కి ఏవిధంగా కూడా దడవవలసిన అవసరం లేదు. నరేంద్ర మోడీ గార్ని గోద్రాలో రాక్షసుడన్నారు. ఈరోజు అదే నరేంద్ర మోడీ గారిని ప్రపంచదేశాల్లో ఆహ్వానించే పరిస్థితి వచ్చింది. ప్రత్యేకహోదా పేరుతో సెంటిమెంట్  బిల్డప్ చేసి దాని మీద ఆధారపడి రాజకీయాలు నడపాలనే పరిస్థితి ఏదైతే ఉందో, దీన్ని వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

ఇవాళ ఆంధ్రరాష్ట్రానికి కేంద్రం చేస్తున్న సహాయాన్ని చూసినట్లయితే 24X7 రోజులు కరెంటు ఇస్తున్నారు.. వారందర్నీ ఆలోచించమనండి. డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. 1995 నుండి ఈ రాష్ట్రంలో కరెంటు లేదండీ. పగలే వెన్నెల, జగమే ఊయల అనేలా ఇరవై నాలుగు గంటలూ ఇప్పుడు కరెంటు ఉంది. అప్పట్లో ఆరు గంటలు మండలాల్లో కరెంటు లేదు. 5 గంటలు నగరాల్లో కరెంటు లేదు. మరి ఈ కరెంటు ఎలా వచ్చింది? ఎన్ని విధాలైన ఉత్పత్తుల ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఇవాళ కరెంటు వచ్చింది. పూడిమడకలో 24 వేల కోట్లు కేంద్రం మంజూరు చేసి, 4000 మెగావాట్ల విద్యుత్‌ని కోల్ జనరేషన్‌తో  రాష్ట్రానికివ్వాలని ఆలోచన చేస్తోంది.

శ్రీ సి.రామచంద్రయ్య: ఒక్క నిమిషం..

శ్రీ సోము వీర్రాజు: అబ్జెక్షన్.. అబ్జెక్షన్.. నేను మాట్లాడుతున్నప్పుడు దయచేసి మీరు మాట్లాడవద్దు.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఈ దినం వాళ్లిచ్చిన స్కీమ్స్ వల్ల దేశంలో 24 రాష్ట్రాలకు లబ్ధి చేకూరింది. కానీ, ఒక్కటి..

SRI.SOMU VEERRAJU: 24x7 current available only in AP and Delhi. ఈ రెండు రాష్ట్రాలకే ఇచ్చారు. ఎక్కడా ఇవ్వలేదు. కోల్‌తో విద్యుచ్ఛక్తి, ఎల్‌పిజితో విద్యుచ్ఛక్తి. కాకినాడలో గానీ, విశాఖపట్నంలో గానీ ఫ్లోటింగ్ పార్క్ ద్వారా కరెంటును ఉత్పత్తి చేసే పరిస్థితి ఉంది. మీ రాయలసీమ జిల్లాలో ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి విధంగా సోలార్ పవర్ రాబోతోంది. మీరెంతో కాలం నుండి రాజకీయాల్లో ఉండి కూడా కరెంటు ఎక్కడ ఉత్పత్తి చేశారు? మీరు సోలార్ ఎనర్జీ ఉత్పత్తి చేశారా? అమెరికాలాంటి దేశాల్లో ఆరు మాసాలు మంచు ఉంటే అక్కడ...

శ్రీ సి.రామచంద్రయ్యః డప్పు కొట్టకండీ. ఏం తెలుసండీ మీకు?

శ్రీ సోము వీర్రాజుః నాకు అధ్యక్షుల వారు సమయమిచ్చారు. నేను మాట్లాడతాను. తరువాత మీరు మాట్లాడండి రామచంద్రయ్య గారూ.

శ్రీ సి.రామచంద్రయ్యః 26 దినాలు మా నాయకుడు హంగర్ స్ట్రైక్ చేసారు. వాస్తవాలు తెలియజేయండి.

శ్రీ సోము వీర్రాజు: దయచేసి, రామచంద్రయ్య గారూ, మీరు మాట్లాడండి. నేను కాదనను. మీ రాయలసీమలో 46 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి..

శ్రీ సి.రామచంద్రయ్య: సార్, ఈ దినం అది అన్‌ప్రొడక్టివ్‌గా ఉంది. 2లక్షల మెగావాట్లు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ. ఎవరు పెట్టారు ఈ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ. ఏం తెలుసు మీకు?

(ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ సి.రామచంద్రయ్య గారు తమ స్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ సోము వీర్రాజు: రామచంద్రయ్య గారూ, మీకు తెలిసింది మీరు మాట్లాడండి. మాకు తెలిసినవి మేము మాట్లాడతాము. మీరు పెద్దలు. మాకు తెలిసినవి మమ్మల్ని మాట్లాడనివ్వండి.

శ్రీ సి.రామచంద్రయ్య: ఇంత సర్ప్లస్ ఉండేటువంటి పరిస్థితి మేము తీసుకువస్తే మీరు ఈ పొద్దు మాట్లాడటమేమిటో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ సోము వీర్రాజు: అవును. మాట్లాడతాము. మీరు కూడా చాలా విషయాలు మాట్లాడారు. అధ్యక్షా, ఇది పద్ధతి కాదు. పెద్దలు రామచంద్రయ్య గార్ని నేను రిక్వెస్టు చేస్తున్నాను. సోలార్ పవర్ జనరేషన్ విషయానికివస్తే అమెరికా వంటి దేశంలో 30 ఏళ్లకు ముందే ఉంది. 30 సంవత్సరాల నుండి ఉంది. సగం దినాలు సూర్యుడు కనపడని దేశంలో ఆ పరిస్థితి ఉంటే, ఈ దేశం యొక్క దౌర్భాగ్య స్థితి, ఈ కాంగ్రెస్ పార్టీ పరిపాలన యొక్క దౌర్భాగ్య స్థితి ఈ భారతదేశంలో ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో నరేంద్ర మోడీ గారి పరిపాలన వచ్చిన తరువాత గుజరాత్‌లో సోలార్ పవర్‌ని మెగావాట్ 14 రూపాయలకు కొని ఇంట్రడ్యూస్ చేసి, ఆంధ్రప్రదేశ్‌లో 4 నుండి 5 రూపాయల మధ్యలో వర్కవుట్ చేసి 5 వేల మెగావాట్లు ఇవ్వడానికి సిద్ధపడిన పరిస్థితి వచ్చింది.

2 కోట్ల ఎల్ఇడి బల్బులు పంపిణీ చేశారు. మహిళలు, ముఖ్యంగా ఎస్టీ మహిళలు బల్బుల ఇండస్ట్రీని ఏర్పాటు చేశారు. 5,000 మెగావాట్ల సోలార్ పవర్ జనరేషన్ మాత్రమే కాదు. సోలార్ ప్యానల్ ఇండస్ట్రీని వారి రాయలసీమలో, అలానే మా ప్రాంతంలోని విశాఖపట్నంలో రెండు సోలార్ ప్యానల్ ఇండస్ట్రీలను రెండు

వేల కోట్లతో ఏర్పాటు చేయబోతున్నారు. అందులో కూడా స్థానికులకు ఉద్యోగాలు వస్తాయి. అలాంటిది ఏమీ రావడం లేదు, ఏమీ రావడం లేదని చెప్పే భాష ఏదైతే ఉందో దాన్ని మార్చుకోవాలి.

అధ్యక్షా, నేడు లగడపాటి రాజగోపాల్ గారు పార్లమెంటులో సభ్యులుగా లేరు. కానీ, ఆయనంటే నాకు చాలా గౌరవం. ఆయన సర్వేలు చేయిస్తారు. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ నెగ్గుతుందో కూడా ముందే చెబుతారు. పార్లమెంటులో 10 మంది ఎంపీలున్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఒక్క ఫ్లైఓవర్ కూడా విజయవాడలో వేయించలేకపోయారు. ఇప్పుడున్న ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారిని కలిస్తే రూ.400 కోట్లు 5 నిమిషాల్లో ఇచ్చారు. ఫ్లైఓవర్ పూర్తవ్వబోతోంది. 10 సంవత్సరాల కాలంలో మీరు అధికారంలో ఉండి ఒక్క ఫ్లైఓవర్ వేయించలేకపోయారు. మీ అందరికీ ఒక సబ్మిషన్. వాజ్‌పేయి గారున్నప్పుడు భారతదేశవ్యాప్తంగా 65 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేయిస్తే, ఇప్పుడు నితిన్ గడ్కరీ గారు ఆంధ్రా ప్రాంతానికి ఇన్వెస్ట్‌మెంట్ మీట్‌లో రూ.1 లక్ష కోట్లు అనౌన్స్ చేశారు. It is a great deal. ఈ అభివృద్ధిని గురించి మీరందరూ ఒకసారి ఆలోచించండి.

శ్రీ సి.రామచంద్రయ్య: నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీరే కట్టారు. శ్రీశైలం ప్రాజెక్టు మీరే కట్టారు. భాక్రానంగల్ ప్రాజెక్టు కూడా మీరే కట్టారు. ఎందుకయ్యా మీరు ఫ్లైఓవర్ల గురించి చెప్పి అదొక డెవలప్‌మెంట్‌గా చెబుతారు?

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, వీళ్లకు ఏమీ డెవలప్‌మెంట్ చేయడం రాదు. మీకేదన్నా డెవలప్‌మెంట్ ఉంటే కరప్షన్ మీ డెవలప్‌మెంట్. We are the development. Narendramodi is the development. Modi is non-corruption. Congress is for corruption. We are for development. This is our culture. మీరు ఎన్ని విషయాలు మాట్లాడినా, ఎన్ని అంశాలు ప్రస్తావించినా మేము దీని మీద ఆధారపడి ముందుకు వెళతాము. అభివృద్ధి మీదే ఆధారపడి ముందుకు వెళతాము. అవినీతిరహిత, అభివృద్ధి సహిత అనే కార్యక్రమంతోటే భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుంది. మిత్రపక్షాన్ని కూడా అదే దారిలో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము.

SRI.C.RAMACHANDRAIAH: Andhra Pradesh is the most corrupted State in the country అని వచ్చింది.

శ్రీ సోము వీర్రాజు: ఎవరు చేశారో, మీరు చేశారో, సోనియమ్మ చేసిందో నాకు తెలియదు గానీ. నేను అలాంటి విషయాలు నమ్మడానికి సిద్ధంగా లేను. 24 గంటలూ పోలవరం అంటున్నారు. ఈ పోలవరం అంశాన్ని మీరు ఎంత దగా చేశారండీ? రాజశేఖర్ రెడ్డి గారికి రెండు చేతులెత్తి నమస్కారం చేద్దాం. కానీ, ఆయన రెండు కాల్వలే తీశారు. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్లో రైట్ కెనాల్ కొద్దిగా కంప్లీట్ చేశారు. దాన్ని మా మిత్రపక్షం చేపట్టడం వల్ల ఇవాళ కృష్ణా నదికి నీళ్లిచ్చే పరిస్థితి ఉంది. కానీ, ప్రాజెక్టు పూర్తిగా కట్టేటటువంటి పరిస్థితి లేదు. ప్రాజెక్టు ఎందుకు ఆగింది? మీరు ఒక్కసారి అధ్యయనం చేస్తే, 2013లో నేను ఒక్కసారి ఎలక్షన్ల కోసం చత్తీస్‌ఘడ్ వెళ్లాను. 1956కు ముందున్న ఆంధ్రప్రదేశ్‌ని ఇస్తే చాలన్న కేసీఆర్ గారు కొద్ది కాలానికే భాష మార్చి తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చెందిన ముంపు మండలాలు ఉన్న ప్రాంతం కూడా నాకు కావాలనే ప్రయత్నం చేశారు.

మ.1.20

దీని మీద ఎవరమైనా స్టడీ చేశామా? ఆయన ఎందుకు ఈ విధంగా అడుగుతున్నారని ఎవరమైనా తెలుసుకునేందుకు ప్రయత్నం చేశామా? ఎందుకంటే ఎవరి హడావుడి వాళ్లది, ఎవరి ఆలోచన వాళ్లది. ఆ రోజు వాస్తవంగా లోయర్ సీలేరు ప్రాజెక్టు చూడడానికి వెళ్లిన సందర్భంలో 460 మె.వా. పవర్ జనరేషన్, హైడ్రో పవర్ జనరేషన్, యూనిట్ రూ.0.30 పైసలకు తయారయ్యే పరిస్థితి ఉన్నది. అది చూస్తే ఆశ్చర్యం

వేసింది. ఆ పక్కనే శబరి నది ఉన్నది. పోలవరంలోని నీళ్లు సరిపోనప్పుడు శబరి నుండి రెండవ పంటకు నీటిని తీసుకుపోయే పరిస్థితి ఉన్నది. అప్పుడు కె.సి.ఆర్ గారి మేనల్లుడు శ్రీ టి. హరీష్‌రావు గారు అక్కడకు వచ్చి అదంతా పరిశీలించి చూసి వాళ్ల మామయ్యకు సలహా ఇచ్చి మనం ఈ మండలాలను కూడా తీసుకోవాలి, అప్పుడే పోలవరం కట్టడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనను కె.సి.ఆర్ గారికి తెలిపారు. ఆయన ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద బాగా స్టడీ చేసిన వ్యక్తి. సీలేరు ప్రాజెక్టు, శబరి నది చూసిన తరువాత ఆ ప్రాంతాలను కూడా తెలంగాణాలో కలిపే ప్రయత్నం చేశారు. ఆ ప్రాంతాలు, తూర్పు గోదావరి జిల్లాలు మరియు భద్రాచలంతో సహా మన రాష్ట్రంలోనే ఉండాలని నేను స్టేట్‌మెంట్ ఇస్తే, మా పార్టీ వారు కూడా ఆఖరికి నన్ను పార్టీలోంచి సస్పెండ్ చేయమని అన్నారు. కానీ, నా ప్రాంతం, నా రాష్ట్రం విడిపోతే నేను ఏం చేయాలి? ఈ రాష్ట్రానికి ఏం కావాలో దానిని నరనరాలా పుణికిపుచ్చుకున్న ఒక సామాన్యమైన కార్యకర్తగా శ్రీ ఎల్.కె. అద్వానీ గారి దగ్గరకు వెళ్లి భద్రాచలం ఈ రాష్ట్రంలోనే ఉండాలని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. రాజ్యసభలో శ్రీ ఎం.వెంకయ్యనాయుడు గారు తీవ్ర ఒత్తిడిలో మాట్లాడిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ వారు ముంపు మండలాలను బిల్లులో పెట్టకుండా లోక్‌సభలో పాస్ చేసి ఈనాడు ఏవో మాటలు మాట్లాడుతున్నారు. ఈ ముంపు మండలాల ఒత్తిడిలో మనం మూడు మండలాలను కోల్పోయాము. రాయలసీమ పెద్దలకు నేను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. టెయిల్ పాండ్ అనే ప్రాజెక్టుకు డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు టెక్నికల్ శాంక్షన్ చేయించారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు ఉంటే ఈనాడు రాయలసీమకు 250 టిఎంసిలు వచ్చేందుకు అవకాశం ఉండేది. దానిపై ఎవరైనా మాట్లాడారా? పోనీ ఇప్పుడు మాట్లాడతారా? నీటి కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేస్తుందా? కాంగ్రెస్ పార్టీ వారు దేనిగురించి మాట్లాడుతున్నారు? రాయలసీమకు అన్యాయం చేశారు. పోలవరంకు అన్యాయం చేసే ప్రయత్నం చేశారు. దానిని సరిదిద్దింది భారతీయ జనతా పార్టీ.

ఆనాడు పార్లమెంట్‌లో శ్రీ ఎం.వెంకయ్యనాయుడు గారు మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నదని గుర్తించిన వారు భారతీయ జనతాపార్టీ నాయకులే. మొదటినుండి కూడా విడిపోతే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పిన పార్టీ భారతీయ జనతా పార్టీ. కమ్యూనిస్టు కూడా అదే మాట్లాడారు. విడిపోతే విజయవాడ, విశాఖపట్టణం ఏమవుతుందని ఆలోచించిన పార్టీ బిజెపి. రాష్ట్రం కలిసి ఉండాలని అందరూ అన్నప్పటికీ, విడిపోతే ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందనే ఆలోచన, దృఢ సంకల్పంతో మా నాయకులు ఉన్నారు. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని ఒక సందర్భంలో కోడిగుడ్లతో కొట్టడం జరిగింది. మామూలుగా అయితే, పోలవరం సాధ్యమయ్యేది కాదు. రాష్ట్రానికి ఏదో చేయాలనే ఆవేదనతో వెంకయ్య నాయుడు గారు ప్రత్యేక హోదాను ప్రస్తావించారు. ఆ ప్రత్యేక హోదా అంశాన్ని ప్రస్తావించినప్పుడు చిరంజీవి గారు, సుజనా చౌదరి గారు, సిఎం రమేష్ గారు మాట్లాడకుండా వెనకాల కూర్చున్నారు. పోలవరం కట్టవద్దు అని అన్నవారున్నారు. It is a commitment and on record I am telling, కావాలంటే పరిశీలన చేయండి. ప్రత్యేక హోదా గురించి మాట్లాడింది మేము. పోలవరం గురించి ప్రయత్నించింది భారతీయ జనతా పార్టీ. అయితే వెంకయ్య నాయుడు గారు మాట్లాడినట్లుగా ప్రత్యేక హోదా ఎందుకు రాలేదంటే, ప్రధానమంత్రి, ఫైనాన్స్ కమీషన్ పెద్దలు ఒక కమిటీని నియమించారు. వారు అనేక రాష్ట్రాల పరిస్థితిని అధ్యయనం చేశారు. వారు ఎటువంటి రిపోర్టు ఇస్తారో ప్రధానమంత్రి గారికి తెలుసు. దానిని బిల్లులో పెట్టకుండా తప్పకుండా దీనిని పరిశీలిద్దామనే అంశాన్నే ప్రస్తావించారు. అధ్యక్షా, ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలైన అస్సాం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, ఈశాన్య రాష్ట్రాలను వాటి గ్రోత్ రేటును పరిశీలిస్తే, 20 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఉన్నటువంటి రాష్ట్రాలను పరిశీలిస్తే మనకు విషయం అవగతమవుతుంది. 14వ ఆర్థిక సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రత్యేకహోదా ఇవ్వవలసిన అవసరం లేదని, కమిటీ కూడా 32 నుండి 42 శాతం నిధులను అలకేట్ చేసింది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు కూడా రూ.42,000కోట్లు అదనంగా వస్తాయి. దానితోబాటు అనేక ప్రతిపాదనలు కూడా

వస్తాయి కాబట్టి ప్రత్యేక హోదా ఆలోచనను ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే రాజ్యాంగబద్ధంగా రూ.3,500 కోట్లు వచ్చాయి కాబట్టి ప్రత్యేక హోదా అనేది immaterial అనేటువంటి విషయం స్పష్టంగా ఆ నివేదికలో ఉన్నది. దేశ చరిత్రలో వెంకయ్యనాయుడు గారు మాట అన్నారు కాబట్టి ఒక స్పెషల్ ప్యాకేజీగా కేంద్ర క్యాబినెట్ దానిని ఆమోదించింది. అందుకు కేంద్రానికి కృతజ్ఞతగా ఈనాడు ఉభయ సభలలోనూ తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

భారతదేశంలో అన్ని రాష్ట్రాలతో పోలిస్తే, ఈనాడు ప్రత్యేక హోదా కంటే అధికంగా ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించిన నేపథ్యంలో ఈనాడు మనం ఉభయ సభలలోనూ కేంద్రానికి కృతజ్ఞతగా ప్రధానమంత్రిగారిని, వెంకయ్యనాయుడు గారిని అభినందిస్తూ, తీర్మానం ప్రవేశపెట్టే అవసరం ఉందా లేదా అనేది పెద్దలు ఆలోచించాలని కోరుతున్నాను. దయచేసి ఎవరూ వివాదాలకు వెళ్లవద్దు. రాజకీయాలు మాట్లాడవద్దు. కొత్తగా పుట్టినటువంటి ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన అభివృద్ధి గురించి చెబుతాను. శ్రీ జి.వి.జి. హర్ష కుమార్ గారు కోనసీమకు రైల్వే లైన్ కావాలని అన్నారు. 10 సంవత్సరాలు ఎంపీ గా ఉన్నారు. కానీ, వారు చేయలేకపోయారు. ఈనాడు శ్రీ రాంమాధవ్ ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి గత బడ్జెట్‌లో రూ.250 కోట్లు, ఇప్పటి బడ్జెట్‌లో రూ.650 కోట్లు కేటాయింపులు జరిపి కోనసీమకు రైల్వేలైన్ తీసుకువచ్చారు. కత్తిపూడి నుండి 4 లైన్ల రోడ్డువేయడమైనది. అలాగే, కోనసీమలో రూ.3,200 కోట్లతో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కారణంగా అనేక హార్బర్లతో ఆ ప్రాంతం యొక్క స్వరూప స్వభావాలు మారిపోయే పరిస్థితి నెలకొంది. ONGC వారి లక్ష కోట్లు ప్రాజెక్టు ఉన్నది. ఈ విధంగా చూస్తే రాష్ట్రం మరో సింగపూర్‌గా మారిపోయే పరిస్థితి నెలకొన్నది. దీనిని అందరూ అర్థం చేసుకోవాలి. కొన్ని సెంటిమెంట్లతో ముందుకు వెళ్లాలనే ఆలోచనలను విత్‌డ్రా చేసుకోవాలని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం ఈ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి రూ.65,000 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. పాండిచ్చేరి, కాకినాడ జల రవాణా వ్యవస్థ నేడు పర్యాటక ప్రాంతాలుగా మారిపోయే పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాలు పాలన చేశాయి. కానీ, ఈనాడు వినూత్న పోకడలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది. శ్రీ వాజ్‌పేయ్ గారు జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రోజుకు 17 కి.మీ. అనుకుంటే, దానిని నేడు 35 కి.మీ. వరకూ చేయాలని త్వరితగతిన అభివృద్ధి చెందాలని నితిన్ గడ్కరీ గారి కోరిక మేరకు ఈనాడు ఎక్స్‌ప్రెస్ హైవేగా చేయడమైనది. ఈ విధంగా ప్రతి ఒక్క అంశం గురించి మాట్లాడుతూ వెళితే, అధ్యక్షుల వారు నాకు సమయం ఇవ్వరు. అయినా, కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావలసిన పరిస్థితి ఉన్నది.

స్మార్ట్ సిటీల గురించి ప్రస్తావిస్తాను. కాకినాడ, విశాఖపట్టణం, తిరుపతి పట్టణాలకు వందల కోట్లు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాలలో 1,93,000 ఇళ్లు మంజూరైనాయి.

మ.1.30

కేంద్రం భారతదేశంలో మొత్తం 2.25లక్షల ఇళ్లు మంజూరుచేస్తే, ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే 1.93 లక్షల ఇళ్లు కేటాయించడం జరిగింది. ప్రతి పట్టణంలో రహదారులు మరియు సరైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు గురించి కేంద్రం నేడు ఆలోచిస్తోంది. అమరావతికి రూ.1500 కోట్లు కేటాయించే విషయంలో గానీ, నెల్లూరులో రూ.3,000 కోట్లతో క్రిభ్‌కో ఎరువుల కర్మాగారం మరియు ఫీడింగ్ సెంటర్, కృష్ణపట్నంలో అంతర్జాతీయ లెదర్ కాంప్లెక్స్, ఐ.టి. ఇంక్యుబేషన్ సెంటర్, వైద్య పరికరాల తయారీ పార్కు, ప్రకాశం జిల్లాలో రూ.22,522 కోట్లతో పారిశ్రామిక వాడ ఏర్పాటు, ఒప్పందం మొదలైనవన్నీ రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం. అలాగే విజయనగరం జిల్లాలోని బొబ్బిలిలో రూ.3,226 కోట్లతో నేషనల్ ఎయిర్ స్టేషన్ గానీ, తూర్పు

తీరంలో ఎయిర్ స్టేషన్ గానీ, అనంతపురంలో రాడార్ కేంద్రం, కర్నూలు జిల్లాలో రూ.500 కోట్లతో రక్షణ పరిశోధన సంస్థలు వస్తున్నాయి. రాయలసీమ నుంచి ఎంతమంది ముఖ్యమంత్రులుగా వచ్చారు? వారు రాయలసీమకు ఏమి తెచ్చారు? రాయలసీమను అభివృద్ధి చేయడానికి ఉక్కు పరిశ్రమ కోసం రెండవ నివేదిక కూడా తెప్పించే పరిస్థితి ఉంది. రాష్ట్ర అభివృద్ధిని ఒకసారి చూడండి. మచిలీపట్నంలో భారత ఎలక్ట్రానిక్ సంస్థ విస్తరణ, ఆప్టిక్ తయారీ కేంద్రం, కృష్ణా జిల్లా నాగాయలంకలో డి.ఆర్.డి.ఏ.క్షిపణి పరీక్షా కేంద్రం, గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో రూ.1618 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రి మన రాష్ట్రంలో ఏర్పాటు కాబోతున్నాయి.

అధ్యక్షా, మనం నేడు అన్ని విషయాల్లో ముందున్నాము. ఎవరూ ఇబ్బంది పడవలసిన పరిస్థితి లేదు. ఐ.సి.డి.యస్. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేయడానికి సంవత్సరానికి పది కోట్ల కోడిగుడ్లు కొంటున్నాము. ఒక్కొక్క కోడిగుడ్డుకు కేవలం రూ.2 లు పెడుతున్నారు. రూ.4.70 లకు టెండర్లలో వేసిన కోడిగుడ్డుకు కేవలం రూ.2 లు మాత్రమే పెడుతున్నారు. శ్రీ నరేంద్ర మోడీ గారు నగదు ఉపసంహరణ కార్యక్రమం ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చినపుడు దీనిని సవరించలేదా? కేంద్రం తీసుకున్న నిర్ణయం మూలంగా కందిపప్పు ధర నేడు రూ.70 లకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. కానీ, రైతు వద్ద నుంచి క్వింటాలు కందులను కేవలం రూ.4,000/-కే కొనే పరిస్థితి వచ్చింది. దీని గురించి వ్యవసాయ మంత్రిగారు ఆలోచించాలి. ఒక కొబ్బరికాయను రైతు వద్ద నుంచి కేవలం రూ.3 లకు కొనుగోలుచేసి మార్కెట్‌లో రూ.15 లకు అమ్ముతున్నారు. దీనిని మనం సవరించలేమా? దేవాదాయ శాఖ మంత్రిగారికి చెప్పండి. దేవాలయాల వద్ద అందరినీ కొబ్బరికాయలు కొనమని చెప్పండి. రూ.6 లు రైతుకు ఒక కొబ్బరికాయకు వచ్చే విధంగా చేయమనండి. రూ.10 లు ప్రజలకు అమ్మమని చెప్పండి. రైతులకు, ప్రజలకు లాభం కలిగే విధంగా చేయాలి. ధాన్యం కిలో రైతుకు రూ.15 లు కూడా ఉండదు. కానీ, కిలో బియ్యం మార్కెట్‌లో రూ.51 లు అమ్మడం జరుగుతోంది. క్వింటాలు ధాన్యం రూ.1500 లకు అమ్మితే రూ.30 లు కిలో బియ్యం అమ్మవలసిన పరిస్థితిలో రూ.51 లు కిలో బియ్యం అమ్ముతుంటే, రైతుకు లాభం లేకుండా, వినియోగదారునికి లాభం లేకుండా రూ.10,000 కోట్లు నేడు చేతులు మారుతున్న పరిస్థితి ఉంది. దీనిని ఎవరు సరిచేస్తారు? నగదు ఉపసంహరణ కార్యక్రమం ప్రవేశపెట్టిన సమయంలో కూడా రాష్ట్రంలో అవినీతి జరిగింది. బ్రాందీ కోసం ఒక సామాన్య మానవుడు రోజుకు అదనంగా రూ.30 లు చెల్లించే పరిస్థితి ఉంది. నెలకు రూ.900 కోట్లు, సంవత్సరానికి రూ.10,000 కోట్లు అవినీతి జరుగుతోంది. పేదవాడి డబ్బుతోనే సంపద సృష్టించే పరిస్థితి ఉంది. దీనిని మనం అరికట్టలేమా? దీనిపై మనమంతా ఆలోచించాలి. బియ్యంలో రూ.10,000 కోట్లు, బ్రాందీలో రూ.10,000 కోట్లు, పేదవారికి పంపిణీ చేసే కోడిగుడ్లలో రూ.10 కోట్లు అవినీతి జరుగుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన వ్యవస్థల్లో ఇటువంటివి వచ్చే పరిస్థితి ఉంది. నేను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. అధికార వ్యవస్థ కళ్లు తెరిచి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఉందని నేను తమరిద్వారా తెలియజేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, కొన్ని మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం కోసం చర్యలు తీసుకున్నామనే అంశం నిన్న కూడా చర్చకు వచ్చింది. History is this and I would like mention. ఆర్డినెన్స్‌ను జారీచేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. When the Ordinance has gone to H.E the President of India and H.E the President had sent it back with an intention that the Parliament is likely to be dissolved and within six weeks it has to be approved by the Parliament. పార్లమెంటు డిజాల్వ్ అయిపోతున్నదని రాజ్యాంగపరంగా ఉండేటటువంటి నిర్ణయానికి సంబంధించిన ఫైల్‌ను రాష్ట్రపతి వాపసు పంపిస్తే, దానిని పెద్ద ఇష్యూ చేసి ఏదో సాధించామని గట్టిగా చెప్పడం నాకు అర్థం కావడం లేదు.

శ్రీ సోము వీర్రాజు: (మైకు లేకుండా) అధ్యక్షా, దీనిని వారు ఇష్యూ చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ప్రత్యేక హోదాను కేంద్రం ఇవ్వడం లేదు కాబట్టి దానిని substantiate చేసుకోవడానికి ప్యాకేజీ ద్వారా ఎక్కువ నిధులు వస్తున్నాయని ఊరికే చెబుతున్నారు. ప్రత్యేక హోదాను ప్రత్యేక ప్యాకేజితో ఏవిధంగా సమానంగా చూస్తారు?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఆయన సభకు వివరంగా చెప్పారు కదా? సభకు అర్థమైంది. ఎందుకు వాదన?

శర్మగారూ, మీరు మాట్లాడండి.

మ.1.40

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: అధ్యక్షా, మోడీగారు సభలో లేరనే కొరతను సభ్యులు శ్రీ సోము వీర్రాజుగారు తీర్చారు. ఎందుకంటే షేక్స్‌పియర్ డ్రామాలో కలల ప్రపంచం గురించి చెప్తూ "It is a tale told by an idiot full of sound and fury signifying nothing" అంటారు.

గవర్నర్‌గారి ప్రసంగం చూస్తే నాకు గులేబకావళి కథలోని "కలల అలలపై తేలెను మనసు మల్లెపువ్వై" అనే పాట గుర్తుకు వస్తోంది. ఎన్.టి.రామారావుగారు నటించారు. కలల అలలపై తేల్చడానికి గవర్నరుగారి ప్రసంగంద్వారా ప్రభుత్వం చాలా ప్రయత్నం చేసింది. కానీ, కలల్లో మనం బ్రతకలేము. వాస్తవ జీవితంలోనే బ్రతుకుతాము.

ఇందులో మొట్టమొదటి కల గ్రోత్‌రేటు గురించి చెప్పినటువంటిది. అభివృద్ధి జరిగితే అందరమూ సంతోషిస్తాము. వ్యవసాయ రంగంలో 2014-15 సంవత్సరంలో 160.02 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగా, 2016-17 ఆర్థిక సంవత్సరంలో 156.85 లక్షల టన్నులు ఉత్పత్తి అయ్యాయి. అంటే 160 లక్షల టన్నుల నుంచి 156.85 లక్షల టన్నులకు ఉత్పత్తి తగ్గిందని ప్రభుత్వంవారు ఇచ్చినటువంటి సోషియో ఎకనామిక్ సర్వే లెక్కల్లో ఉంది. అలాగే, గ్రాస్ వేల్యూ యాడెడ్ కాన్స్టెంట్ ప్రైజెస్ అని ఇందులోనే ఒక టేబుల్‌లో పేర్కొంటూ, 2014 సంవత్సరంలో రూ.9,96,192 కోట్ల విలువ కలిగిన సంపద ఉత్పత్తి అయ్యిందన్నారు. కాన్స్టెంట్ ప్రైజెస్ 4.00లక్షల టన్నులు తగ్గితే ఇప్పుడు రు.10,18,329కోట్లు దాని వేల్యూ అని చెప్తున్నారు. అంటే ఉత్పత్తి తగ్గితే కాన్స్టెంట్ ప్రైజెస్ వేల్యూ పెరిగిందని చెప్తున్నారు.

ఆహారధాన్యాల్లో నెగటివ్ గ్రోత్ ఉంది. కోడిగుడ్లు, చేపలు వంటివాటిలో పాజిటివ్ గ్రోత్ ఉండవచ్చు. ఎందుకంటే చేపలు సముద్రంలో పడతాం. రాష్ట్ర ప్రభుత్వంతో సంబధం లేకుండా కూడా చేపలు ఎక్కువగా పట్టవచ్చు. ఆ క్రెడిట్ కూడా మనమే తీసుకుంటామనే పద్ధతిలో వ్యవసాయ రంగానికి సంబంధించి ఇందులో పొందుపరిచారు. గ్రోత్‌రేటు చాలా ఎక్కువగా ఉందని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పిన విషయాలు వాస్తవంలో ఎంతవరకు కరెక్టని నేను ప్రశ్నిస్తున్నాను.

మనకు ప్రధానమైనది వ్యవసాయ రంగం. వ్యవసాయ రంగంలో కొన్ని నెగిటివ్ గ్రోత్ రేట్లు ఉండి, ఇంకా 2008-09లో అయితే 166 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చేశాము. ఇప్పుడు 156 లక్షల టన్నులకు వచ్చాము. గ్రోత్‌రేటు పెరగకపోయినా చాలా వేగంగా పెరుగుతున్నామని మనం చెప్తున్నాము. ఇటువంటి అంకెల గారడీలవల్ల ఆ ప్రజల కడుపులు నిండవు.

ఉత్పాదక రంగంలో గ్రోత్‌రేటు కూడా అంత గొప్పగా ఏమీలేదు. అది వేగంగా పెరిగితే దానివల్ల ప్రజలకు బెనిఫిట్ రావాలి కదా. ఇందులో ఇచ్చిన లెక్కల్లోనే జీతాలు ఎలా పెరిగాయనేది ఇచ్చారు. కార్పెంటర్

జీతం రూ.288 నుంచి రూ.311కు అంటే 0.7 శాతం పెరగగా, బ్లాక్స్మిత్ జీతం 0.7 శాతం తగ్గింది. చెప్పులు కుట్టే వారి ఆదాయంలో 2.5 శాతమే పెరుగుదల ఉంది. వ్యవసాయ కూలీ జీతం 3.8 శాతమే పెరిగింది. గ్రోత్‌రేటు 10, 15కు గాను, కలల్లో అయితే 20, 25శాతం అంటూ వెళ్తున్నారు. కలలకేమీ బడ్జెట్ మంజూరు అక్కర్లేదు కాబట్టి బాగా కలలు కంటున్నారు. కానీ, వాస్తవానికి దిగువన ఉన్న పేదవాడికి ఆ పెరుగుదల ఫలితాలు రావడంలేదని మనమిస్తున్నటువంటి లెక్కలే చెప్తున్నాయి. ఆ వాస్తవాన్ని కూడా గుర్తించాలి కదా? వాస్తవంలో మంచిని చెప్పుకున్నట్లే చెడును కూడా చెప్పుకోవాలి. అలాకాకుండా మంచిని మాత్రమే చెప్పుకోవడంలో ఉపయోగమేమిటి?

మనం దేశంలోనే నెంబర్ వన్ గ్రోత్‌రేటు మనదని చెప్తున్నారు. కానీ, పర్ క్యాపిటా ఇన్‌కంలో 9వ స్థానంలో ఉన్నాము. మనకంటే మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్, తెలంగాణ, కేరళ, హర్యానా, పంజాబు అన్నీ ముందున్నాయి. హర్యానా పర్ క్యాపిటా ఇన్‌కం మనకంటే దాదాపు 80 శాతం ఎక్కువగా ఉంది. కాబట్టి మనం ఎక్కువగా గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన తొందరగా పెరగము. పెరుగుదల నిజంగా సాధిస్తే పెరుగుతాము. గ్రౌండ్ రియాలిటీకి దగ్గరగా గవర్నరుగారి ప్రసంగం ఉండాల్సింది. ఆ రకంగా లేదు. మనం కవర్ చేయాల్సిన గ్రౌండ్ చాలా ఉందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అలాగే, మనదేశపు సరాసరికన్నా మన రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది.

ధరల విషయంలో ఆల్ ఇండియా ప్రైస్ ఇండెక్స్ 131 ఉంటే, మన రాష్ట్ర ప్రైస్ ఇండెక్స్ 135గా ఉంది. అంటే దేశంలో మిగతా రాష్ట్రాలకంటే మనదగ్గర ధరలు వేగంగా పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వారు దీనిని కూడా గ్రోత్‌రేటులో కలిపేసుకుంటున్నారేమో నాకు తెలియదు. ఇది నెగిటివ్ పాయింట్. దయచేసి, దానిని పొరపాటునైనా గ్రోత్ క్రింద పరిగణించవద్దని కోరుతున్నాను.

గత సంవత్సరం ప్రభుత్వం వారు హామీ ఇచ్చినవాటిల్లో ప్రత్యేక హోదా అంశం ఒకటి. మనమెవరమూ ప్రత్యేకహోదా అడగలేదు. వెంకయ్యనాయుడుగారే పార్లమెంటులో లేవనెత్తారు. ఆ క్రెడిట్ అంతా నూటికి నూరు శాతం వెంకయ్యనాయుడుగారికే ఇవ్వాలి. అందులో ఒక్కశాతం కూడా మాకెవ్వరికీ అక్కర్లేదు. కానీ, ఆ ప్రత్యేకహోదా రాదని చెప్పిన క్రెడిట్ కూడా వారిదే. మరి అప్పుడెందుకు అడిగారో, ఇప్పుడెందుకు వద్దన్నారో నాకు ఇందాక వీర్రాజుగారు చెప్పినప్పుడు అర్థమయ్యింది. ఏదో తొందరపడి ఆవేశంలో శ్రీ ఎం. వెంకయ్యనాయుడుగారు అన్నారని వీర్రాజుగారు చెప్పారు. నాకు అర్థమైంది అది. వెంకయ్యనాయుడుగారు ఆ ముక్క చెప్తే సంతోషిస్తాను. ఎక్కడైనా ఒక ప్రకటన చేసి “నేను తొందరపడి ప్రత్యేకహోదా అని అన్నాను, మీకు అక్కర్లేదు. అరచేతిలో స్వర్గం నా దగ్గరుంది, అది మీకు ఇస్తానని” వెంకయ్యనాయుడుగారు చెప్పి ఉంటే బాగానే ఉండేది.

శ్రీ సోము వీర్రాజు: ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఆవేదన వారికి ఉంది కాబట్టి వారు మాట్లాడారు.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: నాకు చాలా ఆవేదన ఎక్కువై మాట్లాడానని ఆయన చెప్తే బాగుండేది. వెంకయ్యనాయుడుగారు ఆరోజు చెప్పింది నిజమైతే, ఈరోజు ప్రత్యేక హోదా రావాలి. వెంకయ్యనాయుడుగారు చెప్పింది తప్పయితే వెంకయ్యనాయుడుగారికి నిజాయితీ లేదు.

(గౌరవ సభ్యులు సోము వీర్రాజు తమ స్థానంలో లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: రాష్ట్రాన్ని, తెలుగుజాతిని నిలువునా ముక్కలు చేసిన ఘనత మీదే.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: శర్మగారూ, ఎందుకు కాంట్రవర్సీ. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: సార్, మీరు ఆయన్ని కదా కూర్చోబెట్టాలి. నన్ను కూర్చోమంటే కూర్చుంటాను. ప్రత్యేకహోదా ఊసు నేనెత్తలేదు. రాష్ట్రాన్ని చీల్చాలనే డిమాండు వారే లేవనెత్తారు.

(అంతరాయం)

శ్రీ సోము వీర్రాజు: మేము ఎత్తాము కాబట్టే ఇది చేయగలిగాము. ఆంధ్రప్రదేశ్‌కు రావడం జరిగింది.

(అంతరాయం)

SRI MVS SARMA: Nobody can claim the credit for dividing the Telugu people in the unified State and the entire credit goes to Bharatiya Janata Party.

(అంతరాయం)

శ్రీ సోము వీర్రాజు: సెంటిమెంట్ చూసి మీరు మాట్లాడుతుంటే ఊరుకునే ప్రసక్తి లేదు.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: మీరు మాట్లాడినప్పుడు నేను నోరెత్తలేదు. మీరెందుకు మాట్లాడుతున్నారు. నిజాలు చెప్తే తట్టుకోవాలి సార్. కూర్చోవాలి.

(అంతరాయం)

శ్రీ సోము వీర్రాజు: శర్మగారూ, కూర్చో అనే మాట అనకూడదు.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: నేను కూర్చోవాలి అన్నాను. నేను ఏకవచనం మాట్లాడలేదు. మీరు ఆవేశంలో ఉన్నారు. నేనెప్పుడూ ఏకవచనం మాట్లాడను.

ఈ ప్రత్యేకహోదాని వదిలేశారు. గత సమావేశాల తరువాత ప్రత్యేక సమావేశాలలో ప్రత్యేక ప్యాకేజీని ముందుకు తెచ్చారు. దానికింద లీగల్ శ్యాంక్షన్ అని ఉన్నది. ప్రత్యేక హోదా ఏమిటో, ప్రత్యేక ప్యాకేజీ ఏమిటో ఈ రెండూ పోయాయి. ప్రత్యేక ప్యాకేజీ లేదు. ఇప్పుడు ప్రత్యేక సహాయం అని రాసి, దానికి చట్టబద్ధత కల్పించామని అన్నారు. ఇవ్వనిదానికి ఏ పేరు పెట్టినా ఒక్కటే. కానీ, లీగల్ శ్యాంక్షన్ ఏమిటనేది నా ప్రశ్న. ఈ సహాయానికి లీగల్ శాంక్షన్ ఏమిటి?

మ.1.50

నాకు గుర్తు ఉన్నంత వరకూ విశాఖపట్నంలో హుద్-హుద్ తుఫాను వచ్చినప్పుడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు వచ్చి రూ.1000 కోట్లు ఆర్థిక సహాయం ప్రకటించారు. కానీ, ఒక్క రూపాయి కూడా రాలేదు. దానికి ఏం చట్టబద్ధత ఉంది?

శ్రీ సోము వీర్రాజు: దయచేసి అసత్యాలు మాట్లాడకండి శర్మ గారు. రూ.750 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రణాళిక ఇచ్చింది, దానికి సంబంధించి రూ.750 కోట్లు వస్తే ఒక్క రూపాయికూడా

రాలేదని హౌస్‌లో మీరు ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు భావ్యం అని అడుగుతున్నాను. ఒక్కరూపాయి కూడా రాలేదనే మాటకు మీరు కట్టుబడి ఉంటారా?

శ్రీ ఎం.వి.యస్ శర్మ: హుద్-హుద్ తుపానుకు ప్రధానమంత్రి గారు ప్రకటించిన సాయం రూ.1000కోట్లు రాలేదు. నేను ఆ మాటకు కట్టుబడి ఉంటాను. మీరు చెప్పండి సార్. విశాఖపట్నంకు హుద్-హుద్ తుఫాన్‌కు రూ.750 కోట్లలో ఎంత ఇచ్చారో ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి సార్.

శ్రీ సోము వీర్రాజు: ఒక్క రూపాయి కూడా రాలేదన్న మాటను మీరు విత్‌డ్రా చేసుకోండి. అసత్యాలు మాట్లాడితే సహించేది లేదు.

శ్రీ ఎం.వి.యస్ శర్మ: ఎందుకు సార్ అలా మాట్లాడతారు? మమ్మల్ని మాట్లాడనివ్వరు. What is this? ఏంటండీ ఇదీ? This is anarchy sir.

శ్రీ సి. రామచంద్రయ్య: ఏంటీ సార్ ఇది? మంత్రులు అడ్డం తగులుతారు, అతని భావాలు వ్యక్తం చేయనీయండి, రికార్డ్ అయిన తరువాత మంత్రులను రిప్లై ఇవ్వమనండి. ప్రతీ దానికి అడ్డం పడడం ఏంటీ? చట్టసభలలో డిస్కషన్స్ జరిగే వాతావరణం కల్పించండి సార్.

శ్రీ ఎం.వి.యస్ శర్మ: నా ప్రశ్న ఏమంటే ప్రత్యేక సహాయానికి చట్టబద్ధత ఏమిటీ? దాని అర్థం ఏమిటో నాకు తెలియడం లేదు. సహాయానికి లీగల్ శాంక్షన్ కోసం ప్రయత్నిస్తున్నామని గవర్నర్ గారి ప్రసంగంలో రాశారు. దానిమీద ఏమైనా క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది. రెండవది విభజన చట్టంలో వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి చట్టంలోనే ప్యాకేజీ ఇవ్వాలని ఉంది. ఇంతవరకూ దానిని quantify చేయలేదు. రాయలసీమకు ఇంత ప్యాకేజీ ఇస్తామన్నారు, they did not quantify, ఉత్తరాంధ్రకు ఇంత ప్యాకేజీ ఇస్తామన్నారు, అది కూడా quantify కాలేదు. రూ.50కోట్ల చొప్పున 7 జిల్లాలకు రెండు సంవత్సరాలు ఇచ్చారు, తరువాత సంవత్సరం ఆగిపోయింది. అందుకని వెనుకబడిన ప్రాంతాలకు ఇంత అమౌంట్ ఉంది అని కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని స్పెసిఫై చేసి ఎందుకు చెప్పడం లేదనేది మా పాయింట్. ఎందుకంటే ఈ ప్రాంతాలలో వెనుకుబాటుతనం మామూలుగా లేదు సార్. ఒక్క ఉదాహరణ చెబుతాను. ఎక్కువ సమయం తీసుకోను. మేజర్ మరియు మీడియం ఇరిగేషన్‌లో శ్రీకాకుళం, విజయనగర, విశాఖపట్నం జిల్లాలు మూడూ కలిపితే 6.4 లక్షల ఎకరాలు కవర్ అవుతున్నాయి. ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే 8.27 లక్షల ఎకరాలు కవర్ అవుతున్నాయి. గుంటూరు జిల్లాలో 11.87 లక్షల ఎకరాలు కవర్ అవుతున్నాయి. రాయలసీమలో కర్నూలు ప్రక్కన పెడితే అనంతపురము , చిత్తూరు, వై.యస్.ఆర్. కడప జిల్లా మూడు కలిపి కేవలం 6.75 లక్షల ఎకరాలు. అంటే మూడు జిల్లాల ఇరిగేషన్ పొటన్షియల్ ప్రక్కనే ఉన్న ఒక్క జిల్లాతో పోల్చుకున్నా కూడా దానికన్నా తక్కువగా ఉంది. మరి ఈ ప్రాంతాల వెనుకుబాటుతనానికి సంబంధించి ఎటువంటి concern గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోవడం, ఆ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిర్ధిష్టమైన ప్రతిపాదనలు ఏమీ లేకపోవడం, మేము అందరం కోరుకున్నా ఆ ప్రతిపాదనల మీద స్పందన లేకపోవడం కచ్చితంగా చాలా ఆందోళనకరమైన అంశం అధ్యక్షా.

అలాగే, రైతుల ఆత్మహత్యల గురించి గాని, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న అంశం గురించి గాని, చాలా సీరియస్‌గా మనం ఆందోళన పడాల్సిన అంశాలు గవర్నర్ గారి ప్రసంగంలో అసలు ఎక్కడా కూడా రాలేదు. కానీ, లా అండ్ ఆర్డర్ గురించి మాత్రం చాలా గట్టిగా చెప్పారు. ఎవరైనా నోరు ఎత్తితే ఊరుకోము అని చెప్పారు. మేము వివిధ సంఘాల ఉద్యమాలు నడుపుతున్నవాళ్లం. ఏదైనా ఒక సమస్య మీద ఒక ఊరేగింపు చెయ్యాలంటే, సెక్షన్ 30 ప్రకారం అనుమతి ఉండదు. పోలీసులు చాలా అప్రజాస్వామికంగా, ప్రజా ఉద్యమాలకు సంబంధించి సాధారణ ప్రజాస్వామ్య కార్యక్రమాలకు కూడా సెక్షన్ 30, సెక్షన్ 144 అంటుంటారు. రాష్ట్రం మొత్తం సెక్షన్ 30 ఉందని ఒక సందర్భంలో ఏకంగా డి.జి.పి గారు

డిక్లేర్ చేశారు. రాష్ట్రం మొత్తం సెక్షన్ 30 ఉంది అంటే రాష్ట్రం మొత్తం మీద నియంతృత్వ పాలన జరుగుతుంది అని అర్థం. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని దానిని ఖండించి కరెక్ట్ చేసి ఉండాల్సింది. Section 30 is supposed to be promulgated at a particular place where there is a specific problem. రాష్ట్రం మొత్తం సెక్షన్ 30 ఉంది అంటే entire state is having a problem. Obviously, the problem is the Government, it is not the people. అందుకని ఇంత అతిగా చేస్తున్నారు. విచిత్రం ఏమంటే అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి నవీన్ అని రాజధాని ప్రాంత యువజన సంఘ నాయకుడిని అరెస్ట్ చేశారు. అంటే అసెంబ్లీ సమావేశాలు జరిగితే అరెస్ట్‌లు చేస్తారా? ఏమైనా అర్థం ఉందా? మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం అంటున్నారు. ఏం సహించరు? విమర్శలు సహించరు. ఈ ప్రభుత్వం ఆందోళనలే కాదు, విమర్శలను కూడా సహించదు. ఇంత నియంతృత్వ పోకడ అనేటటువంటిది ప్రభుత్వానికి మంచిది కాదు. నిజంగా ప్రజాదరణతో ముందుకు సాగే వాళ్లకు నియంతృత్వ పోకడలతో పోవాల్సిన అవసరం లేదు. హైదరాబాదులో ఇందిరాపార్కు అని ఒక ఏరియా ఉండేది. ఏ ధర్నాలైనా ఊరేగింపులైనా ఆ మూల నుండి ఈ మూలకు అక్కడ అవకాశం ఉండేది. ఇప్పుడు రాజధాని ప్రాంతంలో ఎక్కడా ప్రదర్శనలు చేయడానికి, సభలు పెట్టుకోవడానికి అవకాశం లేదు. ఎక్కడా జాగాలు కూడా ఉంచడం లేదు. స్థలంకూడా ఎక్కడా ఖాళీగా ఉంచడం లేదు. ఎవర్నీ రానివ్వడం లేదు. రైలు ఎక్కనివ్వడం లేదు. రైలు దిగనివ్వడం లేదు. ఊళ్లలోనే ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేస్తున్న పరిస్థితి వుంది. నేను విద్యార్థి దశ పూర్తి చేసుకుని ఉద్యోగంలోకి వచ్చిన కొత్తలో దేశం మొత్తం ఎమర్జెన్సీ విధించారు. ఎమర్జెన్సీలో కూడా ఇంత నిర్బంధం లేదు. బ్రహ్మాండంగా ప్రజానుకూలంగా పరిపాలన చేస్తున్నామని క్లైమ్ చేసుకోవడం చాలా అన్యాయం. Law and order is a serious concern. చాలా తీవ్రంగా ప్రజల ఆకాంక్షలను వారి కోరికలను అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించడం లేదు. సంఘాలను నడుపుకోనివ్వడం లేదు. ట్రేడ్ యూనియన్‌లో సంఘాలను రిజిస్టర్ చేయగానే ఉద్యోగులను తొలగిస్తున్నారు. అలా తొలగిస్తున్నా లేబర్ డిపార్టుమెంట్ జోక్యం చేసుకోవడం లేదు. కాబట్టి, చాలా సీరియస్ విషయంగా మేము భావిస్తున్నాము. అలాగే, మంత్రిగారు లోక్‌సభలో 20,794 టీచర్ పోస్టులు ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. ఉద్యోగాల భర్తీ గురించి చెప్పినప్పుడు ఆ ఖాళీలే నింపుతారన్న ప్రస్తావన వస్తుందేమోనని చూశాము. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వశాఖల్లో ఉన్న ఖాళీల భర్తీ గురించి గాని, ఈ టీచర్ ఉద్యోగాల భర్తీ గురించి గాని ప్రస్తావన లేదు. ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వం మాది అని చెప్పారు. పీఆర్‌సీ ఎరియర్స్ ఎప్పుడు ఇస్తారో దాని గురించిన ప్రస్తావన లేదు. సమాన పనికి సమాన వేతనం ప్రస్తావన లేదు. బకాయి పడిన వేతనాలను చెల్లించే ప్రస్తావన ఎక్కడా లేదు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు క్రమబద్ధీకరిస్తామన్న ఎన్నికల హామీ ఇచ్చి మూడు సంవత్సరాలైపోయింది. ఇంతవరకూ దానికి అతీ గతీ లేదు. అలాంటప్పుడు ఏం క్లైం చేస్తున్నారనేది మేము చాలా ఆందోళన పడుతున్న విషయం. అందుకని గవర్నర్ ప్రసంగంలో ఈ వాస్తవాలు వ్యక్తం కానివ్వకుండా వ్యవహరిస్తున్నారు.

అధ్యక్షా, నాకు ఆందోళన కలిగించే మరో అంశం ఏమంటే తెలుగు భాష. అధ్యక్షుల వారికి కూడా చాలా ప్రియమైన అంశం ఇది. తెలుగు భాషను మేము చాలా గౌరవిస్తాము అని దానిలో రాశారు. కానీ, మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఇంగ్లీష్‌లో ఉండాలని, మున్సిపల్ స్కూల్స్‌ని ఇంగ్లీష్ మీడియంలోకి మార్చి వేయాలనే నిర్ణయం చేశారు. ఇంతకంటే తెలుగుభాషకు చేసే అన్యాయం ఏమైనా ఉంటుందా? ఏ రాష్ట్రంలో అయినా మాతృభాషలో విద్యాబోధన అనేది ఉంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ ఎక్కడైనా చూసుకోండి. ఈ ఇంగ్లీష్ భాష వ్యామోహం, ఒక భాష భావ దాస్యంలో పడి ఈ ప్రభుత్వం కొట్టుకుంటున్నది. తెలుగు మీడియంలో చెప్పాలని ప్రైవేటు స్కూల్స్‌కు చెప్పాల్సింది పోయి, మున్సిపల్ స్కూల్స్‌లో తప్పనిసరిగా తెలుగు మీడియం వదిలి వేసి పూర్తిగా ఇంగ్లీషు మీడియంలోకి వెళ్లండని నిర్ణయాలు చేయడం మొత్తం భాషావేత్తలు,

ఉపాధ్యాయులు చాలామంది దీనిని వ్యతిరేకిస్తున్నా వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించుకోవడం ఇంతకంటే తెలుగుకు చేయాల్సిన ద్రోహం, తెలుగుజాతి ఆత్మగౌరవం, తెలుగుదేశం పేరులో పెట్టుకుని ఈ రోజు తెలుగుభాషలో బోధనే చేయనక్కర్లేదనే నిర్ణయం తీసుకోవడం అంటే ఇంతకంటే తెలుగు భాషకు చేసే ద్రోహం ఏమైనా ఉంటుందా అని నేను అడుగుతున్నాను. ఇందులో నాకు కనిపిస్తున్న బలహీనత ఏమంటే కేంద్రం నుండి విభజన చట్టం ద్వారా ఏవైతే రావాలో అవన్నీ రాకపోయినా వాటికి సంబంధించి నిర్ధిష్టమైన ప్లాన్ లేకపోయినా కేంద్రం నుండి మాకు ఇది కావాలని గట్టిగా అడిగే ధోరణి కూడా లేదు. ఒక self contradictory స్టాండ్ ఉంది. ఏమిటది అంటే మేము బాగా అభివృద్ధి చెందుతున్నాము. బాగా వేగంగా అభివృద్ధి చెందితే కేంద్ర సహాయం ఎందుకు?

మ.2.00

మాకు ఎవరి సహాయం అక్కరలేదు అన్న ధోరణిలో క్లెయిమ్‌లు ఉన్నాయి. ఇంకోపక్క ఫిగర్స్ చూస్తే కేంద్రం విడగొట్టిన పాపాన్ని కడుక్కోనడానికైనా, వాళ్లు చేయాల్సిన సహాయం చాలా ఉంది. సహాయాన్ని డిమాండు చేయడంలో రాష్ట్ర రాజధాని నిర్మాణం ఉదాహరణగా తీసుకుంటే, రూ.48,000 కోట్లు అవసరమని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు గత సంవత్సరం ప్రధానమంత్రిగారికి లేఖ రాశారు. ఇంతవరకూ వాళ్లు కనీసం వెయ్యికోట్లు కూడా ఇవ్వలేదు. ఎందుకు మీరు మా రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వరు, మేము పెద్ద రాజధాని నిర్మించుకోవాలనుకుంటున్నాము, ఇది మా ఆకాంక్ష, మాకు ఇంత డబ్బు కావాలని అడిగేటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వం నుంచి అటువంటి క్లెయిమ్ లేదు. కేంద్రం నుంచి మనం అడిగేది ముష్టికాదు. అది మన హక్కు అనేటువంటి స్వరం మనం ఈ సందర్భంగా వినిపించి, కేంద్రానికి చెప్పకపోతే వాళ్లేదో దయదాక్షిణ్యాల కింద ఇచ్చినట్లుగా, వాళ్ల జేబులో సొమ్ము ఇచ్చినట్లుగా ఫీల్ అవుతున్నారు. అది కరెక్ట్ కాదు. It is our right. అందుకనే ప్రత్యేకహోదాని మేము అడుగుతున్నాము. అంతేతప్ప సహాయం అంటే రైట్ కాదు, it is a gratis, we don’t want a gratis, we want a right. ఆ హక్కుతో మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు వచ్చేలా చూడాలని మేము కోరుతున్నాము.

ఇక డీమానిటైజేషన్ తాలూకా నష్టాన్ని మదింపు చేయడంలో ఎక్కడా ప్రభుత్వం సీరియస్ యాటిట్యూడ్ తీసుకున్నట్లు కనిపించడం లేదు. డిస్ అడ్వాంటేజ్‌ని అడ్వాంటేజ్‌గా మార్చేశామని ఏదో కబుర్లు చెబుతున్నట్లుగా ఉంది. డీమానిటైజేషన్ ప్రభావం ఈరోజు మన ఆదాయం మీద ఉన్నదని గతంలో ముఖ్యమంత్రిగారే ఒప్పుకున్నారు. డీమానిటైజేషన్ ఎఫెక్ట్, జిఎస్‌టి చట్టం తాలూకా ఎఫెక్టు రెండూ మన రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగించాయి. ఈ రెండింటినీ ఒప్పుకుని దీనికి అవసరమైన నష్ట పరిహారం కావాలనే చర్యను డిమాండు చేయడానికి బదులు వాటిని ఆకాశానికి ఎత్తడమంటే, ఇది మనకు మనమే ద్రోహం చేసుకున్నట్లు, అన్యాయం చేసుకుంటున్నట్లు అవుతుంది. ఇది మంచిది కాదు. కేంద్రం రాష్ట్రం పట్ల ఎంత అన్యాయంగా వ్యవహరిస్తున్నా, యాంటీ పీపుల్ స్టాండ్ తీసుకుంటున్నా కూడా వాటన్నింటినీ భరించడం, తెలుగు జాతి ఆత్మగౌరవం అనే నినాదంతో పుట్టిన పార్టీ ఈ రోజు ఆత్మగౌరవం అనే అంశాన్ని దాదాపుగా మరచిపోయి ఢిల్లీ ముందు మరల గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైతే వాళ్ల ముందు సాగిల పడి దయాధర్మం కోసం ఎదురు చూశారో, ఈ రోజు పార్టీలు వేరైనా ఆ దయాధర్మం కోసం ఎదురుచూసే దుస్థితికే మనం పోయామనేటువంటిది వాస్తవం. అందుకని మన గవర్నరు గారి ప్రసంగం వాస్తవాలను ప్రతిబింబించడంలో విఫలమైందని నేను భావిస్తూ, మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, we will go for lunch and again we will meet at 3-00 p.m. In the meanwhile, the Hon’ble Chief Minister will come and make a statement on special status on the Union Cabinet decision.

Now, the House is adjourned for lunch-break.

(Then, the House was adjourned for lunch-break at 2-02 p.m. to meet again at 3-00 p.m.)

మ.3.00

(After Lunch Break, the House Re-assembled at 3-00 p.m.)

(The Hon'ble Chairman in the Chair)

* * *

MR. CHAIRMAN: Mr. Gade Srinivasulu Naidu, Floor Leader, you start your speech. After that, the Hon'ble Chief Minister will give reply on the discussion on Motion of Thanks on Governor's Address.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి నా మద్దతును తెలియజేస్తూ, ఇది నాకు ఒక అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్రం విడిపోయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి సూచనల మేరకు, వారి చొరవ మేరకు మనం ఈ సభను పెట్టుకోవడానికి అసలు ఎన్నో సంవత్సరాలు పడుతుందని అనుకున్న పరిస్థితులలో కేవలం 192 రోజుల్లోనే గౌరవ సభాపతి శ్రీ కోడెల శివప్రసాదరావు గారు, ఛైర్మన్‌గా మీరు ఇద్దరూ కలిసి చక్కని అసెంబ్లీ, శాసనమండలి భవనాలను మాకు అందించారు. మన రాష్ట్రంలో, మన రాజధాని ప్రాంతంలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకునే విధంగా ఈరోజు ఈ రకంగా సభ్యులందరూ ప్రసంగం చేసే విధంగా మాకు అవకాశం కల్పించినందుకు మిమ్మల్ని అన్నిరకాలుగా ఖర్చుకు వెనుకాడకుండా ఈ కార్యక్రమాలను పూర్తి సహకారంతో ప్రభుత్వం తరఫున అందించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారికి నేను శాసనమండలి సభ్యుడిగా మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ మొదటి సభలో గవర్నరుగారి ప్రసంగంపైన మాట్లాడే అవకాశం శాసనమండలి సభ్యుడిగా, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి.గా నాకు రావడం అదృష్టంగాను, ఒక వరంగాను భావిస్తున్నానని మీకు తెలియజేసుకుంటున్నాను. ప్రధానంగా రాష్ట్రం విడిపోయిన తరువాత అనేక రకాలైన ఆర్థిక లోటుతో ఉన్నప్పటికీ కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు లోటు బడ్జెటు ఉందని కానీ, లేకపోతే మన రాష్ట్రం లోటుతో ఉందని కానీ, ఆర్థిక వనరులను ఏ రకంగా సమీకరించుకోవాలా అనే విధానంపైన కానీ, ఎక్కడా కూడా వెనుకంజ వేయకుండా, ఒక సానుకూల ధృక్పథంతో ఎలాగైనా నేను ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళగలననే దృఢ సంకల్పంతోను, కృతనిశ్చయంతోను వారు ముందుకు నడిపించారు.

అధ్యక్షా, ఉదాహరణకు ఒక ఉమ్మడి కుటుంబంలో ఉన్నప్పుడు ఒక బిడ్డని ఎవరూ పట్టించుకోరు. అదే ఆ బిడ్డకు సంబంధించిన తల్లిగానీ, తండ్రి గానీ దూరమైతే ఆ ఉమ్మడి కుటుంబంలో అందరి దృష్టి కూడా ఆ బిడ్డపైన పెట్టి, కేర్ తీసుకుని, నువ్వు భోజనం చేశావా, చదువుతున్నావా అని ఏ విధంగానైతే శ్రద్ధ చూపించి ఆ పిల్లవాడికి బాసటగా ఉంటారో, అదేవిధంగా మన రాష్ట్రం విడిపోయినప్పుడు మన రాష్ట్ర ప్రజలందరూ ఇటువంటి బాధలలో, కష్టాలలో ఉన్నప్పుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అదే ప్రేమను ప్రజలపై చూపించి ఏ సంక్షేమ పథకం ఆగకుండా, ఏ రకమైన లోటు ప్రజలకు తెలియకుండా అసలు నిజంగా రాష్ట్రం విడిపోయిన తరువాత లోటు బడ్జెట్‌లో ఉన్నామా, లేమా అనే అనుమానం ఎవరికీ కలగకుండా ఈరోజు రాష్ట్రాన్ని ముందుకు నడిపించడమనేది వారి పరిపాలనా తాలూకు దీక్షా,దక్షతకు అద్దం పడుతుందని తమ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజున పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఒక సంకల్పాన్ని తీసుకున్నారు. 2019 నాటికల్లా ఎన్ని పనులున్నా, ఎంత స్ట్రైన్

అయినప్పటికీ కూడా ఆ ప్రాజెక్టు ద్వారా నీరు అందించాలని, ఎంత స్ట్రైన్ అయినప్పటికీ కూడా ప్రతి సోమవారం నాడు ఆయన సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ ప్రాజెక్టు స్థితిగతులు, ఆ ప్రాజెక్టు పనులు ఎంతవరకు అయినాయనే దానిపైన అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తూ దానిని మానిటరింగ్ చేస్తున్నారు. ఈ విషయాలను కేంద్రప్రభుత్వంతో కూడా ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగిస్తూ వారు పరిపాలన సాగిస్తున్నారు. ఆ విషయాలన్నీ కూడా చాలా స్పష్టంగా గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఇది ఈ రాష్ట్ర ప్రజలకు చాలా సంతోషం కలిగించే విషయం.

పట్టిసీమ కార్యక్రమం ద్వారా కడప ప్రాంతానికి నీళ్ళు రావనే పరిస్థితి ఉన్నప్పుడు మన డెప్యూటీ ఛైర్మన్‌గారు ఒక దీక్ష చేపట్టి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడిగారి పైన ఉన్న నమ్మకంతో వారు కూడా ఒక దీక్ష పూనినప్పుడు అందరూ అనుకున్నా, ఆ నీళ్ళు క్రిందవరకూ వెళతాయే తప్ప, ఈ ప్రాంతానికి రావని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ డెప్యూటీ ఛైర్మన్‌గారు ముఖ్యమంత్రిగారి మీద, ఈ ప్రభుత్వంపైన ఉన్న నమ్మకంతో మొన్ననే ఆ దీక్ష కూడా విరమించారు. ఎందుకంటే, మొన్ననే ఆ ప్రాంతానికి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీళ్ళు చేరాయి. అంటే, మన ముఖ్యమంత్రిగారు ప్రణాళికాబద్ధంగా ఏదైతే మాటను ఇస్తున్నారో, వారు ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా 5 సంవత్సరాలు పరిపాలించాలని అనుకుని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారో, దశలవారీగా ఆ లక్ష్యాలను చేరుకుంటూ ముందుకు వెళ్ళడమనేది ఈ రాష్ట్రాభివృద్ధికి ఒక సూచన అని, అటువంటి పరిపాలన మనకు దొరకడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తమ ద్వారా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో 10వ తరగతి పరీక్షలు వచ్చాయంటే, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడి, క్రొవ్వొత్తులు, జనరేటర్లు, అనేక ఇతర రకాలైన సదుపాయాలను ఏర్పాటు చేసుకునే వారు. కానీ, ఇప్పుడు రాష్ట్రం విడిపోయిన తరువాత 24 X 7 అనే ఒక కార్యక్రమాన్ని తీసుకుని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పవర్‌కట్ అనేది లేకుండా ఈ రోజున విద్యార్థినీ విద్యార్థులు పోటీ పరీక్షలకు కానీ, ఇతర పరీక్షలకు కానీ చదువుకోవడానికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా, ఎటువంటి లోటు లేకుండా చేశారు. ఎల్‌ఈడీ బల్బుల ద్వారా నాణ్యమైన విద్యుత్తును అందించి నిరంతరం విద్యుత్ సదుపాయం వచ్చేవిధంగా ఏర్పాటు చేశారు. ఈరోజున కరెంటు ఏ కారణం చేతనైనా ఆగిందంటే, అవి డిస్కమ్స్‌లో వచ్చిన సమస్యలే తప్ప, విద్యుత్తు కోత కానే కాదనే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈరోజున రైతులకు గానీ, విద్యార్థులకు గానీ, ఆసుపత్రులలో పేషెంట్లకు ఆపరేషన్లు అయ్యేటప్పుడు గానీ, ఎవరికీ ఎటువంటి టెన్షన్లు లేకుండా ఉండే విధంగా 24 X 7 విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. లోటు విద్యుత్తు నుంచి మిగులు విద్యుత్తు వచ్చేవిధంగా కృషి చేసి ఇతర రాష్ట్రాలకు సైతం పంపిణీ చేసే స్థాయికి ఎదగడం ఈ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి అని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అంతేగాకుండా అనావృష్టి చర్యలకు సంబంధించి ఈ మధ్యనే రాయలసీమ ప్రాంతంలో రెయిన్‌గన్ల ద్వారా వారు ముందుగానే పంటతడి ఇచ్చి అక్కడ కూడా పంటలను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకున్నారు. అంటే, ముందస్తుగానే ఈ రకమైనటువంటి ఇబ్బందులు ఎదురవుతాయని ఊహించి, రాబోయే రోజుల్లో వాటికి తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రులను, అధికార యంత్రాంగాన్ని అలర్టు చేశారు. ప్రజలకు ఎటువంటి విపత్తులు రాకుండా వారిని ముందుగానే కాపాడేవిధంగా వారు అన్ని చర్యలు చేపడుతున్నారు.

అధ్యక్షా, విశాఖపట్టణంలో హుద్-హుద్ తుఫాను వచ్చినప్పుడు ఎవరూ వెళ్ళద్దని చెప్పినా సరే, రహదారి మార్గాన ఆ ప్రాంతాలకు రావడం వలన అక్కడ ఉన్న అధికారులందరూ అలర్టు అయ్యి, తగిన నివారణ చర్యలను అతి కొద్దికాలంలోనే అంటే, వారం రోజుల్లోనే పూర్వ స్థితికి వచ్చే విధంగా వారు

చేయగలిగారంటే, వారి చొరవ, వారి ధైర్యం, వారికి ప్రజలపైన ఉన్న ప్రేమ అని ఈ సందర్భంగా నేను తమ ద్వారా మనవిచేసుకుంటున్నాను.

అలాగే, ఈరోజున ఇక్కడ మనకు సెక్రటేరియట్ ఉద్యోగస్తులను రిక్వెస్ట్ చేసి, మీకు నేను తోడుగా ఉంటానని, ఎటువంటి ఇబ్బంది ఉండదని, వారిని రమ్మనమని చెపితే, ఆ ఉద్యోగస్తులు కుటుంబాలను సైతం విడిచిపెట్టి, ఈరోజున ఇక్కడ పనిచేసే స్థాయికి వచ్చారంటే, అది నాయకుడి మీద ఉన్న నమ్మకమే అధ్యక్షా. ఈ ప్రభుత్వం పైన ఉన్న నమ్మకం, వారిపైన ఉన్న విశ్వాసమని ఈ సందర్భంగా తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ రకంగా ఇక్కడ సెక్రటేరియట్ రావడం వలన ఎవరైనా ప్రత్యేకంగా హైదరాబాదుకు వెళ్ళాలంటే టూరిజం పరంగా వెళ్ళవలసిందే తప్ప, కార్యాలయాల కోసం వెళ్ళే పరిస్థితి పోయింది. కాబట్టి, ఈ రకంగా మన రాష్ట్రం విడిపోయిన తరువాత, ఇక అక్కడ ఉండకూడదు, మనకు అక్కడ సంబంధాలు ఉండకూడదు, మన రాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలి, ఎప్పుడైనా ఈ పరిస్థితి మనకు ఎదురవక తప్పదు కనుక ఈ రోజే మనం ఎందుకు చేయకూడదని ఇంత తక్కువ సమయంలోనే ఈ బ్లాక్సును ఇక్కడ కట్టారు. ఇక్కడి నుంచే పరిపాలనను అందించడం ఆయన గొప్పతనమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, డైరెక్టరేట్లు కూడా వేరు వేరు ప్రాంతాలలో ఉన్నాయి. మేము కూడా ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాము. ఒక్కొక్క డిపార్టుమెంటు దూరదూరంగా ఉంది కాబట్టి, ఇక్కడే వాటికి కూడా మరొక 5 బ్లాకులు రాబోయే మూడు సంవత్సరాలలో నిర్మిస్తే, అన్నీ ఒకే చోట ఉంటాయి. కాబట్టి, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని వీటిని కూడా పూర్తి చేయాలని వారికి తమ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అంతేగాకుండా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయింది. సంయుక్త రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి ఎం.పి. స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ప్రత్యేకత ఉంది అనే గౌరవం ఇతర రాష్ట్రాలలో కానీ, దేశంలో కానీ, ప్రపంచంలో కానీ ఉండేది. కానీ, ఆ గౌరవం ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత తగ్గిపోయిందనే భావన ఉన్నటువంటి చాలామందిలో అది తప్పు, మనం చేసే కార్యక్రమాల ద్వారా ఈ రాష్ట్రం తాలూకు ప్రగతి కానీ, పేరు ప్రఖ్యాతులు గానీ విస్తరిస్తాయని చెప్పి, ఒక ఛాలెంజ్‌గా తీసుకుని భాగస్వామ్య సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ క్రమంలో మొన్ననే మహిళా పార్లమెంట్ సదస్సును ఏర్పాటు చేయడం, తిరుపతిలో 104వ సైన్స్ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ విధంగా జాతీయ స్థాయిలో ఉన్నటువంటి కార్యక్రమాలను, వాలంటరీగా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఈ రాష్ట్రానికి అందరినీ ఆహ్వానించి వారికి ఎటువంటి లోటు లేకుండా కార్యక్రమాలను అన్నింటినీ నిర్వహించారు. అలాగే, డబ్బుకు ఎక్కడా వెనుకాడకుండా ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచడం కోసం వారు చేస్తున్న కృషి, పడుతున్న తపనను మనం నిజంగా అభినందించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవి చేసుకుంటున్నాను.

మ.3.10

ఈ కార్యక్రమాలు చేయడం వల్ల, కృష్ణా, గోదావరి పుష్కరాలను వినూత్నంగా నిర్వహించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో గానీ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గానీ మన రాష్ట్ర పేరు ప్రఖ్యాతులు పెరిగాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మన రాష్ట్రానికి సంబంధించి చాలా మంది కార్మికులు ఈ రోజున పనిచేస్తున్నారు. వాళ్లకంటూ కొన్ని పథకాలు ఉన్నా కూడా, వాటి వల్ల ఏం లాభం జరిగిందో తెలియదు. ఇప్పుడు మాత్రం "చంద్రన్న బీమా" కార్యక్రమాన్ని ప్రత్యేకంగా, ప్రేమతో కార్మికుల కోసం ప్రవేశపెట్టడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన ఈ చంద్రన్న బీమా పథకం ద్వారా చాలా మేలు జరిగే విధంగా, వినూత్నంగా సుమారు 4 కోట్ల మంది

కార్మికులు ఈ పథకంలో చేరితే, అందులో 2 కోట్ల మంది ఈ రోజు అసంఘటిత కార్మికులుగా చేరి లబ్ధిపొందే దిశగా వారికి భరోసా, రక్షణ కలిగిందంటే అది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం, వారి ప్లానింగ్ అనే చెప్పాలి. కార్మికులను కాపాడుకోడానికి ఈ విధంగా చేస్తే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించిన విధానాన్ని మనం అభినందించాలి అధ్యక్షా. ఈ రోజు ఏ కార్మికుడికైనా కష్టం వచ్చినప్పుడు చనిపోతే రూ.5 లక్షలు, ఒకవేళ పనిచేయలేని పరిస్థితిలో ఉంటే రూ.3,63,000/-, కుటుంబ పెద్ద చనిపోతే రూ.30,000/- పరిహారంగా ఇవ్వడం జరుగుతోంది. ఇది కుటుంబానికి ఒక భరోసా. కుటుంబంలో ఒక ముసలమ్మ గానీ, ఆ ఇంటికి పెద్దగానీ చనిపోతే మాకు అంత్యక్రియలు చేయడం భారమౌతుందని ఆ కుటుంబంలో ఉన్న వారు బాధ పడకుండా, ప్రభుత్వం ద్వారా వారికి డబ్బులు పంపించి పేదరికం అడ్డురాకుండా గౌరవంగా అంతిమ కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడానికి ఇది చాలా దోహదపడుతోంది. ఈ విధంగా కార్యక్రమాల్ని ప్రజలకు అందించి "చంద్రన్న బీమా పథకం" ద్వారా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి పేద ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అంతేకాకుండా గవర్నర్ గారి ప్రసంగ పాఠంలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి సంబంధించి చాలా రకాల వ్యాఖ్యానాలు వినపడుతున్నాయి. ఆ వ్యాఖ్యానాలు విశాఖ రైల్వే జోన్‌కి సంబంధించి మాకు స్పష్టత లేదని చెబుతుంటే, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయడు గారు గతంలో బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పారు. రైల్వే జోన్ మాకు కావాలి. అది విశాఖపట్టణంలోనే ఏర్పాటు చేస్తామని స్పష్టంగా చెప్పినా ఎవరు కూడా విశ్వసించేవారు కాదు. గతంలో చెప్పిన మాట మళ్లీ మారిందేమోనన్న అనుమానం చాలా మందికి వచ్చింది. కానీ, గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా మా రాష్ట్రానికి రైల్వే జోన్ కావాలి, అది విశాఖపట్నంలోనే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ ఆలోచన ఉందని గవర్నర్ గారు చెప్పడం ద్వారా మా ప్రాంతవాసులకి అపనమ్మకం పోయి, కాన్ఫిడెన్స్ వచ్చే విధంగా ఉంది. అధ్యక్షా, తప్పనిసరిగా మాక్కూడా నమ్మకం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి గానీ 2019వ సంవత్సరంలోపు మా విశాఖపట్టణానికి రైల్వే జోన్‌ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి చేతుల మీదుగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెస్తారని మేమందరం నమ్ముతున్నాం. వారు కూడా ఆ విధంగానే పనిచేస్తారు. అందులో భాగంగానే రైల్వే శాఖా మంత్రివర్యులు శ్రీ సురేష్ ప్రభు గారికి అసెంబ్లీ నుంచి ఓటేసి రాజ్యసభకు పంపించి, వ్యూహాత్మకంగా వారు ఎటూ తప్పించుకోలేని విధంగా ప్రేమతో, స్నేహసంబంధాలతో, మైత్రీ బంధంతో కార్యసాధన కోసం ముఖ్యమంత్రి గారు దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకుని ముందు చూపుతో వెళుతున్నారు. మరి ఈ రోజు..

మిస్టర్ ఛైర్మన్ : సురేష్ ప్రభు గారేనా?

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అవును అధ్యక్షా.

MR. CHAIRMAN: After electing, he obtained certificate and came to my Chambers at A.P. Legislative Council, Hyderabad. When I asked about this issue, he has also given an assurance.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: థ్యాంక్యూ అధ్యక్షా. మనకు రావాల్సిన రాజ్యసభ సీటుని స్నేహం కోసం కేంద్ర మంత్రి సురేష్ ప్రభు గారికిచ్చి, ఆ స్నేహసంబంధాల్ని బ్యాలెన్స్ చేసుకుంటూ మనకు కావలసిన కార్యక్రమాల్ని నెరవేర్చుకోవాలనే పాజిటివ్ మైండ్‌తో, దూరదృష్టితో వారు చక్కగా పరిపాలన సాగించడమనేది ప్రజలకు మేలు జరిగే అంశమని మీ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను. అంతేకాకుండా ఎన్నికల ముందు ప్రతీ పార్టీకి కూడా కొన్ని విజన్స్ ఉంటాయి. మేము ఈ కార్యక్రమాలు చేస్తామని చెప్పి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే ఇప్పటికే వారు మ్యానిఫెస్టోలో పెట్టిన

కార్యక్రమాలు కొన్ని అమలు చేశారు. అందులో ప్రధానంగా ఎన్‌టిఆర్ క్యాంటీన్స్‌ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సంబంధిత మంత్రి గారు, కొందరు అధికారులు ముందుగా తమిళనాడులో పర్యటించి వచ్చారు. పేదరికంతో వెనుకబడినటువంటి ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, అటువంటి జిల్లాల్లో ఎన్‌టిఆర్ క్యాంటీన్స్ పెట్టి సబ్సిడీపైన చాలా తక్కువ ధరకే వారికి భోజనం పెట్టడం మంచి సాంప్రదాయం అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగం ద్వారా ప్రభుత్వం తరఫున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పడమనేది నిజంగా సంతోషకరమైన విషయం. ఎన్నికల మ్యానిఫెస్టోలోని కొన్ని అంశాలను దశల వారీగా తీసుకుంటూ, 2019వ సంవత్సరంలోగా ఎన్నికల మ్యానిఫెస్టోని పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్టుగా ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగం ద్వారా అర్థమైందని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అలాగే రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులు ఉన్నారు. మేము చాలా మంది విద్యార్థులకి చెప్పేవాళ్లం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ భృతిని ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పారు, మరి ఆ నిరుద్యోగ భృతి ఏమైందని అడుగుతుంటే, 2019వ సంవత్సరంలోగా ఆర్థిక పరిస్థితులను సవరించుకొని ఇస్తారని, ఆయన మాట ఇచ్చారంటే మాట తప్పరు, ఖచ్చితంగా వస్తుందని చెప్పాము. ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగంలో దీన్ని ప్రకటించడం, బడ్జెట్‌లో రూ.500 కోట్లు దానికోసం కేటాయించడం వల్ల నిరుద్యోగులు ఎంతో ఆనందంగా ఈరోజు సంబరాలు జరుపుకునే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట తప్పరనే దానికి ఇదే నిదర్శనమని నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అంతేకాకుండా, అభివృద్ధిలో భాగంగా విశాఖపట్టణం నుండి విజయవాడ వరకు మెట్రో రైలును ఏర్పాటు చేయడం జరుగుతుందని గవర్నర్ గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. మెట్రో రైలు మన ప్రాంతానికి వచ్చినట్లయితే ట్రాఫిక్‌కి సంబంధించిన అవాంతరాలు తొలగిపోయి మనం అనుకున్న గమ్యస్థానానికి త్వరగా చేరుకునే పరిస్థితి నెలకొంటుంది. ఆ విధంగా దూరదృష్టితో రాబోయే జనరేషన్‌లో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే మెట్రోరైలు, ఫైవంతెనలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లడమనేది అభినందించాల్సిన విషయమని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా గవర్నర్ గారి ప్రసంగంలో స్కిల్ డెవలప్‌మెంట్‌కి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంచి, వారి కాళ్లపైన వాళ్లు సొంతగా నిలబడే విధంగా, నిరుద్యోగాన్ని ఎదుర్కొని వారు కుటుంబాన్ని పోషించుకునే శక్తినిచ్చే విధంగా తయారు చేస్తామని చెప్పారు అధ్యక్షా. అలాగే, ఐదు మిషన్లు, ఐదు గ్రిడ్లు అనే నినాదంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మొదటే నిర్ణయం తీసుకున్నారు. అందులో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ఒక అంశంగా తీసుకొని, వారు దాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వపరంగా ముందుకు రావడమన్నది చాలామంది నిరుద్యోగులకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దోహదపడుతుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకుముందు చర్చలో కూడా చాలామంది పెద్దలు మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని ఆరోజున అనుకున్నారు కానీ, ఈరోజున అది రాలేదు. మరి ప్యాకేజీ అన్నది ఏ రకంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పదేపదే చెబుతున్నారు. వారు చెబుతున్నదేమంటే – ప్రత్యేక హోదా వల్ల ఏ, ఏ లాభాలు ఉంటాయో అవన్నీ ప్రత్యేక హోదా అనే పేరు లేకుండా ప్రత్యేక ప్యాకేజీ అనే పేరుతో మనకు వస్తాయి. ఒకవేళ ఏ అంశమైనాసరే మిగిలి ఉంటే దాన్ని కూడా మనం తెచ్చుకుందాం. కానీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల మనం ప్రత్యేక హోదా అనే మాట చెప్పలేమని వారు చెబుతున్నారు. కాబట్టి, మన రాష్ట్రం కోసం వారు ఇన్ని మంచి పనులు చేస్తున్నప్పుడు మనమందరం కూడా వారికి సహకరించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రానికి రావలసినటువంటి నిధులు

ప్రత్యేక హోదా పేరుతో వస్తాయా, లేక ప్రత్యేక ప్యాకేజీ పేరుతో వస్తాయా అనేది కాకుండా, మనకు రావలసినటువంటివన్నీ కూడా మన రాష్ట్రానికి వచ్చి, పారిశ్రామికంగా గానీ, విద్యాపరంగా గానీ, నిరుద్యోగులకు సంబంధించి గానీ అందరికీ మేలు జరిగే విధంగా చేస్తారనే పేరు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఉంది. వారు ఆ విధంగా అడుగులు వేస్తున్నారని మనవిచేస్తూ, వారికి మనమందరం సహకారమందించాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అయితే ప్రధానంగా రెండు, మూడు విషయాలలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆలోచించగలరు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి గారు విద్యార్థుల పట్ల, వారి భవిష్యత్తు పట్ల ఆలోచించి యువతకు సంబంధించిన అంశాల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి గారు ఒక సభలో కూడా చెప్పారు. "మీరు ఫ్యామిలీ ప్లానింగ్ చేయించుకోండి. మీకు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు చాలని నేనే చెప్పేవాణ్ణి. కానీ, ఇప్పుడు మీరు ఫ్యామిలీ ప్లానింగ్ చేయించుకోకండీ, మనకు యువత అవసరం చాలా ఉంది, రాబోయే కాలంలో మనకు యువ జనాభా తగ్గిపోయే ప్రమాదం ఉందని" వారే ప్రజల్ని ప్రోత్సహించే పరిస్థితి కనిపిస్తోంది. అంటే మనం ఎప్పుడో గుర్తించే అంశాన్ని వారు ముందుగానే గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.

అధ్యక్షా, అటువంటి విజన్ ఉన్న ముఖ్యమంత్రి గారు కాబట్టి, ఈ సభ ద్వారా వారి దృష్టికి ఒక అంశాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం ఎన్నో లక్షలాది మంది చిన్నారులు, విద్యార్థినీ విద్యార్థులు తమ బాల్యాన్ని కోల్పోతున్నారు. దానికి కారణం కార్పోరేట్, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా వ్యవస్థ. ఈ మూడు రకాల విద్యావ్యవస్థలు ఈ రాష్ట్రంలో నడుస్తున్నాయి. ఈ మూడు రకాలైన విద్యావ్యవస్థలు నడవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కొంతవరకు బాల్యాన్ని ఎంజాయ్ చేయగల్గుతున్నారు. కానీ, ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు విద్యార్థులు బాల్యాన్ని నష్టపోతున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు వస్తే 100 శాతం వరకూ వారు బాల్యాన్ని నష్టపోతున్నారు. అందువల్ల ముఖ్యమంత్రి గారు ఒక ద్విసభ్య కమిటీని నియమించారు. ఆ కమిటీ రిపోర్టు నెలాఖరుకి ఇస్తామని వారు చెప్పారు. కాబట్టి, ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే – రాబోయే తరానికి ఈ బాలలే యువశక్తి కాబట్టి వారు ఎక్కువ భాగం ఆటలు లేకుండా, వ్యాయామం లేకుండా, సమాజంలో మారుతున్న పరిస్థితులను ఎదుర్కోకుండా కేవలం ఎ.సి. గదులలో కూర్చొని చదువుకున్నట్లయితే, ఒకవేళ రేపు వాళ్లకి ఉద్యోగం వచ్చినా సరే, మిగతా అంశాలలో వాళ్లు ఫెయిల్ అయిపోతారు. మార్కులు బాగానే వస్తాయి, ఉద్యోగం కూడా ఖచ్చితంగా వస్తుంది. కానీ, సమాజంలో బ్రతకడం ఎలాగనేది మాత్రం వారికి తెలియకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి దాపురిస్తుంది. కాబట్టి, దానిని ఇప్పుడే అంచనావేసి, విద్యార్థుల కోసం ఇప్పటినుంచే కొన్ని కార్యక్రమాలు మొదలుపెట్టి కనీసం 14 సంవత్సరాల వయసు వరకు కూడా ప్రభుత్వమే ఎడ్యుకేషన్‌ని టేకప్ చేసి, 14 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలందరికీ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఏ పాఠశాల అయినాసరే ఫీజులు లేకుండా విద్యను అందించాలి. ఆ రకంగా వారికి విద్యను అందించే ఏర్పాటు చేయాలి.

మ.3.20

ప్రభుత్వం పరిశీలనలో పెట్టుకుని కార్పొరేట్ సంస్థ అయినా ప్రైవేట్ సంస్థ అయినా, ఒకే కరికులం, ఒకే టైమ్ టేబుల్ నడవాలి, ఒకే సిస్టమ్, ఒకే పరీక్షా విధానం నడవాలి అప్పుడు ఆటోమేటిక్‌గా వారి విలువలను కాపాడగలుగుతాం. క్రీడాకారులు, మేథావులు వస్తారు. ఒకవేళ వారు చదవకపోయినా కనీసం సమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా వారు తయారౌవుతారు. ఆవిధంగా చేద్దామని, అందుకు మాపూర్తి సహకారాన్ని అందజేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారిని మనమంతా కలిసి చెబుదామని ఈ సందర్భంగా

తెలియజేస్తున్నాను. తప్పకుండా వారు ఆలోచిస్తారు. ఎందుకంటే రాబోయే యువతకోసం ఇప్పుడే వారు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పుడు యువత ఆరోగ్యంగా ఉండడం కోసం మంచిగా తయారవడం కోసం వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని చెప్పి కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఎన్నికలకు సంబంధించి అజెండాలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి కూడా భరోసా ఇవ్వడం జరిగింది. మరి ఆ రకంగా వారు ఇవ్వడం వల్ల వారందరూ కూడా ఆశపెట్టుకున్నారు. మేం కూడా వారికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా భరోసా ఇచ్చాము. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అజెండాలో ఏదైతే పెట్టారో, దానికోసం వారు ముఖ్యమంత్రి అయిన మరుక్షణం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ని నియమించి వారి ద్వారా దాన్ని స్టడీ చేస్తున్నారు. కాబట్టి, తప్పనిసరిగా వారికున్న టైంలో న్యాయం చేస్తారు కాబట్టి వారిని ఆందోళన చెందవద్దని భరోసా ఇవ్వడం జరిగింది. కాబట్టి, ఆ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సంబంధించి చట్టాల్లో ఏమన్నా ఇబ్బందులున్నాసరే, అజెండాలో ఏదైతే పేర్కొన్నారో ఆ దిశగా చట్టాలను సవరించి అయినా సరే వారిని రెగ్యులరైజ్ చేయడం కోసం, ఔట్‌సోర్సింగ్ వారికి ఏరకంగానైతే దినసరి వేతనం , పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందో, ఆ రకంగా వారికి వేతనం వచ్చే విధంగా వీరికి న్యాయం చేసి భవిష్యత్తులో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అనేది లేకుండా ముందుకు వెళ్లే విధంగా ప్రభుత్వం ద్వారా వాళ్లని కూడా ఆదుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు మనం చాలా పాఠశాలల్లో చూశాము. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద అన్ని పాఠశాలల్లో గ్రాంట్స్‌కి ఎక్కడా లోటు లేకుండా, వారు ఎక్కడా తప్పు చేయడానికి అవకాశం లేని విధంగా రూపుకల్పన చేసి, రెండు రూపాయల ఖర్చు అవుతుందంటే వాళ్ల మెనూకి 4 రూపాయలు ఖర్చు పెట్టి చాలా చక్కటి పౌష్టికాహారాన్ని ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలోగానీ, హాస్టళ్లలో గానీ అందిస్తూ, వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అన్ని రకాల కార్యక్రమాలను చేస్తూ పేదలకు అందుబాటులోకి విద్యను తీసుకువచ్చే కార్యక్రమాల్ని చేస్తున్నారు. అంతేగాకుండా డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఎవరైతే ఉంటారో, ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే సదుపాయం కూడా గవర్నమెంటే డబ్బులిచ్చి కూడా ఉద్యోగోన్నతి, విద్యోన్నతి కార్యక్రమాన్ని కూడా వారు ప్రోత్సహించి ఈ రోజున పై చదువుల కోసం ఇతర దేశాలకు వెళ్లడమంటే కేవలం డబ్బులున్న వారికే సాధ్యమయ్యే పరిస్థితి నుండి, పేదవాడు కూడా ప్రభుత్వ సహకారంతో విదేశాలను వెళ్లేస్థాయికి తీసుకువచ్చి విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్నటువంటి కాన్ఫిడెన్స్ లెవల్స్‌ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తమ విధి, విధానాల ద్వారా రూపకల్పన చేసి పెంచారని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు ఎంతోమంది ఎంప్లాయీస్ అందరూ కూడా 2004 తరువాత ఉద్యోగాల్లో జాయిన్ అయ్యారు. ఉద్యోగాల్లో చేరడమంటే రికమెండేషన్లతోనో, వేరేదానితోనే జాయిన్ అవ్వడం లేదు. దానికి తగ్గ విధంగా సర్వీస్ కమీషన్ ఎగ్జామినేషన్ ద్వారా గానీ, డీఎస్సీ ద్వారా గానీ మెరిట్ ప్రాతిపదికన ఎంపికై ప్రభుత్వంపై నమ్మకంతో, ప్రభుత్వ కొలువులు చేయడానికి వారు 2004 తరువాత ఉద్యోగాల్లో జాయిన్ అవుతున్నారు. కానీ, గత ప్రభుత్వం చేసిన చట్టమేదైతే ఉందో 2004 తరువాత జాయిన్ అయిన వారికి పెన్షన్ ఇవ్వకూడదు, పెన్షన్ తీసేస్తున్నాము, కొత్త పెన్షన్ స్కీమని సిపిఎస్ విధానాన్ని వారు తీసుకువచ్చారు.

అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వ పథకాలు గాని, ప్రభుత్వ కార్యక్రమాలు గానీ ఏదైనాసరే గ్రాస్‌రూట్ లెవల్లోకి వెళ్లాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారం ఎంతైనా అవసరం. కాబట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ఎంతో ప్రేమతో పరిపాలనను అందిస్తున్నారు. రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నప్పుడు కూడా తెలంగాణా ప్రభుత్వోద్యోగుల దగ్గర మన ఉద్యోగులు చులకన కాకూడదనే ఉద్దేశంతో 43 శాతం పిఆర్‌సిలో ఫిట్‌మెంట్ ఇచ్చి మన రాష్ట్ర ఉద్యోగుల

గౌరవాన్ని కాపాడారు. కాబట్టి, సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించిన సమస్యను వారి దృష్టికి తెస్తున్నాను. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2004 తరువాత ఎవరైతే ఉద్యోగులు కలెక్టర్ మొదలుకుని, క్లాస్-4 ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరుతున్నారో వారికి న్యాయం చేసే విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. వారు కూడా కేంద్రానికి లేఖ వ్రాస్తామని చెప్పారు. అంతేగాకుండా ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఆ అంశాన్ని పరిష్కారం చేసే దిశగా ఆ ఉద్యోగుల కుటుంబాలను కాపాడే దిశగా కృషి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే రాబోయే రోజుల్లో ఉద్యోగాల్లో చేరబోయే వారందరూ ఆ స్కీము క్రిందే చేరుతారు. దానికి ఉదాహరణ మొన్ననే మా విజయనగరం జిల్లాలో ఒక ఉపాధ్యాయుడు చనిపోయాడు. ఆయనకి మరీ చిన్న పిల్లలున్నారు. పెన్షన్ రాదు. ఆవిడా ఉద్యోగం చేయడానికి అశక్తురాలు. గవర్నమెంట్ ఉద్యోగం రావాలంటే ఆ పిల్లవాడికి 18 సంవత్సరాలు వస్తేనే గానీ ఉద్యోగం రాదు. మరోవైపు పెన్షన్ రాదు. ఆ కుటుంబం ఎలా బ్రతుకుతుంది? కాబట్టి, ఇటువంటి పరిస్థితుల్లో ఒక మానవీయ కోణంలో ఆలోచిస్తే చాలా అన్యాయంగా ఉంది. చనిపోయిన కుటుంబాలు ఎవరైతే ఉంటారో ఆ ఉద్యోగులు సిపిఎస్ విధానంలో ఉన్నప్పటికీ కూడా ఓపిఎస్ అంటే ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌లో ఎలాంటి సదుపాయాలు అందిస్తారో చనిపోయిన కుటుంబాల వారికి అదే రకమైన సదుపాయాలు కల్పించాలని గతంలో కూడా మీకు పిటీషన్ సమర్పించాను అధ్యక్షా. మీ చొరవ వల్ల అది కూడా పర్స్యూ అయ్యి వచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దాన్ని జీఓ రూపంలో ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మీ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, అనంతపురం, కడప ప్రాంతాల నుండి అమరావతికి రావాలంటే చాలా సమయం పడుతుంది, ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీ లేదని ఆ ప్రాంతవాసులు బాధపడుతుంటే దానికి కూడా చక్కని కనెక్టివిటీ ఫెసిలిటీ కల్పిస్తూ మంచి ప్లానింగ్‌తో కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి గారు ఒక ప్రతిపాదనను సిద్ధం చేసి ఎక్స్‌ప్రెస్ హైవేని డెవలప్ చేస్తూ అన్ని రకాల చర్యలు తీసుకుని మన రాష్ట్రం అందరికీ access point గా ఉండాలని, విజయవాడ కేంద్రంగా ఉంది కాబట్టి అన్ని రాష్ట్రాలతో కనెక్టివిటీ పెరగాలని, ఆ రకంగా పెరగడం వల్ల వ్యాపారపరంగా, విద్యా, ఉద్యోగ పరంగా, ఉపాధిపరంగా అందరికీ వెసులుబాటు కలుగుతుంది కాబట్టి, తక్కువ సమయంలో మనం అందుకుంటామనే ఆలోచన చేస్తున్నారు. చివరిగా విజయవాడలో కృష్ణా పుష్కరాల సమయంలో Central Command Control Point పెట్టుకుని real time governance అందించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక వినూత్నమైన టెక్నాలజీని వినియోగించి పనిచేశారు. అది మంచి ఫలితాల్ని కూడా ఇచ్చింది. ఆ రకంగానే ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ బల్బు వెలగకపోయినా ఇక్కడ నుండే ఆపరేట్ చేసి, ఆ కంప్లెయింట్‌ని స్వీకరించి పబ్లిక్ చెప్పకముందే రెక్టిఫై చేసే స్థాయికి టెక్నాలజీని తీసుకువస్తూ ముందుకు వెళుతున్నారు. ఇటువంటి టెక్నాలజీ డెవలప్ కావాలంటే సైన్స్ కాంగ్రెస్ గానీ, సైన్స్ ఫెయిర్లు గానీ జరగాలి. మన విద్యార్థులు అనేక రకాల ఈవెంట్స్ తయారుచేస్తున్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్లు, ఎగ్జిబిషన్స్ అయిపోయిన తరువాత దాని గురించి పట్టించుకోవడం లేదు. అలాకాకుండా దాని గురించి ప్రత్యేక విభాగాలు పెట్టి తెలివితేటలు ఉన్న పిల్లలను శాస్త్రవేత్తలుగా, మేధావులుగా ప్రోత్సహించి దానికిగాను జిల్లాల్లో consultancy centers పెట్టి ఎవరైతే వినూత్నంగా ఆలోచిస్తారో, వాళ్లకి సూచనలు, సలహాలు ఇచ్చి వాళ్లు తయారుచేసిన అంశాలను ప్రజెంట్ చేసి అది గనుక నిజంగా పనికివచ్చేదైతే ప్రమోట్‌చేసి, మనం దాని ద్వారా విజ్ఞానవంతులైన వ్యక్తులను తయారుచేసే విధంగా ప్రోత్సహించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. ఈ సభలో మొట్టమొదటగా గవర్నరు గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే అవకాశాన్ని నాకు కల్పించి, ఈ శాసన పరిషత్తులో మొట్టమొదటిగా సమావేశం జరగడం చరిత్ర అధ్యక్షా. ఈ చరిత్రలో మమ్మల్ని కూడా భాగస్వాములను చేసి మీ అధ్యక్షతన మాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను. Thank you very much.

మిస్టర్ ఛైర్మన్: ఈ సభలో ఇప్పుడేనా మాట్లాడింది. క్వశ్చన్ అవర్‌లో మాట్లాడుతూనే ఉన్నారు కదా?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: గవర్నర్ ప్రసంగం మీద ఇప్పుడే మాట్లాడింది. క్వశ్చన్ అవర్‌లో మాట్లాడింది లెక్కలోకి రాదు సార్.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు(నామినేటెడ్): అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశాన్ని కల్పించినందుకు హృదయపూర్వకంగా అభినందనలు, నమస్కారాలు మీకు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో వాళ్లు తెలిపిన విషయాలపైన, ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపైన, వారికి సంబంధించిన విషయాలు చాలా చక్కగా ఉన్నాయనేటటువంటి విషయాన్ని సవినయంగా తెలియజేసుకుంటూ చాలామంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. సోదర సభ్యులు మాట్లాడుతూ కొన్ని విషయాలు మాట్లాడారు. కలలు కంటున్నారని అన్నారు. పెద్దలు తెలియజేసినట్లు dare to dream and care to achieve అన్నారు. కలలు కనండి, వాటిని సాకారం చేయడానికి ప్రయత్నించండని చెప్పారు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నటువంటి విషయం అదేననే విషయాన్ని నేను సవినయంగా తెలియజేస్తున్నాను.

మ.3.30

ఇటువంటి ప్రదేశంలో సుమారు 34 వేల ఎకరాల భూమిని సేకరించి, ఒక బ్రహ్మాండమైనటువంటి ట్రాన్సిట్ సెక్రటేరియట్ గానీ, ట్రాన్సిట్ అసెంబ్లీని గానీ రికార్డు సమయంలో నిర్మించి ఈ రోజు మనం విడిపోయిన తరువాత మన గడ్డపైన మనం శాసనాలు చేసుకునేటటువంటి అవకాశాన్ని, భగవంతుడు తనకిచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి గారు సద్వినియోగం చేసుకుంటున్నందుకు నేను వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒక మంచి అవకాశాన్ని అందిపుచ్చుకుని చాలా చక్కగా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని నేను సవినయంగా తెలియజేసుకుంటూ, గౌరవ గవర్నర్ గారి ప్రసంగం రాష్ట్రాభివృద్ధికి దిక్సూచిలా ఉందని భావిస్తున్నాను. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపైన వారు తెలియజేసినటువంటి విషయాలన్నీ కూడా ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాలను తెలియజేస్తున్నాయే తప్ప, వేరే విధంగా లేదనే విషయాన్ని సవినయంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొంతమంది మాట్లాడుతూ ఇంకొక మాట కూడా మాట్లాడారు. చాలా బాధాకరమైన విషయం. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అనే విషయంపైన కూడా మాట్లాడారు. నేనైతే ఈ సందర్భంలో మీ ద్వారా సవినయంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రం విడిపోయినప్పుడు ఒక విషయాన్ని మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్రం విడిపోయినప్పుడు ఒక తల్లి బిడ్డను ప్రసవించింది. ఆ తల్లి దగ్గర పాలు లేనటువంటి పరిస్థితిలో ఉంది. బిడ్డ అల్లాడుతోంది. అటువంటి బిడ్డ అల్లాడుతుంటే బిడ్డకు పాలుపట్టాలా, లేదా బిడ్డ చనిపోతే పోనీలే అని వదులుకోవాలా అనే విషయంపైన మనమందరం మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ రోజు ఆ పరిస్థితిలో ఆంధ్రరాష్ట్రం ఉన్నప్పుడు అది ప్రత్యేక హోదానా, లేక ప్రత్యేక ప్యాకేజీనా అనేది కాకుండా మనం ఏవిధంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుకుంటూ ముందుకుపోతున్నారే తప్ప వేరే ఉద్దేశం లేదు. ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి, ఈ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి, ఆంధ్రప్రదేశ్‌ని అన్ని రంగాల్లో మంచి స్థానంలో నిలబెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, మంత్రిమండలి పనిచేస్తున్న విషయాన్ని గవర్నర్ గారు తన ప్రసంగంలో తెలియజేశారనే విషయాన్ని నేను సవినయంగా తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా కృష్ణా పుష్కరాలు, గోదావరి పుష్కరాలకు డబ్బులు అన్‌ప్రొడక్టివ్‌గా ఖర్చుచేశారని మాట్లాడారు. నేను ఈ సందర్భంలో చెప్పదలుచుకున్నదేమంటే గోదావరి, కృష్ణా పుష్కరాలను భారతదేశ స్థాయిలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లినటువంటి చరిత్ర రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు చేశారే తప్ప ఏదో డబ్బులున్నాయి కాబట్టి, ఖర్చుపెట్టే ఉద్దేశంతో చేయలేదనే విషయాన్ని మనమందరం గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. హిందూత్వాన్ని గురించి మనం ఎక్కువగా కార్యక్రమాలు చేస్తున్నామనే విషయాన్ని మాట్లాడుకోవడం జరిగింది. ఇక్కడ హిందూత్వం కాదు. రంజాన్ తోఫా ఇస్తున్నాము. ముస్లిం మైనారిటీలకు కావాల్సిన కార్యక్రమాలన్నీ కూడా చేస్తున్నాము. క్రిస్టియన్లకు కూడా డిసెంబరు, 25వ తారీఖున చంద్రన్న కానుకలు సమర్పిస్తున్నాము. హిందువులతో సమానంగా ఇది సెక్యులర్ స్టేట్ కాబట్టి, సెక్యులరిజాన్ని కాపాడటానికి ఈ రోజు అన్ని రంగాల్లో, అన్ని కులాల వారికి సమాన ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందే తప్ప, వేరే విధంగా లేదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2022 నాటికి ఈ రాష్ట్రాన్ని భారతదేశంలోని మూడు అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా చేయాలనే ఉద్దేశంతోనూ, 2029 నాటికి భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలపాలని, 2050 నాటికి ప్రపంచ దేశాల్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించే విషయంలో నెంబర్ వన్‌గా చేయాలనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెస్తున్నాను. 7 మిషన్లు, 5 గ్రిడ్‌లు, 5 క్యాంపెయిన్ల ద్వారా ఈ రోజు కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని దయచేసి మనమందరం మాట్లాడుకోవాలి. ఒక రాష్ట్రం విడిపోయిన తరువాత, రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి, ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేయడానికి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం 7 మిషన్ల ద్వారా గానీ, 5 గ్రిడ్ల ద్వారా గానీ, 5 క్యాంపెయిన్ల ద్వారా గానీ పని చేస్తున్నటువంటి విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించిన విషయాన్ని గమనించాలి. ఒక కుటుంబ వికాసం గానీ, సమాజ వికాసం గానీ చేయాలనే ఉద్దేశంతో దాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాల్ని తెలియజేయడం జరిగిందనే విషయాన్ని కూడా సవినయంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్కడో ఉన్నటువంటి పట్టిసీమని అపర భగీరధుడిలాగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రికార్డు సమయంలో పూర్తి చేసిన విషయాన్ని చూస్తే, 3000 టిఎంసిల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతుంటే ఆ విషయాన్ని గమనించి పోలవరం డ్యాం కట్టడానికి కొంత ఆలస్యమవుతుందనే విషయాన్ని గమనించి పోలవరం కుడి కాలువ ద్వారా, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా పరివాహక ప్రాంతానికి తీసుకువచ్చిన విషయం, దాన్ని రికార్డు సమయంలో పూర్తి చేసిన విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గవర్నర్ గారి ప్రసంగంలో చాలా చక్కగా చెప్పిన విషయాన్ని సవినయంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా నదుల అనుసంధానంతోపాటు 2018 నాటికి పోలవరం డ్యాం నిర్మాణాన్ని పూర్తిచేయించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని చాలా మంది మాట్లాడుతున్నారు. వాళ్లేమో మేము మంజూరు చేశాము, ఇప్పుడొచ్చింది కాదు, అప్పుడొచ్చింది కాదని అంటున్నారు. వాళ్లు చేసుండొచ్చు. కానీ, ఈ కార్యక్రమాలను పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు సోమవారాన్ని పోలవారంగా మార్చి, ప్రతి సోమవారం సచివాలయంలో ఉన్నా, మరెక్కడున్నా కూర్చుని పోలవరం డ్యాంని పూర్తి చేయాలన్న సత్సంకల్పంతో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని సభ ముందు సవినయంగా తెలియజేసుకుంటున్నాను. సాగునీటి రంగాన్ని అన్ని విధాలా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా రెండంకెల అభివృద్ధి విషయం గురించి మాట్లాడితే దానిక్కూడా వేరేవిధంగా మాట్లాడటం జరిగింది. ఈ రెండంకెల అభివృద్ధి గురించి మనమేదో అక్కడ మ్యానిపులేట్ చేసి రికార్డు సృష్టించిన విషయంగా లేదు. ఇది భారత ప్రభుత్వం కావొచ్చు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్నటువంటి చాలా మంది మేధావులు కావొచ్చు, అందరూ కూడా జరుగుతున్న అభివృద్ధి గురించి చెబుతున్న విషయాల్ని చూస్తే, 2015-2016లో 10.99 శాతం ఉంటే, 2016-2017కి ఇప్పటివరకు 12.22 శాతానికి అభివృద్ధి రేటు చేరిన విషయాన్ని కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో తెలియజేశారు. వ్యవసాయ రంగానికి కూడా సముచిత ప్రాధాన్యమిస్తూ ఈ రోజు వ్యవసాయదారునికి కూడా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ఆ రోజు రాయలసీమలో వర్షాలు లేకుండాపోయిన పరిస్థితుల్లో రెయిన్‌గన్స్ అనే ఒక కార్యక్రమాన్ని తీసుకువచ్చి, ఒకవైపు రైతుల పంటలు ఎండిపోతుంటే అలా ఎండిపోకుండా ఆ రెయిన్ గన్స్ ద్వారా బ్రతికించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని దయచేసి మనమందరం కూడా ఇక్కడ మాట్లాడుకోవాలి. ఒకవేళ ఆ కార్యక్రమాన్ని ప్రారంభించే విషయంలో కొద్దిగా ఆలస్యమై ఉండవచ్చు. దానికి కారణమేమంటే – ఆ కాంట్రాక్టులు ఇవ్వకూడదని కొంతమంది మహానుభావులు అడ్డుపడ్డారు కాబట్టి ఆ 10, 15 రోజులు లేటయ్యిందే తప్ప, రికార్డు సమయంలో 15 రోజుల ముందే రెయిన్‌గన్స్ పెట్టినట్లయితే ఇంకా వృద్ధి రేటు పెరిగే అవకాశముండేది. ఆ విధంగా వ్యవసాయంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, రుణమాఫీ విషయంలో కూడా రైతుల కొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విషయాల్ని గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, భారతదేశంలో మత్స్య పరిశ్రమలో రొయ్యల పెంపకంలో 70 పర్సంట్ వాటా మన రాష్ట్రం నుండే ఉంది. ఆక్వా హబ్‌గా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తీర్చిదిద్దిన విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. అదేవిధంగా విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా 4.6 లక్షల కోట్ల విలువైన 328 ప్రతిపాదనలు రాగా, 48 శాతం లక్ష్య సాధన రేటుని సాధించిన విషయాన్ని కూడా ఈ సందర్భంలో గవర్నర్ గారి ప్రసంగంలో తెలియజేసిన విషయాన్ని సవినయంగా తెలియజేస్తున్నాను. 2017, జనవరిలో రెండవసారి జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 665 ఎంఓయుల ద్వారా, 22.34 లక్షల మందికి ఉపాధి కల్పించే విధంగా 10.54 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చిన విషయాన్ని ఈ సందర్భంలో నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

మ.3.40

ఈ మూడు సంవత్సరాలల్లో సులభతర వాణిజ్య రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్న విషయం వాస్తవమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. రిజర్వ్ బ్యాంక్ గణాంకాలలో మొదటి స్థానం, స్టేట్ ఆఫ్ ద ఇయర్ మన రాష్ట్రానికే రావడం ఈ ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఒకవైపు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తూ, మరొక వైపు పారిశ్రామిక రంగంలో చొరవ చూపించి నిరుద్యోగులెవరైతే ఉంటారో వారికి అన్ని అవకాశాలతో ఉద్యోగ కల్పన చేస్తున్నారని సవినయంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే విషయంలో ఒకవైపు తిరుపతి, విజయవాడ మరోవైపు విశాఖపట్టణం, కర్నూలు, రాజమండ్రి నగరాలను హెరిటేజ్ సెంటర్లుగా తీర్చిదిద్దే విషయంలో, శ్రీకాళహస్తి, శ్రీశైలం, తిరుపతి, కడప దర్గా, మహానంది, అన్నవరం, సింహాచలం పుణ్యక్షేత్రాలను కూడా అభివృద్ధి చేసే దిశలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెడుతున్నది.

విద్యుత్ సరఫరా విషయమై 24/7 అనేది వాస్తవమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎందుకంటే, గతంలో ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. గతంలో 9,7,5 చివరికి 3 గంటలు కూడా కరెంటు రానటువంటి పరిస్థితి ఉంటే, కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు ఈనాడు 24/7 అంటూ గృహ అవసరాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును, 7 గంటలు వ్యవసాయానికి తప్పనిసరిగా విద్యుత్తును అందచేస్తున్న విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

విద్యకు సంబంధించి మంచి విజ్ఞానాన్ని అందించేందుకు గాను డిజిటల్ క్లాస్‌రూమ్స్, బయో మెట్రిక్ అటెండెన్స్, ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తూ, బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారు. తిరుపతిలో 104వ భారత సైన్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. తిరుపతి మహానగరంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినప్పుడు, తిరుపతికి విచ్చేసిన ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మంత్రులు ప్రతి ఒక్కరూ పొగిడారు. ఆ విధంగా బ్రహ్మాండమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రాన్ని పురోగమింప చేస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదని నేను మనవిచేస్తున్నాను. ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, యువతకు నైపుణ్యం పెంచే విషయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈనాడు నిరుద్యోగ యువతకు అన్ని రంగాలలోనూ ప్రోత్సాహం కల్పిస్తూ ప్రస్తుతమున్న పోటీ రంగంలో వారు ముందుకు వెళ్లడానికి మరియు అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఈ ప్రభుత్వం దోహదపడుతున్నదని నేను తెలియచేస్తున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపినటువంటి అంశాలలో దాదాపు 90 శాతం హామీలను నెరవేర్చారు, నిరుద్యోగ భృతి మాత్రమే మిగిలింది. దానిని కూడా పూర్తి చేయాలనే ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతున్నదని గవర్నరు గారి ప్రసంగంలో తెలియచేశారు.

వైద్యం రంగంలో గతంలో కంటే భిన్నంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ వైద్య సేవ, చంద్రన్న సంచార చికిత్స కింద గ్రామ స్థాయిలో సంచార వైద్య కేంద్రాలలో ఆరోగ్య సేవలు, ఆరోగ్య రక్ష, బసవతారకం మదర్ కిట్స్, ఎన్‌టిఆర్ బేబీ కిట్స్, ముఖ్యమంత్రి పట్టణ వైద్య కేంద్రాలు అనేటటువంటి వినూత్న పథకాలను చేస్తూ, రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రివర్గం కృషి చేస్తున్నది. గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం కల్పించేందుకు ప్రభుత్వం రూ.6,000లు అందచేస్తున్నది.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అద్భుతంగా నిర్మించాలని, 192 రోజులలో సచివాలయాన్ని, శాసన సభ, శాసన పరిషత్తు సమావేశ మందిరాలను నిర్మించడమే కాకుండా, రాజధాని నగరంలో తొమ్మిది థీమ్ ఆధారిత నగరాలను ప్రతిపాదించింది. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెడుతున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు చేయాలనే సంకల్పంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతున్నదని సవినయంగా మనవిచేస్తున్నాను.

84 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.8,400 కోట్లు మూలధన సహాయం చేసినటువంటి విషయాన్ని కూడా ఈ సందర్భంలో గుర్తుకు తెస్తూ రూ.4,972 కోట్లు విడుదల చేయడమైనది, ఇంకా రూ.10,200కోట్లు ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెడుతున్నారని నేను తెలియచేస్తున్నాను.

ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు చేయూతనివ్వడమే కాకుండా, ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇచ్చే విషయంలో గానీ, హజ్ భవన్‌లు, క్రిస్టియన్ భవన్‌లు నిర్మించే విషయంలో గానీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం ఉపాధి కల్పన, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా చేస్తున్నారు.

అధ్యక్షా, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కేటగిరీ నిధుల ద్వారా గతంలో కూడా అనేక కార్యక్రమాలు చేశారు. అయితే, అప్పుడు ఏం చేశారో తెలియని పరిస్థితి ఉండేది. ఈనాడు గ్రామ స్థాయిలో చంద్రన్న బాట పేరుతో 9,900 కి.మీ. సి.సి. రోడ్లు వేయడమైనదని సవినయంగా మనవిచేస్తున్నాను. పంట సంజీవని క్రింద ఉపాధి హామీ పథకం ద్వారా 2.50 లక్షల పంట కుంటలను గ్రామాలలో నిర్మించడం జరిగింది. దేవుని దయవల్ల వర్షాలు పడితే ఈ కుంటలలో వర్షం నీరు చేరి ఎక్కువగా నిల్వ ఉండే పరిస్థితి నెలకొని రైతులకు మరింత మేలు జరిగే అవకాశముంటుందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈ విధంగా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ, 2017-18 సంవత్సరానికి వెయ్యి కిలోమీటర్ల సింగిల్ లైన్ రోడ్లను డబుల్‌లైన్ రోడ్లుగా చేయాలని నిర్ణయించడమే కాకుండా, 372 కి.మీ. పైబడిన రోడ్లని 4 లైన్లుగా, డ్యూయల్ క్యారేజ్‌వేలుగా వెడల్పు చేయాలని నిర్ణయించడమే కాకుండా కడప, కర్నూలు, బెంగుళూరును అనుసంధానిస్తూ అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే కార్యక్రమాన్ని కూడా చేపడుతూ ముందుకు వెళుతున్న సంగతిని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నటువంటి అన్ని అంశాలను అమలు చేస్తూ, 175 అసెంబ్లీ స్థానాలను, 225 అసెంబ్లీ స్థానాలకు పెంచే విషయంలో కూడా కేంద్రప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఏది ఏమైనప్పటికీ, ఎవరు ఏమనుకున్నప్పటికీ, ప్రతిపక్షాలవారు రకరకాలుగా మాట్లాడినప్పటికీ రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తున్నదని నేను మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా నాకు ఒక విషయం గుర్తుకు వస్తున్నది. దుర్యోధనుడిని, ధర్మరాజుని రాజ్యం ఏ విధంగా ఉన్నదో చూసి చెప్పమన్నారట. ముందుగా దుర్యోధనుడు రాజ్యంలో ధర్మమే కనబడలేదు అంతా అధర్మమే ఉన్నది అని అన్నాడట. ధర్మరాజు చూసి వచ్చి ధర్మం నాలుగు పాదాలతో నడుస్తున్నది అని చెప్పాడట. దయచేసి ఈ విషయాన్ని గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని సవినయంగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు భారతదేశంలోని ప్రజలందరికీ దిక్సూచిగా మన రాష్ట్రం వైపు అందరూ చూసే విధంగా మన ముఖ్యమంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలు ఉన్నాయని నేను మనవిచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయని గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది. చెప్పింది చేస్తున్నాం, చేసింది చెబుతున్నాం తప్ప వేరే విషయాలు కాదని మనవిచేస్తూ, గవర్నర్ గారి ప్రసంగం దిక్సూచిలా రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉందని తెలియచేసుకుంటూ, గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ రోజు నూతన శాసనపరిషత్తు సభలో మొదటిసారిగా ప్రసంగించే అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంత చక్కటి భవనాన్ని నిర్మించి చంద్రబాబుగారి పరిపాలనపై ప్రజలలో ఏదైతే నమ్మకం ఉన్నదో మరోసారి దానిని నిలబెట్టుకున్నారని నేను భావిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు తలుచుకుంటే అనతికాలంలో చేసి తీరతారని శాసనసభ, శాసన పరిషత్తు భవన నిర్మాణం, అలాగే సచివాలయ భవన నిర్మాణం వారి సమర్థతకు తార్కాణంగా నిలచిపోతాయని నేను మనవిచేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగం ప్రజాహిత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అద్దం పట్టే విధంగా ఉన్నదని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. గత రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ పని తీరును బేరీజు వేస్తూ భవిష్యత్తులో ప్రభుత్వం ఏం చేయబోతోందనేది ఆ విధానంలో స్పష్టంగా గవర్నరు గారి ప్రసంగంలో నివేదించడం జరిగింది. సమర్థవంతమైన పరిపాలనా విధానంతో ప్రభుత్వం సాధించిన సత్ఫలితాలను ప్రజలకు వివరించడమే కాకుండా, సాధించవలసిన లక్ష్యాలను గుర్తు చేస్తూ ప్రభుత్వ అధికారులను అదే విధంగా ప్రజా ప్రతినిధులను ఉత్తేజ పరచే విధంగా, నిర్దుష్ట కార్యక్రమాలను సాధించే దిశలో ఈ ప్రభుత్వం ఉన్నదని గవర్నరు గారు తమ ప్రసంగంలో ప్రస్తావించారు. గత రెండున్నర సంవత్సరాలుగా సాధించిన ప్రగతి చంద్రబాబు నాయుడు గారికే సాధ్యం.

రాష్ట్ర విభజనానంతరం కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో సరైన ఆర్థిక వనరులు లేవు, కూర్చోవడానికి కార్యాలయాలు లేవు, పరిపాలన చేసే అవకాశాలు లేవు, ప్రజలందరూ ఇక్కడ ఉంటే, హైదరాబాదు నుండి పరిపాలన చేయడం సరైనది కాదని భావించారు. గత రెండు సంవత్సరాలుగా మనం ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

మ3.50

రాష్ట్రంలో అధికారం చేపట్టక ముందే శ్రీ చంద్రబాబునాయుడు గారు తన సత్తాను, తన సమర్థతను, తన దూరదృష్టిని ఈ రాష్ట్రప్రజల కోసం వినియోగించారు. పోలవరం ప్రాజెక్టు కోసం మనం ఎన్నో కలలు కంటూ వచ్చాము. పోలవరం ప్రాజెక్టు విషయంలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. వారు కేంద్రంలో మరియు రాష్ట్రంలో కూడా గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కుడి కాలువ, ఎడమ కాలువ లాంటివి త్రవ్వి కేవలం డబ్బు సంపాదించుకోవడానికి మాత్రమే ప్రయత్నించారు తప్ప కనీసం చివరి రెండు సంవత్సరాల్లో కూడా పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల విషయంలో ఉన్న అడ్డంకులను కూడా తీర్చడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. కేవలం మట్టి పనిచేసి గట్టి పని వదలిపెట్టి నిధులను స్వాహా చేసుకోవడానికి మాత్రమే పోలవరం ప్రాజెక్టును ఒక అవకాశంగా వాడుకున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. పోలవరం ముంపు మండలాలను కేంద్రం ఆంధ్ర ప్రాంతంలో కలిపితే తప్ప నేను ప్రమాణస్వీకారం చేయనని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చెప్పడం వల్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు వెంటనే క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించి ముంపు మండలాలను ఆంధ్ర ప్రాంతంలో కలిపి పోలవరం ప్రాజెక్టును సాధించడంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు అత్యంత కీలకమైన పాత్రను పోషించారు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పట్టుదలను కూడా ఈ సందర్భంగా మనమంతా గుర్తుంచుకోవాలి.

అధ్యక్షా, గతంలో కరెంటు అప్పుడప్పుడు వచ్చేది. దానివల్ల ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థులు చదువుకోవడానికి ఎంతో ఇబ్బంది పడేవారు. కరెంటు లేక పంపుసెట్లు పనిచేయకపోవడం వల్ల వ్యవసాయదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. చేతివృత్తుల ద్వారా జీవితం గడిపేవారు కూడా కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి వల్ల చాలా ఇబ్బందులను ఎదుర్కొనేవారు. అటువంటి పరిస్థితుల్లో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే కేంద్రంతో మాట్లాడి సంవత్సరంలో 365 రోజులూ కరెంటు ఉండే విధంగా కృషి చేయడం జరిగింది.

అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా. అక్కడ గతంలో నీటికోసం కటకటలాడే పరిస్థితి ఉండేది. గతంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాల పాటు అధికారంలో ఉండగా రైతులెవరూ నీటికోసం ఎటువంటి ఇబ్బందులు పడకుండా ధైర్యంగా

వ్యవసాయం చేసుకున్నారు. కానీ, ఈ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల్లో రెండు సార్లు క్రాప్ హాలిడే ప్రకటించడం జరిగింది. చరిత్రలో ఎన్నడూ ఈ విధంగా లేదు. ఒకసారి ప్రభుత్వం క్రాప్ హాలిడేను ప్రకటించగా, రెండవసారి పశ్చిమగోదావరి జిల్లాలోని రైతులు ప్రభుత్వం నీటిని అందించడంలో సహకరించడం లేదని, అప్పుల్లో ఉన్న మేము వ్యవసాయం చేయలేమని రైతులే స్వయంగా క్రాప్ హాలిడేను ప్రకటించుకున్నారంటే ఎటువంటి దుష్టమైన పరిపాలనను కాంగ్రెస్‌పార్టీ గత పది సంవత్సరాలపాటు చేసిందో మనమంతా గుర్తుచేసుకోవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గత మూడు సంవత్సరాల నుంచి శ్రీ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత వర్షాలు పడినా, పడకపోయినా, అవసరానికి నీరు దొరికినా, దొరకకపోయినా రైతాంగానికి ఆఖరి నీటిచుక్క వరకూ ప్రతి ఎకరానికి కూడా సరఫరా చేయడం జరిగింది. గతంలో పశ్చిమగోదావరి జిల్లాలో ఎకరానికి 45 బస్తాలు పండితే నేడు ఎకరానికి 50 బస్తాల ధాన్యం పండించే పరిస్థితి వచ్చిందంటే, నేడు సమర్థవంతంగా నీటిని సరఫరా చేయడం వల్లనే జరిగింది. నేడు రాష్ట్రంలో వ్యవసాయపరంగా 14 శాతం వృ ద్ధి ఉందంటే శ్రీ చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి వల్లనే సాధించగలిగామనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాయలసీమ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని ఏర్పాటుచేయడం కోసం మన ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తే, ఈ వై.యస్.ఆర్. పార్టీ వారు మీకు రావలసిన నీటిని కృష్ణా మరియు గుంటూరు జిల్లాలకు తరలిస్తున్నారని పశ్చిమగోదావరి మరియు తూర్పుగోదావరి జిల్లాల్లోని రైతులను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. ప్రభుత్వం కేవలం వట్టిమాటలు మాత్రమే చెబుతున్నదని, మీకు ఆ నీళ్లు రావని కృష్ణా మరియు గుంటూరు జిల్లా వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం రాయలసీమ ప్రాంతానికి కూడా నీరు సరఫరా చేయలేదని ఆ ప్రాంత రైతులను కూడా వారు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కానీ, దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నదుల అనుసంధానం కార్యక్రమానికి నాంది పలికి గోదావరి జలాలను కృష్ణా జలాల్లో కలిపి ఆ రకంగా 14 లక్షల ఎకరాలకు నీరందించి కృష్ణా మరియు గుంటూరు జిల్లాల్లో ఉన్న వ్యవసాయదారులకు సహకారం అందించడం కోసం ఆయన చేసిన కృషిని మనమంతా తప్పకుండా కొనియాడాలని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, పోలవరం కుడికాలువ, తోటపల్లి రిజర్వాయరు, గండికోట ప్రాజెక్టులు పూర్తిచేయడమే కాకుండా భవిష్యత్తులో పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను, తెలుగు గంగ, వెలుగోడు, హంద్రీనీవా మరియు గాలేరు నగరి ప్రాజెక్టులను పూర్తిచేయాలనే సత్సంకల్పంతో ఈనాడు ప్రభుత్వం ఉన్నదనే విషయాన్ని గవర్నరు గారు స్పష్టం చేసిన విషయాన్ని కూడా ప్రజలు గమనించవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, కరవు గురించి సభలో చర్చించడం లేదు, ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కరవును పట్టించుకోవడం లేదని కొంతమంది సభ్యులు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కరవు వచ్చినపుడు పట్టించుకోవడం కాదు, కరవు వచ్చినా, రాకపోయినా వ్యవసాయం మరియు త్రాగునీరు కోసం రైతులు మరియు ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొనకుండా నేడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం ద్వారా అనేక కరవు నివారణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఆయన చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రతిపక్షాల దృష్టిలో లేకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నీరు - చెట్టు కార్యక్రమం గానీ, నీరు - ప్రగతి కార్యక్రమం గానీ, పంట సంజీవని పథకం గానీ, పంట రక్షణ కోసం రెయిన్ గన్స్ పథకం మొదలైనవన్నీ వర్షాకాలం రాకమునుపే ఎండాకాలంలో కేంద్రప్రభుత్వ సహకారంతో నరేగా ద్వారా వచ్చే నిధులను విస్తారంగా రైతులకు అందించే విధంగా ఆ ప్రాంతంలో ఉన్న వారికి పని కల్పిస్తూ, వర్షాలు వచ్చినపుడు అక్కడున్న చెరువులు, కుంటలు నిండడం గానీ, భూగర్భజలాలు పెరిగే విధంగా ఈనాడు శ్రీ చంద్రబాబునాయుడు గారు దూరదృష్టితో వ్యవహరిస్తున్నారనే విషయాన్ని ప్రతిపక్షాలు కూడా అర్థం చేసుకోవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మొన్ననే ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో కూడా రైతులకు రుణమాఫీ చేస్తామనే వాగ్దానం చేసి ఆ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ ఘనవిజయం సాధించడం జరిగింది. రైతులకు ఇచ్చిన హామీని తు.చ. తప్పకుండా అమలు చేస్తూ వారికి రుణమాఫీ చేస్తోన్న ఘనత కూడా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారికే దక్కింది. ఆ రకంగా రూ. 11 వేలకోట్లు 55 లక్షలమంది రైతులకు, రూ. 365 కోట్లు మెట్ట ప్రాంతంలో ఉన్న 2.25 లక్షలమంది రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా శ్రీ చంద్రబాబునాయుడు గారు ఆదుకుంటే, ఈనాడు రైతాంగం గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌లో కూడా 3వ విడత రుణమాఫీ కింద రూ. 3,500 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు రావడం లేదని అంటున్నారు. రైతులకు విద్యుత్, వ్యవసాయం కోసం నీరు మరియు ప్రజలకు పుష్కలంగా త్రాగునీరు అందించడమే కాకుండా యువతకు ఉపాధి కల్పించడం కోసం శ్రీ చంద్రబాబునాయుడు గారు చేస్తున్న కృషి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేసి ఉండరు. గతంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు 1998 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా హైదరాబాదులో కూడా పరిస్థితి ఈ రకంగానే ఉండేది. ఆయన చొరవతో ముందుచూపుతో Information Technology భవిష్యత్తులో చాలా బాగుంటుందనే ఉద్దేశ్యంతో, అనేకమందికి ఉపాధి దొరుకుతుందనే ఉద్దేశ్యంతో దేశవిదేశాల్లో అనేక మందిని స్వయంగా కలిసి అనేక ప్రముఖ ఐ.టి. కంపెనీలను హైదరాబాదుకు తీసుకువచ్చిన ఘనత, సైబరాబాద్‌ను ఏర్పాటుచేసిన ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికే దక్కుతుందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మంచి పరిశ్రమలు రావాలని, నిరుద్యోగులకు మంచి ఉపాధి అవకాశాలు రావాలని, ఎక్కడ ఏ వనరులు దొరుకుతాయో ఆ వనరులను వినియోగించుకుని అక్కడ ప్రజల ఆదాయం పెరిగే విధంగా ఈనాడు ఆయన చొరవను చూపించే విషయాన్ని కూడా మనం గమనించవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. గతంలో ఐదారు సంవత్సరాల క్రితం డి.ఎస్.సి. పరీక్షను నిర్వహించారు. మొన్ననే పదివేల టీచర్ పోస్టులను భర్తీచేయడానికి డి.ఎస్.సి. పరీక్షను నిర్వహించడమే కాకుండా, ఈమధ్యనే 7,000 పోలీసు ఉద్యోగాలను భర్తీచేసే కార్యక్రమం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా సుమారు 2,000 నుంచి3,000 ఉద్యోగాలను భర్తీచేసే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అంతేగాక, విశాఖపట్నంలో రెండు సార్లు అంతర్జాతీయ సమ్మిట్‌లు జరిగాయి. సుమారు 3,000 ప్రయివేటు మరియు కార్పోరేట్ సంస్థలు రాష్ట్రప్రభుత్వంతో ఎంవోయులు కుదుర్చుకుని, సుమారు రూ.4.65 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చే అవకాశం ఏర్పడింది. దానిలో 48 శాతం కంపెనీలు గ్రౌండ్ అయ్యే అవకాశముందని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

మ.4.00

ఇటువంటి సమ్మిట్‌లు గుజరాత్‌లో జరిగితే 25 శాతం మాత్రమే గ్రౌండ్ అయ్యాయి. కానీ ఈనాడు చంద్రబాబునాయుడుగారి చొరవ మూలంగా, అధికారులు వెంటపడిన కారణంగా పరిశ్రమలు పెట్టేవారికి స్థలం, నీళ్ళు, కరెంటు ఇలా ఏం కావాలన్నా ఇస్తామని, పరిశ్రమలు, యూనిట్లు పెట్టమని చెప్పడం మూలంగా మనవద్ద జరిగిన పారిశ్రామిక సమ్మిట్‌లో 48 శాతం పరిశ్రమల్ని సాధించుకున్న ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిది. మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో జరిగిన సమ్మిట్ వల్ల, ఈరోజు పరిశ్రమలు స్థాపితమయ్యే పరిస్థితి వచ్చింది.

ఇటీవల జరిగిన సమ్మిట్‌లో రూ.10.54లక్షల వేల కోట్ల రూపాయలు పెట్టుబడిరాగా, సుమారుగా 25లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. విద్యుత్‌శాఖ సమర్థవంతమైన పనితీరువల్ల ఈరోజు అయిదు అవార్డులు వచ్చాయి. తక్కువ నీటితో ఎక్కువ సాగుబడి సాధించినందుకు మొట్టమొదటిసారిగా ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కు జాతీయ అవార్డు వచ్చిందంటే చంద్రబాబునాయుడుగారి సమర్థవంతమైన పరిపాలనకు ఇది తార్కాణమనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీద్వారా సభలో తెలియజేస్తున్నాను. అనేక అవార్డులు వచ్చాయి. ఇవన్నీకూడా మనం అడిగితే వచ్చినవి కాదు. ఫలితాలు సాధించినదాన్నిబట్టి జాతీయస్థాయిలో అవార్డులు ఇచ్చారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా మనం గమనించాల్సిన అవసరముంది.

అంతేగాకుండా చంద్రబాబునాయుడుగారు గతంలో తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసినప్పుడు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆనాడు కేవలం అక్కడక్కడ ఇంజనీరింగ్ కళాశాలలుండేవి. చెన్నైకానీ, బెంగుళూరుకు కానీ వెళ్ళి చదువుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు ప్రతి పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల పెట్టడమే కాకుండా సాధ్యమైనంతవరకూ ప్రతీజిల్లాలో కూడా మెడికల్ కళాశాలలు, పాఠశాలలు వచ్చేవిధంగా విద్యను యువతకు అందుబాటులో పెట్టిన ఘనత చంద్రబాబునాయుడుగారు తీసుకున్న నిర్ణయాలవల్లనే సాధ్యమైంది.

2019 సంవత్సరంనాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడానికి ఈనాడు సాంకేతికతను వినియోగించి డిజిటల్ క్లాసులద్వారా విద్యనభ్యసించే విధంగా బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వడంద్వారా, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందచేసి, ఆన్‌లైన్‌లో కోర్సులు చెప్పే విధానానికి నాందిపలికే విధంగా ఆయన ఆలోచన చేస్తున్నారనే విషయం ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరముంది. గ్రామాల్లో రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు, కళాశాలలు ఉండడం వల్ల చదువుకోవడానికి అవకాశం తక్కువగా ఉంటుంది కాబట్టి, వారికి సైకిళ్ళు ఇచ్చి బాలికలను ప్రోత్సహిస్తున్న విధానాన్ని కూడా ఈనాడు మనం గమనించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కేంద్రప్రభుత్వంలో ఈనాడు మనం భాగస్వాములుగా ఉండడంవల్ల రాష్ట్రం విడిపోయిన తరువాత అనేకరకాలుగా మనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. వెంకయ్యానాయుడుగారు ఎన్నో విధాలుగా సహకరిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి పట్టణాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేసుకోవడానికి అన్ని రకాలుగా దోహదం చేయడమే గాకుండా, విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు ఏర్పాటు చేసుకోవడం, ఈనాడు హైదరాబాద్ కంటే ధీటుగా బ్రహ్మాండమైన ఒక మహానగరాన్ని నిర్మించుకోవడానికి చంద్రబాబునాయుడుగారు ప్రతిచోటా అన్ని రంగాల్లో కూడా మనం ముందుకుపోయే విధంగా ఆలోచన చేస్తున్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరముంది.

అంతేగాకుండా, ఎన్.టి.ఆర్ రూరల్ హౌసింగ్ద్వారా 10లక్షల ఇళ్ళు కట్టించాలని చంద్రబాబునాయుడుగారు ఆలోచన చేస్తున్నారు. ఆరకంగా పక్కా ఇళ్ళు, అనువైన ఇళ్ళు సౌకర్యవంతంగా కట్టాలని ప్రణాళిక చేస్తున్నారు. గతంలో ఇంటి నిర్మాణానికి 75,000/- రూపాయలు ఇచ్చేవారు. అవి సరిపోయేవి కావు. ఇంకొక 75,000/- రూపాయలు అప్పులుచేసి ఇళ్ళు కట్టుకుని, ఆ అప్పులు తీరలేని పరిస్థితిలో ఇళ్ళు అమ్ముకునే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం రెండున్నర, మూడు లక్షలు ఆర్థిక సహాయం చేయడమే గాకుండా రూ.1.5లక్షలు సబ్సిడీ ఇచ్చి వారిని ఆదుకుని వారి సొంత ఇంటి కలను తీర్చడానికి ముందుకు పోతున్న విషయాన్ని ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరముంది.

భారతదేశంలో ఎక్కడాలేనివిధంగా చంద్రబాబునాయుడుగారు పాదయాత్ర చేసేటప్పుడు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు వచ్చి మాకు ఎలాంటి ఆధారం లేదు. మమ్మల్ని ఎవరూ చూడడంలేదు, పట్టించుకోవడంలేదు. మేము చాలా బాధల్లో ఉన్నామని చెప్పుకుంటే ఆయన మనసు కరిగి వారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఏ రాష్ట్రమూ ఇవ్వని విధంగా వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షను, వృద్ధాప్య పెన్షన్లు కానీ, గీత కార్మికులు, చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.6,000కోట్లు పెన్షన్లు ఇచ్చిన ఘనత, రూ.1000 నుండి రూ.1500 వరకూ పెన్షన్లు ఇచ్చే ఘనత చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానికే దక్కింది. ఆయన మానవతావాదిగా నిలిచి ఇటువంటి సహకారం అందచేస్తున్నారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరముంది.

ఈనాడు పేదవారు పండుగ చేసుకోలేని పరిస్థితి ఉంటే వారికి కూడా సంక్రాంతి కానుక, రంజాన్ కానుక, క్రిస్మస్ కానుక ఇచ్చి ఆదుకుంటున్నారు. ఆకస్మికంగా చనిపోయిన సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం చంద్రన్నబీమా పథకం ద్వారా రూ.5.00లక్షలు, వికలాంగులైతే రూ.3.00లక్షలు, సాధారణ మరణానికి రూ.30,000 ఇవ్వడం జరుగుతోంది. ఇది చాలా ఉదారమైన నిర్ణయం. పేద, మధ్యతరగతివారి కుటుంబ పెద్ద చనిపోతే వారి పిల్లలు రోడ్డుమీద పడకుండా ఉండడానికి ఇది చక్కటి ఉదారమైన పథకమని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ పథకం రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టిలు, మైనారిటీలు, ప్రత్యేకంగా పేద ప్రజలున్న కాపులకోసం, బ్రాహ్మణులకోసం కూడా ఈనాడు చంద్రబాబునాయుడుగారు అనేక కార్యక్రమాలు చేపట్టి ఇతోధికంగా సహాయమందిస్తున్నారు. గతంలో 23 జిల్లాలకు కలిపి మైనారిటీలకోసం 150, 200కోట్ల రూపాయలు ఇచ్చేవారు. ఈనాడు 13 జిల్లాల మైనారిటీలకు కలిపి రూ.350కోట్ల వరకు ఇచ్చారు. ఇది జనాభాతో కాకుండా పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆ పేదరికాన్ని రూపుమాపడానికి చంద్రబాబునాయుడుగారు తీసుకున్న విధానమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR CHAIRMAN: Please conclude.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్: అంతేగాకుండా మహిళలకు కూడా కానుక ఇచ్చారు. ఈనాడు వారికి రూ.10,000 వరకు ఋణాలు మాఫీ చేయడం జరిగింది. చంద్రబాబునాయుడుగారి పాలనలో ఎక్కడా కూడా అతిగా ప్రవర్తించే విధానం, చట్టాన్ని వ్యతిరేకించే విధానం, చట్టాన్ని అతిక్రమించే విధానం, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పద్ధతి లేదు. ఆనాడు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఈనాడు చంద్రబాబునాయుడుగారు తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసినప్పుడు ఎక్కడా కూడా శాంతి భద్రతలకు విఘాతం లేకుండా పరిపాలన సాగించారు. 13 జిల్లాలతో స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఈ నవ్యాంధ్రప్రదేశ్లో రాజకీయ సుస్థిరత, పరిపాలన సుస్థిరత ఉంటుంది. సమర్థవంతమైన పరిపాలన ఉంటుంది. ఎవరైనా సరే ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పెట్టుకోవచ్చు. వ్యాపారం చేసుకోవచ్చు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం భాగస్వామ్యం కావచ్చు. అదేవిధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధానాలు ఎవరుచేసినా వారిని చట్టబద్ధంగా

ఉక్కుపాదాలతో అణిచి సుస్థిరమైన, సమర్థవంతమైన విధానంతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపే వ్యక్తిగా చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కృషికి మనమందరమూ కూడా సహకరించాలి. ఆయనకు దేవుడు ఆరోగ్యం, ఆయుష్షు ఇవ్వాలని కోరుకుంటూ ఈ కొత్త సభలో మాట్లాడే అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.10

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, ఈ నూతన శాసనమండలి సభలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం నాకు కలుగజేసినందుకు మొట్టమొదటగా మీకు నమస్కరిస్తున్నాను. అధ్యక్షా, ఒక ఇంటి పెద్దగాని, రాష్ట్రనాయకుడు గాని, దేశ నాయకుడు గాని చేపట్టే కార్యక్రమం గాని, ఆ యొక్క కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, ఆ యొక్క రాష్ట్ర పురోభివృద్ధితో అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా, దేశం ముందంజ వేయాలన్నా ఆ నాయకుడు చేపట్టే విధానం మీద, ఆయన యొక్క మనస్తత్వం మీద ఆధారపడి ఉంటుందని మనందరికి తెలిసిన విషయమే. ఈ రోజు రాష్ట్ర విభజన జరిగిన తరువాత...........

మిస్టర్ ఛైర్మన్: ముఖ్యమంత్రిగారు ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తారు.

**పోలవరం నీటి పారుదల ప్రాజెక్టుకు 100% నిధులు మరియు ప్రత్యేక హోదా ప్రతిపత్తి ప్రయోజనాలతో సమానమైన లబ్ధి చేకూర్చే ప్రత్యేక ఆర్థిక సాయం ఆమోదిస్తూ కేంద్రమంత్రి మండలి నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి ప్రకటన (16-03-2017)**

1. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపైనే ఆధారపడటం, రాజధాని నగరం లేకపోవడం, పట్టణీకరణ లేకపోవడం, నదీజలాల పంపిణీలో వివాదాలు, విద్యుత్ రంగంలో రుణభారం, తీవ్ర ఆర్థిక లోటు, అరకొర మౌలిక వసతులు, పరిశ్రమలు, విద్యా వసతుల లేమి, చట్టంలోని షెడ్యూల్ 9 మరియు 10 సంస్థల విభజనలో జాప్యం, ఆస్తులు, అప్పుల పంపిణీలో అసమానతలు, ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపు తదితర అంశాలతో సతమతమవుతోంది. దాంతో పాటు కొత్త రాష్ట్రం తరచుగా కరువు, తుఫానులను ఎదుర్కొంటోంది.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014 లో పొందుపరిచిన చర్యలు నిర్దిష్టంగా లేవు మరియు వాటి అమలుకు నిర్దిష్ఠ కాలపరిమితి కూడా లేదు. 7 ముంపు మండలాలను కలపకుండా మరియు కేంద్ర ఆర్థిక సాయం లేకుండా పోలవరం ప్రాజెక్టు సాధ్యం కాదు. కేంద్రం ప్రతిపాదించిన విద్యాసంస్థల స్థాపనకు కార్యాచరణ ప్రణాళికలు ప్రతిపాదించలేదు. తీవ్ర నిధుల కొరత వల్ల రాష్ట్ర ప్రభుత్వం కష్టాలను ఎదుర్కొన్నది. ప్రధాన అంశాలు....

i) ప్రత్యేక హోదా ప్రతిపత్తి
ii) 2014-15 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లోటు భర్తీకి నిధులు
iii) పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా
iv) కొత్త రాజధాని నగరం 'అమరావతి' నిర్మాణానికి ఆర్థిక సాయం
v) పారిశ్రామిక అభివృద్ధికి రాయితీలు, ప్రోత్సాహకాలు
vi) రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి (స్పెషల్ డెవలప్ మెంట్ అసిస్టెన్స్) ఆర్థికసాయం
vii) చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10 లోని కంపెనీలు, కార్పొరేషన్ లు, ఇతర సంస్థలకు సంబంధించిన అంశాలు
viii) షెడ్యూల్ 13లో %--% రాష్ట్ర ఆర్థిక ప్రగతికి పెట్టుబడులు మరియు విశాఖపట్టణం రైల్వే జోన్
ix) కృష్ణా, గోదావరి రివర్ బోర్డు మేనేజ్ మెంట్స్ ఏర్పాటు
x) నియోజక వర్గాల పునర్విభజన

3. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవ కారణంగా 7 ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసేందుకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మొట్టమొదటి కేంద్ర కేబినెట్ సమావేశం ఆర్డినెన్స్ ను జారీ చేయించింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర కృషి వల్ల పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కారమయ్యాయి. ఆర్థిక లోటు భర్తీకి కేంద్రం సాయం, కేంద్రీయ విద్యాసంస్థల

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొదటిసారిగా కొత్త కౌన్సిల్‌కు వచ్చాను. ప్రారంభం రోజున వచ్చి ఈ సీట్‌లో కూర్చున్నాను. సీటు కూడా కంఫర్టబుల్‌గా ఉంది. మీ సీటు కూడా హుందాగా ఉంది. హౌస్‌కూడా హైదరాబాద్‌లో ఉన్న హౌస్‌తో పోలిస్తే చాలా తేడా ఉంది. ఇక్కడ చాలా ప్రశాంతంగా, విశాలంగా ఉంది. ఇక్కడ మరియు అసెంబ్లీలో కూడా ప్రతిపక్షం వారికి మీరు అందుబాటులో లేరు. ఏదిఏమైనా ఇదొక చరిత్ర. నేను మామూలుగా గవర్నర్ గారి అడ్రస్‌మీద రిప్లై మొదటిసారిగా మాట్లాడాలి అనుకున్నాను. కానీ ఈరోజు అనుకోని విధంగా మొన్నే గవర్నర్ గారి అడ్రస్‌లో చెప్పాము. ఒకటి పోలవరం ప్రాజెక్టు, రెండవది స్పెషల్ స్టేటస్‌కు సమానమైన స్పెషల్ అసిస్టెన్స్ ఏదైతే ఉందో దానిని సాధిస్తామని కూడా చెప్పాము. ఏది ఏమైనా ఈ కౌన్సిల్ చూస్తుంటే చరిత్ర గుర్తుకు వస్తోంది. 2,200ల సంవత్సరాల క్రితం శాతవాహనులు ఈ ప్రాంతంలోనే మొత్తం భారతదేశమే కాకుండా విదేశాలలో కొన్ని ప్రాంతాలను పాలించారు. ఆ తరువాత కొన్ని ఒడిదుడుకులు వచ్చాయి. కొన్ని రోజులు మద్రాసు, కర్నూలు, తరువాత

హైదరాబాదు. మరలా ప్రస్తుతం ఇక్కడకు(అమరావతి) వచ్చాము. గవర్నర్ గారి అడ్రస్ మీద మాట్లాడేటప్పుడు విజన్ చెబుతాను అధ్యక్షా. ఈ రోజు ప్రత్యేకంగా మీరు చూస్తే కేంద్ర ప్రభుత్వం నిన్న క్యాబినెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు వందశాతం నిధులు ఇస్తామని చెప్పడం, మరోప్రక్క ప్రత్యేక హోదా ఏదైతే ఉందో దానికి సమానంగా స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామని చెప్పడం, ఈ రెండింటికీ చట్టబద్ధమైన శాంక్టిటి ఉండాలి. రాబోయే రోజులలో వెతుక్కునే పనిలేకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం లీగల్ శాంక్టిటి ఇవ్వమని చెప్పాము. కేంద్ర కాబినెట్ నరేంద్రమోదీ గారి నాయకత్వంలో అంగీకరించే పరిస్థితి వచ్చింది. అయితే ఈ సమయంలో ఒక్కసారి మన కష్టాలను గుర్తుంచుకుని ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందనేది మనం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విభజనకు హేతుబద్ధత లేదు. చాలామంది పోరాడారు. కొంతమంది పోరాడారు కాని ఆరోజు ఆ పార్టీలో ఉండి సరిగ్గా చేయలేకపోయారు. వాళ్లమాట కూడా వినే పరిస్థితి లేకుండా పోయింది. ఏది ఏమైనా అన్యాయం అయితే జరిగింది సార్. రాజధాని లేదు. మరోప్రక్క చూస్తే మనది వ్యవసాయ రాష్ట్రం. ఎక్కడైతే అర్బన్ ఏరియా ఎక్కువ ఉంటే అక్కడ సర్వీసెస్ ఎక్కువగా ఉంటాయి. ఎక్కడ సర్వీసెస్ ఉంటే అక్కడి నుండే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరోప్రక్క మీరు చూస్తే గోదావరి, కృష్ణా రివర్ బోర్డులు ఏర్పాటు వేసుకోవడం, అక్కడ కూడా వీలైనంతవరకూ చిన్న చిన్న గొడవలు ఉన్నా మనం వాటిని ఏవిధంగా పరిష్కారం చేయాలో చేసుకుంటూ పోతున్నాము. ఆ రోజు డెఫిసిట్ ఫైనాన్స్ రూ.16,000 కోట్లు ఆ ఒక్క సంవత్సరానికే ఉంది. 14వ ఫైనాన్స్ కమిషన్ వారు ఇచ్చిన అవార్డు ప్రకారం 15వ ఫైనాన్స్ కమిషన్ మొదట్లో కూడా లోటు ఉంటుంది, అన్ని రాష్ట్రాలలో బ్యాలెన్స్ అవుతుంది కాని ఆంధ్రప్రదేశ్‌లో లోటు ఉంటుందని వాళ్లు చెప్పడం జరిగింది. మరో ప్రక్క చూస్తే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా సరిగ్గా లేకుండా పోవడం, ఎక్కడికక్కడ పరిశ్రమలు, విద్యాసంస్థలు లేకుండా పోవడం, అసెట్స్ అండ్ లయబిలిటీస్ విషయానికి వస్తే 60 సంవత్సరాలుగా హైదరాబాదులో ఉన్నాం, అక్కడ ఉన్న 10వ షెడ్యూల్‌లో ఉండే ప్రభుత్వ సంస్థల విభజన ఇంకా పరిష్కారం కాకుండా పోవడం వల్ల ఒకట్రెండు విషయాలలో కోర్టుకు కూడా పోయాము. అవికూడా పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రీఆర్గనైజేషన్‌లో పొందుపరచిన అంశాల గురించి ఇటీవల కేబినెట్ సబ్‌కమిటీ గాని, తెలంగాణ సబ్‌కమిటీ గాని కూర్చుని మాట్లాడుకున్నారు. వీటన్నింటినీ పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరోప్రక్క చూస్తే ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో కచ్చితంగా ఇంత సమయంలోపు సంస్థలను ఏర్పాటు చేయాలని ఎక్కడా లేదు. చాలావరకు ఇంతకు ముందు విభజన చేపట్టిన రాష్ట్రాల్లో కూడా అదే మాట పెట్టారు. దానివల్ల సెంట్రల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్ని సంవత్సరాలలో ఎస్టాబ్లిష్ చేయాలని లేదు. పోలవరం కూడా ఇన్ని సంవత్సరాల లోపల పూర్తి చేయాలని లేదు. ఒకప్రక్క రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు ఇప్పటిలోగా పరిష్కారం అవుతాయని లేదు. మరోప్రక్క చూస్తే మనం హైదరాబాదులో 10సంవత్సరాలు ఉండొచ్చని చెప్పారు. పది సంవత్సరాలు అక్కడే ఉంటే ఇక్కడ అభివృద్ధి ఎలా ఉంటుంది? ఇక్కడి ప్రజలలో విశ్వాసం ఎలా ఉంటుంది? ఇవి ప్రక్కప్రక్కనే ఉండే రాష్ట్రాలు కాదు. పంజాబ్, హర్యానా ప్రక్క ప్రక్కనే ఉండే రాష్ట్రాలు. మధ్యలో చండీఘర్ ఉంటుంది. మిగిలిన రాష్ట్రాల వాళ్లు వాళ్లకి ఇష్టమై విడిపోయారు. మనం మాత్రం బలవంతంగా రావాల్సి వచ్చింది. దానికి కారణం 60 సంవత్సరాలుగా చాలామంది హైదరాబాదుతో అనుబంధం పెంచుకోవడం, అక్కడే సొంత ఇళ్లు, పిల్లలు చదువుకోవడం, వాళ్ల శ్రమ అంతా కూడా అక్కడే వెచ్చించి అక్కడే స్థిరపడటం ఇలాంటివి చాలా ఉన్నాయి. అదేవిధంగా ఇలాంటి సమస్యలున్నప్పుడు దీనిపైన ఈరోజు ఇక్కడ చాలామంది ఉన్నారు. ఆ విషయం కూడా చూడాలి. యాక్ట్‌లో పెట్టినవి కొన్ని, యాక్ట్‌లో పెట్టినవి కాకుండా పార్లమెంట్‌లో ఆరోజు హామీ ఇచ్చిన స్పెషల్ స్టేటస్ అంశం కూడా ఉంది. అదే విధంగా సెక్షన్ 9,10, 13 క్రింద ఉన్న అన్ని సంస్థలకు సంబంధించినవి సెటిల్ చేసుకోవాల్సినవి ఉన్నాయి. కమిషన్లు వేసి సెటిల్ చేయడం వంటివన్నీ ఉన్నాయి. అందుకే ఆ రోజు మీరు చూస్తే దూరదృష్టితో ఆలోచించి చూస్తే ఈరోజున మనకు అన్యాయం జరిగింది, మళ్లీ ఈ రాష్ట్రం రికవరీ కావాలంటే కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. ఎన్డీఏ ప్రభుత్వం

నరేంద్రమోదీ గారి పేరుని అప్పటికే ప్రతిపాదించారు. అందుకే నేను కూడా ఆలోచించి, ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలి, తెలుగుదేశం, బిజెపి కలిసి పోటీ చేయాలని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రీ ఎలక్షన్స్‌లోనే పొత్తు పెట్టుకున్నాము.

సా.4.20

ఆ రోజున ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు ఆయన కూడా పొత్తు పెట్టుకోవడానికి కమిట్ కావడం, రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, తప్పకుండా శ్రద్ధ పెట్టి, అన్ని విషయాలలో తగిన జాగ్రత్త తీసుకుని చేస్తామని వారు చెప్పడం జరిగింది. ఆ తరువాత నేను ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా చాలా సార్లు ప్రధానమంత్రి గారిని, కేంద్ర ఆర్థికమంత్రిగారిని, హోం మంత్రిగారిని కలిశాను. ప్రధానమంత్రిగారిని పదిసార్లు, ఆర్థిక శాఖా మంత్రిగారిని, 18సార్లు కలవడం జరిగింది. సుమారు 13, 14 సార్లు హోం శాఖ మంత్రిగారిని, సుమారు 56 మంది మంత్రులను 56 సార్లు కలిసి,రాష్ట్ర విభజనే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక విషయాలు అందరితో మాట్లాడాను. కొన్ని కొన్ని పనులు అయ్యాయి, కొన్ని కొన్ని పనులు కాలేదు. అందుకని నేను ప్రధానమంత్రిగారిని కలిసి మా పరిస్థితి చాలా సీరియస్‌గా ఉంది, ప్రజలు కూడా ఇబ్బందుల్లో ఉన్నారు, వాళ్లు దెబ్బతిన్నారని చెప్పాను.

అధ్యక్షా, మీకు ఒక ఐడియా ఉండే ఉంటుంది, ఎలక్షన్ కంటే ముందు ఎనిమిది శ్వేతపత్రాలు విడుదల చేశాను. ఏ ఏ యాంగిల్‌లో అన్యాయం జరుగుతుందో ఇప్పుడు చెప్పినట్లు కాకుండా, ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క సంవత్సరం కరవు అయినా, తుఫానైనా వస్తుంది, అది ఇంకా అదనంగా మనకు భారం. మనకుండే ఇలాంటి ఇబ్బందులు, యాక్ట్‌లో పెట్టిన ప్రొవిజన్‌లు అన్నీ కూడా తెలియజేస్తూ ఆ 8 శ్వేతపత్రాలు విడుదల చేశాను. ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులని కూర్చోబెట్టి ఆమోదయోగ్యంగా సమాన న్యాయం చేయండి అని వారితో చెప్పి నేను అన్ని విధాలా ప్రయత్నం చేశాను. కానీ, కాలేదు. తరువాత కూడా మళ్లీ ఒకసారి ప్రధానమంత్రిగారిని కలిసి డీటైల్డ్‌గా మెమోరాండమ్‌లో ఉన్న ఈ జస్టిఫికేషన్లు, ఆర్థికమంత్రిగారికి చెప్పిన విషయాలు అన్నీ ఆయనకు చెప్పాను. అది విన్న తరువాత ఆయన దాన్ని నీతి ఆయోగ్‌కు రిఫర్ చేశారు. నీతి ఆయోగ్ కూడా పరిశీలించి కొన్ని కొన్ని రికమెండేషన్లు చేసింది. అవి చూస్తే, నాబార్డు ద్వారా పోలవరానికి నూరుశాతం గ్రాంటు ఇచ్చిందంటే, అది నీతి ఆయోగ్ చేసిన రికమెండేషనే. వారు మరికొన్ని కూడా రికమెండ్ చేసి పంపించారు.

అధ్యక్షా, ఆ తరువాత కొన్ని రోజులలో సమస్య నాకు పరిష్కారం రాకపోతే, క్రిందటి అసెంబ్లీ రోజే రాత్రి 11 గంటలకు ఆర్థికమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది అయిన తరువాతే ఆరోజు అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ కూడా నేను సమాధానం చెప్పాల్సి ఉన్నది. కౌన్సిల్‌లోకి వచ్చి సమాధానం చెప్పినపుడు, నేను ఒక విషయం చెప్పాను. దానిని ఇక్కడుండే మేధావులు చదువుకునే ఉంటారు. నేను అప్పుడు ఒక మాట చెప్పాను. ప్రత్యేకహోదాలో ఉండే ప్రతి ఒక్కటీ తు.చ. తప్పకుండా సమానంగా కేంద్రప్రభుత్వం వారు ప్రత్యేక ప్యాకేజీలో ఇస్తానన్నారని చెప్పాను. కానీ, ప్రత్యేకహోదా ద్వారానే అవి కావాలని ఇప్పుడు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. అది కరెక్టు కాదు. అదే మాదిరిగా ఇప్పటినుండి రాబోయే రోజులలో ఏ రాష్ట్రానికి కూడా ప్రత్యేకహోదా అనేది ఉండదు. ఏ రాష్ట్రాన్ని ఏవిధంగా కాపాడుకోవాలనేది ఆర్థిక శాఖే చూసుకుంటుంది. వాళ్లకి అవార్డు కూడా వచ్చింది. ప్రత్యేక హోదా ఉండదని వారంటున్నారు కాబట్టి, ఇలాంటి ప్రత్యేకమైన పరిస్థితుల్లో మన రాష్ట్రానికి ప్రత్యేక సహాయం ద్వారా ప్రత్యేకహోదాలో వచ్చే బెనిఫిట్స్ అన్నీ ఇస్తున్నారు. దానిలో మీకు ఉన్న అబ్జెక్షన్స్ ఏమిటో నాకు చెప్పండి. ఇంకా ఆ జీఓలో లేనివి ఏమైనా ఉంటే చెప్పండి అవి

నేను నేర్చుకుని కేంద్రప్రభుత్వంతో ఫైట్ చేసి, గట్టిగా మాట్లాడి సాధించుకుందామని చెప్పాను. ఇంతవరకు కౌన్సిల్ వాళ్లు కానీ, బయటి వాళ్లు కానీ ఈ పాయింట్ ఉందని ఏమీ చెప్పలేకపోయారు. అంటే ప్రత్యేకహోదాలో ఇప్పుడు ఇచ్చినటువంటి స్పెషల్ అసిస్టెన్స్ ద్వారా వెళుతున్న విధంగా ఏకగ్రీవంగా ఏమీ చెప్పలేదని నేను అనుకుంటున్నాను. ఆరోజు కూడా అధ్యక్షా, నేను ఎందుకు ఒప్పుకున్నానంటే కేంద్రప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఏముందంటే......

"The 14th Finance Commission did not make any distinction between Special category and non-special Category States. The Government of India while assuring to extend all benefits that would accrue to the State under special category status through special assistance measure took the stand that "following the recommendations of the 14th Finance Commission, the class of special category states ceases to exist. However, the central government has agreed to give a special assistance measure for Government of Andhra Pradesh for five years, which would make up for the additional Central share the State might have received during these years i.e. 2015-16 to 2019-20 as envisaged in the then Prime Minister's statement dated 20.2.2014. This will be in the form of Central Government funding for externally aided projects for the State of Andhra Pradesh signed and disbursed during these years."

ఆ స్టేట్‌మెంట్ వారిచ్చిన తరువాత నిన్న క్యాబినెట్‌లో పెట్టి వాళ్లు ఫైనలైజ్ చేశారు. అందుకని కేంద్రంలో ఉండే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని, మంత్రులు ముఖ్యంగా ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ గారిని, మన రాష్ట్రం నుంచి ఉన్నటువంటి వెంకయ్య నాయుడుగారిని, ఉమాభారతిగారిని, నిర్మలా సీతారామన్‌గారిని, అశోక్‌గజపతి రాజుగారిని, వై.ఎస్.చౌదరిగారిని అభినందించడం కూడా మనందరి బాధ్యత.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

ఎందుకంటే మొన్నే చెప్పాను, ఈ రోజు ఒక రేర్ అకేషన్. పోలవరం మనకు ఒక కల. నేను ఆ విషయానికి కూడా వస్తాను. ప్రత్యేక హోదా అనేది ప్రతి ఒక్కరి మనోభావాలకు సంబంధించింది. మాకు అన్యాయం జరిగింది, ఇప్పుడు కూడా న్యాయం చేయకపోతే ఎప్పుడు చేస్తారు అని ప్రతి ఒక్కరిలో కూడా ఆవేదన, సెంటిమెంట్ ఉండే పరిస్థితి. అలాంటి పరిస్థితుల్లో ప్రత్యేకహోదాకి సమానంగా ప్యాకేజీ ఇస్తామన్నారు కాబట్టి నేను అంగీకరించడం జరిగింది. అందుకనే అధ్యక్షా, నేను ఈరోజు తీర్మానంద్వారా కేంద్రప్రభుత్వపు ప్రత్యేక సహాయానికి చట్టబద్ధత, పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపై, శాసనమండలి ద్వారా ధన్యవాద తీర్మానం పంపించాలని భావించాము.

మన రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక సహాయానికి చట్టబద్ధత కల్పిస్తూ మరియు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నూరు శాతం నిధులు సమకూరుస్తూ, నిన్న సాయంత్రం కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల శాసనమండలి హర్షాన్ని వ్యక్తం చేస్తోంది. కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున ప్రధాని నరేంద్రమోదీ గారికి మనఃపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియచేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ అరుణ్ జైట్లీ చూపిన చొరవకు ధన్యవాదములు తెలియజేస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు వంద శాతం నిధులు సమకూర్చే నిర్ణయానికి దోహదపడిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తోంది.

రాష్ట్ర అవసరాలను, రాష్ట్ర ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక సహాయానికి మంత్రిమండలి ఆమోదం పొందడంలో కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు గారు పోషించిన పాత్రకు రాష్ట్ర శాసనమండలి ధన్యవాదాలు తెలియచేస్తోంది. కేంద్ర మంత్రిమండలి ఈ నిర్ణయాలు తీసుకోవడానికి విశేష కృషి చేసిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి

రాజు, శ్రీమతి నిర్మలా సీతారామన్, శ్రీ వై.ఎస్.చౌదరిలకు రాష్ట్ర శాసనమండలి అభినందనలు తెలియజేస్తోంది.

14 వ ఆర్థిక సంఘం సిఫార్సుల తదనంతరం ప్రత్యేక హోదా రద్దయిన సందర్భంలో మన రాష్ట్రానికి గత సంవత్సరం సెప్టెంబరు నెల 7వ తేదీన ప్రత్యేక సహాయాన్ని ప్రకటించడం మనందరికీ తెలుసు. ప్రత్యేక హోదాతో ఒనగూరే ప్రయోజనాలకు సమానంగా అన్ని ప్రయోజనాలూ కలిగిస్తూ ప్రకటించిన ప్రత్యేక సహాయానికి చట్టబద్ధత కల్పించాలన్నది, సత్వరంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరగాలన్నది మన రాష్ట్ర ప్రభుత్వ అభిమతం, ప్రజల ఆకాంక్ష. అవి ఈరోజు నెరవేరాయి.

అశాస్త్రీయంగా జరిగిన రాష్ట్ర విభజన దుష్పరిణామాల పర్యవసానంగా ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి కేంద్రమంత్రి మండలి తీసుకున్న నిర్ణయం మనకి శక్తినిస్తుంది. అయినప్పటికీ, ఈ క్లిష్టపరిస్థితుల్లో కేంద్ర సహకారంతో, మన ప్రజల కష్టంతో, మనం నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి మనం నిరంతరం కృషి చేయాలి. ఈ లక్ష్యానికి మనం పునరంకితం కావాలని శాసనమండలి తీర్మానిస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

MR.CHAIRMAN: Let the House approve this. The Government Resolution is before this House. Now, the question is whether the resolution be adopted.

(PAUSE)

The Government Resolution is adopted unanimously.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది అయిన తరువాత మనకు రెండు విషయాలలో ఏం జరిగిందనే స్టేటస్ రిపోర్టు మనకందరికీ అవసరం. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014, సెక్షన్90 ప్రకారం కేంద్రప్రభుత్వం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది.

సా.4.30

దీనికి ఒక చరిత్ర కూడా ఉంది. అసలు ఇందులో ఏం జరిగింది? ఈ రాష్ట్రంలో ఏం జరిగింది? కేంద్రంలో ఏం జరిగిందనే విషయాలు ఒకసారి గౌరవసభ్యులకు తెలియచేయాలి. అసలు ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా నిర్ణయం చేయక మునుపే 2004-09 సంవత్సరాల మధ్యకాలంలో దాదాపు రూ.2,533కోట్లు ఖర్చు పెట్టారు. అదేమాదిరిగా 2009-14వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కోసం సుమారుగా రూ.2,924కోట్లు ఖర్చు పెట్టారు. అక్కడ నుంచి ఈ పోలవరం జాతీయ ప్రాజెక్టు అయిన తరువాత, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రూ.3,541కోట్లు ఖర్చు పెట్టాము. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.8,998కోట్ల వరకు ఖర్చు పెట్టాము.

అధ్యక్షా, అదే సమయంలో దీనియొక్క చరిత్ర కూడా గౌరవ సభ్యులందరికీ తెలియాలి. అసలు ఏం జరుగుతుందో ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయం. ఇది ఒక జీవనాడి. పోలవరం ప్రాజెక్టులో గోదావరి నదిలో దాదాపు 3,000 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి వెళుతున్నాయి. అయితే, మన దగ్గర డబ్బులు లేవు, కష్టాలలో ఉన్నామనే ఉద్దేశ్యంతో కేంద్రానికి చెప్పడం జరిగింది. ఆనాడు అంజయ్య గారు సి.ఎం.గా ఉన్న దగ్గర నుంచి జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారు 2004వ సంవత్సరంలో ఈ పనులను ప్రారంభించినప్పటికీ, జరిగిన అవకతవకలను ఒకసారి పరిశీలిస్తే ఈ ప్రాజెక్టును స్పిల్‌వే పనుల కోసం టెండర్లను పిలిచారు. అది పిలిచింది NIT No.41/2004-05, dated 28.12.2004. Works entrusted to Madhucon Cyno Hydro, Agreement value Rs.633.80 lakhs, value of work done Rs.109.55 lakhs. Work pre-close చేశారు అధ్యక్షా.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు తేదీ. 20-05-2009న రెండవసారి ముఖ్యమంత్రి అయిన తరువాత, దీనిని తేదీ.28-08-2009న ప్రీ-క్లోజ్ చేశారు. ఇక రెండవ వర్కుకు సంబంధించి చూస్తే, ఇది Earth-cum-Rock Fill Dam NIT No.7/2005-06, dated 10.12.2005, work entrusted to M/s CR 18G BSCPL JV Krishna & Company, agreement value: Rs.883.99 crores, value of work done: Rs.14.85 crores, work pre-closed on 28.08.2009. అక్కడ నుంచి టెండర్లు పిలిచారు. Combined work of spillway, earth-cum-rock fill dam, power house foundation, వీటన్నింటికి పిలిచారు. అది 2009, సెప్టెంబరు 2వ తారీఖున పిలిచారు. ఆ తరువాత టెండరుదార్లు ఎవరూ రాలేదు. ఆ రోజే డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు చనిపోయారు. ఆ తరువాత వీటన్నింటికీ కలిపి మళ్ళీ ఫ్రెష్ టెండర్లు పిలిచారు. IBM Value Rs.4,717 crores. Tender Notice 08-06-2011లో ఇచ్చారు. తేదీ.09-09-2011 నాటికి అంటే, last date receipt of tenders ఎవరూ ముందుకు రాలేదని దానిని క్యాన్సిల్ చేశారు. టెండర్లు వచ్చాయి కానీ, క్యాన్సిల్ చేశారు. వాటికి కారణాలు ఏవైనా కావచ్చు. మళ్ళా ఫ్రెష్ టెండర్లు పిలిచారు. టెండరు నోటీసు వచ్చి 16-04-2012లో పిలిచారు. Tender was accepted on 26.10.2012. అగ్రిమెంట్ తేదీ.02-03-2013లో చేశారు. అగ్రిమెంట్ విలువ రూ. 4,054కోట్లు. మైనస్ (-) 14 శాతం లెస్‌లో టెండరు వేశారు. Agency was Transstroy JSC Ec Ues JV. ఈ రెండూ ఉన్నాయి. అంటే, ఇక్కడ గౌరవ సభ్యులకు ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే - ఒక ప్రక్క 2004-09వ సంవత్సరంలో దాదాపు రూ.2,533కోట్లు, 2009-14వ సంవత్సరంలో రూ.2,924కోట్లు ఖర్చు పెట్టారు. దగ్గర దగ్గరగా ఐదు సంవత్సరాలలో తేదీ.28-08-09లో ఈ రెండు పనులను ప్రీక్లోజ్ చేసి, మళ్ళీ తేదీ.26-10-2012న కాంట్రాక్టు ఇచ్చారు. అంటే, మొత్తం అగ్రిమెంటు 02-03-2013న వచ్చింది. 2005-13కి, 2005-09కి చూస్తే దాదాపు నాలుగు సంవత్సరాలు ఆలస్యమైంది. ప్రీక్లోజ్ కారణాలు కావవి. ఫోర్సుడుగా క్లోజ్ చేయించారు. వాళ్ళని పిలిపించి మళ్ళీ చేయడానికి వీలులేదు. మీరు గమనించండి. ఇంక ఏమన్నా ఉంటే చేస్తామని చెప్పారు. అందువలన వాటిని క్లోజ్ చేసి, మళ్ళా కోర్టుకు పోయి, ఆర్బిట్రేషన్ క్లాజ్ క్రింద మళ్ళా గవర్నమెంటుకు వచ్చారు. మాకు అన్యాయం జరిగిందని, డబ్బులు ఇవ్వాలని, ఆ కంపెనీలు మన దగ్గరకు ఆర్బిట్రేషన్ క్లాజ్ ద్వారా కోర్టు డైరెక్షన్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఇది మొదటి ఫేజ్‌కి సంబంధించినది.

ఇక రెండవ ఫేజ్‌కి సంబంధించి చూస్తే, బైఫర్‌కేషన్ యాక్టులో పోలవరం ప్రాజెక్టుని పెట్టారు. దానిపైన మాట్లాడుతూ, ఆనాటి ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారు ఫిబ్రవరి 20, 2014వ తారీఖున 4, 5 పాయింట్లను ఎలాబరేట్ చేశారు. ఇది నాలుగవ పాయింటు. నాలుగవ అంశం క్రింద మాట్లాడుతూ - "Fourth, I would like to reassure Hon'ble Members that if any further amendments are needed to facilitate smooth and full rehabilitation & resettlement for the Polavaram Project, they will be given effect to at the earliest. Our Government will execute the Polavaram Project. Let there be no doubt about it." అని చెప్పి, క్యాబినెట్‌లో పెట్టి, దానిని పాస్ చేసే మునుపు కనుక మీరు చూసినట్లయితే - "While scrutinizing the section pertaining to the Polavaram Multi-Purpose National Project, it was felt that an amendment to the Section 3 of the Andhra Pradesh Reorganisation Act, 2014 was necessary if the Project was to be implemented expeditiously and to facilitate smooth and full rehabilitation, resettlement as well as ensure administrative contiguity. Consequently, a Note dated 1st March, 2014 was prepared for the approval of the Cabinet for bringing the amendment by issuing an Ordinance. The Cabinet in its meeting held on the 2nd March, 2014 declined the request for issuing the Ordinance and directed that an appropriate Bill will be introduced on the subject in the next Session of the Parliament." అంటే, అక్కడ ఆర్డినెన్స్ ఇష్యూ చేసి, ఆ ఆర్డినెన్స్ ద్వారా మనకు ఈ 7 మండలాలను ఇవ్వాలని ముందుగా ఆయన పార్లమెంటులో చాలా గట్టిగా చెప్పారు. మేము అన్నీ చేసేస్తాము, మీకేం భయం లేదు, ఏది కావాలంటే అది చేసేస్తామని అన్నారు. డిపార్టుమెంట్ ఏదైతే ఉందో, వాళ్ళు కేబినెట్‌కి ఒక నోట్ పెట్టారు. ఇది ఇవ్వకపోతే

కంటిన్యుటీ రాదు. Sub-merged areas రావు. అవి రానప్పుడు ఇవి రావు అంటే కాదు, పార్లమెంటుకు పొమ్మన్నారు. ఆ తరువాత ఎన్నికలు వచ్చాయి. అధ్యక్షా, మనమందరం ఒక విషయం గుర్తుపెట్టుకోవలసింది ఏమిటంటే – రెండు రాష్ట్రాలు ఏర్పడిన తరువాత, ఒకసారి పార్లమెంటుకు పోతే అసలు కేంద్రం యొక్క పరిమితులు తక్కువగా ఉంటాయి. వారికి అధికారం ఉండదు. అన్‌లెస్ పాస్ ఆన్ వే లో పాస్ చేస్తే తప్ప, లేకపోతే నెగెటివ్ చేస్తే, మళ్ళా వాళ్ళు పాజిటివ్ చేస్తే తప్ప వాళ్ళకు అధికారం లేదు. అలాంటి పరిస్థితులలో ఈ ప్రాజెక్టును పెండింగ్ పెట్టే పరిస్థితికి వచ్చారు. కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ గారు 26వ తారీఖున ప్రమాణ స్వీకారం చేసి, 27వ తారీఖున క్యాబినెట్ మీటింగ్ పెట్టారు. ఇక్కడ ఉండే సభ్యుల్లో చాలా మందికి ఐడియా ఉంది. ఎప్పుడూ కూడా ఫస్ట్ క్యాబినెట్ మీటింగ్ పెట్టేది పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ సమావేశాలకు పెట్టుకుని ముఖ్యమైన విషయాలు ఏమైనా ఉంటే మాట్లాడుకుంటారు. అలా పార్లమెంటు సమావేశాల కోసం మొదటగా క్యాబినెట్ సమావేశం పెట్టారు. మేము ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రి గారి ప్రమాణ స్వీకారం అవుతూనే శ్రీ వెంకయ్య నాయుడు గారికి, రాజ్‌నాథ్ సింగ్ గారికి చాలా స్పష్టంగా చెప్పింది ఏమిటంటే – మీరు ఈ 7 మండలాలను మాకు ఇవ్వకపోతే, ఈ రోజు 26వ తారీఖు. వచ్చేనెల 2వ తేదీన రెండు రాష్ట్రాలుగా విభజించబడతాయి. రెండు రాష్ట్రాలకు చట్టబద్ధత వస్తుంది. ఏ చిన్న పని చేయాలన్నా అసెంబ్లీలో పాస్ చేసిన తరువాత, మళ్ళీ కేంద్రానికి వచ్చి, పార్లమెంటుకు వచ్చిన తరువాత అవుతుంది. ఇప్పుడు కానీ, ఈ 7 మండలాలు రాకపోతే పోలవరం ఒక కల. పోలవరం రాకపోతే నేను ప్రమాణ స్వీకారం చేసి, నేను ముఖ్యమంత్రి అయ్యి కూడా వృథా. ఇప్పటికే చాలా అన్యాయం జరిగింది. ఇప్పటికే చాలా ఆవేదనగా ఉన్నాము. మీరు ఆ మండలాలను ఇవ్వనంటే మాత్రం నేను ప్రమాణ స్వీకారం చేయను. స్టేట్‌మెంట్ కంటిన్యూ కానివ్వండని చెప్పాను.

(గౌరవ సభ్యులు హర్షధ్వానాలు)

సా.4.40

రాజ్యాంగం ద్వారా మీకు రావలసినది వస్తుంది. ఫర్వాలేదు, అన్నప్పటికీ నేను ప్రమాణ స్వీకారం చేయనని చెప్పాను. I am very happy. ప్రధానమంత్రి గారు గానీ, మిగతా వాళ్లు గాని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఏం అంటారోనని ఆలోచించారు. ఎందుకంటే, నాలుగు రోజుల్లో పార్లమెంట్ ఉంది. కాబట్టి పోలవరం అంశాన్ని పార్లమెంట్‌లో పెట్టాలనే ఉద్దేశంతో ఆ విషయం తాలూకూ సీరియస్‌నెస్ కేంద్రమంత్రులకు చెప్పడం జరిగింది. రెండవ తారీఖున రెండు రాష్ట్రాలుగా వస్తాయి, అంతలోపల పార్లమెంట్ సమావేశాలు వస్తాయి, అప్పుడు కాకపోతే ఇది మళ్లీ పెద్ద సమస్య అయి కూర్చుంటుంది, కాబట్టి మీరు ఒప్పుకోవాలంటే First ordinance NDA Government యొక్క మెట్టమొదటి బిజినెస్ ఏమిటంటే ఈ 7 మండలాలకు సంబంధించినది. ఆ తరువాత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అపోజ్ చేసింది. అఫ్‌కోర్సు ఆ పొజిషన్‌లో ఉంటే, ఎవరైనా ఆ పనే చేస్తారు. ఆ విధంగా ఈ రోజు ఏడు మండలాలు వచ్చాయి కాబట్టి పోలవరం ప్రాజెక్టును సాధించుకోవడానికి వీలైంది తప్ప, ఆరోజున కనుక పోలవరానికి ఈ ఏడు మండలాలు రాకపోయి ఉంటే, పోలవరం ప్రాజెక్ట్ శాశ్వతంగా కలగానే మిగిలిపోయేది. ఎందుకంటే అంత పెద్ద ఎత్తున మనం డబ్బులు పెట్టలేము, అనుమతులు కూడా రావు. ఒక పక్క ఛత్తీస్‌ఘడ్, మరొక ప్రక్క ఒరిస్సా రాష్ట్రాల వాళ్ళు ఫైట్ చేస్తున్నారు. అలాంటి సమయంలో చాలా సమస్యలు వచ్చేవి. దానిని ఆ రోజున క్లియర్ చేశారు.

అధ్యక్షా, ఆ తరువాత, నేను చాలాసార్లు ఢిల్లీకి వెళ్లానని గౌరవ సభ్యులకు చెప్పాను. 30.09.2016వ తేదీన ఈ ప్రాజెక్టుకి 01-04-2014వ సంవత్సరం నుండి ఉన్న ఇరిగేషన్ కాంపోనెంట్‌కి 100 శాతం మేర కేంద్ర ప్రభుత్వమే నాబార్డు ద్వారా నిధులు ఇప్పిస్తామని నిర్ణయం చేయడమనేది ఒక పెద్ద

మార్పు. అందువల్ల మనకు డబ్బులు, నిధుల కొరత పోయింది. మామూలుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కూడా చాలా ప్రాధాన్యతలు ఉంటాయి. ఇది చాలా చిన్న ప్రాజెక్ట్ రు.50, 60 కోట్లు కాదు. అలాంటి ప్రాజెక్ట్ మనకు కావలసినప్పుడు కూడా చాలా డబ్బులు కావాలి. Rehabilitation, Land Acquisition Act, 2013వ సంవత్సరంలో ఉన్న చట్టం ప్రకారం జరగాలి. గిరిజనులు ఉన్నారు. వారికి భూములను ఇవ్వాలి. మరొక ప్రక్కన మైనర్స్‌కి గాని, మేజర్స్‌కి గానీ అందరికీ రిహాబిలిటేషన్ ప్యాకేజి ఇవ్వాలి. ఇవన్నీ కూడా చూసుకున్న తరువాత పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు అవుతున్నాయి. మనం కూడా చేయలేని పని. అలాంటిది ఈనాడు సమయానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నాబార్డు ద్వారా కొన్ని ప్రాజెక్టులకు ఫైనాన్స్ ఇవ్వాలని చెప్పి ఒక నిర్ణయం తీసుకొన్నారు. ఇది కూడా మొదటిసారి జరిగింది. దానికి దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలను మొబిలైజ్ చేసి దాదాపు 98 ప్రాజెక్టులు పెట్టారు. అందులో మన ప్రాజెక్టు లేదు. మన ప్రాజెక్ట్‌కు స్పెషల్‌గా పెట్టి అన్ని ప్రాజెక్టుల కంటే పెద్ద ప్రాజెక్ట్ ఏదంటే అది పోలవరం ప్రాజెక్టే అధ్యక్షా.

అధ్యక్షా, అక్కడి నుంచి మనకు ఒక రియాలిటీ వచ్చింది. ఇక రెండవ అంశాన్ని పరిశీలిస్తే, ఇక్కడ చాలా మంది పెద్దలు ఉన్నారు. వారు పదేపదే మాట్లాడుతున్నారు. ఈ సభలో ఒక నాయకుడు మాట్లాడుతూ, పార్లమెంట్‌లో, క్యాబినెట్‌లో ఆమోదం అయిపోయింది, చట్టం అయిపోయింది, ఇంక మీరు ఏం చేశారని అన్నారు. ఆ రోజు కనుక ఆ పార్టీ వారు చేసి ఉంటే, ఇంక ఈ సమస్యలే లేవు, మేము అడగవలసిన పని లేదు. అవన్నీ కూడా జరిగాయి. ఇక నేను చూసిన రెండవ అంశం ఏమిటంటే – కొంతమంది పనికట్టుకొని అడుగుతున్నారు. పోలవరం ప్రాజెక్టు మీరే ఎందుకు తీసుకోవాలి? రాష్ట్రం ఎందుకు తీసుకోవాలి? కేంద్ర ప్రభుత్వానికి వదిలి పెట్టవచ్చు కద అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. దీనిలో రెండు విషయాల మీద క్లారిటీ ఉండాలి. నేను పోలవరం ప్రాజెక్ట్‌ని టైంబౌండ్ ప్రోగ్రాం ప్రకారం పూర్తి చేయమన్నాను. నీతి ఆయోగ్ రిపోర్టు ఇచ్చినప్పుడు ఒక మాట రాశారు అధ్యక్షా. ఆ విషయమే The Ministry of Finance, Department of Expenditure addressing the Secretary, Water Resources stated that "In view of the recommendations of the Vice Chairman NITI AYOG and it will be appropriate for the State of Andhra Pradesh to execute this project as it is an important project that the State Government is keen to complete it at the earliest. The Government of India has agreed to the State's request for the execution of the project by the State Government on behalf of the Government of India. అని వాళ్లు రికమండ్ చేసిన తరువాత, ఆ ప్రాజెక్ట్‌ని ఎగ్జిక్యూట్ చేయమని మనకు ఇచ్చారు.

ఇక రెండవ అంశాన్ని కనుక పరిశీలించినట్లయితే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫండింగ్ చేస్తున్న నేషనల్ ప్రాజెక్టులు దాదాపు 16 వరకూ ఉన్నాయి. వీటికి 30, 40, 70 శాతం చొప్పున అంటే 70 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తే, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఇటీవలి కాలంలో వీటిపైన 40-60 శాతానికి సంబంధించి చర్చ జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 60 శాతం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఇవ్వాలని అన్నారు. అటువంటి సందర్భంలో ఈ పోలవరం ప్రాజెక్టును మనకు పంపించారు. అది ఒకదారి. మరొకటి దీనికి డబ్బులు ఉన్నాయి. ఇక మూడవ అంశం 16 ప్రాజెక్టులని మీరందరూ అనుకుంటున్నారు. జాతీయ ప్రాజెక్టులన్నింటికి సంబంధించిన అధికారి ఢిల్లీలో ఉంటారు. ఇక్కడ ప్రాజెక్టులకు సంబంధించి కొంతమంది ఉంటారు. 16 ప్రాజెక్టుల్లో ఒకటైన అస్సాంలోని కుల్సీ డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20,500 హెక్టార్లకు నీళ్ళు వస్తాయి. దాదాపు 50,000 మెగావాట్ల విద్యుత్తు వస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టుకు దాదాపు రూ.950 కోట్లు ఖర్చు పెట్టారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో Noa-Dihing Dam Project 3,605 హెక్టార్లు. ఇది దాదాపు 71 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఒక్క పైసా కూడా ఇప్పటివరకూ ఖర్చు పెట్టలేదు. Upper Siang Project ఇది ఇండైరెక్టు ప్రాజెక్టు. దాదాపు 9,500 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనికి కూడా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. Flood

moderanization. హిమాచల్‌ప్రదేశ్‌లో Renuka Dam Project. ఇది త్రాగునీటికి సంబంధించిన ప్రాజెక్టు, దీని నుండి 40 మెగావాట్ల విద్యుత్తు వస్తుంది. దాదాపు రూ.456 కోట్లు ఖర్చు పెట్టారు. అది కూడా one time special grant. అలాగే, Gyspa HE Project దాదాపు 50,000 హెక్టార్లకు 300 మెగావాట్ల విద్యుత్తు వస్తుంది. దానికి కూడా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో Kishau Multipurpose project ద్వారా దాదాపు 97,000 హెక్టార్లకు నీరు అందుతుంది. రూ.650 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వస్తుంది. దానికి కూడా ఒక్క పైసా ఖర్చు కాలేదు. జమ్ము అండ్ కాశ్మీర్‌లో Ujh Multipurpose Project 32,000 ఎకరాలు, 212 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. Bursar HE Project ద్వారా లక్ష ఎకరాలకు పరోక్షంగా నీరు అందుతుంది. దాదాపు 1200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. దానికి కూడా ఒక్క రూపాయి ఖర్చు కాలేదు.

మహారాష్ట్ర Gosikhurd Irrigation Project 2,50,000 ఎకరాలకు నీరందిస్తుంది. మూడు మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఇప్పటివరకూ దాదాపు రూ.2,900 కోట్లు ఖర్చు పెట్టారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో Ken Betwa Link Project Phase-I 6,35,000 ఎకరాలు, 78 మెగావాట్లు, ఇంతవరకు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. పంజాబ్‌లో Shahpurkandi Dam project 37,000 acres. 168 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. దానికి రూ.26 కోట్లు ఖర్చు పెట్టారు. అలాగే, పంజాబ్‌లో 2nd Ravi, Beas Link Project water harnessing flowing across border. దీనికి కూడా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. ఉత్తరప్రదేశ్‌లో Saryu Nahar Pariyojana 14.04 మెగావాట్ల పవర్ వస్తుంది. component దీనికి కూడా దాదాపు రూ.1150 కోట్లు ఖర్చు పెట్టారు. ఉత్తరాఖండ్‌లో Lakhwar Multipurpose project ద్వారా 33,580 హెక్టార్లకు నీరందుతుంది. 300 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతుంది. దీనికి కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. వెస్ట్ బెంగాల్‌లో Teesta Barrage Project రూ. 9,23,000లు హెక్టార్లకు నీరందుతుంది. దాదాపు వెయ్యి మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతుంది. దాదాపు రూ.179 కోట్లు ఖర్చు పెట్టారు. మన పోలవరం ద్వారా 2,91,000 హెక్టారులకు నీరు అందించి, 940 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసి 23.41 టిఎంసిల నీటిని విశాఖపట్టణానికి త్రాగునీటి సరఫరా కోసం వినియోగిస్తాము. Diversion to Krishna 85 టిఎంసిల నీరు.

అధ్యక్షా, ఇక్కడ ఎందుకు ఈ మాట చెప్పానంటే, నేను కూడా ఈ ప్రాజెక్టును వాళ్ళకే వదిలిపెట్టినట్లయితే, ఇది ఒక చరిత్రగా మిగిలిపోయేది. నేను ఆ రోజున కేంద్రాన్ని అడిగింది, ఎట్టి పరిస్థితులలో టైం చెప్పండి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని చెప్పినప్పుడు నీతి-ఆయోగ్ ముందుకు వచ్చి, కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఉపయోగపడే ప్రాజెక్టు, కేంద్రప్రభుత్వం చేయలేరు కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు అప్పచెప్పడం కరక్టు అనే ఉద్దేశ్యంతో, వారు రికమెండ్ చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిగినప్పుడు తప్పనిసరిగా తీసుకుంటాము, తప్పనిసరిగా దీనిని పూర్తిచేయవలసిన బాధ్యత ఉందని, మేము తీసుకుంటామని చెప్పి అప్పుడు నేను ముందుకు వచ్చాను. ఈరోజున నేను గర్వంగా ఫీలవుతున్నాను. ఆ రోజున నేను ఆ నిర్ణయం తీసుకోవడం వలన చాలా గర్వంగా ఫీలవుతున్నాను.

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా ఆ రోజున నేను భయపడినట్లయితే ఏమయ్యేది. ఈ రోజున దగ్గర దగ్గరగా 14 సార్లు ప్రాజెక్టు సైట్‌కి వెళ్ళి పరిశీలించాను. 18 వర్చ్యువల్ ఇన్‌స్పెక్షన్స్ చేశాను. ఇంకొక ప్రక్క కూడా ఈ ప్రాజెక్టును చూసినప్పుడు ఇప్పటివరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన డబ్బులు దాదాపు రూ.1981కోట్లు నాబార్డు ద్వారా ఇప్పించారు. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టు పైన రూ.8,999కోట్లు ఖర్చు పెట్టాము. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత, దాదాపు రూ.3,350కోట్లు

ఖర్చు అయింది. ఇంతవరకూ వాళ్ళు రూ.2,916 కోట్లు ఇచ్చారు. ఇంకా రూ.533కోట్లు మనకు రావాలి. అంటే ఆ డబ్బులను ప్రస్తుతం మనం ఖర్చు పెట్టాము, రీ-యింబర్స్‌మెంట్ ద్వారా అవి మనకు వస్తాయి.

సా.4.50

2010-11వ సంవత్సరపు రేట్ల ప్రకారం ఈ ప్రాజెక్టు కాస్ట్ రూ.16,110కోట్లు. దానిలో సుమారుగా రూ.4,000 కోట్లు పవర్ ప్రాజెక్టుకు పోతుంది. దానిని మనమే చేసుకుంటున్నాము. మిగిలిన రూ.12,000 కోట్లు ఈ ప్రాజెక్టులో ఉంది. ఇప్పటికే 8,999కోట్లు ఖర్చుపెట్టాము. మిగిలిన డబ్బులు రూ.12,000 కోట్లలో రూ.3,000 కోట్లు మనం డ్రా చేయాల్సిన అవసరం ఉంది. తరువాత దీనిని రివైజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇంకొక ప్రక్క ఈ ప్రాజెక్టును చూస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి. తేది.1.4.2014 న ఉన్న రేట్ల ప్రకారం ఏవైతే రేట్లు పెరిగాయో దాని ప్రకారం ఎస్.ఎస్.ఆర్స్ తయారు చేస్తారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని సోమవారం పేరును మార్చుకున్నాను. ఎందుకంటే సీరియస్‌నెస్ రావాలని పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకూ సోమవారాన్ని పోలవారం గానే నేను పరిగణిస్తాను.

( సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టును ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాను. నేను మొన్న భూమా నాగిరెడ్డిగారు చనిపోయినప్పుడు కూడా ఉదయం పోలవరం ప్రాజెక్టును రివ్యూ చేసి, virtual inspection చేసిన తరువాతనే వారి అంత్యక్రియలకు వెళ్లాను. That is my commitment of the project. మొత్తం అన్ని కాంపోనెంట్లలో 41 పనులను పూర్తిచేశాము. నేడు లేటెస్ట్ టెక్నికల్ కాంపిటెన్స్ ఉన్న మంచి కంపెనీలను తీసుకువచ్చాము. సాంకేతిక పరిజ్ఞానం అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టుకు ఉన్న క్రెస్ట్ గేట్లు ప్రపంచంలోనే హయ్యస్ట్ క్రెస్ట్ గేట్లని చెప్పవచ్చు. ఇంత పెద్ద స్పిల్‌వే ఎక్కడా లేదు. చైనాలో ఉన్న పెద్ద ప్రాజెక్టు కూడా 48 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలయ్యేటట్లు చేస్తే, మన దగ్గరైతే 51లక్షల క్యూసెక్కుల నీళ్లు విడుదలయ్యేటట్లు చేసే ఏకైక ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు.

( సభ్యుల హర్షధ్వానాలు)

మూడు వేల టి.యమ్.సిలు సముద్రంలోకి పోతుంది. అలాంటి పరిస్థితి ఉన్నప్పుడు ప్రపంచంలో టెక్నికల్ కాంపిటెన్స్ ఉన్న జర్మన్ కంపెనీ బాయెర్, ఎల్ అండ్ టి లాంటి బెస్ట్ కంపెనీస్‌ను ఎక్కడెక్కడ వున్నారో చూసి వారిని తీసుకువచ్చాము. వారందరినీ పెట్టి పనులు చేస్తున్నామని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు జరిగిన పని మట్టి, రాళ్లు వరకూ 60 శాతం అయిపోయింది. కాంక్రీట్ పనులు 30 శాతం వరకూ పూర్తయ్యాయి. ఇప్పుడు నిన్నా, మొన్నా స్పిల్‌వే కాంక్రీట్ పనులను ముమ్మరం చేస్తున్నాము. డయాఫ్రమ్ వాల్ పనులు కూడా మొదలు పెట్టాము.రేడియల్ గేట్స్ ఫ్యాబ్రికేషన్ ప్రారంభించాము. ఇంకొక ప్రక్కన కాపర్ డ్యామ్‌ను కూడా తొందరగా ప్రారంభిస్తున్నాము. అవసరమైతే సిమెంట్, స్టీలు ప్రభుత్వమే ప్రొక్యూర్ చేసి ఎక్కడా కూడా క్వాలిటీలో రాజీ పడకుండా చూసుకుంటున్నాము. ఇండియాలో ఉన్న అత్యున్నత ప్రమాణాలని పాటించడం కోసం కేంద్ర జలసంఘం, సెంట్రల్ వాటర్ కమీషన్, సి.డబ్యు.పి.ఆర్.యస్.,పూణె, ఐ.ఐ.టి. రూర్కీ, ఐ.ఐ.టి ఢిల్లీ, సి.యస్.ఎమ్.ఆర్.ఎస్.ఢిల్లీ మొదలైన సంస్థలు డిజైన్లు, టెక్నికల్ డీటైల్స్ కూడా ఇస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఎప్పటికప్పుడు సూపర్‌వైజ్ చేసుకుంటున్నది. నిధులు త్వరలోనే విడుదలవుతాయి. రిపోర్టులన్నీ మనం వారికి పంపిస్తాము. వాళ్ల అథారిటీ ఛైర్మన్ ఇక్కడే ఉండి ఎప్పటికప్పుడు అన్నీ పర్యవేక్షిస్తున్నాము.

అధ్యక్షా, రైతుల విషయానికొస్తే నేను వారిని ఒప్పించి లిబరల్‌గా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చాము. ఎక్కడా కూడా అన్యాయం చేయలేదు. వారికి మరీ ఎక్కువగా ఇచ్చినా రేపు కేంద్ర ప్రభుత్వం మేము

ఇవ్వలేమనంటే మళ్లీ సమస్య వస్తుంది. ఒక ప్రక్క ప్రాజెక్టు రావాలి. రెండవ ప్రక్క ల్యాండ్ ఇచ్చిన ఏ రైతుకు అన్యాయం జరగడానికి వీలు లేదు. ఆ రెండూ దృష్టిలో పెట్టుకుని చేశాము. మొట్టమొదటిసారి కేవలం ఒక సంవత్సరంలోనే పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి నీళ్లు కృష్ణానదికి అనుసంధానం చేసిన ఏకైక ప్రభుత్వం మా తెలుగుదేశం ప్రభుత్వం.

( సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, కొంత మంది మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యమేస్తుంది. ఈ సారి శ్రీశైలంలో నీళ్లు రాలేదు. మీకు కూడా తెలుసు శ్రీశైలంలో నీళ్లు రాకుండా మనకు రావాల్సిన నీళ్లు 300 టిఎంసిలు రెండు రాష్ట్రాలకు కలిపి వచ్చాయి. ఆ తర్వాత పట్టిసీమ నీళ్లు తీసుకువచ్చి గోదావరి, కృష్ణా డెల్టాకు ఇచ్చాము. శ్రీశైలం అన్నిటికన్నా ఎత్తు కాబట్టి శ్రీశైలంలోనే ఈ పనులు చేశాము. తెలంగాణలో దుర్గి, మాచెర్ల లాంటి ప్రాంతాలలో ఎక్కువ వర్షాలు పడడంతో పులిచెంతల ప్రాజెక్టు నిండే పరిస్థితి వచ్చింది. అయితే మొదటిసారి పులిచెంతల డబ్బులు కూడా అన్నీ క్లియర్ చేశాము. మళ్లీ ముంపుకు గురైతే లిఫ్ట్ ఇరిగేషన్‌లో షిఫ్ట్ చేయమని చెప్పి అది కూడా క్లియర్ చేశాము. ఒక పైసా కూడా పెండింగ్ లేదు. కానీ, ఒకే సారి 43 టిఎంసిల నీళ్లు పెడితే safety of the dam is the problem. 30 టి.యమ్.సిల వరకూ నీళ్లు పెట్టాము. మిగిలిన నీటిని వదిలి పెట్టే పరిస్థితికి వచ్చాం. చుట్టుప్రక్కల వచ్చిన నీరు మొత్తం ప్రకాశం బ్యారేజ్ నుండి వచ్చినవి. ఆ సమయంలో నీళ్లు ఎక్కువ వస్తున్నాయన్న ఉద్దేశంతో పట్టిసీమను ఆపాము. ఇక్కడ నుండి ఒకేసారి వచ్చే వరద కాబట్టి 54 టి.యమ్.సిలు సముద్రంలోకి వెళ్లిపోయినవి. పట్టిసీమ నుండి నీళ్లు తెచ్చామని, సముద్రంలోకి పంపించామని, అంతర్వేదిలో కలవాల్సిన నీళ్లు హంసలదీవిలో కలిపామని కొంతమంది అంటున్నారు. ఇదెక్కడ అన్యాయం? మాట్లాడడానికి కూడా విజ్ఞత, ఆలోచన ఉండాలి. ఏది మాట్లాడినా నమ్ముతారా? అంత తెలివి లేకుండా మేము రాజకీయం చేస్తున్నామా. ఇన్నేళ్లు ప్రజలు నామీద విశ్వాసం పెట్టుకున్నారంటే నేను ఆ నమ్మకాన్ని కాపాడుకుంటున్నాను కాబట్టి ప్రజలు నామీద విశ్వాసం పెట్టుకున్నారు.

( సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈ రోజు ఎట్టి పరిస్థితులలో 2018కి ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ప్రణాళిక తయారు చేసుకున్నాము. ఏజెన్సీలను పెట్టాం, మెటీరియల్ ప్రొక్యూర్ చేసుకున్నాం, డిజైన్స్ అన్నీ రెడీ చేసుకున్నాము. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు వచ్చినా కూడా ఆ సమస్యల్ని అధిగమించి ముమ్మరంగా పనులు చేస్తున్నాం. మొన్ననే పట్టిసీమ ద్వారా నీళ్లు తీసుకొచ్చి కృష్ణాడెల్టాకు ఇచ్చాం. ఈ సంవత్సరం పురుషోత్తంపట్నం ద్వారా లెఫ్ట్ మెయిన్ కెనాల్‌తో ఏలేరు ప్రాజెక్టు పూర్తి చేస్తాం. అక్కడ 23 టి.యమ్.సిల వరకూ నీళ్లు పెట్టుకోవచ్చు. విశాఖపట్నంకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఈ సంవత్సరమే నీళ్లు తీసుకునే కార్యక్రమానికి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

( సభ్యుల హర్షధ్వానాలు)

తూర్పుగోదావరి జిల్లా మొత్తం ఏలేరు రిజర్వాయర్ ద్వారా మొత్తం ఆయకట్టుకు నీళ్లు ఇస్తాం. అధ్యక్షా, ఇది ఒక చరిత్ర. ఇది పూర్తిచేస్తూనే రాబోయే రోజుల్లో 2018లో గ్రావిటీతో లెఫ్ట్‌కెనాల్‌లో రైట్ కెనాల్‌కు నీళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. చింతలపూడి దగ్గర మరొక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్‌కెనాల్‌కు నీళ్లు ఇవ్వడానికి కొంత వరకూ వీలవుతుంది. దానికి కూడా నీళ్లు ఇస్తాము. పశ్చిమ గోదావరి జిల్లాకు కూడా నీళ్లు ఇస్తాం. 2019కి ఎట్టి పరిస్థితులలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే ఉక్కు సంకల్పంతో ఈ పనులను చేస్తున్నాము.

( సభ్యుల హర్షధ్వానాలు)

మా అధికారులు ఒకటి, రెండు సార్లు అవుతుందా సార్ అని అడిగారు. కాదు, అవుతుంది. ఒకసారి డిటర్మినేషన్ చేసుకున్న తరువాత వెనక్కిపోయే సమస్యలేదన్నాను. మా సి.ఇ గారు, మా సెక్రటరీగారు, మా మంత్రిగారు అందరూ చాలా బాగా పనిచేస్తున్నారు. వారందరినీ నేను వారిని అభినందిస్తున్నాను. మంచి పనులు చేసే వారిని అభినందించాలి.

మిస్టర్ ఛైర్మన్: ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఈ ప్రాజెక్టు ఇక్కడనుండి వస్తే, శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ఒక లెవల్ వరకూ 870 అడుగులలో నీళ్లు తీసుకుంటాము. అది పూర్తయిన తరువాత నంద్యాల లిఫ్ట్ ఇరిగేషన్ చేసి హంద్రీనివాకు నీళ్లు వస్తాయి. అక్కడ కూడా లెవల్ పర్మిట్ చేయకపోతే ముచ్చుమర్రి, ముచ్చుమర్రిలో ఇంకా క్రిందకు పోతాము. మనకు ఉండే నీళ్లన్నీ తీసుకుని అవసరమైతే interoperability తీసుకొస్తాము. హంద్రీనివా, గాలేరునగరి, తెలుగుగంగ, ఎస్.ఆర్.బి.సి. అన్నింటికీ కూడా ఒక లెవల్ పెట్టుకుంటే ఎక్కడ అవసరమైతే అక్కడ నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు ఈ ప్రభుత్వం చేస్తుంది. ఈ సంవత్సరం మీరు చూస్తే 140 టి.యమ్.సిల నీళ్లు రాయలసీమకు ఇచ్చామంటే ఇది చరిత్ర.

( సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, తుంగభద్రలో నీళ్లు రాకపోయినా, కృష్ణాలో నీళ్లను అక్కడ ఇచ్చి, పంటను కాపాడాము. త్రాగునీటికి నీళ్లు ఇస్తున్నాము. ఈ రోజు గోదావరి నీళ్లు కృష్ణాకు రావడం ఒక చరిత్ర. రాయలసీమను రతనాల సీమగా చేయబోతున్నాము. హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తాము. రాయలసీమ ప్రాంతంలో నీటి కొరత లేకుండా చేస్తామని నేను చెబుతున్నాను.

( సభ్యుల హర్షధ్వానాలు)

Rayalaseema has the lowest rainfall in the country and second lowest rainfall is in Ananthapur District i.e. 250 లేదా 300 మిల్లీమీటర్ల వర్షపాతం. ఇది చాలా బాధాకరం. అయితే నీళ్లు ఇస్తే బంగారం పండే భూములున్నాయి, కష్టపడే రైతాంగం ఉన్నారు.

సా.5.00

డా.ఎం.గేయానంద్: ఒక చిన్న విషయం సార్. ముందుగా ధన్యవాదాలు సార్.

MR.CHAIRMAN: Geyanand garu, please resume your seat. Let the Chief Minister complete his speech.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: గేయానంద్ గారూ, చివరికొచ్చేశాను. మూడు నిమిషాల్లో ముగిస్తాను. నేను కేవలం ఈ సబ్జెక్టుకే కన్‌ఫైన్ అవుతున్నాను. మిగిలిన సబ్జెక్టులన్నీ బడ్జెట్ ప్రసంగం మీద మాట్లాడేటప్పుడు చెబుతాను. ఎక్కువ టైం తీసుకోనండి.

MR.CHAIRMAN: I will call you Geyanand garu.

SRI.N.CHANDRABABU NAIDU: Within one minute నేను మాట్లాడటం అయిపోతుంది. ఆ తర్వాత మీరు మాట్లాడండి. రెండవ విషయం ఏమంటే – Government of India నుండి రాష్ట్ర విభజన చట్టం వచ్చిన తరువాత for the last two and half years Revenue Deficit ఉంటే రూ.3,980 కోట్లు ఇచ్చారు. క్యాపిటల్ సిటీ గ్రాంట్ క్రింద రూ.1500 కోట్లు ఇచ్చారు. బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ క్రింద రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలకు కలిపి రూ.1050 కోట్లు, ప్రతి ఏటా ఇచ్చేలా రూ.50 కోట్ల చొప్పున ఏడు జిల్లాలకు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టుకు ఒకసారి రూ.245 కోట్లు,

ఒకసారి రూ.590 కోట్లు, నిన్న రూ.2080 కోట్లు, రూ.2915 కోట్లు ఇచ్చారు. మొత్తానికి ఇప్పటికి మన దగ్గరకు వచ్చిన డబ్బులు రూ.9,445 కోట్లు. డెఫిసిట్ ఫైనాన్స్ క్రింద, ఇతర గ్రాంట్ల రూపేణా మనకు వచ్చాయి.

అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పినప్పుడు రూ.10,461 కోట్లు ఇచ్చారు. అది కూడా మా వాళ్లు Re-conciliation చేస్తున్నారు. ఫైనల్‌గా ఈ రోజు స్పెషల్ స్టేటస్ బదులు స్పెషల్ అసిస్టెన్స్ ఇచ్చి దానికి చట్టబద్ధత ఇచ్చారు. కానీ, నేను క్యాబినెట్ నోట్‌ను చూడాల్సి ఉంది, అది చూసిన తరువాత ఏమన్నా ఉంటే వాటిపై సర్దుబాట్లును మనం అడగాలి. ఎందుకంటే మూడు సంవత్సరాల్లో మనం ఖర్చు పెట్టాలంటే మనం ఖర్చు పెట్టలేము. ఆ డబ్బులు రావాలి, ఇక్కడ ప్రాజెక్టులు ప్రారంభం కావాలి, ఇంప్లిమెంటేషన్ చేయాలి. ఈ నిర్ణయం వలన కొంత ఫైనాన్షియల్‌గా మనకు వెసులుబాటు వస్తుంది. దానివలన ఇంకొంచెం ఫ్లెక్సిబుల్‌గా మనం పనులు చేసుకునే అవకాశం వస్తుంది. చట్టబద్ధత కూడా వచ్చింది కాబట్టి, కేంద్రంతో మనం మాట్లాడుకొని వీలైనంత తొందరలో పోలవరం కంప్లీట్ చేయడానికి వర్క్‌వుట్ చేస్తాం.

ఈరోజు మనకు ఇన్ని కష్టాలున్నా రెండున్నర సంవత్సరాల్లో బయట పడ్డామంటే, ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం, మనకు రావాల్సిన గ్రాంట్స్ తెప్పించుకోవడం, పనులు చేయించుకోవడం, ఇంకొక ప్రక్కన రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చబడిన వాటి అన్నింటిపై గట్టిగా పట్టుపట్టి మనం చేయించుకున్నాం. ఇవి అయిన తరువాత మనకు కావల్సింది విశాఖపట్నానికి రైల్వే జోన్ కావాలి, తప్పకుండా సాధిస్తాం, అది కూడా విశాఖపట్నానికే సాధిస్తాం. అందులో సందేహం లేదు.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

ఎందుకంటే ఈరోజు రాజకీయాలు చాలా విచిత్రంగా ఉన్నాయి. ఈ ఊరికి ఒకటి, ఆ ఊరికి ఒకటి చెప్పి ఇద్దరికీ గొడవలు పెట్టి రాజకీయాలు చేసే రోజులు ఇవి. ఇదే హౌస్‌లో మొన్న కూడా మీరు చూస్తే రాష్ట్ర విభజన అయిన తరువాత రాజధాని ఎక్కడ రావాలంటే శివరామకృష్ణన్ కమిటీని పెట్టి ఊరూరికి వెళ్లి మీ ఊరుకు రాజధాని కావాలా, మీ ఊరుకు రాజధాని కావాలా అంటే అన్ని ఊళ్లకు రాజధాని కావాలి అన్నారు. ఆరోజు నేను ఒక మాట చెప్పాను. ఎక్కడ కావాలంటే అక్కడ పెట్టుకోవాలంటే నేను మా ఊరులోనే మా ఇంటి ముందే పెట్టుకునే వాడిని. తిరుపతిలో అటవీ భూమి కూడా పది వేల ఎకరాలు ఉంది. నిద్రలేచి ఆఫీసుకి రావచ్చు, అది కాదు. సెంటర్ ప్లేస్‌లో రాజధాని పెట్టాలనే ఉద్దేశంతో ధైర్యంగా ఆరోజు నేను నిర్ణయం తీసుకున్నాను. ఏ జిల్లాకు అన్యాయం చేయను, అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తాను, రాజధాని మాత్రం సెంట్రల్ ప్లేస్‌లో ఉండాలని చెప్పాను.

(అధికార పక్ష సభ్యులచే చప్పట్లు )

అదే సమయంలో చాలామంది మిత్రులు వ్యతిరేకించారు. రైతులకు నేనొక పిలుపు ఇచ్చాను. ఈరోజు మనకు కష్టాలున్నాయి, డబ్బులు లేవు, ముందుకురండి, సహకరించండి, ఇద్దరికీ ఉపయోగం ఉంటుంది (win win situation). నేనొక పిలుపు ఇస్తే ఒక్క మాట మాట్లాడకుండా, ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చారంటే ఆ రైతులకు చేతులెత్తి మొక్కాలి. మనందరం ఇక్కడ కూర్చున్నామంటే వాళ్ల త్యాగం, వాళ్లు చూపించినటువంటి తెలివైన విధానం. వాళ్లు నష్టపోవడం లేదు. కానీ, మీరు వాళ్లు నష్టపోకపోయినా వాళ్లు నష్టపోయే విధంగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు. చాలామంది వారిని రెచ్చగొట్టారు. కానీ, వాళ్లకుండే తెలివితో విజ్ఞతను ప్రదర్శించారు. ఎక్కడా ఒక చిన్న డిస్ప్యూట్ లేదు. ల్యాండ్ అలాట్‌మెంట్ కూడా చేశాం. సిస్టమ్యాటిక్‌గా జరిగింది. ప్రతిదీ పారదర్శకంగా చేశాం. వాళ్లు ఆ రోజు భూములిచ్చారు కాబట్టే ఈ రోజు ఇక్కడ కూర్చుని ఉన్నాము.

బయటకు పోతే పొలాలు ఉన్నా, మనం ఇక్కడ కూర్చుంటే మంచి సిటీలో ఉన్నట్లున్నాం. రాబోయే రోజుల్లో ఇది బ్రహ్మాండమైన సిటీగా తయారు అవుతుంది. అందులో నాకు అనుమానం లేదు, అది వేరే విషయం. అధ్యక్షా అది నేను మళ్లా మాట్లాడతాను.

ఇక్కడ ఈ సభలో నేను కోరేది, ఎవరైనా ఒక మంచి పనిచేసినప్పుడు మనం వాళ్లకు థ్యాంక్స్ చెబుతాము, అది మన బాధ్యత. అన్యాయం జరిగినప్పుడు ఫైట్ చేస్తాం. ఎవరన్నా చలివేంద్రం పెట్టి మంచి నీళ్లు ఇస్తే, మంచి నీళ్లు త్రాగి మనం వాళ్లతో థ్యాంక్స్ అని చెబుతాం. లేకపోతే ఎవరన్నా ఒకపూట అన్నం పెడితే అన్నం తిన్న తరువాత అన్నదాతా సుఖీభవా అని చెబుతాం. నేను ఈరోజు తీర్మానం పెడితే ఇక్కడైతే సభ్యులు బాగానే ఉన్నారు గానీ, అసెంబ్లీలో అయితే పండగపూట పశువులు ఎట్లా ఎగురుతాయో అట్లా ఎగురుతున్నారు అధ్యక్షా. నాకైతే అర్థం కావడం లేదు. నేను స్టేట్‌మెంట్ ఇస్తే అందులో అబద్ధాలు ఉన్నాయంటున్నారు. ఏమి అబద్ధాలో నాకైతే అర్థం కావడం లేదు. ఓకే... నాకంటే తెలివైన వాళ్లు. నేనేదో చిన్న యూనివర్సిటీలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎకనమిక్స్ చదువుకొని వచ్చాను. మీరు నాకంటే మేథావులు. ఏం చేయాలో చెప్పండి మరి! అంటే నేను గొడవ పెట్టుకోవాలా? మా చంద్ర శేఖరరావు అయితే గొడవ పెట్టుకోమంటారు. గొడవ పెట్టుకుంటే ఏమొస్తుంది? మీ మాదిరిగా మమ్మల్ని కూడా ఉండమంటారు. మీ మాదిరిగా ఉంటే రాష్ట్రం ఏమౌతుంది? మన నుంచి రాష్ట్ర ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? పేదరిక నిర్మూలన కోరుకుంటున్నారు, సంక్షేమం కోరుకుంటున్నారు. రోడ్లు వేయాలి, ఇంకా చాలా పనులు ఉన్నాయి. ఇవన్నీ చేయకుండా మనం theoreticalగా మాట్లాడితే దానివల్ల ప్రయోజనాలు ఉండవు. మీరొకటి గుర్తుంచుకోవాలి. ప్రజలు కూడా ఎన్నో అంచనాలు వేశారు. ప్రజలు ఆలోచించారు, ఈ క్లిష్ట సమయంలో రాష్ట్రాన్ని బయటపడేసే శక్తి ఒక్క నాకుందని ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. Everything I am remembering. ఇవన్నీ నా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఎంతోమంది నమ్మకం పెట్టుకున్నారు. నేనొక్క తప్పటడుగు వేస్తే, ఆ అడుగుతో రాష్ట్ర అతలాకుతలం కాని, ఇబ్బందుల పాలు కాని అవుతుంది. రెండు సంవత్సరాల పిల్లవాణ్ని ఎట్లైతే nurture చేయాలో, ఆ విధంగా ఈ కొత్త రాష్ట్రాన్ని nurture చేస్తే తప్ప ఈ కొత్త రాష్ట్రం బయటపడే పరిస్థితి లేదు. ఒక cross roads లో ఉన్నాం. కేంద్రం ఇచ్చిన సహకారం తీసుకోవాలి, అవసరం అయితే ఒకటికి పది సార్లు అడగాలి. ఒక్కొక్కసారి గట్టిగా అడిగాం. ఎందుకంటే 29 రాష్ట్రాల్లో మనది ఒక రాష్ట్రం. మన రాష్ట్ర జనాభా 4.5 శాతం. 510 స్థానాల్లో మనవి 25 స్థానాలు. కాబట్టి, చాకచక్యం ఉండాలి. మేము పొత్తు కూడా అందుకే పెట్టుకున్నాం. వారు కూడా చేయాలనే ఆలోచనతోనే ఉన్నారు. ఆ ఆలోచన లేకపోతే ఇది చేయరు.

నిన్న కూడా ప్రధానమంత్రి గారితో నేను ఫోన్‌లో మాట్లాడాను, ధన్యవాదాలు తెలియజేశాను. He is also very happy. ఆయన ఒకటే అన్నారు. మీ పోలవరం ప్రాముఖ్యత నాకు అర్థం అయింది, మీకు అసెంబ్లీ కూడా జరుగుతోంది, ఇవన్నీ చూసిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో నేను చొరవ తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఆ విధంగా ప్రధానమంత్రి గారు కూడా ఈ రోజు ఉదయం నేను ఫోన్ చేసినప్పుడు కన్ఫర్మ్ చేశారు. I am very happy. మన రాష్ట్రంపైన కేంద్రానికి ఆ కన్‌సర్న్ ఉంది. అలాంటి కన్‌సర్న్ మన మీద ఉన్నప్పుడు, మన కష్టంతోపాటు వాళ్ల చేయూత కూడా ఉంటే ఇంకా ఫాస్ట్‌గా ముందుకు పోయే పరిస్థితి వస్తుంది.

రెండవదేమంటే – ఈ సమయంలో కేంద్ర సహకారం కూడా అవసరం. వారి సహకారాన్ని కూడా తీసుకొని భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో ముందుంటాం అధ్యక్షా. నాకేం సందేహం లేదు. కొంతమంది 11.61 శాతం గ్రోత్ వచ్చిందంటే అదెట్లా వస్తుందంటారు. అంటే మీకు చెప్పాలా ఏంటి? అంటే మీ పర్మిషన్ తీసుకొనే పెరగాల్నా? నాకైతే అర్థం కాలేదు. భరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. అవన్నీ నేను మళ్లీ మాట్లాడతాను, దానికి వేరే సెక్షన్ ఉంది. ఇక్కడ దానిని, దీనిని నేను కన్‌ఫ్యూజ్ చేయను. గ్రోత్ అంటే ఏంటి,

జి.వి. అంటే ఏంటి, sustainable development, family, welfare, technology అంటే ఏంటనే విషయాలన్నింటిపై మాట్లాడుకుందాం. అవన్నీ ఉపయోగించుకుంటూ మనందరం ముందుకు పోవల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మిమ్మలందరినీ కోరేదేమంటే – ఈ తీర్మానాన్ని బలపరచడమే కాదు, కేంద్రాన్ని మనస్ఫూర్తిగా అందరమూ అభినందిస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం పాస్ చేసి ముందుకు పోవాలని కోరుతున్నాను. రాజకీయాలకు అతీతంగా కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన సభ్యులైన చంద్రశేఖర్ రావు గారు కూడా చప్పట్లు కొట్టండి. ముందు మీరు చప్పట్లు కొట్టి, అభినందించిన తరువాత మీరు మాట్లాడండి. అందరూ సహకరించాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, తీర్మానాన్ని బలపరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు )

సా.5.10

మిస్టర్ ఛైర్మన్ : విభజన డ్రాఫ్ట్ బిల్లు వచ్చినప్పుడు కూడా సభలోనూ బయట లాబీలో కూడా చర్చించాము. అప్పుడు ఒక పాట గుర్తుకు వచ్చింది. మీకు కూడా గుర్తు ఉండే ఉంటుంది. "ఇది హోరు గాలి అని తెలుసు, వరదసుడులని తెలుసు. హోరు గాలిలో, వరద సుడులలో మునక తప్పదని తెలుసు. అయినా పడవ ప్రయాణం. తీరమెక్కడో, గమ్యమేమిటో తెలియదు."

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : పడవ మునిగే పనే లేదు అధ్యక్షా. విభజన జరిగింది. ఆ రోజు రాజకీయ నాయకులెవరూ బయటకు రాలేదు. నేను కూడా ఒక నిర్ణయం తీసుకుని న్యాయం చేయమని ఫైట్ చేశాను. రెండు పక్కలా సమ న్యాయం చేయమని ఫైట్ చేశాను. కొన్ని పార్టీలు ఓపెన్‌గా ముందుకు వచ్చాయి. కొంతమంది లాలూచీ పడి రాజకీయాలు చేశారు అవన్నీ కూడా మీకు తెలుసు. విభజన సమయంలో ఎన్.జి.ఓ.లు ఆందోళన చేశారు. లక్షలమంది రోడ్లమీదకు వచ్చారు. వారిని ఎవరూ పిలవలేదు. ఎక్కడ చూసినా ప్రజలే నాయకత్వం వహించి బ్రహ్మాండంగా స్పందించి, రోడ్లమీదకు వచ్చారు. నిర్ణయం అయింది within one day అందరూ డల్ అయ్యారు. అంతటా నిశ్శబ్దం. ప్రశాంతమైన వాతావరణం. అంటే, ఒక తుఫాను వచ్చి వెళ్లిన తరువాత ఎలా ఉంటుందో అలా ఉన్నది. నేను చాలా భయపడ్డాను. చాలా ప్రమాదమది. ప్రజల మనసుల్లో చాలా డీప్‌గా ఉండిపోయింది. ఇంత అన్యాయం జరిగిపోయింది. ఇంక జీవితంలో మనం ఏమీ చేయలేమనే ఫీలింగ్ వస్తే ఏ extent కైనా వెళ్లిపోతారు. పంజాబ్‌లో, అస్సాంలో జరిగింది. ఇంకా కొన్ని దేశాలలో జరిగాయి. అప్పుడు నేను చాలా సమావేశాలలో చెప్పాను. అన్యాయం జరిగింది. బాధాకరం. కానీ, మనకు జరిగిన అన్యాయాన్ని కసిగా మార్చుకుందాము. మన కోపాన్ని కసిగా మార్చుకుని, కక్షగా పనిచేద్దాం, మళ్లీ తిరిగి బ్రహ్మాండంగా అభివృద్ధి చెంది ఎవరైతే విభజన చేశారో, వారు కూడా అసూయ పడి, బాధ పడేట్లు చేయాలని అన్నాను. కొన్ని రోజులకు రికవరీ అయ్యారు. ఇప్పుడు నేను గర్వంగా, నమ్మకంగా చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ అనాథ కాదు. సమస్యలున్నాయి. ఇంకా పూర్తిగా బయట పడలేదు. కేంద్రం కూడా hand-holding ఇవ్వాలి. చేయూతనివ్వాలి. కానీ, అనుకున్న లక్ష్యాన్ని తొందరలోనే చేరుకుంటాము. One of the best States in India అనిపించుకుందాము. 2029 నాటికి No.1 State in India will be Andhra Pradesh, not only in development but, also in happiness.

(సభ్యుల హర్షధ్వానాలు)

అందరూ సంతోషంగా చప్పట్లు కొడితే ఆరోగ్యం బాగుంటుంది. ఆసుపత్రి ఖర్చులు తగ్గుతాయి. అలా కాకుండా ఇలా జరిగిందని అసూయ చెందితే ప్రజలకేమీ నష్టముండదు గానీ, వారికే ఆరోగ్యం పోతుంది. అక్కడ నుండి సమస్యలు వస్తాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ పడవ దాటించే వీరుడెవ్వరు అని అనుకున్నారు. అందుకే 2వ తేదీ నాడు భవన ప్రారంభోత్సవంలో ఒక మాట చెప్పాను. వీరుడెవ్వడొ తెల్పుడీ, వీర గంధము తెచ్చినారమని ఆ రోజులలో పాడారు, వీరుడు ఇక్కడున్నాడని చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : థాంక్యూ అధ్యక్షా. మామూలు ప్రజానీకం కంటే అధ్యక్షా, ఆ రోజు ఢిల్లీలో నేను eye-witness గా ఉన్నాను. నేను న్యాయం కోసం తిరగని ప్లేస్‌లేదు, అడగని వ్యక్తి లేరు. అందరినీ అడిగాను. ఒకసారి, రెండు సార్లు, పది సార్లు వెళ్లాను. నేను ఒకటే అడిగాను. తెలంగాణాకు అన్యాయం చేయవద్దండీ, అలాగే, ఆంధ్రాకు అన్యాయం చేయవద్దండీ. తెలంగాణా ఇవ్వాలనుకుంటే, ఆంధ్రాకు న్యాయం చేయండి. ఇద్దరినీ కలిపే పెట్టాలంటే తెలంగాణాను కన్విన్స్ చేయండి. Humiliate చేయకండి అని అడిగాను. ఒక్కోసారి బాధ కూడా కలిగింది. నాకంటే సీనియర్ నాయకుడు ఈ రాష్ట్రంలో ఎవ్వరూ లేరు. అది కూడా గుర్తుపెట్టుకోవాలి. తొమ్మిదిన్నర సంవత్సరాలు సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిని, 10 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిని, మళ్లీ ముఖ్యమంత్రినయ్యాను. సరే, అప్పుడు పెద్ద రాష్ట్రం, ఇప్పుడు చిన్న రాష్ట్రం. సాధారణంగా పెద్ద రాష్ట్రం కాస్త చిన్న రాష్ట్రమైతే interest పోతుంది. కానీ, నాకు కసి పెరిగింది. కక్ష ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచానికి ఒక నమూనాగా ప్రొడ్యూస్ చేయాలనేది నా ఆలోచన.

నాకు ఇప్పటికీ విభజన జరిగిన రోజు బాగా గుర్తుంది. ఆరోజున అంతా తిరిగి పార్లమెంట్‌కు వెళ్లాను. మా ఆఫీసు శ్రీ ఎల్.కె. అద్వానీ గారి ఆఫీసు పక్కపక్కనే ఉన్నాయి. గోడ ఒకటే అడ్డం. నేను అద్వానీ గారికి ఒకసారి చెబుదామని వెళ్లి మాట్లాడుతున్నాను. వెంటనే మా ఆఫీసు నుండి చీటీ వచ్చింది. తలుపులన్నీ మూసేశారు, టి.వి.లు క్లోజ్ చేసి బిల్ టేకప్ చేశారు అని తెలిసింది. వెంటనే నేను అద్వానీ గారితో ఏంటిసార్ ఇంత అన్యాయమా, ఇంత దుర్మార్గమా అని అన్నాను. అప్పుడు ఆయన what is this, how can it happen, జరగడానికి వీలు లేదే, ఇంత దుర్మార్గమా అని అన్నారు. అంతలో వాళ్ల సెక్రటరీ వచ్చి కాగితం ఇచ్చారు. సభ జరుగుతోంది సార్ అంటే నో, నో అనేసి లేచి సభలోకి వెళ్లారు. సరిగ్గా 30 నిముషాలలో అయిపోయింది. నేను కూడా చాలా డిజప్పాయింట్ అయ్యాను. అధ్యక్షా, నేను తెలంగాణాకు వ్యతిరేకం కాదు, హైదరాబాదుకు వ్యతిరేకం కాదు. Hyderabad is my brain-child. Even today, I am very happy హైదరాబాదును చూసినప్పుడల్లా నాకోసం చేసుకోలేదు, రాష్ట్రం కోసం చేశాను, తెలుగు జాతి కోసం చేశాను. ఎయిర్‌పోర్టులు చూసినా, హైటెక్ సిటీ చూసినా ఆ విషయం నాకు గుర్తు వస్తుంది. అమెరికాలో కాల్పుల్లో చనిపోయిన కూచిభట్ల ఆనంద్ కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఉంటే పరామర్శించడానికి హైవే మీద వెళ్లాను. వారి ఇంటికి వెళితే ఆనంద్ గారి తండ్రి నాతో హైదరాబాదు ఓఆర్ఆర్ మీద వెళితే తమరే గుర్తొస్తున్నారు, ఆరోజు తమరు రోడ్డు వేయించారు కాబట్టి మేము ఇల్లు కట్టుకుని ఉంటున్నామని అన్నారు. నేను చేసిన పనులను ఒక మామూలు వ్యక్తి కూడా గుర్తుపెట్టుకునే పరిస్థితి ఉన్నది. అదే నేను ఆశించింది. ప్రజల కోసం ఒక మణిహారం చేయాలని అనుకున్నాను. భారతదేశంలో ఎక్కడా లేదు, 160కి.మీ. ఔటర్ రింగ్ రోడ్డును world-class standardsతో హెదరాబాదులో నిర్మాణం చేయడం జరిగింది. అది ఆ రోజున నాకున్న కమిట్‌మెంట్. అది చేశాము కాబట్టి, ఈనాడు హైదరాబాదు బ్రహ్మాండంగా open-up అయింది. అక్కడ నాకు కోపం లేదు. కానీ, జరిగిన విధానం, చేసిన పద్ధతిలో హేతుబద్ధత లేదు. న్యాయం చేయలేదు. న్యాయం చేయించుకోవడం కోసం అందరం సమష్టిగా పనిచేయాలి. చాలామంది మేము కూడా వచ్చి పనిచేస్తామని అన్నారు. అవసరమైనప్పుడు వాడుకుంటామని

నేను అన్నాను. ముందుగానే వారితో పనిచేయించుకుంటే లేనిపోని సమస్యలు వస్తాయి. ఏదేమైనా మనం అనుకున్న విధంగా మొత్తం చేయలేకపోయినా సహకరిస్తున్నారు, మనం కూడా చేసుకుంటున్నాము. ఇంకా పెద్ద ఎత్తున సహకారం చేయాలని సభ్యులందరూ మనస్ఫూర్తిగా అటు ప్రధానమంత్రికి, కేంద్ర మంత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియచేసే కార్యక్రమంలో ముందుకు రావాలని కోరుతూ గట్టిగా అభినందనలు తెలియచేయాలని కోరుతున్నాను.

(సభలో సభ్యులు బల్లలు చరిచారు)

సభలో ఏకగ్రీవంగా అందరూ అభినందనలు తెలియచేశారు. అందరికీ ధన్యవాదాలు. థాంక్యూ అధ్యక్షా.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, గౌరవముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారి దృష్టికి ఒక అంశాన్ని తీసుకువద్దామని నా ఉద్దేశం. ముందుగా నూతనంగా నిర్మించిన ఈ కౌన్సిల్ హాల్ బాగుంది. అందుకు వారికి నా అభినందనలు. అలాగే, వారు అనేక విషయాలు చెప్పారు. పోలవరం workout చేశారు. Special assistance అందులో ఉన్న సమస్యలను workout చేశారు. నిజానికి విభజన చట్టంలో ఉన్న అన్ని అంశాలు ఆంధ్రప్రదేశ్‌కు రావలసినటువంటి అవసరమున్నది. అవి మన హక్కు. ఆ హక్కును అమలు చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానిది. రాయలసీమకు సంబంధించినంతవరకూ బుందేల్‌ఖండ్ తరహాలో, KBK తరహాలో ఒక స్పెషల్ ప్యాకేజీ ఇస్తామని విభజన చట్టంలోనే చాలా స్పష్టంగా రాసి ఉంది. బుందేల్‌ఖండ్ అని మాట వాడారు, KBK అనే మాట వాడారు. బుందేల్‌ఖండ్‌లో చాలా తక్కువ సమయంలో సుమారు రూ.10,000 కోట్లు ఖర్చు పెట్టారు. అలా అయినప్పుడు బుందేల్‌ఖండ్, KBK తరహాలో రాయలసీమ కోసం డిజైన్ చేస్తే బాగుంటుంది. ఉదాహరణకు అన్ని జిల్లాలకు సంబంధించి రూ.50,000 కోట్లు అనుకోండి, నాకు తెలిసి ముఖ్యమంత్రిగారే వెనుకబడిన ప్రాంతాలకు స్పెషల్ ప్యాకేజీ క్రింద రూ.24,000 కోట్లు అడిగారు. కాబట్టి అటువంటిది ఏదైనా డిజైన్ చేసి కేంద్రప్రభుత్వం నుండి సాధించుకోవలసిన అవసరం ఉందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవ అంశమేమంటే, అనంతపురం జిల్లాకు సెంట్రల్ యూనివర్శిటీని ఇస్తామన్నారు. కానీ ఆ చట్టాన్ని పార్లమెంట్‌లో పెట్టడం లేదు. పార్లమెంట్ సమావేశాలైతే జరుగుతున్నాయి కానీ, చట్టం మాత్రం పెట్టడం లేదు.

సా.5.20

స్టీలుప్లాంటును కడపలో ఏర్పాటుచేస్తామని గతంలో చెప్పారు. దాని ఏర్పాటుపై వాస్తవ పరిస్థితి గురించి దయచేసి చెప్పవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఉద్యోగాల కోసం ప్రభుత్వం ఇటీవల కొన్ని నోటిఫికేషన్లు జారీచేయడం జరిగింది. గ్రూప్ - 2 నోటిఫికేషన్‌లో ప్రిలిమ్స్ స్క్రీనింగ్ టెస్ట్‌లో పాసవడం కోసం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్ల చాలామంది నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. వారికున్న అవకాశాన్ని కుదించడం ఎందుకు సార్? వారికి అవకాశం కల్పిస్తే మెయిన్స్ పరీక్షల్లో మంచి ర్యాంకును పొంది వారు కూడా ఉద్యోగాలు పొందుతారు. కాబట్టి గ్రూప్ - 2 స్క్రీనింగ్ టెస్ట్‌లో కూడా రిజర్వేషన్లు ఏవైతే ఉన్నాయో వాటిని అమలుచేసే విషయం గురించి ప్రభుత్వం ఆలోచించవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యా రావు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతటి చక్కని భవనంలో శాసనసభ మరియు శాసనపరిషత్తును పెట్టించినందుకు వారికి నా హృదయపూర్వక నమస్కారాలు మరియు కృతజ్ఞతలను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని ఇంత అభివృద్ధి చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి తమరిద్వారా నా చిన్న ఆలోచనను కూడా వారికి తెలియజేస్తున్నాను. దేశ విదేశాల్లో ఆయనకున్న శక్తినంతా ఉపయోగించి ఆయన మన రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. కానీ, నేను అభిప్రాయపడేదేమంటే, స్థానికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆయనను బాగా అభిమానించే వాళ్లు, శాసనపరిషత్ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, సమర్థులైన అధికారులు ఇక్కడ ఉన్నారు. అందువల్ల బాండ్ల రూపంలో కూడా వసూలు చేయాలని ఆయన ఆలోచించారు. ఇక్కడున్న వారి పేర్లు చెప్పాలంటే కొందరి పేర్లు మాత్రమే చెప్పాలి. ఆయనకు దేశవిదేశాల్లో చక్కని సంబంధాలు ఉన్న వ్యక్తులు ఉన్నారు. అందువల్ల ఆ బాండ్లను ముఖ్యమంత్రి గారు ఒక్కరే అవస్థలు పడకుండా ఎవరైతే అభిమానిస్తున్నారో, ఎవరికైతే ట్యాలెంట్ ఉన్నదో, ఎవరికైతే మంచి సంబంధాలున్నాయో, ఆ బాండ్ల ద్వారా ఎక్కువ అమౌంట్‌ను వసూలుచేస్తే, ముఖ్యమంత్రి గారి మీద కొంత భారం తగ్గుతుంది. ఆయన ఎంత కష్టపడుతున్నారో మనందరికీ తెలుసు. ఆయన కష్టాన్ని తగ్గించుకోమని నేను తమరిద్వారా వారికి విజ్ఞప్తి చేస్తూ, ఆయన నాయకత్వంలో అమరావతి నగరం ప్రపంచంలోనే ఒక అత్యున్నత నగరంగా రూపుదిద్దుకుంటుంది. ఇంత ఖర్చుతో శాసనమండలి భవనాలను నిర్మించడం వల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతుందని కొందరు అనుకుంటున్నారు. కానీ, చాలామంది జీవితాలకు ఆయన ఆధారం కల్పించారు. అందువల్ల నేను ఒక సంఘ సేవకుడిగా, శాసనమండలి సభ్యుడిగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అత్యున్నత సంస్థలో ఇంత మంచి అవకాశాన్ని మా అందరికీ అవకాశం కల్పించినందుకు మరొకసారి తమరిద్వారా ఆయనకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మరొక అంశం ఏమిటంటే, ఉపకారం చేసే వ్యక్తులకు ఎప్పుడూ అంతా మంచే జరుగుతుంది. స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు మరియు స్వర్గీయ శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారి పేరును రాష్ట్రంలో కొన్ని సంస్థలకు పెట్టడం జరిగింది. తమరు, గౌరవ స్పీకర్‌గారు, ప్రతిపక్షనాయకులు మరియు ఇతర నాయకులతో ఆలోచించి శాశ్వతంగా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పేరును ఒక మంచి సంస్థకు పెట్టాలని విజ్ఞప్తిచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా కృతజ్ఞతలను తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, నేను విమర్శించడం కాదు గానీ, ముఖ్యమంత్రి గారు స్పందించడం ద్వారా ప్రజల మనసుల్లో ఉన్న కొన్ని సందేహాలు తీర్చడానికి అవకాశముంటుందని నేను ఇప్పుడు మాట్లాడుతున్నాను. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన విషయంలో కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వం పరస్పరం సహకరించుకుంటూ కేంద్రం మన రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వడానికి అంగీకరింపజేయడం అనేది మనకు శుభపరిణామం అనే దానితో నేను ఏకీభవిస్తున్నాను. అయితే, ప్రత్యేక ప్యాకేజికి చట్టబద్ధత కోసం పార్లమెంటులో ఏ చట్టం చేయడం జరిగింది? ఒకవేళ ఆ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే ఏ కోర్టులో ప్రశ్నించడానికి అవకాశముంటుందో నాకేమీ అర్థం కాలేదు. రాష్ట్ర ప్రజలకు కూడా దీని గురించి స్పష్టత ఇవ్వవలసిన అవసరముంది. క్యాబినెట్‌లో ఒక తీర్మానం చేసి దానిని ఆమోదించారనేది బాగానే ఉంది. But, by itself it is not an Act wherein an aggrieved party can go to a court of law and get redressal. ఈ విషయం గురించి చాలా మందికి కొన్ని

సందేహాలున్నాయి. నన్ను కూడా చాలామంది దీని గురించి అడిగితే నాకు తెలియదని వారికి నేను చెప్పాను.

రెండవది, పోలవరం ఇరిగేషన్ పార్టు గురించే దానిలో ప్రస్తావించారు. మల్టీ పర్పస్ యాక్టివిటీలకు సంబంధించి మిగిలిన పనులకు వారు సహకరించరు. ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించిన ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు కంటే భూమిని కొనుగోలు చేసి భూమిని కోల్పోయిన వారికి ఇవ్వడానికి గానీ, వారికి పునరావాసం కల్పించడం కోసం గానీ, 2013 చట్టం ప్రకారం భూమిని కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించడానికి గానీ ఎక్కువ నిధులు అవసరమవుతాయి. 2011 సంవత్సరం లెక్కల ప్రకారంగా పోలవరం ప్రాజెక్టు కోసం రూ.16,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం సవరించిన లెక్కల ప్రకారం సుమారు రూ.40,000 కోట్లు ఖర్చవుతుందని కొంతమంది చెబుతున్నారు. ఈ సాంకేతిక అంశాలను రాజకీయంగా అటువైపుకో, ఇటువైపుకో లాగినందువల్ల ఉపయోగం లేదు. దీనికి నాబార్డు ద్వారా ఇచ్చే నిధులు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజికి సంబంధించిన నిధులు, మల్టీ ప్రాజెక్టులకు ఖర్చుచేసే నిధులు, రివైజ్డ్ ప్రాజెక్టు ప్రకారం సుమారు రూ.40,000 కోట్లు మొదలైనవన్నీ కలిపి మొత్తం పోలవరం ప్రాజెక్టుకు ఎంత ఖర్చవుతుంది? పోలవరం ప్రాజెక్టు కోసం నూరుశాతం నిధులు ఇస్తామని కేంద్రం చెప్పిన దానిలో ఇవన్నీ కలుస్తాయా? భవిష్యత్తులో కేంద్రానికి మరియు రాష్ట్రానికి మధ్య బేదాభిప్రాయాలు వచ్చినట్లయితే ఇంత మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం భరించడం, గౌరవసభ్యులు చెప్పినట్లు బాండ్లు తీసుకోవడం అనేది అయ్యే పని కాదు. అంత పెద్ద మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం భరించడమనేది సాధ్యం కాదు కాబట్టి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించినంత వరకూ ఈ క్లారిఫికేషన్‌ను ఇవ్వవలసినటువంటి అవసరముంటుందని నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ: అధ్యక్షా, మన విభజన చట్టంలోనే పోలవరం ప్రాజెక్టును నేషనల్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కేంద్రం అంగీకరించింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బాధ్యత తీసుకుని ఆ ప్రాజెక్టును నిర్మించడం కోసం శ్రద్ధ తీసుకున్నందువల్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. నిన్న కేంద్రం చేసిన తీర్మానంలో మనకు అదనంగా రాబోయే సహాయం ఏమిటనేది నాకు క్లారిటీ కావాలి. Externally aided projects, వాటి ఒప్పందాల మేరకు కేంద్రం నుంచి సహాయం అందుతుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు కాకుండా ఈ తీర్మానం వల్ల అదనంగా వచ్చే ప్రయోజనాల గురించి తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మూడు, నాలుగు అంశాల గురించి సభ్యులు ఇంతకుముందు మాట్లాడారు. ఒకటి, రాయలసీమ మరియు రాష్ట్రంలో ఇతర వెనుకబడిన జిల్లాలకు ఒక్కొక్క జిల్లాకు సంవత్సరానికి రూ.50 కోట్లు చొప్పున ఆరు సంవత్సరాలకు రూ.300 కోట్లు రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన జిల్లాలకు కలిపి మొత్తం రూ.2100 కోట్లు కేంద్రం ఇవ్వడం జరుగుతోంది.

గిరిజన విశ్వవిద్యాలయం మరియు కేంద్రీయ విశ్వవిద్యాలయాల కోసం పార్లమెంటులో బిల్లును పెట్టవలసి ఉంది. ఆ బిల్లును కూడా ఈ సమావేశాల్లోనే ప్రవేశపెడతారని నేను ఆశిస్తున్నాను. మన వాళ్లు కూడా వర్కవుట్ చేస్తున్నారు. వాటి నిర్మాణం కోసం భూమిని కేటాయించడం జరిగింది. దానికి ప్రహరీగోడను కట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. కేవలం ఆ విశ్వవిద్యాలయాల కోసం పార్లమెంటులో కేంద్రం బిల్లును ప్రవేశపెడితే కోర్సులను కూడా ప్రారంభించడం జరుగుతుంది. రాష్ట్రంలో అనేక

విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. ఈ రెండు విశ్వవిద్యాలయాలే ఇంకా ప్రారంభించవలసి ఉంది. అడిషనల్‌గా కొన్ని సంస్థలు కూడా వచ్చాయి. అవి కూడా త్వరలోనే పూర్తవుతాయని నేను ఆశిస్తున్నాను.

మూడవది, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వడానికి ముందుకు వస్తే చాలా సంతోషం. మనం కష్టాలలో ఉన్నాము కాబట్టి కేంద్రాన్ని అడగడానికి నాకేమీ మొహమాటం లేదు. కేంద్రం ఎంత ఇచ్చినా నేను తృప్తి పడనని ఇప్పటికే నామీద ఒక అపవాదు కూడా ఉంది.

సా.5.30

అప్పుడు కేంద్రప్రభుత్వంలో అధిక శాతంగా మొత్తం 21మంది సభ్యులు తెలుగుదేశం పార్టీనుంచే ఉండేవారు. భారతీయ జనతాపార్టీ నుండి ఆరుమంది ఉండేవాళ్ళు. అప్పుడు కూడా మనం చాలా పనులు చేసుకోగలిగాము. వెనుకబడిన ప్రాంత అభివృద్ధికోసం ఇప్పుడు కూడా తప్పనిసరిగా కేంద్రంతో టచ్‌లో ఉంటాం. ఎంతవరకు వస్తే అంతవరకూ మనం ప్రయత్నం చేద్దాం.

రాము సూర్యారావుగారు చెప్పినట్లు ఈ రాష్ట్రాన్ని బాగుచేయడం కోసం మనందరికీ ఇదొక అవకాశం. మనుష్యులు ఎంతవరకూ ఉన్నారనడం కంటే మనం ఉన్నప్పుడు ఏం చేశారనేది చాలా ముఖ్యం. అలాంటి ఒక మంచి అవకాశం మనకు వచ్చింది. రాము సూర్యారావుగారిని చూస్తే ఎంత సామాన్యంగా కనిపిస్తారో, అంత సిన్సియర్‌గా ఉంటారు. గతంలో జరిగిన ఎన్నికలలో వారికి వ్యతిరేకంగా పనిచేశాం. ఆ తరువాత ఆయన విశిష్టత ఏమిటని విచారణ మొదలుపెట్టాను. ఒక అజాత శత్రువుగా, అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తి కాబట్టి అందరూ బ్రహ్మాండంగా ఓటు వేశారని తెలిసింది.

MR CHAIRMAN: He believes in service.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఒకసారి పశ్చిమగోదావరి జిల్లాలోని ఆసుపత్రికి వెళ్ళాము. అక్కడ మా వాళ్ళందర్నీ సూర్యారావుగారి గురించి అడిగాను. ఆయన బ్రహ్మాండమైన వ్యక్తి అనీ, ఆయన ఆసుపత్రిలోనే ఉండి అక్కడే పడుకుంటారని, సర్వీసు చేయడమే వారి పని అనీ, ఆసుపత్రికి వచ్చిన వాళ్ళందర్నీ పలకరించి వాళ్ళకు అన్ని పనులూ చేస్తారని చెప్పారు. ఆ తరువాత సూర్యారావుగారిని ఆసుపత్రి కమిటీ ఛైర్మన్‌గా నియమిస్తే బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. ఆయన సర్వీసుకు మారుపేరు. వారు చేసిన పనులు ఎప్పటికీ జ్ఞాపకం ఉంటుంది. అందుకే వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఇక పి.జె.చంద్రశేఖరరావుగారు రెండు, మూడు విషయాలు మళ్ళీ మాట్లాడతామన్నారు. నాకు అర్థంకాలేదు అవి. చట్టబద్ధత గురించి అన్నారు. అయితే మాట చెప్పడం కంటే, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని కేబినెట్‌లో పెట్టి ఒక జీ.ఓ కింద ఇస్తే, కేబినెట్ నిర్ణయం కాబట్టి అది వెనక్కి వెళ్ళకుండా అమలుచేయడానికి అవకాశముంటుందన్నాను నేను. ఏదైనా శాశ్వతంగా ఉండే అంశమైతే దానిని చట్టరూపంలో తీసుకురావాలి. అయితే ఇది శాశ్వతంగా ఉండేది కాదు కాబట్టి లీగల్ శ్యాంక్టిటీ కావాలన్నాను. ఆ లీగల్ శ్యాంక్టిటీనే కేబినెట్ నిర్ణయం. దానికింద ఇచ్చే జీ.ఓ కేంద్రప్రభుత్వం నుంచి వస్తుంది కాబట్టి వెనక్కు వెళ్ళడానికి అవకాశముండదు. అదే ఇస్తున్నారు.

ఇకపోతే పోలవరం ప్రాజెక్టు గురించి గౌరవ సభ్యులు చంద్రశేఖరరావుగారు, శర్మగారు ఇద్దరూ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ప్రాజెక్టు కాంపోనెంట్, పవర్ కాంపొనెంట్, భూ సేకరణ అనే మూడు అంశాలు ముఖ్యమైనది. ఒకసారి ప్రాజెక్టు కట్టిన తరువాత ఆటోమేటిగ్గా భూసేకరణ చేయాలి. R & R, Land acquisition everything will come in that. తేది.1.4.2014 నాటికి మేము ఎస్టిమేట్స్ తీసుకుని చేస్తామని వాళ్ళు చెప్పారు. ఎస్టిమేట్స్ చేయమన్నాను. ఇప్పుడుండే ఎస్టిమేట్స్ 2010-11 సంవత్సరానికి సంబంధించింది. 2010-11 తరువాత అది మారిపోతుంది. 2013 ల్యాండ్

అక్విజిషన్ బిల్ ప్రకారం చాలావరకూ నష్టపరిహారం చెల్లించాలి. దాని ప్రకారం ఎంతవుతుందని అడిగారు మీరు. ఆ అంకెలు వేరువేరుగా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు ఖర్చు ఎంతైనా కేంద్రప్రభుత్వమే పెట్టుకోవాల్సిన అవసరముంది.

ప్రాజెక్టు ఎస్టిమేట్స్ తయారుచేశాక ఒక ఐడియా వస్తుంది. పవర్‌హౌస్‌కు నాలుగైదు వేల కోట్ల రూపాయలవుతుంది. అది తరువాత పెట్టుకుంటాము. ఇప్పుడు కేంద్రప్రభుత్వం వాళ్ళే పెట్టుకుంటామంటే, మొత్తం నాలుగైదు రాష్ట్రాలకు ఇచ్చుకుంటాం లేకపోతే ఎన్‌టిపిసికి ఇస్తామని అంటారు కాబట్టి అవన్నీ మనమే పెట్టుకుంటాం. అది చట్టంలో కూడా ఉంది కాబట్టి దానిపై పెద్ద వివాదం లేదు. కాబట్టి, మీకు వీటిపై అనుమానం అవసరంలేదు. 2014 ఎస్టిమేట్స్ పెట్టినా ప్రాజెక్టు పూర్తి కావాలి కాబట్టి నూటికి నూరు శాతం కేంద్రం ఇవ్వాలి కనుక కేంద్రం ఆ డబ్బులు కూడా ఇస్తుంది. ఇవ్వకపోయే సమస్యేలేదు. భూ సేకరణ అయిపోతే ప్రాజెక్టు పూర్తిచేయడం పెద్ద కష్టంకాదు. ఎంత వీలైతే అంత కేంద్ర సహకారం తీసుకోవాలనేదే నా ఆలోచన. శాశ్వతంగా మనం నిలదొక్కుకోవాలంటే మన కాళ్ళపై మనం నిలబడాలి. నాకు అందులో ఏమీ అనుమానంలేదు. కేంద్ర ఇచ్చినవి తీసుకుంటాం.

స్పెషల్ స్టేటస్‌లో ఉండే ప్రొవిజన్స్, ఫైనాన్షియల్‌గా వచ్చే బెనిఫిట్స్ అన్నింటినీ EAP ద్వారా ఇస్తామని కేంద్రం అంటోంది. EAPద్వారా ఇస్తే కొద్దిగా జాప్యమవుతుంది కాబట్టి అలాకాకుండా హడ్కో, నాబార్డు, బ్యాంకులద్వారా అప్పులు తీసుకుంటాము. ఎక్కడ అప్పు తీసుకున్నా డబ్బులు డబ్బులే. మేము తొందరగా ఖర్చుపెట్టుకుంటాము. మాకు ఉపయోగపడుతుంది. అది కూడా ఇమ్మని అడిగాము. దానిని కూడా ఎగ్జామిన్ చేస్తామన్నారు. ఏదేమైనా EAPద్వారా మనకు డబ్బులు వస్తుంది. మొదటగా సక్సెస్ అయ్యాము. అందరూ కన్విన్స్ అయ్యారనుకుంటాను. కనుక అందరూ కూడా ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని బలపరుస్తారనుకుంటాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

MR CHAIRMAN: Government Resolution is before this House. Now, the question is whether the resolution be adopted.

(PAUSE)

The Government Resolution is adopted unanimously.

Now, the House is adjourned to meet again on Monday, the 20th March at 10.00 a.m.

(Then, the House was adjourned at 5.36 p.m. to meet again on Monday, the 20th March, 2017.)

* * *